
సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 17 | సంచిక: 243

ఆదివారం 24-11-2024



'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'



పెర్త్‌పై పట్టు

పెర్త్ టెస్టుపై టీమిండియాకు పట్టు చిక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 104 పరుగులకే ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్, రాహుల్ మెరవడంతో టీమిండియా వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. దీంతో భారత్‌కు 218 పరుగుల ఆధిక్యం లభించింది.


- స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | CHENNAI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



రిత్విక్ జోడీకి రొవరెటో ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టైటిల్

రొవరెటో ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ చౌదరీ టైటిల్ చేజిక్కించుకున్నాడు. పురుషుల డబుల్స్ విభాగంలో రిత్విక్–శ్రీరామ్ బాలాజీ (భారత్) జంట చాంపియన్‌గా నిలిచింది. ఇటలీ వేదికగా జరిగిన ఈ టోర్నీ పురుషుల డబుల్స్ ఫైనల్లో శనివారం రిత్విక్–బాలాజీ జోడీ 6–3, 2–6, 12–10తో థియో అరిబెగ్ (ఫ్రాన్స్)–ఫ్రాన్సిస్కో కబ్రాల్ (పోర్చుగల్) జంటపై విజయం సాధించింది. విజేతగా నిలిచిన రిత్విక్–బాలాజీ జోడీకి 6,845 యూరోల (రూ. 6 లక్షలు) ప్రైజ్ మనీ, 100 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. రిత్విక్ కెరీర్లో ఇది నాలుగో ఏటీపీ చాలెంజర్ డబుల్స్ టైటిల్ కావడం విశేషం.



ఐపీఎల్–2025 మెగా వేలానికి సంబంధించిన విశేషాలతో పాటు మరిన్ని క్రీడా వార్తలు
సాక్షి స్పోర్ట్స్ ఈ–పేపర్‌లో


యశస్వి జైస్వాల్

పెర్త్‌పై పట్టు

218 పరుగుల ఆధిక్యంలో టీమిండియా

రెండో ఇన్నింగ్స్‌లో	మెరిసిన	ఆసీస్ తొలి ఇన్నింగ్స్	బుమ్రాకు
172/0	జైస్వాల్, రాహుల్	104 ఆలౌట్	5 వికెట్లు

బౌలర్ల అసమాన ప్రదర్శనకు... ఓపెనర్ల సహకారం తోడవడంతో పెర్త్ టెస్టుపై టీమిండియాకు పట్టు చిక్కింది. తొలి రోజు పేస్‌కు స్వర్గధామంలా కనిపించిన పిచ్‌పై రెండో రోజు భారత ఓపెనర్లు చక్కని సంయమనంతో బ్యాటింగ్ చేశారు. ఫలితంగా ఆస్ట్రేలియా బౌలర్లు ఒత్తిడిలో కూరుకుపోగా... జైస్వాల్, రాహుల్ అర్ధశతకాలతో అజేయంగా నిలిచారు. అంతకుముందు మన పేసర్ల ధాటికి ఆస్ట్రేలియా 104 పరుగులకే ఆలౌట్ కావడంతో టీమిండియాకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఓవరాల్‌గా 218 పరుగుల ఆధిక్యంలో ఉన్న భారత్... మూడోరోజు ఇదే జోరు కొనసాగిస్తే 'బోర్డర్–గావస్కర్ ట్రోఫీ'లో బోణీ కొట్టడం ఖాయం!

పెర్త్: 'ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలి' అన్న చందంగా... తొలి ఇన్నింగ్స్‌లో పేలవ షాట్ సెలెక్షన్‌తో విమర్శలు ఎదుర్కొన్న భారత ఆటగాళ్లు... రెండో ఇన్నింగ్స్‌లో సాధికారికంగా ఆడటంతో ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో టీమిండియా మెరుగైన స్థితిలో నిలిచింది. కంగారూ పేసర్ల కఠిన పరీక్షకు భారత ఓపెనర్లు సమర్థవంతంగా ఎదురు నిలవడంతో పెర్త్ టెస్టులో బుమ్రా సేన పైచేయి దిశగా సాగుతోంది. ఓవర్‌నైట్ స్కోరు 67/7తో శనివారం రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా... చివరకు 51.2 ఓవర్లలో 104 పరుగులకు ఆలౌటైంది. దీంతో భారత్‌కు 46 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. మిషెల్ స్టార్క్ (112 బంతుల్లో 26; 2 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. వికెట్ కీపర్ అలెక్స్ కేరీ (21) క్రితం రోజు స్కోరుకు రెండు పరుగులు మాత్రమే జోడించి వెనుదిరిగినా... స్టార్క్ మొండిగా పోరాడాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 5 వికెట్లు పడగొట్టగా... హర్షిత్ రాణా 3, మొహమ్మద్ సిరాజ్ 2 వికెట్లు తీశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా ఆట ముగిసే సమయానికి 57 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ (193 బంతుల్లో 90 బ్యాటింగ్; 7 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీకి చేరువవగా... తొలి ఇన్నింగ్స్‌లో సందేహాస్పద నిర్ణయానికి పెవిలియన్ చేరిన రాహుల్ (153 బంతుల్లో 62 బ్యాటింగ్; 4 ఫోర్లు) అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. ఏడుగురు బౌలర్లను మార్చిమార్చి ప్రయత్నించినా ఆసీస్ ఈ జోడీని విడగొట్టలేకపోయింది. చేతిలో 10 వికెట్లు ఉన్న టీమిండియా ఓవరాల్‌గా 218 పరుగుల ఆధిక్యంలో ఉంది. తొలి రోజు 17 వికెట్లు కూలగా... రెండో రోజు మూడు వికెట్లు మాత్రమే పడ్డాయి. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారకపోయినా... భారత బ్యాటర్లు మూడో రోజు కూడా ఇదే జోరు కొనసాగిస్తే ఈ మ్యాచ్‌లో భారత్‌కు భారీ ఆధిక్యం లభించనుంది.

స్టార్క్ అడ్డుగోడలా..

తొలి రోజు మెరుగైన బౌలింగ్ ప్రదర్శనతో పూర్తి ఆత్మవిశ్వాసంతో మైదానంలో అడుగుపెట్టిన భారత బౌలర్ల సహనానికి రెండోరోజు స్టార్క్ పరీక్ష పెట్టాడు. స్పెషలిస్ట్ బ్యాటర్‌ను తలపిస్తూ తన డిఫెన్స్‌తో కట్టిపడేశాడు. ఓవర్‌నైట్ బ్యాటర్ అలెక్స్ కేరీని కీపర్ క్యాచ్ ద్వారా వెనక్కి పంపిన బుమ్రా... టెస్టుల్లో 11వ సారి ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేసుకున్నాడు. నాథన్ లయన్ (5) కూడా త్వరగానే ఔట్ కాగా... చివరి వికెట్‌కు హాజల్‌వుడ్ (31 బంతుల్లో 7 నాటౌట్; ఒక ఫోర్)తో కలిసి స్టార్క్ చక్కటి పోరాటం కనబర్చాడు. ఈ జోడీని విడదీయడానికి బుమ్రా ఎన్ని ప్రయోగాలు చేసినా సాధ్యపడలేదు. ఈ ఇద్దరు పదో వికెట్‌కు 110 బంతుల్లో 25 పరుగులు జోడించి జట్టు స్కోరును వంద పరుగుల మార్క్ దాటించారు. చివరకు హర్షిత్ బౌలింగ్‌లో స్టార్క్ కీపర్‌కు క్యాచ్ ఇవ్వడంతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌కు తెరపడింది. ఫలితంగా భారత జట్టుకు 46 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.


బుమ్రా

ఓపెనింగ్ అజేయం

తొలి ఇన్నింగ్స్ పేలవ ప్రదర్శనను మరిపిస్తూ... రెండో ఇన్నింగ్స్‌లో భారత ఓపెనర్లు సత్తాచాటారు. పిచ్ కాస్త బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన మాట వాస్తవమే అయినా... భీకర పేస్‌తో విజృంభిస్తున్న కంగారూ బౌలర్లను కాచుకుంటూ జైస్వాల్, రాహుల్ సాధికారికంగా బ్యాటింగ్ చేశారు. క్లిష్టమైన బంతుల్ని డిఫెన్స్ ఆడిన ఈ జోడీ... చెత్త బంతులకు పరుగులు రాబట్టింది. జైస్వాల్ కచ్చితమైన షాట్ సెలెక్షన్‌తో బౌండరీలు బాదాడు. రాహుల్ డిఫెన్స్‌తో కంగారూలను కలవరపెట్టాడు. సమన్వయంతో ముందుకు సాగిన ఓపెనర్లిద్దరూ బుల్లెట్లలాంటి బంతుల్ని తట్టుకొని నిలబడి... గతితప్పిన బంతులపై విరుచుకుపడ్డారు. ఫలితంగా రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 3.01 రన్‌రేట్‌తో పరుగులు చేసింది. ఈ క్రమంలో మొదట జైస్వాల్ 123 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకోగా... కాసేపటికి రాహుల్ 124 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్క్ దాటాడు. టెస్టు క్రికెట్‌లో జైస్వాల్‌కు ఇదే అత్యంత నెమ్మదైన హాఫ్‌సెంచరీ కాగా... ఆ తర్వాత గేర్ మార్చిన యశస్వి ధాటిగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగు పెట్టించాడు. రెండు సెషన్‌ల పాటు బౌలింగ్ చేసినా ఒక్క వికెట్ పడగొట్టలేకపోయిన ఆసీస్ బౌలర్లు... మూడో రోజు తొలి సెషన్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తారనేదానిపై భారత ఆధిక్యం ఆధారపడి ఉంది. మైదానంలో బాగా ఎండ కాస్తుండటంతో... నాలుగో ఇన్నింగ్స్‌లో పగుళ్లు తేలిన పిచ్‌పై లక్ష్యఛేదన అంత సులభం కాకపోవచ్చు.

రికార్డు స్థాయిలో ప్రేక్షకులు

పెర్త్ టెస్టుకు అభిమానులు ఎగబడుతున్నారు. రెండో రోజు శనివారం ఆటను ప్రత్యక్షంగా వీక్షించేందుకు 32,368 మంది అభిమానులు వచ్చారు. ఈ స్టేడియం చరిత్రలో టెస్టు మ్యాచ్‌కు ఇంతమంది ప్రేక్షకుల హాజరు కావడం ఇదే తొలిసారి. 'భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తొలి రెండు రోజుల్లో 63,670 మంది మ్యాచ్‌ను వీక్షించారు' అని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఒక ప్రకటనలో తెలిపింది. ఇక్కడ ఇప్పటి వరకు ఒక టెస్టు మ్యాచ్ (2006–07 యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మ్యాచ్)కు అత్యధికంగా 1,03,440 మంది హాజరయ్యారు. ఇప్పుడు తాజా టెస్టులో మరో మూడు రోజుల ఆట మిగిలి ఉండగా... ఇంకో 39,771 మంది తరలివస్తే ఆ రికార్డు బద్దలవనుంది.


రాహుల్

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్: 150; **ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్:** ఖ్వాజా (సి) కోహ్లి (బి) బుమ్రా 8; మెక్‌స్వీనీ (ఎల్బీ) (బి) బుమ్రా 10; లబుషేన్ (ఎల్బీ) (బి) సిరాజ్ 2; స్మిత్ (ఎల్బీ) బుమ్రా 0; హెడ్ (బి) హర్షిత్ రాణా 11; మార్ష్ (సి) రాహుల్ (బి) సిరాజ్ 6; కేరీ (సి) పంత్ (బి) బుమ్రా 21; కమిన్స్ (సి) పంత్ (బి) బుమ్రా 3; స్టార్క్ (సి) పంత్ (బి) హర్షిత్ రాణా 26; లయన్ (సి) రాహుల్ (బి) హర్షిత్ రాణా 5; హాజల్‌వుడ్ (నాటౌట్) 7; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం** (51.2 ఓవర్లలో ఆలౌట్) 104. **వికెట్ల పతనం:** 1–14, 2–19, 3–19, 4–31, 5–38, 6–47, 7–59, 8–70, 9–79, 10–104. **బౌలింగ్:** బుమ్రా 18–6–30–5, సిరాజ్ 13–7–20–2, హర్షిత్ రాణా 15.2–3–48–3, నితీశ్ రెడ్డి 3–0–4–0, సుందర్ 2–1–1–0.

భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (బ్యాటింగ్) 90; రాహుల్ (బ్యాటింగ్) 62; ఎక్స్‌ట్రాలు 20; **మొత్తం (57 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా) 172.** **బౌలింగ్:** స్టార్క్ 12–2–43–0, హాజల్‌వుడ్ 10–5–9–0, కమిన్స్ 13–2–44–0, మార్ష్ 6–0–27–0, లయన్ 13–3–28–0, లబుషేన్ 2–0–2–0, హెడ్ 1–0–8–0.

సినిమా

సినిమా... సాహిత్యం మధ్య సాన్నిహిత్యం పెరగాలి

– దర్శకుడు మణిరత్నం




● మణిరత్నం, గౌతమ్ వాసుదేవ మీనన్

''సినిమా... సాహిత్యం మధ్య ఎంత సాన్నిహిత్యం పెరిగితే అంతగా భారతీయ సినిమా మెరుగుపడుతుంది'' అని అభిప్రాయపడ్డారు దక్షిణాది దర్శక దిగ్గజం మణిరత్నం. గోవాలో జరుగుతున్న 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ)లో భాగంగా 'ట్రాన్స్‌ఫార్మింగ్ లిటరరీ మాస్టర్‌పీస్' అనే అంశంపై 'మాస్టర్ క్లాస్'లో ఆయన మాట్లాడారు. మరో దక్షిణాది ప్రముఖ దర్శకుడు గౌతమ్ వాసుదేవ మీనన్ కూడా మణిరత్నంతో సంభాషించారు. ''నేను ఇప్పటికీ ప్రేక్షకులలో ఒక్కడిగా కూర్చుని సినిమా చూసే వ్యక్తినే'' అని మణిరత్నం అన్నారు. ఏళ్లుగా మాస్టర్ పీస్ లాంటి సినిమాలు అందిస్తున్నప్పటికీ తనను తాను అనుభవశూన్యుడిలా, ప్రారంభ దశలో ఉన్నట్లుగానే భావిస్తాను అన్నారాయన. సినిమా, సాహిత్యం మధ్య లోతైన అనుబంధం ఏర్పడేలా సినిమా నిర్మాతలు చూడాలని మణిరత్నం కోరారు.

పుస్తకానికి దృశ్యరూపం ఇవ్వాలంటే...

పుస్తకాలను చలన చిత్రాలలోకి మార్చడంలోని సూక్ష్మ నైపుణ్యాలను ఈ సందర్భంగా మణిరత్నం వివరించారు. ''సినిమాలు దృశ్య మాధ్యమానికి చెందినవి. కానీ పుస్తకాలు ప్రధానంగా ఊహాజనితమైనవి. పుస్తకాలకు దృశ్య రూపం ఇచ్చేటప్పుడు ఫిల్మ్ మేకర్‌కు అదనపు సామర్థ్యం ఉండాలి. పాఠకుడి ఊహకు ప్రాణం పోయడంలో జాగ్రత్త వహించాలి'' అని సూచించారు. ఇంకా పురాణాలు, ప్రాచీన భారతీయ చరిత్ర తన దృక్పథాన్ని ప్రభావితం చేశాయని మణిరత్నం అన్నారు. కల్కి కృష్ణమూర్తి 1955 నాటి ఐకానిక్ రచనల నుంచి స్వీకరించిన తన 'పొన్నియిన్ సెల్వన్' చిత్రం గురించి మాట్లాడుతూ... చోళుల కాలాన్ని చిత్రించేందుకు పడిన వ్యయ ప్రయాసలను వివరించారు. తంజావూరులో ఆ కాలపు అవశేషాలు కూడా లేకుండా పోయాయని, అయితే సెట్‌లను రూపొందించడానికి ఇష్టపడక భారతదేశంలోని ఉత్తర ప్రాంతంలో షూటింగ్ చేశామని, అక్కడి నిర్మాణాన్ని చోళుల వాస్తుశిల్పం ప్రకారం మార్చామనీ అన్నారు. సృజనాత్మక స్వేచ్ఛను తీసుకుంటున్నప్పుడు ఆలోచనాత్మకంగా, పుస్తకాన్ని దాని అసలు స్ఫూర్తిని కాపాడేలా చూడాలని యువ సినీ రూపకర్తల్ని మణిరత్నం కోరారు.

వినోదమే ప్రధానం – శివ కార్తికేయన్


● శివకార్తికేయన్

''సినిమా పరిశ్రమలోకి రావడానికి నేను ఏ లక్ష్యాలను పెట్టుకోలేదు. కేవలం ప్రేక్షకులకు వినోదం అందించాలని తప్ప'' అన్నారు ప్రముఖ నటుడు శివ కార్తికేయన్. 'ఇఫీ'లో భాగంగా కళా అకాడమీ ప్రాంగణంలోని ఇంట్రాక్టివ్ సెషన్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటి ఖుష్బూ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ... తాను స్టార్ కావాలని రాలేదని, చేసే పాత్రల ద్వారా ప్రేక్షకులకు వినోదం పంచాలనుకున్నానని, అందుకు అనుగుణంగానే తొలుత టీవీ కార్యక్రమాలు... ఆ తర్వాత అంతకన్నా పెద్దదైన వెండితెరపైనా అవకాశాలు అందుకున్నాననీ శివ కార్తికేయన్ పేర్కొన్నారు. 200 సినిమాలకు పైగా నటించినా ఇప్పటికీ తన లక్ష్యం ప్రేక్షకులకు వినోదం అందించడమే అన్నారాయన.

– గోవా నుంచి సాక్షి ప్రతినిధి


● జో శర్మ, మోహన్ వడ్లపట్ల

ఇఫీలో ఎమ్ 4 ఎమ్

మోహన్ వడ్లపట్ల దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'ఎమ్ 4 ఎమ్'(మోటివ్ ఫర్ మర్డర్). జో శర్మ, సంబీత్ ఆచార్య లీడ్ రోల్స్‌లో నటించారు. మోహన్ మీడియా క్రియేషన్స్, జో శర్మ మెక్‌విన్ గ్రూప్ (యూఎస్‌ఏ) బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో త్వరలో విడుదల కానుంది. కాగా ఈ మూవీ హిందీ ట్రైలర్‌ని 'ఇఫీ'లో శనివారం విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రం గురించి మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ–''యూనివర్సల్ సబ్జెక్ట్‌తో సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'ఎమ్ 4 ఎమ్'. ప్రేక్షకులు మా మూవీని చూసి థ్రిల్ అవుతారు'' అన్నారు.


● నాగచైతన్య

పుట్టినరోజు ప్రత్యేకం

హీరో నాగచైతన్య పుట్టినరోజు (నవంబరు 23) సందర్భంగా ఆయన నటించిన తాజా చిత్రం 'తండేల్' అప్‌డేట్‌తో పాటు మరో కొత్త చిత్రం ప్రకటన వెలువడింది. నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం 'తండేల్'. అల్లు అరవింద్ సమర్పణలో 'బన్నీ' వాసు నిర్మించిన ఈ సినిమా ఫిబ్రవరి 7న విడుదల కానుంది. కాగా నాగచైతన్య పుట్టినరోజు సందర్భంగా 'తండేల్' నుంచి కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. ''వాస్తవ సంఘటనల స్ఫూర్తితో రూపొందిన ఈ చిత్రంలో తండేల్ రాజు పాత్రలో నాగచైతన్య ఒదిగిపోయిన విధానం భారతీయ చిత్ర పరిశ్రమలో చిరకాలం గుర్తుండిపోతుంది'' అని మేకర్స్ పేర్కొన్నారు.

డిసెంబరులో ప్రారంభం: 'విరూపాక్ష' (2023) దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా ఓ సినిమా రూపొందనుంది. సుకుమార్ రైటింగ్స్ భాగస్వామ్యంలో ఎస్వీసీసీ బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రం నిర్మించనున్నారు. నాగచైతన్య నటిస్తున్న 24వ సినిమా కావడంతో 'ఎన్‌సీ 24' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీని ప్రకటించారు. ''మిథికల్ థ్రిల్లర్‌గా రూపొందనున్న చిత్రం 'ఎన్‌సీ 24'. డిసెంబరులో ఈ సినిమా షూటింగ్‌ని ప్రారంభిస్తాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: శామ్ దత్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్.


● కీర్తి సురేష్

పెళ్లికి వేళాయె

హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి పీటలు ఎక్కే సమయం ఆసన్నమైందట. తన స్నేహితుడు, ప్రియుడు ఆంటోని తటిల్‌ను ఆమె పెళ్లి చేసుకోనున్నారనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ వార్తలపై కీర్తి సురేష్ తండ్రి, నిర్మాత జి. సురేష్ కుమార్ ఓ మలయాళ మీడియాతో మాట్లాడుతూ– ''కీర్తికి 15 సంవత్సరాల నుంచి పరిచయం ఉన్న ఆంటోని తటిల్‌తోనే వివాహం జరగబోతోంది. గోవాలో ఈ పెళ్లి జరుగుతుంది'' అని పేర్కొన్నారాయన. కాగా ఆంటోని తటిల్–కీర్తిలది డెస్టినేషన్ వెడ్డింగ్ అట. గోవాలోని ఓ రిసార్ట్‌లో డిసెంబరు 11 లేదా 12న వీరి వివాహం జరగనుందని టాక్. వివాహ వేడుకలను గోవాతో పాటు కేరళలోనూ జరిపేలా ప్లాన్ చేశారనే వార్త కూడా వినిపిస్తోంది. ఇక ఆంటోని తటిల్ విషయానికొస్తే... ఆయన కేరళకు చెందిన వ్యాపారవేత్త.


● ఆంటోని

పాన్ ఇండియా సినిమా ప్లాన్ చేస్తున్నాను

– సినిమాటోగ్రాఫర్ పీజీ విందా

''ఇండియాలో తొలుత డిజిటల్ చిత్రీకరణ జరుపుకున్న సినిమాల్లో 'గ్రహణం' ఒకటి. ఓ సినిమాటోగ్రాఫర్‌గా ఈ సినిమాకు గాను ఎన్నో ప్రశంసలు అందుకున్నాను. ఆ సమయంలో రాబోయే పదేళ్లలో డిజిటల్ చిత్రీకరణదే హవా అని చెప్పాను. నా అంచనా నిజమైంది'' అన్నారు సినిమాటోగ్రాఫర్ పీజీ విందా. దాదాపు రెండు దశాబ్దాలుగా సినిమాటోగ్రాఫర్‌గా రాణిస్తున్నారు పీజీ విందా. కాగా ఫిల్మ్ మేకింగ్‌లో డిజిటల్ పరంగా వస్తున్న విప్లవాత్మక మార్పులు, సాంకేతికపరమైన కొత్త విషయాలను వివరించే 'సినిమాటికా ఎక్స్‌పో' రెండో ఎడిషన్ హైదరాబాద్‌లో ముగిసిన సందర్భంగా పీజీ విందా మాట్లాడుతూ– ''ఫిల్మ్ మేకింగ్‌లో డిజిటల్‌గా వస్తున్న మార్పులు, ఉన్నతి గురించి మన హైదరాబాద్‌లో ఓ సినిమాటికా ఎక్స్‌పో నిర్వహించాలనుకున్నాను. అలా 2023లో తొలి ఎడిషన్‌ను పూర్తి చేశాం. ఈ నెలలో రెండో ఎడిషన్ విజయవంతంగా పూర్తయింది. తెలుగు చిత్ర పరిశ్రమ బాగా అభివృద్ధి చెందుతోంది. కానీ సాంకేతికంగా కాస్త వెనక ఉన్నాం. ముఖ్యంగా కొత్త కెమేరాలు, క్రేన్‌లు, ఇతర ఎక్విప్‌మెంట్‌లు మనకు ఆలస్యంగా పరిచయం అవుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి నాకు మంచి సపోర్ట్ లభించింది. నాగార్జున, రామ్‌గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా, నాగ్ అశ్విన్, విజయేంద్రప్రసాద్‌గార్లు సపోర్ట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వాల నుంచి మద్దతు లభించింది. తెలంగాణలో సాహిత్యం డిజిటలైజ్ అయ్యేలా ప్రభుత్వంతో అసోసియేట్ అయి, ఓ కార్యక్రమం చేయాలనుకుంటున్నాం. ఇక నా దర్శకత్వంలో ఓ పాన్ ఇండియన్ సినిమా రానుంది. 2025 ప్రారంభంలో ఈ సినిమా వివరాలు చెబుతాను'' అని అన్నారు. 'సినిమాటికా ఎక్స్‌పో' ప్రతినిధి ఆర్య కూడా మాట్లాడారు.


● పీజీ విందా, ఆర్య

ఓటీటీ ఇది చూడొచ్చు

ఒరు సూపర్ క్రైమ్ థ్రిల్లర్

ఓటీటీలో 'ఇది చూడొచ్చు' అనే ప్రాజెక్ట్స్ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్ అవుతున్న వాటిలో తమిళ చిత్రం 'సట్టమ్ ఎన్ కైయ్యిల్' ఒకటి. ఈ చిత్రం గురించి తెలుసుకుందాం.

చట్టమనేది ఎవ్వరి చుట్టమూ కాదు... చట్టాన్ని వ్యక్తిగతంగా ఎవ్వరూ తమ చేతుల్లోకి తీసుకోకూడదు. కానీ దీనికి విరుద్ధంగా ఓ తమిళ సినిమా పేరు వచ్చింది. అదే 'సట్టమ్ ఎన్ కైయ్యిల్'. అంటే... చట్టం నా చేతుల్లో అని అర్థం. సెన్సార్‌వాళ్లు ఈ పేరును ఎలా ఓకే చేశారో కానీ సినిమా మాత్రం ఆద్యంతం ఆకట్టుకుంటోంది. ప్రైమ్ వీడియో ఓటీటీ వేదికగా స్ట్రీమ్ అవుతున్న ఈ తమిళ సినిమాకి చాచి దర్శకుడు. సినిమా ప్రధాన పాత్రైన గౌతమ్ పాత్రలో ప్రముఖ తమిళ నటుడు సతీష్ నటించారు. మామూలుగా హాస్య పాత్రలతో ఇప్పటి దాకా అలరించిన సతీష్ ఈ సినిమాలో సీరియస్ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారనే చెప్పాలి. ఇక 'సట్టమ్ ఎన్ కైయ్యిల్' కథాంశానికొస్తే... తమిళనాడులోని మారుమూల ప్రాంతమైన ఏర్కాడ్ పోలీస్ స్టేషన్‌కి తన బిడ్డ మృతికి కారణమైన హాస్పిటల్ సిబ్బంది మీద కంప్లైంట్ ఇవ్వడానికి ఓ వ్యక్తి రావడంతో సినిమా ప్రారంభమవుతుంది. నిజానికి ఈ సన్నివేశం ఏర్కాడ్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బాషా అవినీతిని చూపించడం కోసం రూపొందించారు. దాని తరువాత గౌతమ్ తన కారులో ప్రయాణిస్తూ ఓ వ్యక్తిని ఢీ కొడతాడు. ఈ యాక్సిడెంట్‌లో తాను ఢీ కొట్టిన వ్యక్తి చనిపోవడంతో తన కారు డిక్కీలో ఆ వ్యక్తి బాడీని పెట్టుకుని తిరిగి ప్రయాణిస్తుంటాడు. ఇంతలో పోలీస్ చెక్ పోస్టులో అనూహ్యంగా పోలీసులకు కారుతో సహా చిక్కి ఏర్కాడ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంటాడు గౌతమ్. అతనిపై పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు పెట్టి స్టేషన్‌కి తీసుకువెళతారు. కానీ అతని కారులో ఉన్న శవం గురించి పోలీసులకు తెలియదు. అక్కడినుండి కథ అనూహ్య మలుపులు తిరిగి ఉత్కంఠభరితంగా నడుస్తుంది. ముఖ్యంగా ఆఖరి సీన్ సినిమా మొత్తానికే హైలైట్. క్రైమ్ థ్రిల్లర్ జానర్ ఇష్టపడే వాళ్లకి ఈ సినిమా ఎలాగూ నచ్చుతుంది, అలాగే మామూలు వాళ్లు కూడా ఒక్కసారి కథలోకి లీనమైతే సినిమాలో వచ్చే ట్విస్టులకు విస్తుపోతూ కుర్చీలకు అతుక్కుపోతారు. 'సట్టమ్ ఎన్ కైయ్యిల్' ఒరు (ఒక) సూపర్ క్రైమ్ థ్రిల్లర్. రొటీన్ థ్రిల్లర్ కాదు... వర్త్ టు వాచ్.



– ఇంటూరు హరికృష్ణ

ఈ మూవీ రివ్యూ వీడియో రూపంలో చూడాలంటే ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.


'గ్రామం ప్రగతిపథంలో ఉంటే ఎవ్వరూ మురా కక్షల జోలికి వెళ్లరు'

సత్యమేవ జయతే


సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 17 | సంచిక: 243

SUNDAY Special | ఆదివారం 24-11-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




నెరుస్తున్న బంధాలు

పెళ్లయిన కొత్తలో పడలేదు.. విడిపోయారు.. కానీ పెళ్లయ్యి 30, 40 ఏళ్లు అయిన తర్వాత కూడా విడిపోవాలా? జుత్తు తెల్లబడేకొద్దీ వైవాహిక బంధం బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కథనం. - 13లో



అవయవ దానకర్ణులమవుదాం


బాగా డబ్బుంటే ఎన్ని రకాల దానాలైనా చేయొచ్చు. కానీ అవయవదానం అలా కాదు. ఎంతో పెద్ద మనసుంటే తప్ప అది సాధ్యం కాదు. ఎన్నో జీవితాల్ని కాపాడే అవయవదానంపై అవగాహన కోసం ప్రత్యేక కథనం. - 13లో



హష్ మనీ కేసు.. శిక్ష వాయిదా

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన రిపబ్లికన్ పార్టీ నాయకుడు డొనాల్డ్ ట్రంప్‌కు కేసుల నుంచి భారీ ఉపశమనం లభిస్తోంది.

వివరాలు 6లో ▸



ఆర్థిక మంత్రిగా స్కాట్

ప్రముఖ ఇన్వెస్టర్ స్కాట్ బెసెంట్‌ను అమెరికా తదుపరి ఆర్థికమంత్రిగా డొనాల్డ్ ట్రంప్ ఎంపిక చేశారు.

వివరాలు 6లో ▸



అద్వైత సిద్ధికి..

ప్రపంచంలోనే అత్యధికులు దర్శించే క్షేత్రాల్లో స్వర్ణ దేవాలయం, తిరుమల, వైష్ణోదేవి క్షేత్రం వరసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి.

వివరాలు 12లో ▸



మూడు చేపల కథ

తెలంగాణలోని అభయారణ్యాల్లో మూడు రకాల చేపల జాతులను జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించింది.

వివరాలు 14లో ▸

'మహా'విజయం

మహారాష్ట్రలో బీజేపీ కూటమి హవా


ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ శ్రేణులకు మోదీ అభివాదం

288 స్థానాలకు

233 కైవసం

- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి అఖండ విజయం
- 49 సీట్లతో కుదేలైన ఎంవీఏ కూటమి

6 లో

జార్ఖండ్ మళ్లీ ఇండియా కూటమిదే

- 81 స్థానాల్లో 56 స్థానాలు కైవసం
- ఎన్డీఏ కూటమి 24 స్థానాలకే పరిమితం

మహారాష్ట్రపై కాషాయజెండా నిండుగా రెపరెపలాడింది. హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోరులో బీజేపీ సారథ్యంలోని మహాయుతి ఘనవిజయం సాధించింది. ఏకంగా నాలుగింట మూడొంతుల సీట్లు ఒడిసిపట్టింది! అధికార కూటమి దెబ్బకు కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి కకావికలమైంది. ప్రధాన ప్రతిపక్ష హోదాకు కావాల్సిన 29 స్థానాలు విపక్షాల్లో ఏ పార్టీకీ దక్కకపోవడం విశేషం. అయితే, మహారాష్ట్రలో తలబొప్పి కట్టిన విపక్ష ఇండియా కూటమికి జార్ఖండ్ ఫలితాలు ఊరటనిచ్చాయి. జేఎంఎం సారథ్యంలోని ఇండియా కూటమి హోరాహోరీ పోరులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని నిలువరించి అధికారాన్ని నిలబెట్టుకుంది.


ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ విజయోత్సవాలు..

అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారు: మోదీ

ఫడ్నవీసే సీఎం?

ఉప ఎన్నికల్లో అధికార పార్టీల హవా

వయనాడ్‌లో ప్రియాంకం



4.10 లక్షల ఓట్ల మెజారిటీ



ఒకే ఒక్కడు హేమంత్

జార్ఖండ్‌లో ఎన్డీఏ ఎందుకు ఓడింది?

- వివరాలు 6,14 పేజీల్లో

న్యూస్‌రీల్

చైతన్యస్ఫూర్తి 'సత్యసాయి'



మానవాళికి నిస్వార్థ సేవలు అందించి, ఆధ్యాత్మిక బోధనలతో సన్మార్గం వైపు పయనింపజేసిన చైతన్యస్ఫూర్తి సత్యసాయి అని గవర్నర్ అబ్దుల్ నజీర్ కొనియాడారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శనివారం సత్యసాయి బాబా 99వ జయంతి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

వివరాలు 14లో ▸

అదుపులోకి రాని అతిసార



విశాఖపట్నం జిల్లా గాజువాకలో అతిసార వ్యాధి ఇంకా అదుపులోకి రాలేదు. శుక్రవారం 19 మంది వ్యాధి బారిన పడగా.. శనివారం మరో తొమ్మిది కేసులు నమోదయ్యాయి. దీంతో బాధితుల సంఖ్య 28కి పెరిగింది. త్రివేణి అనే బాధితురాలికి ప్లేట్‌లెట్లు పడిపోయాయి.

వివరాలు 11లో ▸

అనంతపురం జిల్లా శెట్టూరు ఎస్సీ బాలుర వసతిగృహంలో అపరిశుభ్రత నడుమ ఆరుబయటే చన్నీళ్ల స్నానం చేస్తున్న విద్యార్థులు



• అన్నమో రామ'చంద్రా'..

సమస్యల వలయంలో సం'క్షామ' హాస్టళ్లు

3 నెలలుగా మెస్ చార్జీలూ విడుదల చేయని సర్కార్

అప్పులు చేసి అరకొరగా సరుకులు కొంటున్న వార్డెన్లు

- వెరసి భోజనంలో కొరవడిన నాణ్యత
- నీళ్ల పప్పు.. నాసిరకం అన్నం.. వారానికి ఒక గుడ్డు
- వణికిస్తున్న చలి.. పిల్లలకు కార్పెట్లు, దుప్పట్లు కరువు
- ఈ ఏడాది ఇప్పటి దాకా పంపిణీ చేయని ప్రభుత్వం
- కాస్మొటిక్ చార్జీలు, కంటింజెంట్ బిల్లులూ పెండింగ్.. లోపించిన పారిశుధ్యం.. భద్రత సంగతి గాలికి..
- ఎవరు వస్తున్నారో, వెళ్తున్నారో తెలియని పరిస్థితి
- ఈ సమస్యలన్నింటిపై హైకోర్టు మండిపడినా చలనం లేని సర్కారు
- 3,836 ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో సంక్షోభం
- పాలకుల నిర్లక్ష్యంతో 6,34,491 మంది విద్యార్థులు అవస్థలపాలు.. కనీసం సౌకర్యాలు లేక చదువు మానుకుని ఇళ్లకు వెళ్లిపోతున్న విద్యార్థులు

3 లో

నవజాత శిశువుల్లో హైపోగ్లైసీమియా

- రక్తంలో చక్కెర నిల్వలు తగ్గడమే హైపోగ్లైసీమియా
- దేశంలో పుడుతున్న ప్రతి 100 మందిలో 76 మందికి ఈ సమస్య
- శిశువుల్లో 72 గంటల్లోపు చక్కెర నిల్వలు సాధారణ స్థాయికి తీసుకురాకుంటే ప్రమాదం
- గర్భిణులకు పోషకాహారం అందకపోతే బిడ్డలకు ఈ వ్యాధి సోకే ప్రమాదం
- 'సాక్షి'తో డాక్టర్ బారో అగర్వాల్

14 లో



పాడేరు పాతబస్టాండ్ వద్ద చలి కాచుకుంటున్న స్థానికులు

ఏజెన్సీ గజగజ

ఏజెన్సీ ప్రాంతంలో సాయంత్రం 4గంటల నుంచే చలిగాలులు విజృంభిస్తున్నాయి. పాడేరు ఘాట్‌లో చలితీవ్రత మరింత ఎక్కువైంది. శనివారం పాడేరు మండలం మినుములూరు కేంద్ర కాఫీ బోర్డులో 10 డిగ్రీలు, చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 14డిగ్రీలు, అరకులోయ కేంద్ర కాఫీబోర్డులో 14.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏజెన్సీవ్యాప్తంగా ఉదయం 10గంటల వరకు పొగమంచు దట్టంగా కురిసింది. సాయంత్రం నుంచే అన్ని వర్గాల ప్రజలు చలిమంటలను ఆశ్రయించారు. ఘాట్ ప్రాంతాల్లో చలి మరింత ఇబ్బంది పెడుతోంది.

- సాక్షి, పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

బంగాళాఖాతంలో అల్పపీడనం

సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం: దక్షిణ అండమాన్ సముద్రం–ఆగ్నేయ బంగాళాఖాతంపై విస్తరించిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ–వాయవ్య దిశగా పయనిస్తూ దక్షిణ బంగాళాఖాతంలో 25న వాయుగుండంగా బలపడే సూచనలున్నాయని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు. అనంతరం వాయవ్య దిశగా కదులుతూ తదుపరి రెండు రోజుల్లో తమిళనాడు–శ్రీలంక తీరాల వైపు వెళ్లి.. తీరం దాటనుందని వెల్లడించారు. దీని ప్రభావంతో నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో 27 నుంచి మూడురోజుల పాటు అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం తీరం వెంబడి గంటకు 35 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయనీ.. వాయుగుండంగా బలపడిన తర్వాత గాలుల ఉద్ధృతి పెరగనుందన్నారు. 26వ తేదీ నుంచి దక్షిణ కోస్తా తీరం వెంబడి గరిష్ఠంగా 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని 29వ తేదీ వరకూ మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.



స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాల్సిందే

- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విరమిస్తున్నట్టు మోదీ ప్రకటించాలి
- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి డిమాండ్
- రాజకీయ పార్టీలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించిన పోరాట సమితి

10 లో


ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ధ్వంసమైన ఆటో

కష్టజీవులను కబళించిన మృత్యుశకటం

8 మంది వ్యవసాయ కూలీల దుర్మరణం

మరో ఐదుగురికి తీవ్ర గాయాలు

- అనంతపురం జిల్లాలో ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు
- పనులు ముగించుకుని ఇంటికొస్తుండగా దుర్ఘటన
- చంద్రబాబు దిగ్భ్రాంతి.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటన

2లో

వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి



మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన వైఎస్సార్‌సీపీ అధినేత

2 లో



సామాన్యులకూ ఒక సీటు

ఎక్స్‌ప్రెస్ రైళ్లలో మరో 2 జనరల్ కోచ్‌లు

- రైల్వే శాఖ నిర్ణయం
- అదనపు ఎల్‌హెచ్‌బీ కోచ్‌ల సరఫరా ప్రారంభం
- ఈ నెలలో ద.మ.రైల్వే జోన్‌కు 165 కోచ్‌లు
- వచ్చే రెండేళ్లలో వెయ్యి వరకు వచ్చే అవకాశం
- కొంతమేర తీరనున్న అన్‌రిజర్వ్‌డ్ ప్రయాణికుల కష్టాలు


2 లో

జనరల్ కోచ్‌లలో ప్రయాణ కష్టాలపై గతంలో 'సాక్షి' వరుస కథనాలు



హైకోర్టుల్లో జడ్జీలేరీ?

దేశంలోని 25 హైకోర్టుల్లో ఈ నవంబరు 1నాటికి.. 1,114 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉండగా, 31.6 శాతం అంటే 352 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేరళ హైకోర్టులో కేవలం 4 శాతం ఖాళీలు ఉండగా, అలహాబాద్ హైకోర్టులో అత్యధికంగా 49 శాతం ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లోనే తక్కువ ఖాళీలు ఉన్నాయి.



ఆధారం: ప్రైమ్ ఇన్ఫోబేస్ డాట్ కామ్

29న విశాఖకు ప్రధాని మోదీ రాక



సాక్షి, విశాఖపట్నం: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 29న విశాఖ రానున్నారు. సాయంత్రం 4 గంటలకు ఏయూ మైదానంలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. విశాఖ నుంచే వర్చువల్ విధానంలో అచ్యుతాపురం మండలం పూడిమడక వద్ద సింహాద్రి ఎన్టీపీసీ, ఏపీ జెన్కో సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న హైడ్రో ప్రాజెక్టుకు, పాయకరావుపేటలో ఫార్మా ఎస్ఈజెడ్లో స్టీల్ ప్లాంట్కు శంకుస్థాపనలు చేస్తారు. ఈ నేపథ్యంలో ఏయూలో జరగాల్సిన బీఈ–బీటెక్ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో సోమ, మంగళవారాల్లో ఏపీ చీఫ్ సెక్రటరీ నీరబ్కుమార్ ప్రసాద్ విశాఖలో సమీక్షించనున్నారు.

'డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయండి'



కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ప్రభుత్వం వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని పీడీఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్కుమార్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని, నవంబర్ మూడో తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు చెప్పిన కూటమి ప్రభుత్వం.. నిరుద్యోగులను వంచించిందని విమర్శించారు. అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్పై మొదటి సంతకం అంటూ హడావుడి చేసిన చంద్రబాబు.. ఇంతవరకూ నోటిఫికేషన్ ఎందుకివ్వలేదన్నారు.

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి


పేరెంట్స్ అసోసియేషన్ డిమాండ్

సాక్షి, అమరావతి: విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏపీ పేరెంట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మలిరెడ్డి కోటారెడ్డి, అధ్యక్షుడు ఎస్.నరహరి, కార్యదర్శి ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024–25 ఫీజుతో పాటు అంతకుముందున్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు అన్ని జిల్లాల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు సంతకాలు చేసిన విజ్ఞాపనను విద్యాశాఖ మంత్రికి పంపించినట్లు వారు తెలిపారు. విద్యాశాఖ మంత్రి ప్రకటించిన రూ.6,500 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేసి, తల్లిదండ్రుల ఖాతాల్లో జమచేయాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ

పాముపై వేటు.. చేతిపై కాటు

పామును చంపిన వ్యక్తి మృతి



పాము



గుర్రం కిరణ్ (ఫైల్)

మధిర: పామును చంపే ప్రయత్నంలో.. అది కాటు వేయడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఖమ్మం మధిర మండలం దెందుకూరులో శనివారం జరిగిన ఈ సంఘటన వివరాలివి. గ్రామానికి చెందిన గుర్రం కిరణ్ (41) స్థానికంగా రైతు మిరప తోటలో నీళ్లు పెట్టేందుకు కూలికి వెళ్లాడు. పక్క పొలంలో పనిచేస్తున్న కొందరు కూలీలకు రక్తపింజర కనిపించడంతో వారు కేకలు వేశారు. దీంతో సమీపంలోనే ఉన్న కిరణ్ వెళ్లి కొడవలితో పామును చంపేందుకు యత్నించాడు. దీంతో గాయపడిన పాము ఆయన చేతిపై కాటేసింది. ఆ తర్వాత పామును కొట్టి చంపగా.. కిరణ్ను మధిర ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.

సామాన్యులకూ ఒక సీటు

ఎక్స్ప్రెస్ రైళ్లలో మరో రెండు జనరల్ కోచ్లు.. రైల్వే శాఖ నిర్ణయం

సాక్షి, హైదరాబాద్: ఎక్స్ప్రెస్ రైళ్లలో జనరల్ కోచ్ల సంఖ్య పెంచాలని నిర్ణయించిన రైల్వే శాఖ.. ఆ మేరకు ఏర్పాట్లు ప్రారంభించింది. అల్పాదాయ వర్గాల ప్రయాణికుల కోసం ఎక్స్ప్రెస్ రైళ్లలో అదనంగా రెండు జనరల్ క్లాస్ కోచ్లను జత చేస్తున్నారు. దీంతో ఇక నుంచి ప్రతి ఎక్స్ప్రెస్ రైల్కు నాలుగు జనరల్ క్లాస్ కోచ్లు ఉండనున్నాయి. నంబర్ నెల చివరి నాటికి దేశవ్యాప్తంగా వేయి జనరల్ కోచ్లు అందుబాటులోకి రానుండగా.. దక్షిణ మధ్య రైల్వేకు 165 కేటాయించారు. దేశవ్యాప్తంగా అన్రిజర్వ్డ్ కోచ్లలో ప్రయాణికులు కిక్కిరిసిపోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న అంశంపై సాక్షి మీడియా పలు కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే.

- నవంబర్లో దేశవ్యాప్తంగా వేయి బోగీలు
- ద.మ.రైల్వే జోన్కు 165 కోచ్లు అందుబాటులోకి
- వచ్చే రెండేళ్లలో 10 వేల జనరల్ కోచ్లు
- కొంతమేర తీరనున్న అన్రిజర్వ్డ్ ప్రయాణికుల కష్టాలు

అన్నీ ఎల్హెచ్బీ కోచ్లే..

ప్రస్తుతం దేశంలో సంప్రదాయ ఐసీఎఫ్ కోచ్ల తయారీని రైల్వే శాఖ నిలిపేసింది. వాటి స్థానంలో తక్కువ బరువుండే, ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రాణనష్టం తగ్గించే రీతిలో ఉండే ఎల్హెచ్బీ కోచ్లనే తయారు చేస్తోంది. ఈ కోచ్లు తయారీ పెరుగుతున్నాకొద్దీ సంప్రదాయ కోచ్లను తొలగిస్తున్నారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని రైళ్లకు మొత్తం 5,748 కోచ్లున్నాయి. వీటిల్లో ఎల్హెచ్బీ కోచ్ల సంఖ్య 2,181. మొత్తం జోన్ పరిధిలో 272 రైళ్లు ఉంటే, ఎల్హెచ్బీ కోచ్లున్న రైళ్ల సంఖ్య 88. మరో ఏడు జతల రైళ్లకు ఈ ఏడాది ఎల్హెచ్బీ కోచ్లను అమర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా జనరల్ కోచ్లను ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా.. అన్నీ ఎల్హెచ్బీ కోచ్లనే సరఫరా చేస్తున్నారు.

నవంబర్లో వేయి కోచ్లు

నవంబర్ చివరి నాటికి దేశవ్యాప్తంగా ఎక్స్ప్రెస్ రైళ్లకు అదనంగా వేయి జనరల్ కోచ్లు అందుబాటులోకి రానున్నాయి. వచ్చే రెండేళ్లలో దేశవ్యాప్తంగా ఇలా పదివేల కోచ్లు ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. వీటిలో 6 వేలు అన్రిజర్వ్డ్ కోచ్లు కాగా.. మిగతా 4 వేలు నాన్ ఏసీ స్లీపర్ కోచ్లు ఉండనున్నాయి. రెండేళ్లలో అందుబాటులోకి వచ్చే జనరల్ కోచ్లలో అదనంగా రోజుకు మరో 8 లక్షల మంది ప్రయాణించగలరని అంచనా.



'ఏసీ'భారం.. జనరల్ 'ఘోరం'

రైళ్లలో జనరల్ బోగీల్లో ప్రయాణికుల కష్టాలపై ఈ ఏడాది జూలై 31న 'ఏసీ' భారం.. జనరల్ 'ఘోరం' శీర్షికతో సాక్షి ప్రచురించిన గ్రౌండ్ రిపోర్ట్ కథనం..

అవసరమైతే రిజర్వ్డ్ కోచ్లు తగ్గించి..

ఏసీ కోచ్ల సంఖ్య పెంచుతూ జనరల్ కోచ్ల సంఖ్య తగ్గిస్తున్నారంటూ కొంతకాలంగా రైల్వే శాఖపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీంతో రైల్వేశాఖ.. ప్రత్యక్ష కార్యాచరణ ప్రారంభించింది. అన్రిజర్వ్డ్ కోచ్లలో నిలబడేందుకు కూడా స్థలం లేక ప్రయాణికులు టాయిలెట్ల వద్ద కూర్చుని ప్రయాణిస్తున్న వాస్తవాలను గుర్తించింది. దీంతో వెంటనే జనరల్ కోచ్ల సంఖ్య పెంచాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఎల్హెచ్బీ కోచ్లతో నడుస్తున్న ఎక్స్ప్రెస్ రైళ్లకే ఈ నిర్ణయం వర్తించనుంది. క్రమంగా ఐసీఎఫ్ కోచ్ల స్థానంలో ఎల్హెచ్బీ కోచ్లతో నడిచే రైళ్లకు జనరల్ కోచ్ల సంఖ్య పెంచుతారు. ఒక ఎక్స్ప్రెస్ రైలులో 24 కోచ్లుంటాయి. వాటిల్లో రెండు జనరల్ కోచ్లుంటాయి. ఇప్పుడు అదనంగా రెండు జనరల్ క్లాస్ కోచ్లను అనుసంధానించటం కుదరదు. చేరిస్తే అప్పుడు ఆ రైలు కోచ్ల సంఖ్య 26కు పెరుగుతుంది. అన్ని రూట్లు అంత పొడవైన రైలు నడిచేందుకు అనువుగా ఉండవు. దీంతో రెండు రిజర్వ్డ్ కోచ్లను తగ్గించి వాటి స్థానంలో రెండు జనరల్ కోచ్లను చేర్చాలని నిర్ణయించారు. ఫలితంగా ఎక్కువ మంది అన్ రిజర్వ్డ్ ప్రయాణికులకు వెసులుబాటు కలుగుతుంది.

అంకెల్లో భారత రైల్వే



- 4 ప్రపంచంలో అతిపెద్ద రైల్వే వ్యవస్థల్లో భారత్ స్థానం
- 2023 నాటికి మొత్తం రైల్వే ట్రాక్ 1,32,310 కి.మీ
- రైల్వేలో మొత్తం ఉద్యోగులు 12 లక్షల మందికి పైగా
- ఇండియన్ రైల్వేలో మొత్తం జోన్లు 17
- దేశంలో మొత్తం రైల్వే స్టేషన్లు 7,325
- దేశంలో రోజూ నడుస్తున్న ప్యాసింజర్ రైళ్లు 13,000
- దేశంలో రైళ్లలో రోజూ ప్రయాణిస్తున్న ప్రయాణికులు 2.40 కోట్ల మంది
- రోజూ దేశంలో నడుస్తున్న రైళ్లలో ప్యాసింజర్ కోచ్ల సంఖ్య 84,863
- 2024 మార్చి నాటికి (2023–24) ఇండియన్ రైల్వే ఆదాయం 2.40 లక్షల కోట్లు
- రోజువారీ రైల్వే ఆదాయం రూ.600 కోట్లు
- దేశంలో రోజూ నడుస్తున్న సరుకు రవాణా రైళ్లు 8,000
- 2024 అక్టోబర్ నాటికి దేశంలో నడుస్తున్న వందే భారత్ రైళ్లు 66
- వచ్చే మూడేళ్లలో ప్రవేశపెట్టనున్న వందే భారత్ రైళ్ల సంఖ్య 400
- 2024, మార్చి నాటికి దేశంలో విద్యుత్ రైల్వే మార్గాలు 62,119 కి.మీ
- రైలు ప్రమాదాలను నివారించడానికి ఇప్పటిదాకా కవచ్ను ఏర్పాటు చేసిన రైల్వే ట్రాక్ 37 వేల కి.మీ
- 2023–24 లెక్కల ప్రకారం సగటున ఆన్లైన్లో రోజుకు బుక్ అవుతున్న రైల్ టికెట్లు 12.38 లక్షలు
- ఆన్లైన్లో నిమిషానికి బుక్ అవుతున్న రైల్ టికెట్లు 28,000
- రోజుకు రైళ్లలో అందిస్తున్న భోజనాలు 16 లక్షలు
- కేటరింగ్ ద్వారా ఆదాయం రూ.1,947.19 కోట్లు
- ఐఆర్సీటీసీ యాప్ డౌన్లోడ్ చేసుకున్నవారు 12.21 కోట్లు

కష్టజీవులను కబళించిన మృత్యుశకటం

ఎనిమిది మంది వ్యవసాయ కూలీల దుర్మరణం




ఘటన స్థలంలో కూలీల మృతదేహాలు

గార్లదిన్నె: వారంతా వ్యవసాయ కూలీలు.. రెక్కాడితేగానీ డొక్కాడని నిరుపేదలు. రోజూ మాదిరిగానే ఉదయాన్నే పనులకు వెళ్లారు. పనులు ముగించుకుని ఆటోలో ఇంటికి వెళ్తుండగా ఆర్టీసీ బస్సు రూపంలో మృత్యుశకటం కబళించింది. ఈ ఘటనలో ఎనిమిది మంది దుర్మరణం చెందగా.. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అనంతపురం జిల్లా గార్లదిన్నెకు సమీపంలోని 44వ నంబరు జాతీయ రహదారిపై శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి..

పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన 12 మంది వ్యవసాయ కూలీలు గార్లదిన్నె మండలం తిమ్మంపేట వద్ద అరటి తోటలో ఎరువు వేసే పనికోసం ఉదయమే ఆటోలో వచ్చారు. అక్కడ పని ముగించుకుని మధ్యాహ్నం ఇంటికి తిరుగు పయనమయ్యారు. తలగాచిపల్లి క్రాస్ వద్ద ఆటో గార్లదిన్నె వైపునకు మలుపు తీసుకుంటుండగా.. అదే సమయంలో అనంతపురం నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలపెద్దయ్య అలియాస్ తాతయ్య (55), చిన్ననాగమ్మ (48) రామాంజినమ్మ (47), పెద్ద నాగమ్మ (60) అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో నుంచి రోడ్డు మీద పడి తీవ్రగాయాలతో హాహాకారాలు, ఆర్తనాదాలు చేస్తున్న కూలీలను స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్ఐ గౌస్ మహమ్మద్ బాషా తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనాల్లో అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్ననాగన్న (55), జయరాముడు (48), కొండమ్మ (50), ఈశ్వరయ్య మృతిచెందారు. లక్ష్మీదేవి, పెద్దులమ్మ, రామాంజినమ్మ, గంగాధర్, ఆటో డ్రైవర్ నీలకంఠ తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నారు. మృతుల్లో చిన్ననాగన్న–చిన్ననాగమ్మ, ఈశ్వరయ్య–కొండమ్మ దంపతులు. ఒకేరోజు ఎనిమిది మంది మృతిచెందడం, ఐదుగురు గాయపడడంతో ఎల్లుట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అనంతపురం ప్రభుత్వాస్పత్రి వద్ద బాధిత కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ ప్రమాదంపై గార్లదిన్నె పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ జగదీష్, అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు తదితరులు పరిశీలించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించనున్నట్లు కలెక్టర్ వినోద్కుమార్ తెలిపారు.

చంద్రబాబు దిగ్భ్రాంతి

సాక్షి, అమరావతి: అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం తలగాచిపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఎనిమిది మరణించడంపై విచారం వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం కూలి పనులకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి: వైఎస్ జగన్

అనంతపురం జిల్లాలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం తలగాచిపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఎనిమిది మంది మరణించారు. వీరంతా కూలి పనులకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాలకు వైఎస్ జగన్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని.. వారికి అవసరమైన సాయం అందజేయాలని కోరారు.

బొప్పాయి, నిమ్మ, కోకో, టమాటా, ఆయిల్పాం..

ఉత్పాదకతలో ఏపీ టాప్

- మిరప, మామిడి, స్వీట్ ఆరెంజ్, పసుపులో రెండోస్థానం
- రాష్ట్రంలో ఉద్యానసాగు 45.58 లక్షల ఎకరాలు.. ఉత్పత్తి 366.53 లక్షల టన్నులు
- వెల్లడించిన 2023–24 సామాజిక ఆర్థికసర్వే

సాక్షి, అమరావతి: రాష్ట్ర వృద్ధిలో ఉద్యానపంటలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఏపీ ఉద్యానపంటల హబ్గా మారుతోంది. బొప్పాయి, నిమ్మ, కోకో, టమాటా, ఆయిల్పాం ఉత్పాదకతలో దేశంలోనే రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, మిరప, మామిడి, స్వీట్ ఆరెంజ్, పసుపు ఉత్పాదకతలో రెండోస్థానంలో ఉందని 2023–24 సామాజిక ఆర్థికసర్వే వెల్లడించింది. 2023–24లో కొత్తగా 1,43,329 ఎకరాల్లో ఉద్యానపంటల సాగు చేపట్టినట్లు తెలిపింది. ఉద్యానపంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని, ప్రధానంగా రాయలసీమ ప్రాంతం ఉద్యాన హబ్గా తయారవుతోందని పేర్కొంది. రాష్ట్రంలో మొత్తం 45.58 లక్షల ఎకరాల్లో ఉద్యానపంటలు సాగవుతుండగా.. అందులో 43 శాతం (19.50 లక్షల ఎకరాల్లో) రాయలసీమలోనే సాగవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఉద్యానపంటల ఉత్పత్తి 366.53 లక్షల మెట్రిక్ టన్నులుండగా.. అందులో 52 శాతం (189.69 లక్షల మెట్రిక్ టన్నులు) రాయలసీమలోనే ఉత్పత్తి అవుతున్నట్లు వివరించింది. మెట్ట ప్రాంతాల్లో తక్కువ ఆదాయం వచ్చే పంటలకు బదులు ఎక్కువ లాభదాయకమైన ఉద్యానపంటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపింది. ఉద్యానపంటల ఉత్పాదకత, నాణ్యత పెంపుదల కోసం ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా తోటబడి పేరుతో సలహాలు, సూచనలు ఇస్తోందని, అలాగే విపత్తుల్లో దెబ్బతిన్న పంటలకు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకుందని తెలిపింది. 2023–24లో ఉద్యానపంటలు దెబ్బతిన్న 1.31 లక్షల మంది రైతులకు రూ.139.31 కోట్ల ఇన్పుట్ సబ్సిడీ చెల్లించినట్లు వెల్లడించింది. ఏపీ ఉద్యాన పంటల అతిపెద్ద ఎగుమతిదారుగా అవతరించిందని సర్వే తెలిపింది. ఇప్పటివరకు 1,62,071 మెట్రిక్ టన్నులను వివిధ దేశాలకు ఎగుమతి చేసినట్లు తెలిపింది. రాయలసీమలో సేకరణ కేంద్రాలను, ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించింది.

2023-24లో ఉద్యానపంటల సాగువిస్తీర్ణం, ఉత్పత్తి వివరాలు



పంటలు	విస్తీర్ణం (లక్షల ఎకరాలు)	ఉత్పత్తి (లక్షల మెట్రిక్ టన్నులు)
పండ్లు	19.90	200.64
తోటల పంటలు	11.83	58.84
సుగంధద్రవ్యాలు	8.10	20.12
కూరగాయలు	4.70	77.70
పువ్వులు	1.05	9.23
మొత్తం	45.58	366.53

ఉద్యోగులకు ఉద్వాసన

- ఖనిజాభివృద్ధి సంస్థలో 400 మందికిపైగా అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల తొలగింపు
- మూడు రోజుల వ్యవధిలోనే 200 మందిని తొలగించిన కూటమి సర్కారు
- డ్రైవర్లు, అటెండర్లు, జూనియర్ అసిస్టెంట్లే ఎక్కువ మంది
- సుదీర్ఘకాలం నుంచి పని చేస్తున్న వారినీ పక్కన పెట్టిన అధికారులు



సాక్షి, అమరావతి: యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం.. ఆ ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగులపై పగబట్టి భారీగా తొలగింపుల పర్వానికి తెరలేపింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ)లో ఇప్పటివరకు విడతల వారీగా 400 మందికిపైగా అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించింది. గడచిన మూడు రోజుల్లోనే సుమారు 200 మందిని ఉన్నట్టుండి తొలగిస్తూ ఎండీ ప్రవీణ్కుమార్ ఆదేశాలిచ్చారు. ఏపీఎండీసీ ప్రధాన కార్యాలయం, అన్నమయ్య జిల్లాలోని మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టు, ప్రకాశం జిల్లా చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ప్రాజెక్టులో పని చేసే చిరుద్యోగులపై రాజకీయ ముద్రవేసి మరీ ప్రభుత్వం పక్కనపెట్టింది. 20వ తేదీన సుమారు 90 మంది అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సేవలు అవసరం లేదని ఎండీ ఆదేశాలిచ్చారు. అంతకుముందు 18వ తేదీన సుమారు వంద మందికిపైగా అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను తొలగిస్తూ ఆదేశాలిచ్చారు. వీరిలో ఎక్కువ మంది మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టులో పనిచేస్తున్నారు. ఆ తర్వాత విజయవాడలోని ఏపీఎండీసీ ప్రధాన కార్యాలయం, చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ప్రాజెక్టులో పనిచేసేవారు ఉన్నారు. గత ప్రభుత్వంలో నియమించారనే కారణం చూపి వారందరినీ ఉన్న ఫళాన వెళ్లగొట్టారు. అంతకుముందు మరో 200 మందిలో సగం మందికి కాంట్రాక్టు ముగియడంతో పొడిగించకుండా బయటకు పంపారు. కాంట్రాక్టు ఇంకా మిగిలి ఉన్న వారిని సైతం ఏదో ఒక సాకు చూపి తొలగించారు. తొలగింపునకు గురైన వారిలో ఎక్కువ మంది అటెండర్లు, డ్రైవర్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ అసిస్టెంట్లు ఉన్నారు. విజయవాడ ప్రధాన కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల్లో డీఈఓలు, డీపీఓలు, ఇతర క్యాడర్ ఉద్యోగులున్నారు. గత ప్రభుత్వంలో నియమితులైన వారే కాకుండా పదేళ్ల నుంచి పనిచేస్తున్న వారిని కూడా అన్యాయంగా తొలగించినట్టు తెలుస్తోంది.

నిబంధనలకు విరుద్ధం

అవుట్సోర్సింగ్ ఉద్యోగులను ఏ కారణం లేకుండా తొలగించకూడదనే నిబంధనలు ఉన్నా ఉన్నతాధికారులు లెక్క చేయలేదు. వారందరినీ నిబంధనల ప్రకారమే నోటిఫికేషన్ ఇచ్చి, ఇంటర్వ్యూ నిర్వహించి నియమించారు. కార్యాలయంలోనూ, సంబంధిత ప్రాజెక్టుల్లోనూ అవసరాన్ని బట్టి ఈ నియామకాలు జరిపినట్టు ఉద్యోగులు చెబుతున్నారు. కానీ సహేతుకమైన కారణం లేకుండానే రాజకీయ కోణంలో అందరినీ ఒకేసారి పక్కన పెట్టేయడంతో వారంతా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఉద్యోగం తీసేస్తే తమ కుటుంబాలు ఏం కావాలని వాపోతున్నారు.

సీబీఐ దర్యాప్తు ముమ్మరం

- వాల్తేరు డీఆర్ఎం లంచం కేసులో నాలుగో రోజూ విచారణ
- డీఆర్ఎం అనధికార వ్యవహారాలు చూసే ఇద్దరు ఉద్యోగుల ప్రమేయంపై ఆరా
- 27 తర్వాత మరోసారి వచ్చి దర్యాప్తు చేస్తామని వెల్లడి
- అప్పటి వరకు ఫైళ్లను ఎవరూ టచ్ చేయవద్దని ఆదేశం



వాల్తేరు డీఆర్ఎం కార్యాలయం

సాక్షి, విశాఖపట్నం: వాల్తేరు డీఆర్ఎం సౌరభ్కుమార్ ప్రసాద్ కాంట్రాక్టు సంస్థల నుంచి రూ.25 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడిన కేసు విచారణను సీబీఐ వేగవంతం చేసింది. వరుసగా నాలుగో రోజు శనివారం ఏడీఆర్ఎం పేషీలో ఉద్యోగులు, అధికారులను సీబీఐ బృందం విచారించింది. డీఆర్ఎం అనధికార వ్యవహారాలను పర్యవేక్షించే ఇద్దరు ఉద్యోగులపై సీబీఐ ఆరా తీసింది. ప్రొటోకాల్–స్పోర్ట్స్ విభాగంలో ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగి ఒకరు డీఆర్ఎం వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించేవారు. ఫైళ్ల లావాదేవీలు పూర్తి చేసే విషయంలో ముందుగా సదరు ఉద్యోగితో సంప్రదింపులు జరిగేవి. ఎవరైనా విదేశీ కరెన్సీ లంచంగా ఇస్తే అతనే వాటిని మార్పిడి చేసేవారని సమాచారం. ఈ విషయాలపైనా సీబీఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. అదే విధంగా డీఆర్ఎం అక్రమ వ్యవహారాలను దగ్గరుండి చక్కబెట్టే ఒక గ్రూప్–4 ఉద్యోగి పాత్రపైనా సీబీఐ అధికారులు అనుమానాలు వ్యక్తం చేసి విచారించారు. మొత్తం మెకానికల్, ఇంజినీరింగ్, మెడికల్తోపాటు 8 విభాగాల ఉద్యోగులను ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రశ్నించారు. అనంతరం 'కేసు దర్యాప్తులో ఉంది. గత డీఆర్ఎం సౌరభ్కుమార్ ప్రసాద్ ఆమోదించిన, ఆమోదించబోయే ఫైళ్లను ఎవరూ కదిలించొద్దు. మేం ఈ నెల 27 తర్వాత వచ్చి పూర్తిగా పరిశీలించిన తర్వాత నిర్ణయం చెబుతాం' అని సీబీఐ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు డీఆర్ఎం లంచాల వ్యవహారంలో ఓ సీనియర్ అధికారి పాత్ర కూడా ఉన్నట్లు తెలుస్తోంది. సదరు అధికారిని కూడా విచారించేందుకు సీబీఐ సిద్ధమవుతోంది.

కొన్ని ఫైళ్లు స్వాధీనం

ఈ కేసులో ఇప్పటికే డీఆర్ఎం కార్యాలయంతోపాటు విశాఖ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న డీఆర్ఎం బంగ్లాలోను సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించి పలు కీలక ఫైళ్లు స్వాధీనం చేసుకున్నారు. డీఆర్ఎం లంచం తీసుకుంటూ దొరకడానికి కారణమైన సంస్థలతోపాటు ఇంకా ఏ సంస్థలకైనా అనుకూలంగా టెండర్లలో మార్పులు చేయడం, పెనాల్టీ తగ్గించడం వంటి వ్యవహారాలకు పాల్పడి ఉండవచ్చని సీబీఐ అధికారులు అనుమానిస్తున్నారు. అందుకే ప్రతి టెండర్ ఫైల్ను పరిశీలించాలని నిర్ణయించారు. సౌరభ్కుమార్ వాల్తేరు డీఆర్ఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఏయే ఫైళ్లపై సంతకాలు చేశారన్న విషయాలపై పూర్తిస్థాయిలో ఈ నెల 27వ తేదీ తర్వాత దర్యాప్తు చేయనున్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా

ప్రత్యేక శిబిరాలను పరిశీలించిన సీఈవో వివేక్ యాదవ్



సాక్షి, అమరావతి: కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ–2025లో భాగంగా ఈనెల 23, 24 తేదీల్లో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని బిషప్ అజరయ్య ఉన్నత పాఠశాల, విజయవాడ తూర్పు నియోజకవర్గం పరిధిలోని మాంటిస్సోరి మహిళా డిగ్రీ కళాశాలలోని ప్రత్యేక శిబిరాలను శనివారం సీఈవో వివేక్ యాదవ్, జిల్లా ఇన్ఛార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా తదితరులతో కలిసి పరిశీలించారు. కొత్తగా ఓటు నమోదుతో పాటు సవరణలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్లో నమోదు ప్రక్రియను పరిశీలించారు. బీఎల్వో రిజిస్టర్ను పరిశీలించి.. సహాయ ఎలక్టోరల్ అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్వోలకు ఓటర్ల జాబితాకు సంబంధించిన వివిధ అంశాలపై మార్గనిర్దేశనం చేశారు. 18–19 ఏళ్ల యువత నుంచి ఓటరు నమోదు అర్జీలు స్వీకరించారు. క్యాంపుల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. శని, ఆదివారం రెండు రోజుల పాటు పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక శిబిరాలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవలందిస్తాయని, బీఎల్వోలు అర్జీలు స్వీకరిస్తారని.. ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


అనంతపురం జిల్లా లేపాక్షిలోని బీసీ సంక్షేమ వసతిగృహంలో ఆరుబయట అపరిశుభ్ర వాతావరణంలో భోజనం చేస్తున్న విద్యార్థులు


మడుగు మధ్య శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం ఎస్సీ బాలికల వసతి గృహం


ఎన్టీఆర్ జిల్లా గుణదలలోని బాలుర వసతి గృహంలో అపరిశుభ్రంగా మరుగుదొడ్డి


చిత్తూరు సంజయ్‌గాంధీ నగర్‌లోని గిరిజన బాలుర వసతి గృహంలో కిటీలకు మెష్‌లు లేని వైనం


విజయనగరం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతిగృహం దుస్థితి..


ఏలూరు సమీపంలోని వట్లూరు బాలికల వసతి గృహంలో ప్లేట్లు శుభ్రం చేసుకునేందుకు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

అన్నమో రామ‘చంద్రా’..

సమస్యల వలయంలో సం‘క్షామ’ హాస్టళ్లు

3 నెలలుగా మెస్ చార్జీలూ విడుదల చేయని సర్కార్

అప్పులు చేసి అరకొరగా సరుకులు కొంటున్న వార్డెన్లు

సాక్షి, అమరావతి/సాక్షి నెట్‌వర్క్

మానవత్వం లేని కూటమి సర్కారు తీరుతో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, గురుకులాలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఓ వైపు చలి వణికిస్తుండగా, మరోవైపు పిల్లలకు సరైన భోజనం కరువైంది. చాలా చోట్ల మరుగుదొడ్లు, మంచి నీటి సమస్యతో విద్యార్థులు అల్లాడిపోతున్నారు. వారికి క్రమం తప్పకుండా ఇవ్వాల్సిన వస్తువులతో పాటు కాస్మోటిక్, మెస్ చార్జీలు విడుదల చేయడం లేదు. ఈ దిశగా కూటమి పార్టీల నేతలు ఎన్నికల ముందు హామీలు గుప్పించి ఐదు నెలలైనా అమలుకు నోచుకోలేదు. ఫలితంగా రాష్ట్రంలో 3,836 హాస్టళ్లు, గురుకులాల్లో చదివే 6,34,491 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ తదితర పేద వర్గాల విద్యార్థులతోపాటు వాటిలో పని చేస్తున్న 36,537 మంది ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ‘సాక్షి’ పరిశీలనలో వెల్లడైంది. ప్రతి సంక్షేమ హాస్టల్, గురుకులాల్లో చదివే ఒక్కో విద్యార్థికి ఏటా స్కూళ్లు ప్రారంభమయ్యే సమయంలో ఒక దుప్పటి, ఒక కార్పెట్, రెండు టవళ్లు, ప్లేటు, గ్లాసు, బౌలు, ట్రంకు పెట్టె ఇవ్వాలి. ఐదు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఒక్కొక్కరికి రోజుకు రూ.46 చొప్పున డైట్ బిల్లు (మెస్ చార్జీలు) ఇవ్వాలి. మూడు నెలలు (ప్రస్తుతం నాల్గవ నెల)గా ఈ బిల్లులు పెండింగ్ పెట్టడంతో హాస్టల్, గురుకులాల నిర్వాహకులే చేతి నుంచి డబ్బులు పెట్టుకుని నెట్టుకొస్తున్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన కాస్మోటిక్ చార్జీలు, బార్బర్ ఖర్చులను తల్లుల ఖాతాలకు జమ చేయాల్సి ఉంది. ప్రతి నెల ఇవ్వాల్సిన కాస్మోటిక్ చార్జీలు సైతం ఐదు నెలలుగా పెండింగ్‌లో పెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం కంటింజెంట్ బిల్లులు కూడా విడుదల చేయలేదు. ఈ నిధులను స్టేషనరీ, నిత్యావసర వస్తువులు, హెల్త్ కిట్స్, రిపేర్లు వంటి అత్యవసరమైన వాటికి ఖర్చు పెడతారు. ఒక్కొక్క హాస్టల్, గురుకులానికి నెలకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు కంటింజెంట్ అవసరాలు ఉంటాయి.

నీళ్ల పప్పు.. ఉడికీ ఉడకని అన్నం.. సంక్షేమ హాస్టళ్లలో రోజూ ఇదే మెనూ. ఈ భోజనాన్ని తినలేక పిల్లలు అల్లాడిపోతున్నారు. చలి వణికిస్తోంటే కప్పుకోవడానికి దుప్పట్లు లేక విలవిల్లాడిపోతున్నారు. ఓ వైపు దోమల మోత.. మరో వైపు బయటి నుంచి దుర్గంధం వెదజల్లుతుండటంతో రాత్రిళ్లు పడుకోలేకపోతున్నారు. ‘ఇదేంటయ్యా..’ అని పిల్లల తల్లిదండ్రులు వార్డెన్లను ప్రశ్నిస్తే.. ‘మేమేం చేయాలి.. ప్రభుత్వం నుంచి డబ్బులు రావడం లేదు.. ఎన్ని రోజులని మేం అప్పులు చేసి తెచ్చిపెట్టాలి? ఇప్పటికే చాలా వరకు అప్పులు చేశాం.. ఆ అప్పు తీరిస్తేనే కొత్తగా సరుకులు ఇస్తామని కిరాణా కొట్ల వాళ్లు చెబుతున్నారు. పై ఆఫీసర్లకు రోజూ పరిస్థితి చెబుతూనే ఉన్నాం. వారు అంతా విని ఫోన్ పెట్టేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దుప్పట్లు కూడా ఇవ్వలేదు. అవన్నీ పక్కన పెట్టినా.. కనీసం మెస్ చార్జీలన్నా సమయానికి ఇవ్వాలి కదా..’ అంటూ వాపోతున్నారు. వార్డెన్లే ఇలా మాట్లాడుతుంటే తల్లిదండ్రులు బిక్కమోహం వేసుకుని చూడాల్సిన దుస్థితి. సరిగ్గా ఐదు నెలలకు ముందు వరకు వారంలో రోజుకొక మెనూతో చక్కటి భోజనం తిన్న విద్యార్థులు ఆ రోజులు గుర్తు చేసుకుంటూ.. ప్రస్తుత పరిస్థితిపై వాపోతున్నారు.

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

అంతటా అవే సమస్యలే..

- ఉమ్మడి కృష్ణా జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందడం లేదు. చాలా చోట్ల అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. మంచి నీరు సరిగా ఉండదు. మచిలీపట్నంలోని సాంఘిక సంక్షేమ శాఖ సమీకృత బాలుర వసతి గృహంలో ఆర్వో ప్లాంట్ మూలన పడింది. బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో 88 మంది విద్యార్థినిలు నేల మీదే పడుకుంటున్నారు. వీరికి కనీసం దుప్పట్లు కూడా పంపిణీ చేయలేదు. అవనిగడ్డ ఎస్సీ బాలికల వసతి గృహంలో మే నుంచి కాస్మటిక్స్ ఛార్జీలు ఇవ్వ లేదు. ఏ ఒక్క హాస్టల్‌లోనూ సీసీ కెమెరాలు, ఫెన్సింగ్ ఏర్పాటు చేయలేదు.
- గుంటూరు నగరంలోని ఎస్సీ, బీసీ, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు కరువయ్యాయి. మార్చి నుంచి సంక్షేమ హాస్టళ్లకు డైట్ ఛార్జీలు రాలేదు. దీంతో వార్డెన్లు అప్పు తీసుకువచ్చి విద్యార్థినులకు ఆహారం పెట్టాల్సిన పరిస్థితి. జూన్ నెలలో ఇవ్వాల్సిన దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు ఇంత వరకు ఇవ్వలేదు.
- ఒంగోలు జిల్లాలోని చాలా వరకు హాస్టళ్లలో మెనూ సక్రమంగా అమలు చేయడం లేదు. వారంలో 6 సార్లు గుడ్డు ఇవ్వాల్సి ఉండగా ఒక్కరోజుతో సరిపెడుతున్నారు. ప్రతి రోజూ పాలు అందించాల్సి ఉండగా పట్టించుకోవడం లేదు. ఈ పరిస్థితిలో కనిగిరి ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం-2లో 45 మందికి గాను ముగ్గురు పిల్లలే హాస్టల్లో ఉన్నారు. పామూరు పట్టంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో 30 మందికి గాను ఒక్క విద్యార్థి మాత్రమే కనిపించాడు. గిద్దలూరు బేస్తవారిపేటలోని బీసీ హాస్టల్‌లో వాచ్‌మెన్, అటెండర్‌లే వంట చేస్తున్నారు.
- ఏలూరు జిల్లాలోని హాస్టళ్లలో చలికి తట్టుకోలేక చాలా మంది పిల్లలు హాస్టల్ వదిలి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. దెందులూరు మండలం కొవ్వలిలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో 400 మంది విద్యార్థులకు ఇప్పుడు 50 మంది మాత్రమే ఉన్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని హాస్టళ్లలో పారిశుద్ధ్యం బాగోలేక విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు.
- కాకినాడ జిల్లాలోని పలు సంక్షేమ హాస్టళ్లలో భద్రతా లోపం కొట్టొచ్చినట్టు కనిపించింది. అధ్వాన పారిశుద్ధ్యం వల్ల పందులు, దోమలతో సావాసం అన్నట్టుగా పరిస్థితి ఉంది. ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం గురుకుల పాఠశాల ప్రాంగణం అధ్వానంగా తయారైంది. సామర్లకోట బీసీ బాలికల వసతి గృహం చుట్టూ తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. పిఠాపురం బైపాస్ రోడ్డులో ఉన్న బాలికల సంక్షేమ హాస్టల్లో భద్రత కరువైంది. చివరకు బాలికలు దుస్తులు మార్చుకునే సౌకర్యం కూడా లేదు. రాత్రి పూట విద్యుత్ పోయిందంటే హాస్టల్‌లో అంధకారమే.
- విజయనగరం జిల్లా కేంద్రంలో కాటవీధిలోనున్న బీసీ సంక్షేమ వసతి గృహంలో కోండ్రు సాంబశివరావు అనే విద్యార్థి ఇటీవల మృత్యువాతపడ్డాడు. కారణమేమిటో ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే ఉంది. ఈ ఘటనతో ఇళ్లకు వెళ్లిపోయిన విద్యార్థుల్లో చాలా మంది మళ్లీ తిరిగి హాస్టల్‌లో అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో గత మూడు నాలుగు నెలల్లో 8 మంది విద్యార్థులు అనారోగ్య సమస్యలతో మరణించారు.
- విశాఖపట్నం జిల్లాలో కాస్మొటిక్ చార్జీలు ఇవ్వలేదు. అధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశంపై నివేదికలు పంపిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అనకాపల్లి జిల్లాలో బాలికల హాస్టళ్లన్నింటిలో సీసీ కెమెరాల్లేవు. విద్యార్థులకు దోమ తెరలు, దుప్పట్లు, జంబుకానాలు ఇవ్వలేదు. అల్లూరి జిల్లాలోనూ అదే పరిస్థితి.
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రాతినిధ్యం వహిస్తోన్న శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో కనీస వసతులు కరువయ్యాయి. గతేడాది కంటే విద్యార్థుల సంఖ్య తగ్గింది.
- మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్వగ్రామమైన కర్నూలు జిల్లా లద్దగిరిలో బాత్‌రూమ్‌లు లేక పిల్లలు ఆరు బయట స్నానాలు చేస్తున్నారు. కోసిగిలో పందుల బెడద తీవ్రంగా ఉంది. నంద్యాలలోని ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహాల్లో నీటి సౌకర్యం లేదు. విద్యార్థులు బహిర్భూమికి ముళ్ల పొదలు, రైల్వే ట్రాక్ వద్దకు వెళుతున్నారు. శ్రీశైలం, సున్నిపెంట వసతి గృహాలకు ప్రహరీ లేదు. ఈ హాస్టళ్లు నల్లమల అభయారణ్యం పరిధిలో ఉన్నందున అడవి జంతువులు ఎప్పుడు దాడి చేస్తాయోనని విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల పలుమార్లు వసతి గృహాలకు సమీపంలో చిరుతలు సంచరించాయి. ప్యాపిలి ఎస్సీ వసతి గృహంలో మంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. పాణ్యంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో మంచి నీటి సమస్య ఉంది.
- చిత్తూరులో ఎస్సీ ప్రీ మెట్రిక్ వసతి గృహంలో కుక్, కామాటి, వార్డెన్ లేరు. వాచ్‌మెన్ బంధువులతో అనధికారికంగా వంటలు వండిస్తున్నారు. జిల్లాలోని చాలా హాస్టళ్లలో వార్డెన్లు చేతి నుంచి ఖర్చు చేస్తూ నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పుడు తిరిగి తీసుకుంటామని చెబుతున్నారు. చౌడేపల్లిలో మరుగుదొడ్లు సహా వసతి గృహాన్ని బాలురే శుభ్రం చేసుకుంటున్నారు. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలోని బీసీ, ఎస్టీ వసతి గృహాల్లో మరుగు దొడ్లకు నీటి సౌకర్యం లేదు. నిధుల లేమితో తిరుపతిలోని హాస్టళ్లలో ఐదు నెలలుగా మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదు.

వివిధ హాస్టళ్లలో విద్యార్థుల వివరాలు

విభాగం	సంస్థలు	విద్యార్థులు
సాంఘిక సంక్షేమ వసతి గృహాలు (ఎస్‌డబ్ల్యూహెచ్)	1,051	89,237
గిరిజన సంక్షేమ వసతి గృహాలు (టిడబ్ల్యూహెచ్)	550	1,27,286
బీసీ సంక్షేమ హాస్టళ్లు (బీసీడబ్ల్యూహెచ్)	1,156	95,954
మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు (ఎండబ్ల్యూహెచ్)	16	599
సాంఘిక సంక్షేమ గురుకులాలు (ఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్)	190	1,03,737
గిరిజన గురుకులాలు (టీడబ్ల్యూఆర్‌ఈఐఎస్)	199	53,467
బీసీ గురుకులాలు (ఎంజేపీబీసీఆర్‌ఈఐఎస్)	116	39,245
ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఏపీఆర్ఎస్)	61	22,954
కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీఆర్‌ఈఐఎస్)	497	1,02,012

కడుపు నిండా భోజనం కరువు..


ఎన్టీఆర్ జిల్లా గుణదలలోని బాలుర వసతి గృహంలో పాడైపోయిన అన్నం

ప్రభుత్వం మూడు నెలలుగా డైట్ చార్జీలు ఇవ్వక పోవడంతో హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు ఎలా భోజనం పెట్టాలో తెలియక వార్డెన్లు తలలు పట్టుకుంటున్నారు. సరుకులను అప్పుపై తెచ్చి వంట చేయించడం కష్టంగా మారిందని వాపోతున్నారు. పెద్ద మొత్తంలో సరుకులను అప్పుగా ఇవ్వడానికి దుకాణదారులు ముందుకు రావడం లేదని గ్రామీణ ప్రాంత హాస్టల్, గురుకులాల వార్డెన్లు చెబుతున్నారు. ఈ పరిస్థితిలో విద్యార్థులకు అందించే ఆహారంలో పూర్తిగా నాణ్యత కరువైంది. నీళ్ల చారు, నాసిరకం అన్నంతో కడుపు నింపుకోవాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే సమస్యలు.. ఆపై ఆకలి కేకలతో హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా మారింది. మరో వైపు భద్రత కరువైంది. ఎవరు పడితే వారు హాస్టల్ ప్రాంగణంలో వచ్చి పోతుంటారు. ఎవరు వస్తున్నారో.. ఎందుకు వస్తున్నారో అడిగే నాథుడే ఉండడు. ఈ సమస్యలన్నింటినీ ప్రస్తావిస్తూ ఇటీవల హైకోర్టు ప్రాథమికంగా పలు మార్గదర్శకాలు సూచిస్తూ ఆదేశించినప్పటికీ ప్రభుత్వంలో చలనం రాలేదు.

హైకోర్టు సూచించిన ప్రాథమిక మార్గదర్శకాలు ఇలా..



- హాస్టల్ భవనం చుట్టూ సోలార్ ఎలక్ట్రిక్ ఫెన్సింగ్‌తో ప్రహరీ నిర్మించాలి. తప్పనిసరిగా గేటు ఏర్పాటు చేయాలి.
- హాస్టల్ ప్రాంగణంలో రాకపోకలను పర్యవేక్షించడంతో పాటు వాటిని ఎంట్రీ, ఎగ్జిట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలి.
- హాస్టల్ ప్రవేశ మార్గం, కారిడార్లు, కామన్ ఏరియాలు వంటి చోట్ల విద్యార్థుల వ్యక్తిగత గోపత్యకు భంగం కలగకుండా సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అనధికారికంగా ఆ కెమెరాలను ఆపరేట్ చేయకుండా చర్యలు తీసుకోవాలి.
- మరుగుదొడ్లను శుభ్రంగా నిర్వహించాలి. తగిన నీటి సదుపాయం కల్పించాలి.
- భద్రతా సిబ్బంది సహా మొత్తం సిబ్బంది నేపథ్యాన్ని సమగ్రంగా పరిశీలన చేయాలి. తరచూ శిక్షణ, అవగాహన సెషన్లు ఏర్పాటు చేయాలి.
- సిబ్బంది ముఖ్యంగా ఆడ పిల్లలతో సన్నిహితంగా మెలిగే వారికి లింగ సమానత్వం గురించి, సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా తగిన శిక్షణ ఇవ్వాలి. తద్వారా సమస్య ఏదైనా ఎదురైనప్పుడు ఆడ పిల్లలు ధైర్యంగా ముందుకు వచ్చే సురక్షిత వాతావరణం కల్పించడం సాధ్యమవుతుంది.
- సిబ్బందికి స్పష్టమైన ప్రవర్తనా నియమావళిని నిర్దేశించాలి. దుష్ప్రవర్తన, అసభ్య ప్రవర్తన, వేధింపులకు ఆస్కారం లేకుండా చూడాలి. ప్రవర్తనా నియమావళిని అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలి.
- హాస్టల్ వాతావరణానికి అలవాటు పడేలా, వ్యక్తిగత సమస్యల నుంచి బయట పడేలా ఆడ పిల్లలకు మానసిక వైద్యులను అందుబాటులో ఉంచాలి.

ఆత్మరక్షణకు వర్క్‌షాపులు నిర్వహించండి

- హాస్టళ్లన్నీ జాతీయ శిశు సంరక్షణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ప్రతి చోట పోక్సో చట్టం అమలయ్యేలా చూడాలి. పోక్సో చట్టం కింద విధించే శిక్షల గురించి అందరికీ కనిపించే చోట పోస్టర్లు ఏర్పాటు చేయాలి. ఎలాంటి భయం, ఆందోళన లేకుండా ఫిర్యాదు చేసేలా వ్యవస్థ ఉండాలి.
- తల్లిదండ్రులు, స్థానిక అధికారులు, విద్యా నిర్వాహకులు కలిసి ఆడ పిల్లలకు మద్దతుగా నిలిచే వ్యవస్థను సృష్టించాలి. ఆడ పిల్లలు తమను తాము రక్షించుకునేందుకు వీలుగా ఆత్మరక్షణకు సంబంధించిన వర్క్‌షాపులను తరచూ నిర్వహించాలి. దీని వల్ల అభద్రతా పరిస్థితుల్లో ఆడ పిల్లలు మనోస్థైర్యంతో ధైర్యంగా ఉండే అవకాశం ఉంటుంది.
- హాస్టళ్లలో సమ వయస్కులతో బృందాలను ఏర్పాటు చేయాలి. తద్వారా విపత్కర పరిస్థితుల్లో ఒకరి బాగోగులు మరొకరు చూసుకునే అవకాశం ఉంటుంది. భద్రత చర్యలు సమర్థవంతంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలి. లోపాలు ఉంటే గుర్తించి సరిచేయాలి.
- హాస్టళ్లలో ఉండే విద్యార్థులతో పాటు వారి కుటుంబాల నుంచి ఎప్పటికప్పుడు అభిప్రాయాలు తెలుసుకుంటూ ఉండాలి. తద్వారా మెరుగైన ఏర్పాట్లు చేయడానికి ఆస్కారం ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో సాయం చేసేందుకు వీలుగా చట్టాన్ని అమలు చేసే సంస్థలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఉండాలి.

ఈ చర్యలన్నింటి ద్వారా రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఆడపిల్లల భద్రతకు పెద్దపీట వేసినట్లు అవుతుంది. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా సమగ్ర ఆదేశ పూర్వక మార్గదర్శకాల రూపకల్పనకు వీలుగా ఈ తీర్పు కాపీని మహిళ, శిశు సంక్షేమ శాఖకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశిస్తున్నాం.

ప్రొద్దుటూరు కేసులో వర్రాకి బెయిల్

- చిత్తూరులో జగన్‌కృష్ణ అరెస్టు
- స్టేషన్ బెయిల్‌పై విలియం కేరీ విడుదల


స్టేషన్ బెయిల్‌పై బయటకు వచ్చిన విలియం కేరీ

ప్రొద్దుటూరు క్రైం/చిత్తూరు అర్బన్/ఆకివీడు: సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో నమోదైన కేసులో వర్రా రవీంద్రారెడ్డికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసుకు సంబంధించి కడప సెంట్రల్ జైల్లో ఉన్న రవీంద్రారెడ్డిని పీటీ వారెంట్‌పై ఇక్కడి వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేసి శనివారం ప్రొద్దుటూరు కోర్టులో హాజరుపరిచారు. సొంత పూచికత్తుపై మేజిస్ట్రేట్ బెయిల్ మంజూరు చేశారు. సీఎం, డిప్యూటీ స్పీకర్లపై అసభ్యకర పోస్టులు పెట్టారన్న కేసులో నంద్యాల జిల్లా మహానంది మండలంలోని యు.బండపల్లెకు చెందిన జగన్‌కృష్ణను చిత్తూరు టూ టౌన్ పోలీసులు పీటీ వారెంట్‌పై పార్వతీపురం జిల్లా బొబ్బిలిలో అరెస్టు చేశారు. మరోవైపు పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలంలోని చినమిల్లిపాడుకు చెందిన సోషల్ మీడియా యాక్టివిస్టు విలియం కేరీకి శుక్రవారం భీమవరం వన్‌టౌన్ పోలీసులు సెక్షన్ 41ఏ కింద నోటీసు ఇచ్చి స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు.

విజన్-2047లో కౌలురైతుల ప్రస్తావనేది?

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం

సాక్షి, అమరావతి/కృష్ణలంక(విజయవాడతూర్పు) : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విజన్-2047 పత్రంలో పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదారులకు, వ్యాపార, సంపన్న వర్గాలకు ఉపయోగపడే అంశాలనే పొందుపరిచారని, దీనివల్ల కౌలు రైతాంగానికి ఒరిగేదేమిటని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రశ్నించింది. ఈ విజన్‌లోని అంశాలన్నీ ఊహాతీతమైనవని కొట్టిపారేసింది. చంద్రబాబు గతంలో ప్రకటించిన విజన్-2020 ఫలితాలు ఏమిటో చెప్పాలని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.కాటమయ్య, పి.జమలయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఆరునెలలవుతున్నా ఇంతవరకు కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు పెట్టుబడి సాయం అందించకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి ప్రస్తావనే లేదని.. అలాంటప్పుడు విజన్-2047లో పేర్కొన్న విధంగా రైతుల ఆదాయం ఎలా పెంచగలరని ప్రశ్నించారు. రైతుల ఆదాయం పెంచుతామని చెబుతున్న ప్రభుత్వం పంటల బీమా ప్రీమియం కూడా చెల్లించలేదని ధ్వజమెత్తారు. కల్లబొల్లి కబుర్లు చెప్పి పబ్బంగడిపే విధానానికి స్వస్తి పలకాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఇప్పటి వరకు కౌలురైతుల సంక్షేమం, రక్షణ కోసం కౌలుచట్టం తీసుకురాలేకపోవటం సిగ్గుచేటని మండిపడ్డారు. కాగా ‘విజన్-2047 డాక్యుమెంట్’ చూస్తే ఎంతో అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఊహాలోకంలో తేలియాడుతున్నట్లు ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఎద్దేవా చేశారు. విజయవాడలోని దాసరి భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం 3,200 డాలర్లు ఉందని, అది 2047 నాటికి 42వేల డాలర్లకు పెరుగుతుందని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మన రూపాయి విలువ తగ్గుతోందని, డాలర్ విలువ పెరుగుతోందని, అటువంటప్పుడు వచ్చే 23 ఏళ్లలో తలసరి ఆదాయం ఏకంగా 42వేల డాలర్లకు చేరడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

ఊయలే ఉరితాడైంది

చీర మెడకు చుట్టుకుని బాలుడి మృతి


మృతిచెందిన విద్యార్థి విష్ణువర్ధన్

మదనపల్లె: ఇంట్లో పసిబాలుడి కోసం ఏర్పాటు చేసిన ఉయ్యాల మేనమామకు ఉరిగా మారింది. చీర ఉయ్యాలలో కూర్చుని సరదాగా గుండ్రంగా తిరగడంతో చీర మెడకు బిగుసుకుని ప్రాణాలు కోల్పోయాడు. అన్నమయ్య జిల్లా మదనపల్లె నక్కలదిన్నె ఈద్గా సమీపంలో శనివారం ఈ విషాదఘటన జరిగింది. భవననిర్మాణ కార్మికుడు శంకర, పండ్ల వ్యాపారం చేస్తున్న మంగమ్మ దంపతులకు నలుగురు సంతానం. వారిలో చివరివాడైన విష్ణువర్ధన్ (12) 8వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల వీరి కుమార్తెకు కొడుకు పుట్టాడు. ఆ పసిబిడ్డ కోసం ఇంట్లో చీరతో ఊయల కట్టారు. శనివారం బడి నుంచి వచ్చిన విష్ణువర్ధన్ ఆ చీర ఊయలలో కూర్చుని గుండ్రంగా తిరిగాడు. ఎక్కువ తిరగడంతో చీర అతడి మెడకు చుట్టుకుని బిగుసుకుంది. దీంతో ఊపిరాడక అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఆలస్యంగా గమనించిన కుటుంబసభ్యులు అతడిని వెంటనే ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. వన్‌టౌన్ ఎస్‌ఐ అన్సర్‌బాషా ఆస్పత్రికి చేరుకుని బాలుడి తల్లిదండ్రులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వారి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి విచారిస్తున్నట్లు తెలిపారు.



నా కుమారుడా, పాపులు నిన్ను ప్రేరేపింపగా ఒప్పకుము.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, కార్తీక మాసం , **తిథి:** బ.నవమి రా.11.38 వరకు, తదుపరి దశమి, **నక్షత్రం:** పుబ్బ రా.12.20 వరకు, తదుపరి ఉత్తర, **వర్జ్యం:** ఉ.7.01 నుండి 8.45 వరకు, **దుర్ముహూర్తం:** ప.3.55 నుండి 4.43 వరకు, **అమృతఘడియలు:** సా.5.26 నుండి 7.32 వరకు.

సూర్యోదయం : 6.13
సూర్యాస్తమయం : 5.20
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

అదిగో పులి... ఇదిగో తోక!

జనతంత్రం



వర్ధెల్లి మురళి



జగన్‌మోహన్ రెడ్డి వ్యక్తిత్వ హననం అనే కార్యక్రమం అంటే యెల్లో మీడియాకు ఎంత మక్కువో, ఎంత మమకారమో అందరికీ తెలిసిన విషయమే! ఆయనపై బురద చల్లడానికి సమయం – సందర్భం అనే విచక్షణ కూడా ఉండదు. జగన్ మోహన్ రెడ్డిపై యెల్లో మీడియాది పూనకం పాలసీ. శరభశరభ అంటూ ఊగిపోవడమే. స్వైర కల్పనలతో పేజీల నిండా చెలరేగిపోవడమే. అదానీలు–అమెరికా న్యాయశాఖ వివాదంలోనూ దానిది అదే వీరంగం. మోకాలుకూ బోడిగుండుకూ ముడిపెట్టే కథనాలు వండి వార్చుతున్నారు. యెల్లో మీడియా ప్రచురిస్తున్న అబ్సర్డ్ పొయెట్రీని వదిలేసి సంఘటనల కదంబాన్ని మాత్రమే పరిశీలిస్తే కామన్‌సెన్స్‌లో అనేక సందేహాలు తలెత్తుతాయి.

సోలార్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) అనేది ఒక కేంద్రప్రభుత్వ సంస్థ. ఈ సంస్థ నుంచి యూనిట్‌కు రూ. 4.50 చొప్పున సౌరవిద్యుత్‌ను కొనుగోలు చేసేటందుకు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నది. అదే సంస్థతో జగన్ ప్రభుత్వం రూ. 2.49కి యూనిట్ చొప్పున కొనే విధంగా ఒప్పందం చేసుకున్నది. ప్రజాధనం దుబారాను భారీగా అరికట్టింది. మరి చంద్రబాబు దుబారా ఒప్పందం ఒప్పు ఎట్లయింది? జగన్ పొదుపు తప్పు ఎట్లయింది?

సౌర విద్యుత్ ఉత్పాదక సంస్థల నుంచి 'సెకీ' కొనుగోలు చేసి, దాన్ని రాష్ట్ర ప్రభుత్వ పంపిణీ సంస్థలకు అమ్ముతుంది. రాష్ట్ర ప్రభుత్వం, దాని పంపిణీ సంస్థలకు, 'సెకీ'కి నడుమనే ఒప్పందాలుంటాయి. అట్లాగే ఉత్పాదక సంస్థలకూ, 'సెకీ'కి మధ్యనా వ్యవహారం నడుస్తుంది. ఈ సంస్థలలో అదానీ పవర్ అనేది కూడా ఒకటి. ఉత్పాదక సంస్థలతో ప్రత్యక్ష సంబంధమే లేని రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అదానీ అనేవాడు లంచాలు ఇవ్వజూపడమేమిటి?

'సెకీ'తో పాటు ప్రైవేట్ ఉత్పత్తిదారుల దగ్గర నుంచి ప్రత్యక్షంగా యూనిట్‌కు రూ. 6.99 పెట్టి అప్పటి చంద్రబాబు ప్రభుత్వం అడ్డగోలుగా కొనుగోలు చేసింది. ప్రజాధనాన్ని ప్రైవేట్ సంస్థలకు దోచిపెట్టినందువల్ల కుంభకోణం జరిగితే అప్పుడే జరిగి వుండాలి కదా!

జగన్ ప్రభుత్వానికి కుంభకోణం మీద దృష్టి ఉంటే 'సెకీ'ని పక్కన పెట్టి, నేరుగా అదానీతోనో ఇంకొకడితోనో ఒప్పందం చేసుకొని ప్రజాధనాన్ని ఎక్కువగా కట్టబెట్టి తద్వారా లబ్ధి పొందే అవకాశం ఉన్నది కదా! ఎందుకట్లా చేయలేదు? అటువంటి ఉద్దేశం లేదనే కదా సారాంశం!

జగన్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న సమయంలోనే ఇంకో నాలుగు రాష్ట్రాలతో కూడా 'సెకీ' ఒప్పందం చేసుకున్నది. తమిళనాడు, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, జమ్ము–కశ్మీర్ రాష్ట్రాల అధికారులకు ఎటువంటి లంచాలు ఇవ్వకుండా ఒక ఏపీ అధికారులకు మాత్రమే ఇవ్వాల్సిన అవసరం అదానీలకు ఎందుకు వస్తుంది? 'సెకీ' మధ్యలో ఉండగా రాష్ట్రాల అధికారులతో అదానీల రాయబేరాలు ఎందుకుంటాయి?

ఒకవేళ అటువంటి రాయబేరాలు జరిగే పరిస్థితే ఉత్పన్నమైతే అందుకు బ్రోకరేజి ఎవరు చేసి ఉండాలి? 'సెకీ'యే కదా! కేంద్రప్రభుత్వ సంస్థ ఇటువంటి లంచాల బ్రోకరేజులు చేస్తుంటే అందుకు వేలెత్తి చూపవలసింది కేంద్రప్రభుత్వ అధినేతనే కదా! మరి యెల్లో మీడియా వేలు అటువైపు ఎందుకు తిరగడం లేదు?

ఈ వ్యవహారానికి సంబంధించి మన మీడియా 'అశ్వత్థామ హతః' అన్నంత ఉచ్చస్వరంతో జగన్‌మోహన్ రెడ్డి పేరు చెబుతూ, 'కుంజరః' అన్నంత నెమ్మదిగా ఇంకో నాలుగు రాష్ట్రాల పేర్లను చెబుతోంది. ఆ రాష్ట్రాలు తీవ్రంగా ఖండించిన తర్వాత మళ్లీ వాటి ప్రస్తావన కూడా తేవడం లేదు. ఎందువలన? ఆ సమయంలో జమ్ము–కశ్మీర్ రాష్ట్రం కేంద్రం ఏలుబడిలోనే ఉన్నది. అదానీ లంచాలు ఎవరికి ముట్టినట్టు?

ఏపీలో జగన్‌మోహన్ రెడ్డి వ్యతిరేక వర్గాలు 'అదిగో పులి' అనగానే 'ఇదిగో తోక' అంటూ పీసీసీ అధ్యక్షురాలు ముందుకు దూకుతున్నారు. ఒప్పందాలు జరిగినప్పుడు ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ముఖ్యమంత్రే అధికారంలో ఉన్నారు. ఆ పులి నిజంగానే ఉంటే ఆ తోకను తాను చూసింది నిజమే అయితే ముందుగా అప్పటి ఛత్తీస్‌గఢ్ పార్టీ నాయకత్వాన్ని సస్పెండ్ చేయాలనీ, కూటమి నుంచి డీఎమ్‌కేను బయటకు పంపించాలనీ డిమాండ్ చేయగలరా?

'సెకీ'తో పాటు ప్రైవేట్ ఉత్పత్తిదారుల దగ్గర నుంచి ప్రత్యక్షంగా యూనిట్‌కు రూ. 6.99 పెట్టి అప్పటి చంద్రబాబు ప్రభుత్వం అడ్డగోలుగా కొనుగోలు చేసింది. ప్రజాధనాన్ని ప్రైవేట్ సంస్థలకు దోచిపెట్టినందువల్ల కుంభకోణం జరిగితే అప్పుడే జరిగి వుండాలి కదా!

జగన్ ప్రభుత్వానికి కుంభకోణం మీద దృష్టి ఉంటే 'సెకీ'ని పక్కన పెట్టి, నేరుగా అదానీతోనో ఇంకొకడితోనో ఒప్పందం చేసుకొని ప్రజాధనాన్ని ఎక్కువగా కట్టబెట్టి తద్వారా లబ్ధి పొందే అవకాశం ఉన్నది కదా! ఎందుకట్లా చేయలేదు? అటువంటి ఉద్దేశం లేదనే కదా సారాంశం!

జగన్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న సమయంలోనే ఇంకో నాలుగు రాష్ట్రాలతో కూడా 'సెకీ' ఒప్పందం చేసుకున్నది. తమిళనాడు, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, జమ్ము–కశ్మీర్ రాష్ట్రాల అధికారులకు ఎటువంటి లంచాలు ఇవ్వకుండా ఒక ఏపీ అధికారులకు మాత్రమే ఇవ్వాల్సిన అవసరం అదానీలకు ఎందుకు వస్తుంది? 'సెకీ' మధ్యలో ఉండగా రాష్ట్రాల అధికారులతో అదానీల రాయబేరాలు ఎందుకుంటాయి?

ఒకవేళ అటువంటి రాయబేరాలు జరిగే పరిస్థితే ఉత్పన్నమైతే అందుకు బ్రోకరేజి ఎవరు చేసి ఉండాలి? 'సెకీ'యే కదా! కేంద్రప్రభుత్వ సంస్థ ఇటువంటి లంచాల బ్రోకరేజులు చేస్తుంటే అందుకు వేలెత్తి చూపవలసింది కేంద్ర ప్రభుత్వ అధినేతనే కదా! మరి యెల్లో మీడియా వేలు అటువైపు ఎందుకు తిరగడం లేదు?

ఈ వ్యవహారానికి సంబంధించి మన మీడియా 'అశ్వత్థామ హతః' అన్నంత ఉచ్చస్వరంతో జగన్‌మోహన్ రెడ్డి పేరు చెబుతూ, 'కుంజరః' అన్నంత నెమ్మదిగా ఇంకో నాలుగు రాష్ట్రాల పేర్లను చెబుతోంది. ఆ రాష్ట్రాలు తీవ్రంగా ఖండించిన తర్వాత మళ్లీ వాటి ప్రస్తావన కూడా తేవడం లేదు. ఎందువలన? ఆ సమయంలో జమ్ము–కశ్మీర్ రాష్ట్రం కేంద్రం ఏలుబడిలోనే ఉన్నది. అదానీ లంచాలు ఎవరికి ముట్టినట్టు?

అమెరికాలోని సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్‌ఈసీ)కు ఓ రెండు ఆకాశరామన్న లేఖలు వచ్చాయట. ఆ లేఖల సారాన్ని ఎస్‌ఈసీ ఫిర్యాదుగా స్వీకరించి న్యాయశాఖకు అందజేసింది. అదానీ ఖాన్‌దాన్‌లోని సాగర్ అదానీ టెలిఫోన్ మెసేజీల ఆధారంగా కొనుగోలు ఒప్పందాల కోసం రాష్ట్రాల అధికారులకు లంచాలు ఇచ్చారని ఎఫ్‌బీఐ నేరారోపణ చేసింది. ఇది నేరారోపణ (Indictment) మాత్రమే! నేర నిరూపణ కాదు!! దీనిపై అమెరికా న్యాయశాఖ అదానీ పరివారానికి నోటీసులిచ్చింది. ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడా జగన్ మోహన్ రెడ్డి పేరు గానీ, ప్రస్తావన గానీ లేదు. కానీ యెల్లో మీడియా సంస్థలు మాత్రం జగన్ ప్రతిష్ఠకు భంగం కలిగే విధంగా పతాక శీర్షికలు పెట్టాయి. సీరియల్ కథనాలను రాసేస్తున్నాయి. వ్యక్తిత్వ హననానికి ఇంతకంటే పెద్ద ఉదాహరణ ఉంటుందా?

అమెరికాలోని ఇన్వెస్టర్ల ప్రయోజనాలకు భంగం కలిగే వ్యవహారం ఏ దేశంలో జరిగినా అమెరికా విచారణ జరుపుతుందనీ, అమెరికాలో అటువంటి చట్టాలున్నాయనీ భారత్‌లోని అమెరికా ప్రియులు తన్మయత్వంతో చెబుతున్నారు. కానీ భారత్ ఒక సార్వభౌమాధికారం కలిగిన సర్వసత్తాక గణతంత్ర దేశమనే సంగతిని వారు విస్మరిస్తున్నారు. భారత్‌లో జరిగినట్టు వారు భావిస్తున్న అదానీల అక్రమంపై భారత ప్రభుత్వానికి అమెరికా ఫిర్యాదు చేసి దర్యాప్తు కోరవలసింది. ఈ విషయంలో అమెరికా తన పరిధులు దాటి వ్యవహరించిందని భారత విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి కన్వల్ సిబ్బల్ తదితరులు విమర్శిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తన ప్రయోజనాల కోసం ఇలా పరిధులు దాటడం అమెరికాకు అలవాటే.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్థను ఫక్తు వ్యాపారసంస్థగా మార్చిన చరిత్ర చంద్రబాబుది. సంస్కరణల పేరుతో విద్యుత్ బోర్డును ముక్కలుగా విడగొట్టారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచి, జనంపై మోయలేని భారాన్ని వేశారు. నిరసన తెలియజేయడానికి రోడ్డెక్కిన వారిపై కాల్పులు జరిపి, ముగ్గురి ప్రాణాలను బలిగొన్నారు. నష్టాల్లో ఉన్నాయనే నెపంతో చక్కెర ఫ్యాక్టరీలు వగైరాలను తన మనుషులకు కట్టబెట్టిన చందంగానే జెన్‌కో ముక్కలను, ట్రాన్స్‌కో ముక్కలను అప్పగించాలని భావించారు. కుంభకోణం చేసే ఆలోచన అంటే ఇది. కానీ చివరకు కథ అడ్డం తిరిగి అప్పగింతల కార్యక్రమం నెరవేరలేదు.

కేజీ బేసిన్‌లో గ్యాస్ నిల్వలు తగినంతగా లేవని నివేదికలు ఉన్నప్పటికీ, గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్లతో పీపీఏలు కుదుర్చుకున్నారు. ఒకవేళ ఆ ప్లాంట్లకు తగినంత గ్యాస్‌ను సరఫరా చేయలేకపోతే వాటి ఉత్పత్తి సామర్థ్యంలో 80 శాతం వరకు ప్రభుత్వం అప్పనంగా చెల్లింపులు చేసేలా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అవినీతి అంటే, స్కామ్ అంటే ఇలా ఉంటుంది. ప్రజా ఖజానాపై భారం తగ్గించేలా ఉండదు.

వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్తును అందజేయాలన్న ఆలోచనకు ఆయన స్వతహాగా వ్యతిరేకమన్నది జగమెరిగిన సత్యం! ఉచితంగా విద్యుత్తును అందజేస్తే కరెంటు తీగలపై బట్టలారేసుకోవలసి వస్తుందని ఆయన చేసిన వ్యాఖ్యానం సూర్యచంద్రులున్నంత వరకూ మరిచిపోయేది కాదు. ఈ వైఖరి కారణంగానే వ్యవసాయ విద్యుత్‌ను ఆయన నిరుత్సాహపరుస్తూ వచ్చారు. 2019కి పూర్వం కూడా రైతన్నల విద్యుత్ కష్టాలు చెప్పనలవిగానివి. పేరుకు 7 గంటల విద్యుత్ సరఫరా. కానీ రోజూ రెండు మూడు గంటలు కోత పడేది. రెండు మూడు దఫాలుగా ఇచ్చేవారు. రాత్రి పూట కూడా పడిగాపులు పడాల్సి వచ్చేది.

వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్తును అందజేయాలన్న ఆలోచనకు చంద్రబాబు స్వతహాగా వ్యతిరేకమన్నది జగమెరిగిన సత్యం! ఉచితంగా విద్యుత్తును అందజేస్తే కరెంటు తీగలపై బట్టలారేసుకోవలసి వస్తుందని ఆయన చేసిన వ్యాఖ్యానం సూర్యచంద్రులున్నంత వరకూ మరిచి పోయేది కాదు. ఈ వైఖరి కారణంగానే వ్యవసాయ విద్యుత్‌ను ఆయన నిరుత్సాహపరుస్తూ వచ్చారు. 2019కి పూర్వం కూడా రైతన్నల విద్యుత్ కష్టాలు చెప్ప నలవిగానివి. పేరుకు 7 గంటల విద్యుత్ సరఫరా. కానీ రోజూ రెండు మూడు గంటలు కోత పడేది. రెండు మూడు దఫాలుగా ఇచ్చేవారు. రాత్రి పూట కూడా పడి గాపులు పడాల్సి వచ్చేది.

ఆ కొద్దిపాటి సరఫరా కూడా నాణ్యమైనది కాదు. హెచ్‌టీ, ఎల్‌టీ లైన్లు ఒకే స్తంభంపై ఉండటంతో తరచూ గాలికి అవి కలిసిపోయేవి. ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోయేవి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫీడర్లలో సగం మాత్రమే వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అనువుగా ఉండేవి. ఈ వ్యవస్థను మార్చడానికి ఆయన ఎప్పుడూ దృష్టి పెట్టలేదు. కానీ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే రైతాంగంపై దృష్టి పెట్టారు. 1700 కోట్లు ఖర్చు పెట్టి ఫీడర్లను, లైన్లను ఆధునీకరించి పగటిపూటే 9 గంటల నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు రంగం సిద్ధం చేశారు.

ఒక్క విద్యుత్‌రంగంలోనే చంద్రబాబు, జగన్‌ల... ఇద్దరి ఆలోచనలు, వారు చేపట్టిన కార్యక్రమాలను పరిశీలిస్తే వారి వ్యక్తిత్వాలేమిటో తేటతెల్లమవుతుంది. గతంలో మూడుసార్లు సీఎంగా చంద్రబాబు బాధ్యతలు నిర్వహించారు. ప్రజల మీద భారాన్ని మోపడం ఆయన నైజం.

ఆ కొద్దిపాటి సరఫరా కూడా నాణ్యమైనది కాదు. హెచ్‌టీ, ఎల్‌టీ లైన్లు ఒకే స్తంభంపై ఉండటంతో తరచూ గాలికి అవి కలిసిపోయేవి. ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోయేవి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీడర్లలో సగం మాత్రమే వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అనువుగా ఉండేవి. ఈ వ్యవస్థను మార్చడానికి ఆయన ఎప్పుడూ దృష్టి పెట్టలేదు. కానీ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే రైతాంగంపై దృష్టి పెట్టారు. 1,700 కోట్లు ఖర్చు పెట్టి ఫీడర్లను, లైన్లను ఆధునీకరించి పగటిపూటే 9 గంటల నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు రంగం సిద్ధం చేశారు.

ఒక్క విద్యుత్‌రంగంలోనే ఇద్దరు నాయకుల ఆలోచనలు, వారు చేపట్టిన కార్యక్రమాలను పరిశీలిస్తే వారి వ్యక్తిత్వాలేమిటో తేటతెల్లమవుతుంది. గతంలో మూడు సార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు నిర్వహించారు. ప్రజల మీద భారాన్ని మోపడం ఆయన నైజం. కట్టలేమన్న వారిని కాల్చి చంపడం ఆయన చరిత్ర. వ్యవస్థల్ని ప్రైవేటీకరించడం, వీలైతే తమ మనుషులకు కట్టబెట్టడం, ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూరేలా పీపీఏలు కుదుర్చుకోవడం ఆయన గతం. జగన్‌మోహన్ రెడ్డి ఈ వైఖరికి పూర్తి భిన్నం. ఐదేళ్లు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ, అందులో రెండేళ్ల కాలాన్ని కరోనా వైరస్ కాటేసినప్పటికీ ప్రజాశ్రేయస్సే తన అధికార పరమావధి అని చాటుకున్నారు. ఆయన అవలంబించిన విధానాలే ఇందుకు సాక్ష్యం. ఈ సాక్ష్యాన్ని చెరిపేయడానికీ, వారి చరిత్రలను మరిపించడానికీ కూటమి సర్కార్ యెల్లో మీడియా సహకారంతో ప్రయత్నిస్తున్నది. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన హామీల నుంచి కూడా జనం దృష్టి మరలిపోవాలి. అందుకోసం ఏదో ఒక నాటకాన్ని నడిపిస్తూనే ఉంటారు. ఇప్పుడు నడిపిస్తున్న నాటకం పేరు 'అదిగో పులి... ఇదిగో తోక!'

vardhelli1959@gmail.com

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com
ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

రాయని డైరీ

ఇమ్రాన్ ఖాన్ (మాజీ ప్రధాని)

మాధవ్ శింగరాజు

జైలు గదులకు ఉండే ఒక మంచి లక్షణం ఏంటంటే... అవసరమైనవి మాత్రమే కాదు, అనవసరమైనవి కూడా ఇక్కడ ఏ మూలా కనిపించవు! ఇరుకే అయినా ఇదొక సువిశాల సుఖమయ జీవితం. ఒకటి తీస్తుంటే ఒకటి పడిపోదు. అవసరం పడిందని వెతకటానికి కనిపించకుండా పోయేదేమీ ఉండదు.

ఇల్లు అలాక్కాదు! అవసరమైనవి లేకున్నా పూట గడిచిపోతుంది కానీ, అనవసరమైనవి ఇంట్లో చేరిపోతుంటే చివరికి నడవటానికి కూడా దారి లేకుండా పోతుంది.

ప్రధానిగా ఉన్నప్పుడు నేను, బుష్రా జీజీ ఉన్న మా నివాస భవనం నిరంతరం గిఫ్టుల రూపంలో వచ్చి పడుతుండే విలువైన చెత్తతో నిండిపోతూ ఉండేది. డైమండ్ జ్యూయలరీ, రోలెక్స్ వాచీలు, షాండ్లియర్లు, చెయిర్‌లు, సోఫాలు, ఆర్ట్ పీస్‌లు... వాటిని ఉంచుకోలేం, పడేయలేం. జ్యూయలరీకి ఒక మెడ, వాచీకి ఒక చెయ్యే కదా ఉంటాయి. అన్నన్ని ఏం చేస్కోను?! ఆరు రోలెక్స్ లు, కిలోల కొద్దీ జ్యూయలరీ, లివింగ్ రూమ్‌ని అమాంతం మింగేసే భారీ కలప ఫర్నిచర్!

బుష్రా జీజీతో అన్నానొక రోజు, "జీజీ... మనింట్లో మనం వాడకుండా ఉండిపోయిన వస్తువులన్నీ వాటి విలువను బట్టి ఎక్కడివక్కడ



ఏ మాయ వల్లనో కరెన్సీగా మారిపోతే ఎలా ఉంటుంది?!" అని.

ఆ మాటకు బుష్రా జీజీ ఎంతో ఆహ్లాదకరంగా నవ్వారు.

"వాడని వస్తువులు కూడా ఉంటేనే కదా అది ఇల్లవుతుంది ఇమ్రాన్‌జీ..." అన్నారు.

ఆమె అలా నవ్వినప్పుడు బాబా ఫరీద్ దర్గాలోని ప్రశాంతత నన్నావరించినట్లౌతుంది. మేము తొలిసారి కలుసుకున్నది ఆ దర్గా ప్రాంగణంలోనే!

"పోనీ ఇమ్రాన్‌జీ! మీరన్నట్లు ఇంట్లో వాడనివన్నీ వాటి విలువను బట్టి ఎక్కడివక్కడ కరెన్సీగా మారిపోతే మాత్రం... 'ఇంతింత కరెన్సీ ఏంటి చెత్తలా కాలికీ చేతికీ తగులుతూ...' అని అనకుండా ఉంటారా మీరు..." అన్నారు బుష్రా జీజీ నవ్వుతూ!

జైలు గదికి ఉన్నట్లే బుష్రా జీజీ నవ్వుకు ఇరుకును అలవాటు చేయించే 'గతి తాత్విక' గుణం ఏదో ఉన్నట్లుంది!

"ఇమ్రాన్ జీ! మీకు బెయిల్ వచ్చిందట! మీ లాయర్ వచ్చారు రండి..." అని నా సెల్ దగ్గరకు వచ్చి మరీ నన్ను వెంటబెట్టుకుని వెళ్లారు అసద్ జావేద్. నేనున్న రావల్పిండి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఆయన.

విజిటర్స్ రూమ్‌లో సల్మాన్ సఫ్దర్ నాకోసం ఎదురు చూస్తూ ఉన్నారు.

ఆయన చేతుల్లో బెయిలు పత్రాలు ఉన్నాయి. కానీ వాటి వల్ల ఏమీ ఉపయోగం లేదని సఫ్దర్‌కి, నాకు, బుష్రాకు, జైలు సూపరింటెండెంట్‌కి, పాక్ ప్రధానికి, నా పార్టీకి, పార్టీ కార్యకర్తలకు, ఇంకా... యావత్ ప్రపంచానికీ తెలుసు.

గిఫ్టుగా వచ్చిన జ్యూయలరీ, రోలెక్స్ వాచీలను అమ్మేయగా జమ అయిన అమౌంట్‌కి సరిగా లెక్కలు చూపించలేదన్న కేసులో మాత్రమే నాకు వచ్చిన బెయిల్ అది.

నాపై ఇంకా 149 కేసులు ఉన్నాయి. మూడేళ్ల శిక్ష, ఏడేళ్ల శిక్ష, పదేళ్ల శిక్ష, పద్నాలుగేళ్ల శిక్ష పడిన కేసులు కూడా వాటిల్లో ఉన్నాయి. కేసులన్నిటినీ కలిపి ఒకేసారి బెయిల్ ఇస్తేనే నేను బయటికి వచ్చినట్లు!

గిఫ్టుల కేసులో నా భార్య బుష్రా జీజీ కూడా జైలు శిక్ష అనుభవించవలసి వచ్చింది! బుష్రాను జనవరి 31న అరెస్టు చేసి, తొమ్మిది నెలల తర్వాత, నెల క్రితమే అక్టోబర్ 24న బెయిల్ మీద విడుదల చేశారు. ఇద్దరం ఉన్నది ఒకే జైలు. ఏడాది పైగా నేను జైల్లోనే ఉంటున్నా... నేను కఠిన కారాగార శిక్ష అనుభవించింది మాత్రం ఆ తొమ్మిది నెలలే.


ఒక నిశ్శబ్దపు నిట్టూర్పుతో సఫ్దర్ వైపు చూశాను.

"తనెలా ఉన్నారు సఫ్దర్‌జీ?" అని అడిగాను... బుష్రాను ఉద్దేశించి.

"మీరెలా ఉన్నారని తను అడుగుతున్నారు ఇమ్రాన్‌జీ..." అన్నారు సఫ్దర్!!

ప్రక్షాళన జరగాల్సిందే... మానవీయంగా!

అభిప్రాయం



జయసూర్య

మహా నగరాలకు ఒకప్పుడు తాగు నీటిని అందించిన స్వచ్ఛమైన జల ప్రవాహాలు ప్రస్తుతం కనీసం పుక్కిలించడానికి కూడా వీలులేని కాలుష్య జలాలుగా కదులుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి తదితర బతుకు తెరువు కోసం అసంఖ్యాక జనావళి నగరాలకు తరలి రావడంతో మహానగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. పారిశ్రామిక కాలుష్యం, జన జీవనం అందించే దైనందిన కాలుష్యం... నదీ, నదాలలో కలుస్తున్నాయి. పల్లెల నుంచి నగరాల వరకు జనం నీటి శుద్ధి కేంద్రాలపై ఆధారపడి జీవిస్తున్నారు. నిరుపేద జనసామాన్యం నివాస స్థలాలు, తాగు నీరు వంటి కనీస సౌకర్యాల కోసం తపిస్తూ మురికివాడల కాలుష్య కూపాలలో మృత్యు సంక్షోభం ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనం ఆరోగ్యం, సంక్షేమం గురించి కార్యాచరణ దృష్ట్యా మురుగునీటి పారుదలపై దృష్టి సారించవలసి వస్తోంది.

ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, నగరం మధ్యలో ప్రవహిస్తున్న దుర్గంధపూరిత కాలుష్య ప్రవాహం కలిగిన మూసీ పునరుజ్జీవం తెరపైకి తెచ్చింది. 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ' (హైడ్రా)... అక్రమ కట్టడాలనే వంకతో పేదలు కష్టించి నిర్మించుకొన్న మూసీ పరివాహక ప్రాంతంలోని ఇళ్ల కూల్చడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతిపక్షాలు ఆగ్రహంతో ప్రభుత్వ అమానవీయతపై విరుచుకుపడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, దక్షిణ కొరియా సియోల్ నగరం నమూనాలో పథకం అమలుకు ఆలోచిస్తోంది. మూసీ జలాల ప్రక్షాళనను పర్యాటక ఆదాయాభివృద్ధికి ముడి పెట్టడం ప్రతిపక్షాల విమర్శలకు దారి తీస్తోంది.

గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరానికి ఆనుకొని ఉన్న సబర్మతి నది... నగరానికి ఒకప్పుడు తాగునీటిని అందించి క్రమేపీ మురికి కాలువగా మారింది. అయితే నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి,



ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ దృఢ దీక్షా సంకల్పంతో మళ్లీ కాలుష్యరహిత జలవాహినిగా రూపొందింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా ముందుకు సాగాలి.

రెండు దశాబ్దాల క్రితం సబర్మతీ ప్రక్షాళన ప్రాజెక్ట్ చేపట్టక ముందే... గుజరాత్ ప్రభుత్వం, పది వేల కుటుంబాలకు పునరావాసం కల్పించింది. అహ్మదాబాద్‌లో 11.5 కి.మీ. పరిధిలో క్రమేపీ చేపట్టిన అభివృద్ధి పథకాలు సబర్మతీ నదీ తీరాన్ని సుందరంగా తీర్చిదిద్దాయి. 1917 నాటి సబర్మతీ ఆశ్రమం, మహాత్ముని స్మృతి చిహ్నంగా ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా రూపొందింది.

తెలుగు రాష్ట్రాలు గోదావరి, కృష్ణా వంటి భారీ నదుల వరదకే కాకుండా... బుడమేరు, మానేరు వంటి వాగులు, ఉపనదులకూ వచ్చే వరదలూ; నగరాలను ఆనుకుని ప్రవహించే నదుల కాలుష్యంతో సతమతమవుతున్నాయి. ప్రభుత్వాధినేతలు ఆ నదులను బాగుచేయడం ద్వారా ఆ యా ప్రాంతాల్లో పర్యాటక రంగ అభివృద్ధిని సాధించి ఆదాయం పొందడం తప్పు కాదు. అయితే ఈ అభివృద్ధి పేరుతో నిరుపేదలను బజారుపాలు చేసి కన్నీళ్ల సముద్రంలో ముంచడం సమంజసం కాదు.

ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి రాజధాని నగర రూపకల్పనలో లండన్, సింగపూర్ వంటి నమూనాల ప్రస్తావన ఉంది. తెలంగాణ మూసీ రివర్ ఫ్రంట్‌లో సబర్మతిని గుర్తు చేసే 'బాపు ఘాట్' ప్రస్తావన ఉంది. ప్రపంచంలో ఎక్కడా లేని అపురూప అత్యున్నత గాంధీజీ శిలా విగ్రహం నెలకొల్పే మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు... ఇబ్బడిముబ్బడి సుస్థిర పర్యాటక రంగ ఆదాయాన్ని ఆశిస్తోంది. ఏది ఏమైనా ప్రతి రోజూ సుమారు 200 కోట్ల లీటర్‌ల నగరాల మురికినీరు, అంతకంటే ప్రమాద భరితమైన పారిశ్రామిక రసాయన వ్యర్థాల కాలుష్య జలాలతో లక్షలాది జనానికి మృత్యు స్పర్శ అందించే మూసీ కాలుష్యాన్ని నిర్మూలించే పునరుజ్జీవ సత్సంకల్పం సాధ్యం చేయగలిగితే, జన జీవన సౌభాగ్యానికి కంకణం ధరించినట్టే!

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్
మొబైల్: 90149 48336

వైజ్ఞానిక వేగుచుక్కలు - 17

సేవా నిరతికి ప్రతీక

భారతదేశంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందిన తొలి మహిళ, అలాగే ఆధునిక వైద్యశాస్త్రంలో పట్టా గడించిన ఏడవ మహిళ అలీస్ మాడె సొరాబ్జీ పెన్నెల్. 1874 జూలై 17న బెల్గామ్‌లో జన్మించిన ఆమె తండ్రి క్రైస్తవాన్ని స్వీకరించిన జొరాస్ట్రియన్ కాగా, తల్లి ఆదివాసీ. అలీస్ బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ పట్టా పొందిన తర్వాత, మన దేశపు తొలి తరం మహిళా న్యాయవాదులలో ఒకరైన ఈమె అక్క కొర్నేలియా స్వరాబ్జీ ప్రోత్సాహంతో లండన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌లో వైద్యశాస్త్ర పట్టాను 1905లో సాధించారు.

భారతదేశం తిరిగి వచ్చిన తర్వాత బహవల్‌పూర్‌లోని జనానా హాస్పిటల్‌లో డాక్టర్‌గా చేరారు. అక్కడే 1906లో బ్రిటిష్ మిషనరీ డాక్టర్ థియొడర్ లైటన్ పెన్నెల్‌ను కలవడం, 1908లో పెళ్లి చేసుకోవడం సంభవించింది. పిమ్మట ఢిల్లీలోని విక్టోరియా హాస్పిటల్ బాధ్యురాలిగా తరలి వచ్చారు. 1914–18 మధ్య కాలంలో సంభవించిన మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో బొంబాయి ప్రెసిడెన్సీలోని మహాబలేశ్వర్ దగ్గర సైనికుల ఆరోగ్యాన్ని కాపాడిన, పర్యవేక్షించిన తొలి మహిళా వైద్యులలో ఈమె కూడా ఒకరు.



అలీస్ మాడె సొరాబ్జీ పెన్నెల్

అఫ్గానిస్తాన్‌లోని గిరిజన తెగల వారితో జీవనం గడిపిన క్రిస్టియన్ మిషనరీ మిస్టర్ పెన్నెల్, తన తల్లి ఇచ్చిన సొమ్ముతో (ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న) బన్నులో మిషనరీ ఆసుపత్రిని ప్రారంభించారు. దాంతో అలీస్ పెన్నెల్ కూడా ఈ ఆస్పత్రికి తరలి వెళ్లారు. ఎంతో గౌరవ భావంతో వైద్య వృత్తిని కొనసాగించిన అలీస్ తన భర్తతో కలిసి ఉర్దూ, పష్తూన్ భాషలను నేర్చుకొని అక్కడి పఠాన్ల, పష్తూన్ల హృదయాలను చూరగొన్నారు. అంతే కాదు ఆ ప్రాంతాలలో ఈ దంపతులు జానపద నాయకులు పొందే గౌరవాలను పొందగలిగారు. ఈ సేవలకు ఆమె 'కైజర్–ఇ–హింద్' బంగారు పతకాన్ని కూడా పొందారు.

అయితే ఆమె భర్త 44 ఏళ్ల వయసులో చనిపోవడం విషాదం. ఆసుపత్రిలో పదవీ విరమణ చేసిన తర్వాత అలీస్ ఢిల్లీకి తరలివచ్చి సమాజ, ఆరోగ్య సేవా కార్యక్రమాలలో మునిగి పోయారు. రెండవ ప్రపంచ యుద్ధం మొదలు కాగానే లండన్‌లో స్థిరపడ్డారు. తన 74వ ఏట 1951 మార్చి 7వ తేదీన అలీస్ మాడే సొరాబ్జీ పెన్నెల్ అనారోగ్యంతో కనుమూశారు.

– డా॥ నాగసూరి వేణుగోపాల్,
ఆకాశవాణి మాజీ ఉన్నతాధికారి । 94407 32392

దుర్గమ్మ సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి



ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి శనివారం దర్శించుకున్నారు. జస్టిస్ భట్టికి వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, ఆలయ డీఈవో రత్నరాజు, స్థానాచార్య శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు శ్రీనివాసశాస్త్రి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, పట్టువస్త్రాలను అందించారు.

మోగనున్న పెళ్లి బాజా

డిసెంబర్‌లో భారీగా పెళ్లిళ్లు • 4, 7, 10 తేదీల్లో మంచి ముహూర్తాలు
7న వేలాదిగా పెళ్లిళ్లు • డిసెంబర్ 25 వరకూ శుభ కార్యక్రమాలు

సాక్షి, అమలాపురం: పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తోంది. బ్రహ్మచారులు కొత్త బంధంలో ఒదిగిపోయేందుకు సిద్ధమవుతున్నారు. కన్నెపిల్లలు సిగ్గుల మొగ్గలవుతూ ముస్తాబులకు రెడీ అవుతున్నారు. పెళ్లి ఏర్పాట్లకు వధూవరుల కుటుంబాలు ఉరుకులు, పరుగులు పెడుతున్నాయి. నగలు, వస్త్రాలు, కల్యాణ మండపాలు, సన్నాయి, కేటరింగ్‌కు డిమాండ్ ఏర్పడింది. నగలు, వస్త్ర దుకాణాల్లో అప్పుడే షాపింగ్ కళ పెరిగిపోయింది. పెళ్లి బంధం ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైంది. తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఆచితూచి శుభఘడియలను ఎంచుకుని ముడేస్తారు. తద్వారా వారి వివాహ బంధం జీవితకాలం ఎలాంటి ఆటుపోట్లకు లోనవకుండా ఉండాలని కోరుకుంటారు.

మార్గశిరం మంచిదని..

మార్గశిర (డిసెంబర్) మాసంలో మళ్లీ పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఈ మాసంతో పాటు వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో కూడా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో వివాహాలు జరగనున్నాయి. మార్గశిర మాసంలో బలమైన ముహూర్తాలు ఉండటంతో పాటు జనవరిలో పుష్యమాసం కావడం.. మార్చి రెండో వారం నుంచి శుక్ర మౌఢ్యమి (మూఢం) రానుండటంతో ఇప్పుడున్న ముహూర్తాల్లోనే పెళ్లిళ్లు చేయాలని పెద్దలు ఆరాటపడుతున్నారు. ప్రస్తుత కార్తీక మాసంలో ఈ నెల 24న చివరి ముహూర్తం ఉంది. కార్తీకంలో పెళ్లిళ్లు జరిగినా పెద్దగా లేవనే చెప్పాలి. డిసెంబర్ 2వ తేదీ నుంచి మార్గశిర మాసం మొదలు కానుండటంతో వివాహాలు అధిక సంఖ్యలో జరగనున్నాయి. తెలుగునాట మాఘం, వైశాఖం, శ్రావణ మాసాల తరువాత మార్గశిర మాసంలోనే ఎక్కువగా వివాహాలు జరుగుతుంటాయి.

జనవరిలో ముహూర్తాలు లేవు

డిసెంబర్ 25 తరువాత నుంచి జనవరి 30వ తేదీ వరకూ పుష్యమాసంలో వివాహాలు, ఇతర శుభ కార్యక్రమాలు పెద్దగా చేయరు. జనవరి 31 నుంచి మార్చి 7వ తేదీ వరకూ మాఘమాసంలో ముహూర్తాలున్నాయి. మార్చి 13 నుంచి శుక్ర మౌఢ్యమి (మూఢం) మొదలు కానుండటంతో ముహూర్తాల కోసం మళ్లీ నెల రోజులకు పైగా ఎదురుచూపులు తప్పవు. ఈ కారణాలతో మార్చి 7లోపు పెళ్లిళ్లు చేసేందుకు చాలామంది ఆరాటపడుతున్నారు.

7న అతి పెద్ద ముహూర్తం



డిసెంబర్ నెల పొడవునా ముహూర్తాలున్నాయి. ఆ నెలలో ఏడో తేదీ అతి పెద్ద ముహూర్తం. ఆ రోజున సుమారు 30 పెళ్లిళ్లకు ముహూర్తాలు పెట్టాను. డిసెంబర్ 22వ తేదీ ఆదివారం సైతం పెద్దఎత్తున పెళ్లిళ్లు జరగనున్నాయి. జనవరిలో పుష్యమాసం కావడంతో పెద్దగా ముహూర్తాలు లేవు. ఈ కారణంగా డిసెంబర్‌లో ఎక్కువగా వివాహాలు జరగనున్నాయి.

– దైవజ్ఞరత్న ఉపద్రష్ట నాగాదిత్య సిద్ధాంతి, అమలాపురం



25 వరకూ శుభముహూర్తాలు

మార్గశిర మాసంలో డిసెంబర్ 4వ తేదీ బుధవారం బలమైన ముహూర్తాలున్నాయని పురోహితులు, సిద్ధాంతులు చెబుతున్నారు. ఆ రోజు రాత్రి 7.54 గంటలకు, తెల్లవారుజామున 4.28 గంటలకు (తెల్లవారితే గురువారం), అలాగే 5, 6 తేదీల్లో ముహూర్తాలున్నాయి. 7వ తేదీన కూడా అతి పెద్ద ముహూర్తాలున్నాయి. ఆ రోజు రాత్రి 7.50, తెల్లవారుజామున 4.24 (8వ తేదీ ఉదయం) రికార్డు స్థాయిలో పెళ్లిళ్లు జరగనున్నాయి. అలాగే, 10వ తేదీన సైతం అధిక సంఖ్యలో వివాహాలు చేయనున్నారు. డిసెంబర్ 11, 14, 20, 22, 24, 25 తేదీల్లో పెళ్లిళ్లతో పాటు, వివిధ శుభ కార్యక్రమాలకు సైతం మంచి ముహూర్తాలు ఉన్నాయి.

శరీరసౌష్టవ పోటీల్లో రాణిస్తూ..

• ప్రపంచ పోటీల్లో నాలుగో స్థానం
• బెంగళూరులో మిస్టర్ అండ్ మిస్ వరల్డ్–2024 పోటీలు



తెనాలి: చెన్నైలో ఇటీవల జరిగిన శరీర సౌష్టవ పోటీల్లో 'మిస్ ఇండియా'గా బంగారు పతకం సాధించిన ఏపీ తొలి మహిళా బాడీ బిల్డర్ రావూరి ఎస్తేరురాణి.. తాజాగా ప్రపంచ పోటీల్లోనూ తన సత్తా చాటారు. యునైటెడ్ ఇంటర్ కాంటినెంటల్ బాడీ బిల్డింగ్ అండ్ ఫిట్‌నెస్ ఫెడరేషన్ (యూఐబీఎఫ్ఎఫ్) ఆధ్వర్యంలో బెంగళూరులోని ప్యాలెస్ గ్రౌండ్‌లో 22, 23 తేదీల్లో జరిగిన మిస్టర్ అండ్ మిస్ వరల్డ్–2024 పోటీల్లో శరీరసౌష్టవ విభాగంలో ఎస్తేరురాణి నాలుగో స్థానంలో నిలిచి పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో తొలి అయిదు స్థానాల్లో నిలిచిన విజేతలకు పతకాలు, బహుమతులను అందజేశారు. దక్షిణ భారతదేశంలో జరిగిన తొలి బాడీబిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌గా ఈ ఈవెంట్ ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఈ ఘనతను సాధించిన ఏకైక బాడీబిల్డర్ ఎస్తేరురాణి. ప్రస్తుతం బాపట్ల జిల్లాలోని వేమూరు ఎస్తేరురాణి స్వస్థలం. హైదరాబాద్‌లోజిమ్ ట్రైనర్‌గా చేస్తూ, శరీరసౌష్టవంలో సాధన చేశారు. గత సెప్టెంబరులో వరల్డ్ ఫిట్‌నెస్ ఫెడరేషన్ (డబ్ల్యూ.ఎఫ్.ఎఫ్) ఆధ్వర్యంలో చెన్నైలో జరిగిన నేషనల్స్ బాడీబిల్డింగ్ పోటీల్లో పాల్గొన్న ఎస్తేరురాణి.. స్పోర్ట్స్ మోడల్ కేటగిరీలో ద్వితీయస్థానంలో నిలిచి రజత పతకం అందుకున్నారు. డబ్ల్యూ.ఎఫ్.ఎఫ్ ఆధ్వర్యంలోనే చెన్నైలో ఈనెల 9, 10 తేదీల్లో జరిగిన 'మిస్టర్ అండ్ మిస్ హిందూస్తాన్ బాడీబిల్డింగ్ ఫిట్‌నెస్ ఛాంపియన్‌షిప్ అండ్ మోడల్స్ మెన్ అండ్ విమెన్' పోటీల్లో 'మిస్ ఇండియా'గా ఏకంగా బంగారు పతకం సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు.

టీటీడీకి రూ.2.02 కోట్ల విరాళం

తిరుమల: చెన్నైకి చెందిన వర్ధమాన్ జైన్ అనే భక్తుడు శనివారం టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.1.01 కోట్లు, ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1.01 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు దాత డీడీలను వ్యాసరాజ మఠాధిపతి విద్యాశ్రీశ తీర్థ స్వామి సమక్షంలో శ్రీవారి ఆలయంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. వ్యాసరాజ మఠం పీఠాధిపతి శ్రీవిద్యాశ్రీశ తీర్థ స్వామి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయనకు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

సప్తగిరుల్లో మార్మోగిన శ్రీమన్నారాయణీయం

తొలిసారిగా తెలుగు రాష్ట్రాల్లో పారాయణ

తిరుమల: తిరుమలలోని ఆస్థాన మండపం వేదికగా శ్రీమన్నారాయణ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన 'శ్రీమన్నారాయణీయం' సహస్ర గళార్చనతో శనివారం సప్తగిరులు పులకించాయి. శనివారం ఉదయం పదిన్నర గంటలకు మొదలైన కార్యక్రమం సాయంత్రం ఆరు గంటల వరకు నిరాటకంగా సాగింది. 1,036 శ్లోకాలతో కూడిన 'శ్రీమన్నారాయణీయం' కేరళలో సుప్రభాత పారాయణగా ప్రాచుర్యంలో ఉంది. తమిళనాడులోనూ ఈ పారాయణ చేస్తున్న భక్తులు చాలామందే ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా శ్రీవారి సన్నిధిలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. 1,200 మందికి పైగా సాధకులు స్తోత్ర సమర్పణ చేశారు.



శ్రీమన్నారాయణీయం సహస్ర గళార్చనలో పాల్గొన్న భక్త బృందం

నరసాపురం లేసుకు అంతర్జాతీయ గుర్తింపు

భీమవరం (ప్రకాశం చౌక్): పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం లేసుకు అంతర్జాతీయ భౌగోళిక గుర్తింపు (జీఐ–జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్) లభించిందని కలెక్టర్ నాగరాణి తెలిపారు. భీమవరంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జీఐకి ఎంపిక చేసిన ఎనిమిది జౌళి ఉత్పత్తుల్లో నరసాపురం లేసు ఒకటన్నారు. ప్రత్యేక ఉత్పత్తుల ప్రోత్సాహం, మార్కెట్ లింకేజీ, బ్రాండింగ్ ప్రమోషన్ లక్ష్యంగా ఢిల్లీలో కేంద్ర జౌళి శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 25న అంతర్జాతీయ వర్క్‌షాప్‌ని నిర్వహించనున్నట్టు తెలిపారు.

తల్లి, కుమారుడి దారుణహత్య

• మెడకోసి కొడుకును, తలనరికి తల్లిని..
• ఆస్తి వివాదాల నేపథ్యంలో సవతి కుమారుడిపై అనుమానం
• ఏలూరు జిల్లాలో దారుణం



మృతురాలు భ్రమరాంబ



సురేష్ (ఫైల్)

మండవల్లి/కైకలూరు: ఏలూరు జిల్లా మండవల్లి మండలం గన్నవరంలో శుక్రవారం రాత్రి తల్లి, కొడుకు దారుణహత్యకు గురయ్యారు. శనివారం తెల్లవారి చుట్టుపక్కలవారు మృతదేహాలను గమనించడంతో హత్యలు వెలుగులోకి వచ్చాయి. ఆస్తి తగాదాల నేపథ్యంలో వీరి హత్య జరిగినట్టు అనుమానిస్తున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గన్నవరం గ్రామానికి చెందిన రొయ్యూరు సుబ్బారావు, నాంచారమ్మ దంపతులకు నగేష్‌బాబు (55) సంతానం. అతడు పుట్టిన తర్వాత నాంచారమ్మ మరణించడంతో ఆమె చెల్లెలు భ్రమరాంబను సుబ్బారావు రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి సురేష్ (35) సంతానం. సుబ్బారావు 20 సంవత్సరాల కిందట మరణించాడు. నగేష్‌బాబు విజయవాడలో డ్రైవర్‌గా స్థిరపడ్డాడు. ఐటీడీపీలో యాక్టివ్ మెంబర్‌గా కొనసాగుతున్న సురేష్ స్వగ్రామంలోనే ఉంటున్నాడు. ఈ కుటుంబానికి గన్నవరంలో 40 సెంట్ల పొలం, ఒక భవనం, 6 సెంట్ల స్థలం తండ్రి ఆస్తిగా ఉన్నాయి. వీటి విషయంలో నగేష్‌బాబు, సురేష్‌ల మధ్య విభేదాలున్నాయి. కోర్టుల్లో కేసులు కూడా ఉన్నాయి. ఇటీవల 40 సెంట్ల పొలాన్ని చెరిసగం పంచుకున్నారు. భవనం విషయంలో గొడవలు ముదిరాయి. సురేష్ భార్య గాయత్రి తండ్రి సంవత్సరీకం కావడంతో భార్య, భర్త, పిల్లలు గురువారం ముసునూరు వెళ్లారు. తల్లి ఇంటివద్ద ఒంటరిగా ఉందని సురేష్ శుక్రవారం గన్నవరం వచ్చేశాడు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి ద్విచక్ర వాహనాలపై వచ్చిన దుండగులు ఇంట్లో మంచంపై పడుకున్న సురేష్ మెడను కోసి హత్యచేశారు. బయట పడుకున్న భ్రమరాంబను తలపై నరికి చంపేశారు. శనివారం తెల్లవారిన తరువాత భవనం వరండాలో రక్తపుమడుగులో ఉన్న భ్రమరాంబను చుట్టుపక్కలవారు గమనించారు. వచ్చి చూడగా రెండు హత్యలు వెలుగులోకి వచ్చాయి. ఘటనాస్థలాన్ని ఏలూరు డీఎస్పీ శ్రవణ్‌కుమార్, కైకలూరు సీఐ వి.రవికుమార్, ఎస్ఐ రామచంద్రరావు పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కైకలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఆస్తి వివాదాల నేపథ్యంలోనే ఈ హత్యలు జరిగినట్టు భావిస్తున్నామన్నారు. మొదటి భార్య కుమారుడు నగేష్‌బాబు పాత్రతో పాటు ఇతర కారణాలపై విచారిస్తున్నట్లు చెప్పారు.

వైద్యులపై దాడులు అరికట్టేలా చట్టం అవసరం

ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోకన్



గుంటూరు మెడికల్ : వైద్యులపై దాడులు అరికట్టేలా కేంద్రం అన్ని రాష్ట్రాలకు ఒకే చట్టాన్ని తీసుకు రావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.వి.అశోకన్ అన్నారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 66వ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. శనివారం సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయిన డాక్టర్ అశోకన్ మీడియాతో మాట్లాడుతూ హాస్పటల్స్‌లో వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడులు ఏమాత్రం ఆమోదం కాదని, ఇది దేశానికి సిగ్గుచేటన్నారు. దేశంలోని ఉత్తమ బ్రాంచ్‌లలో ఏపీ బ్రాంచ్ ఒకటని చెప్పారు. ఐఎంఏ ఏపీ అధ్యక్షుడు డాక్టర్ జయచంద్రనాయుడు మాట్లాడుతూ.. టీచర్స్ ఎమ్మెల్సీ మాదిరిగానే డాక్టర్స్ ఎమ్మెల్సీ కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు.

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయిన గుంటూరుకు చెందిన ప్రముఖ ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ గార్లపాటి నందకిషోర్ ప్రమాణ స్వీకారం చేశారు. గుంటూరు మెడికల్ కాలేజ్ జింఖానా ఆడిటోరియంలో ఐఎంఏ 66వ వార్షిక రాష్ట్ర సదస్సు శుక్రవారం నుంచి జరుగుతోంది. శనివారం సదస్సులో ఐఎంఏ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం జరిగింది. ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు ఆర్.వి.అశోకన్ డాక్టర్ నందకిషోర్‌తో ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యఅతిథి, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నూతన అధ్యక్షుడికి అధ్యక్షుడి మెడల్‌ను బహూకరించారు.

బీజేపీ 'మహా' విజయం

మహారాష్ట్రలో మహాయుతి కూటమి హవా

- 288 స్థానాలకు ఏకంగా 233 కైవసం
- 49 సీట్లతో కుదేలైన ఎంవీఏ కూటమి
- జార్ఖండ్‌ను నిలుపుకున్న ఇండియా కూటమి
- 56 అసెంబ్లీ స్థానాలతో ఘనవిజయం
- బీజేపీని మట్టి కరిపించిన హేమంత్


పరస్పరం మిఠాయి తినిపించుకుంటున్న ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే

ముంబై/రాంచీ: మహారాష్ట్రపై కాషాయజెండా నిండుగా రెపరెపలాడింది. హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోరులో బీజేపీ సారథ్యంలోని మహాయుతి ఘనవిజయం సాధించింది. ఏకంగా నాలుగింట మూడొంతుల సీట్లు ఒడిసిపట్టింది! శనివారం వెల్లడైన ఫలితాల్లో 288 స్థానాలకు గాను ఏకంగా 233 సీట్లను కైవసం చేసుకుని దుమ్ము రేపింది. అధికార కూటమి దెబ్బకు కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి కకావికలైంది. కేవలం 49 సీట్లకు పరిమితమై ఘోర పరాజయం చవిచూసింది. ఉదయం ఓట్ల లెక్కింపు మొదలైనప్పటి నుంచీ ఆద్యంతం బీజేపీ కూటమి జోరే కొనసాగింది. రౌండు రౌండుకూ ఆధిక్యాన్ని పెంచుకుంటూ మధ్యాహ్నానికల్లా మెజారిటీ మార్కు 145ను, ఆ తర్వాత చూస్తుండగానే 200 స్థానాలనూ దాటేసింది. చివరికి 233 స్థానాలు సొంతం చేసుకుంది. ఇటీవలి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో అందరి అంచనాలనూ తలకిందులు చేస్తూ హ్యాట్రిక్ కొట్టిన బీజేపీ తాజాగా మహారాష్ట్రలోనూ దక్కిన అఖండ విజయంతో అంతులేని సంబరాల్లో మునిగిపోయింది. ఆ పార్టీ 149 సీట్లలో పోటీ చేయగా ఏకంగా 132 చోట్ల విజయం సాధించడం విశేషం! మహారాష్ట్రలో ఆ పార్టీకి ఇన్ని అసెంబ్లీ సీట్లు రావడం ఇదే తొలిసారి. బీజేపీ భాగస్వాములైన సీఎం ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 57, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకున్నాయి. మహాయుతి అభ్యర్థుల్లో ఏకంగా 15 మంది లక్షకు పైగా మెజారిటీ సాధించడం విశేషం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ముంగిట ఈ ఫలితాలు బీజేపీకి ఎనలేని ఉత్సాహాన్ని అందించాయి. మరోవైపు 101 సీట్లలో బరిలో దిగిన ఎంవీఏ కూటమి సారథి కాంగ్రెస్ కేవలం 16 సీట్లే నెగ్గింది. పీసీసీ చీఫ్ నానా పటోలే అతి కష్టమ్మీద గట్టెక్కగా పృథ్వీరాజ్ చవాన్, బాలాసాహెబ్ థోరట్ వంటి దిగ్గజాలు ఓటమి చవిచూశారు. ఎంవీఏ భాగస్వాముల్లో 95 స్థానాల్లో పోటీ చేసిన ఉద్ధవ్ ఠాక్రే శివసేన 20, 86 చోట్ల బరిలో దిగిన రాజకీయ కురువృద్ధుడు శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కేవలం 10 చోట్ల విజయం సాధించాయి. ఈ ఫలితాలు ఉద్ధవ్ రాజకీయ భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చడమే గాక శరద్ పవార్‌కు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి తెర దించాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధాన ప్రతిపక్ష హోదాకు కావాల్సిన 29 స్థానాలు విపక్షాల్లో ఏ పార్టీకీ దక్కకపోవడం విశేషం!


విపక్షాలకు జార్ఖండ్ ఊరట


మహారాష్ట్రలో తల బొప్పి కట్టిన విపక్ష ఇండియా కూటమికి జార్ఖండ్ ఫలితాలు ఊరటనిచ్చాయి. అక్కడ జేఎంఎం సారథ్యంలోని ఇండియా కూటమి హోరాహోరీ పోరులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని నిలువరించి అధికారాన్ని నిలబెట్టుకుంది. 81 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 56 చోట్ల విజయం సాధించింది. కూటమి సారథి జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) దుమ్ము రేపింది. 43 స్థానాల్లో బరిలో దిగిన సీఎం హేమంత్ సోరెన్ పార్టీ ఏకంగా 34 సీట్లలో విజయ కేతనం ఎగరవేయడం విశేషం. దాని భాగస్వాముల్లో 30 చోట్ల పోటీ చేసిన కాంగ్రెస్ 16, 6 చోట్ల బరిలో దిగిన ఆర్జేడీ 4, 4 చోట్ల పోటీ చేసిన సీపీఐ (ఎంఎల్-ఎల్) 2 స్థానాలను గెలుచుకున్నాయి. ఎన్డీఏ కూటమి కేవలం 23 సీట్లకే పరిమితమైంది. బీజేపీ 21 చోట్ల గెలుపొందింది.

ఈవీఎంలు ట్యాంపరింగ్ చేశారు
సంజయ్ రౌత్ మండిపాటు



ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అక్రమాలు జరిగాయని శివసేన(ఉద్ధవ్) అగ్రనేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను(ఈవీఎం) ట్యాంపరింగ్ చేసి మహాయుతి గెలిచిందని మండిపడ్డారు. తమకు దక్కాల్సిన సీట్లను దొంగిలించిందని అన్నారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. బీజేపీ కూటమి విజయం వెనుక పెద్ద కుట్ర ఉందని తేల్చిచెప్పారు. బిలియనీర్ గౌతమ్ అదానీ సాయంతో ఆ కూటమి నెగ్గిందని విమర్శించారు. అదానీ బీజేపీకి 'లాడ్లీ భాయ్'గా మారిపోయాడని ధ్వజమెత్తారు. ఎన్నికల ఫలితాలు ప్రజల వాస్తవ తీర్పును ప్రతిబింబించడం లేదని చెప్పారు. ప్రజలు ఏం కోరుకున్నారో తమకు తెలుసని, మహాయుతి పాలన పట్ల వారు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. ఈ ఫలితాలను ప్రజా తీర్పుగా తాము భావించడం లేదన్నారు. ప్రజలు మహాయుతికి ఆఖండమైన మెజార్టీ కట్టబెట్టారంటే తాము విశ్వసించడం లేదని సంజయ్ రౌత్ తేల్చిచెప్పారు.





ఏదో మోసం జరిగింది: ఉద్ధవ్ ఠాక్రే



ముంబై: మహా రాష్ట్ర ఎన్నికల ఫలితాల విషయంలో ఏదో మోసం కచ్చితంగా జరిగిందని, ఇలాంటి ఫలితాలను తాము ఎంతమాత్రం ఊహించలేదని శివసేన(ఉద్ధవ్) అధినేత ఉద్ధవ్ ఠాక్రే పేర్కొన్నారు. కరోనా వైరస్ వ్యాప్తి ఉధృతంగా ఉన్నప్పుడు ఎన్నో సేవలు అందించానని, మహారాష్ట్ర ప్రజలు తనను కుటుంబ పెద్దగా భావించారని తెలిపారు. వారు తనకు ఇలాంటి ప్రతికూల తీర్పు ఇస్తారంటే నమ్మలేకుండా ఉన్నానని వెల్లడించారు. ఉద్ధవ్ ఠాక్రే శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉందని, అయినా మహాయుతి ఎలా గెలిచిందో అర్థం కావడం లేదని, దీని వెనుక ఏదో మతలబు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కొన్ని నెలల క్రితమే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 48 సీట్లకు గాను మహా వికాస్ అఘాడీ 30 సీట్లు గెలుచుకుందని గుర్తుచేశారు. ఇంతలోనే పరిస్థితులు పూర్తిగా మారిపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజల కోసం తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ఉద్ధవ్ ఠాక్రే స్పష్టంచేశారు.



వయనాడ్‌లో ప్రియాంకం

సోదరుడు రాహుల్ రికార్డును చెరిపేసిన చెల్లెలు

- 4.10 లక్షల ఓట్ల మెజారిటీ
- పార్లమెంట్‌లో మీ గొంతునవుతానన్న ప్రియాంక

సాక్షి, న్యూఢిల్లీ: కేరళలోని వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీ భారీ విజయంతో బోణీ కొట్టారు. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక తన సోదరుడు రాహుల్ గాంధీ రాజీనామాతో అనివార్యమైన వయనాడ్ లోక్‌సభ స్థానం ఉప ఎన్నికల్లో 6,22,338 ఓట్లు సాధించారు. కాగా తన సమీప ప్రత్యర్థి సీపీఐ అభ్యర్థి సత్యన్ మొకెరి కన్నా 4,10,931 ఓట్లు ఎక్కువ సాధించారు. ప్రియాంకతో పోలిస్తే 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ అత్యధికంగా 6,47,445 ఓట్లు సాధించడం విశేషం. ఆనాడు రాహుల్ 3,64,422 ఓట్ల తేడాతో గెలిస్తే శనివారం ప్రియాంక అంతకుమించిన మెజారిటీతో జయకేతనం ఎగరేయడం గమనార్హం. వయనాడ్‌లో గెలిచిన తర్వాత ప్రియాంక కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో ఢిల్లీలో శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వయనాడ్ నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇచ్చినందుకు పార్టీకి, ఖర్గేకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం 'ఎక్స్'వేదికగా వయనాడ్ ఓటర్లకు ప్రియాంక కృతజ్ఞతలు తెలిపారు. 'నా ప్రియతమ సోదరసోదరీమణులారా.. వయనాడ్‌లో మీరు నాపై ఉంచిన నమ్మకానికి నేను కృతజ్ఞతతో పొంగిపోయా. రాబోయే రోజుల్లో ఈ గెలుపు మీ విజయమని మీరు భావించేలా పనిచేస్తా. మీ కోసం నేను పోరాడతా. పార్లమెంట్‌లో మీ గొంతు వినిపించేందుకు నేను ఎదురుచూస్తున్నా. నాకు ఈ గౌరవం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నా తల్లి సోనియా, భర్త రాబర్ట్, రత్నాల్లాంటి పిల్లలు రైహాన్, మిరాయా... మీరు నాకు ఇచ్చిన ప్రేమ, ధైర్యానికి ఏ కృతజ్ఞతా సరిపోదు. నా సోదరుడు రాహుల్.. నువ్వు అందరి కంటే ధైర్యవంతుడివి. నాకు దారి చూపినందుకు, ఎల్లప్పుడూ నాకు అండగా నిలిచినందుకు ధన్యవాదాలు''అని ప్రియాంక వ్యాఖ్యానించారు. తన విజయం కోసం కృషిచేసిన యూడీఎఫ్ కూటమి నేతలు, కాంగ్రెస్ నేతలు, వలంటీర్లకు రుణపడి ఉన్నానని ప్రియాంక అన్నారు. ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికల వేళ వయనాడ్‌లో 74 శాతంగా నమోదైన పోలింగ్ ఈసారి నవంబర్ ఉప ఎన్నికల్లో 65 శాతానికి తగ్గింది. ప్రియాంకతో పోటీపడిన సత్యన్ మొకెరికి 2,11,407 ఓట్లు, బీజేపీ నాయకురాలు నవ్యా హరిదాస్‌కు కేవలం 1,09,939 ఓట్లు పడ్డాయి.

ఎట్టకేలకు లోక్‌సభకు

పార్టీ ప్రచారకర్త నుంచి పార్లమెంట్‌దాకా 52 ఏళ్ల ప్రియాంక స్ఫూర్తిదాయక ప్రస్థానం కొనసాగించారు. టీనేజర్‌గా ఉన్నపుడు తండ్రి ప్రధాని హోదాలో పార్లమెంట్‌లో ప్రసంగిస్తున్నపుడు పార్లమెంట్‌లో తొలిసారిగా అడుగుపెట్టిన ప్రియాంక ఇప్పుడు తల్లి సోనియా, సోదరుడు రాహుల్‌తో కలిసి పార్లమెంట్ మెట్లు ఎక్కబోతున్నారు. యూపీఏ ప్రభుత్వాల హయాంలో కాంగ్రెస్ హవా కొనసాగినా ప్రియాంక ఏనాడూ తేరగా పదవులు తీసుకోలేదు. ప్రజాస్వామ్యయుతంగా ఓటర్ల మెప్పుపొందాకే రాజ్యాంగబద్ధ హోదాకు అర్హురాలినని ఆనాడే చెప్పారు. అందుకే దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నాసరే ఏనాడూ పదవులు తీసుకోలేదు. నెహ్రూ-గాంధీ కుటుంబం నుంచి పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన 10వ సభ్యురాలుగా ప్రియాంక నిలిచారు. ఆమె కంటే ముందు వారి కుటుంబం నుంచి జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, ఫిరోజ్ గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, సోనియా గాంధీ, మేనకా గాంధీ, రాహుల్ గాంధీ, వరుణ్ గాంధీ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారు. పెద్ద రాష్ట్రాల్లో అధికారంలోలేని ప్రస్తుత తరుణంలో సోదరుడు రాహుల్‌తో కలసి పార్లమెంట్ వేదికగా ప్రజా గొంతుకను బలంగా వినిపించాల్సిన తరుణం వచ్చింది.

నిఖార్సయిన నేత

సోదరుడితో కలిసి ప్రచారవేదికల్లో సరదాగా సంభాషించినా, తండ్రి మరణం, తల్లి నిర్వేదంపై మనసుకు హత్తుకునేలా మాట్లాడి, ప్రజాసమస్యలపై గళమెత్తి తనలోని నిఖార్సయిన రాజకీయనేత పార్శ్వాలను అద్భుతంగా ఆవిష్కరించి ఓటర్ల మనసును చూరగొన్నారు. తాజా లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ 99 సీట్లు సాధించడంలో ప్రియాంక కృషి కూడా ఉంది. ''ప్రత్యక్ష రాజకీయాలకు కొత్తేమోగానీ రాజకీయాలకు కొత్తకాదు''అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు తెగ ప్రాచుర్యం పొందాయి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ 2019 జనవరిలో ఉత్తరప్రదేశ్ తూర్పు రీజియన్ ఎన్నికల ప్రచారబాధ్యతలను మోశారు. మొత్తం రాష్ట్రానికి జనరల్ సెక్రటరీ(ఇన్‌చార్జ్)గానూ పనిచేశారు. 1972 జనవరి 12న జన్మించిన ప్రియాంక ఢిల్లీలోని మోడర్న్ స్కూల్, కాన్వెంట్ ఆఫ్ జీసెస్ అండ్ మేరీ పాఠశాలల్లో చదువుకున్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో సైకాలజీలో డిగ్రీ పట్టా పొందారు. బుద్ధుని బోధనలపై పీజీ చేశారు.

ఫడ్నవీసే సీఎం?

షిండేకు కొనసాగింపు లేనట్టే!
నేడు నిర్ణయం వెలువడే అవకాశం

ముంబై: అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి ఘనవిజయం నేపథ్యంలో మహారాష్ట్రకు కాబోయే ముఖ్యమంత్రి ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. శివసేన చీఫ్ ఏక్‌నాథ్ షిండేను సీఎంగా కొనసాగించే అవకాశం లేనట్టేనంటున్నారు. కూటమి సారథిగానే గాక అత్యధిక స్థానాలు నెగ్గిన పార్టీగా బీజేపీకే ఆ అవకాశం దక్కడం ఖాయంగా కన్పిస్తోంది. ఆ పార్టీ నుంచి ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పేరు ప్రముఖంగా విన్పిస్తోంది. ఈ ఎన్నికల్లో పార్టీ విజయానికి అహోరాత్రాలు శ్రమించిన ఆయనకు అందలం ఖాయమంటున్నారు. హస్తినకు రావాల్సిందిగా ఆయనకు బీజేపీ అధినాయకత్వం నుంచి ఇప్పటికే పిలుపు కూడా వచ్చినట్టు రాష్ట్ర పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఫడ్నవీస్ మాత్రం ఈ అంశంపై ఆచితూచి స్పందించారు. సీఎం ఎవరన్నది మహాయుతి నేతలంతా కలిసి నిర్ణయిస్తారని చెప్పుకొచ్చారు. శనివారం ఫలితాల అనంతరం షిండే, ఎన్సీపీ చీఫ్, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ''సీఎం ఎవరన్న దానిపై అసలు వివాదమే లేదు. దీనిపై చర్చించేందుకు సీఎం షిండేతో నేను, అజిత్ పవార్ ఆయన నివాసంలో భేటీ కానున్నాం''అంటూ ముక్తాయించారు. తదుపరి ప్రభుత్వ ఏర్పాటు సాఫీగా జరుగుతుందని షిండే కూడా అన్నారు. అనంతరం ఫడ్నవీస్ మరోసారి మీడియాతో మాట్లాడుతూ సీఎం పదవి తనకే దక్కాలనే అర్థం ధ్వనించేలా నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, నేతలు, మద్దతుదారుల సాయంతో విపక్షాల చక్రవ్యూహాన్ని ఛేదించడంలో విజయం సాధించానని చెప్పుకొచ్చారు.

కాంగ్రెస్: కొంత మోదం.. కొంత ఖేదం
శరద్ పవార్ శకం ముగిసినట్లే!
బీజేపీ 'మహా' షో వెనక...
ఉద్ధవ్‌కు ఎదురుదెబ్బ
- సాక్షిప్లస్‌లో

ఉప ఎన్నికల్లో అధికార పార్టీల హవా

పశ్చిమబెంగాల్‌లో మొత్తం ఆరింటినీ గెల్చుకున్న టీఎంసీ

న్యూఢిల్లీ: పదమూడు రాష్ట్రాల్లో 46 శాసనసభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో అత్యధిక స్థానాలను ఆయా రాష్ట్రాల్లోని అధికార పార్టీలే కైవసం చేసుకున్నాయి. ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్తాన్‌లో బీజేపీ, దాని మిత్రపక్షాలు తమ స్థానాలను మళ్లీ గెల్చుకున్నాయి. పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ క్లీన్‌స్వీప్ చేసింది. అత్యధికంగా బీజేపీ, దాని మిత్రపక్షాలు 26 చోట్ల గెలిచాయి. ఇవి గతంలో పోలిస్తే అదనంగా తొమ్మిది స్థానాల్లో గెలవడం విశేషం. కాంగ్రెస్ ఏడు చోట్ల గెలిచింది. గతంలో గెలిచిన స్థానాల్లో ఆరింటిని చేజార్చుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరిగిన ఆరు స్థానాల్లోనూ తృణమూల్ కాంగ్రెస్ పార్టీయే విజయం సాధించింది. ఐదు స్థానాలను నిలబెట్టుకున్న టీఎంసీ ఈసారి మదారిహాట్‌ను బీజేపీ నుంచి లాగేసుకుంది. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ప్రభుత్వ వైద్యకళాశాలలో జూనియర్ వైద్యురాలి రేప్, హత్యోదంతం దేశవ్యాప్తంగా ఆందోళనలకు కారణమైనాసరే ఆ అంశం రాష్ట్రంలో టీఎంసీ హవాను ఆపలేకపోయింది. ఆమ్ ఆద్మీ పార్టీ మూడు చోట్ల, సమాజ్‌వాదీ పార్టీ రెండు చోట్ల గెలిచాయి. కేరళలో ఎల్‌డీఎఫ్ కూటమిలోని సీపీఐ(ఎం) పార్టీ, రాజస్తాన్‌లో భారత్ ఆదివాసీ పార్టీ(బీఏపీ) పార్టీ ఒక్కో స్థానంలో జయకేతనం ఎగరేశాయి.

యూపీలో బీజేపీ హవా

ఉత్తరప్రదేశ్‌లో 9 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగ్గా అధికార బీజేపీ ఆరు చోట్ల విజయం సాధించింది. రాష్ట్రంలోని కుందార్కీ, ఘజియాబాద్, ఖేర్, ఫూల్‌పూర్, ఖతేహరీ, మఝవాన్‌లో బీజేపీ గెలిచింది. కర్హాల్, సిసామావూలలో సమాజ్‌వాదీ పార్టీ, మీరాపూర్‌లో రాష్ట్రీయ లోక్‌దళ్ విజయం సాధించాయి. కుందార్కీ స్థానంలో 12 మంది పోటీచేస్తే అందులో 11 మంది ముస్లిం అభ్యర్థులే. ఈ 11 మంది అభ్యర్థుల్ని వెనక్కి నెట్టి ఏకైక హిందూ అభ్యర్థి, బీజేపీ నేత రామ్‌వీర్ సింగ్ ఏకంగా 1,44,791 ఓట్ల భారీ మెజారిటీతో గెలవడం విశేషం. 1993 నుంచి చూస్తే ఈ స్థానంలో బీజేపీ గెలవడం ఇదే తొలిసారి. ఖతేహరీలోనూ 1991 తర్వాత బీజేపీకి తొలిసారిగా విజయం దక్కింది.

రెండూ క్రాంతికారీకే

సిక్కింలోని రెండు స్థానాలను సిక్కిం క్రాంతికారీ మోర్చా ఏకగ్రీవంగా గెల్చుకుంది. రాజస్తాన్‌లో అధికార బీజేపీ ఏడింటికిగాను ఐదు చోట్ల జయపతాకం ఎగరేసింది. అస్సాంలోని ఐదు స్థానాలనూ బీజేపీ, దాని మిత్రపక్షాలే గెల్చుకున్నాయి. బీజేపీ మూడు చోట్ల, అస్సాం గణ పరిషత్, యునైటెడ్ పీపుల్స్ పార్టీ(యునైటెడ్) ఒక్క స్థానంలో గెలిచాయి. పంజాబ్‌లోని నాలుగు స్థానాల్లో మూడింటిని ఆమ్ ఆద్మీ పార్టీ తన వశంచేసుకుంది. బిహార్‌లోని నాలుగు స్థానాలకుగాను రెండు చోట్ల బీజేపీ, ఒక చోట హిందుస్తానీ ఆవామ్ మోర్చా, మరో చోట జనతాదళ్(యునైటెడ్) గెలిచాయి. ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ప్రశాంత్‌కిశోర్‌కు చెందిన జన్‌సురాజ్ పార్టీ అభ్యర్థులు దాదాపు అన్ని స్థానాల్లో డిపాజిట్ కోల్పోయారు. కర్ణాటకలోని మొత్తం మూడు సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పంజాబ్ మాజీ ఆర్థిక శాఖ మంత్రి, బీజేపీ అభ్యర్థి మన్‌ప్రీత్ సింగ్ బాదల్ గిద్దెర్‌బహాలో ఓడారు, పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా వారింగ్ సతీమణి అమృత, గుర్‌దాస్‌పూర్ ఎంపీ సుఖ్‌జిందర్ రంధావా భార్య జతీందర్ కౌర్ సైతం ఓడారు.

కొన్ని ఈవీఎంల్లో 'ఫుల్ చార్జింగ్'

- నా భర్త ఓటమికి అవే కారణం
- వాటిలో అత్యధిక ఓట్లు బీజేపీకే
- నటి స్వరా భాస్కర్ ఆరోపణలు



ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈవీఎంల పనితీరు వివాదాస్పదంగా మారుతోంది. అణుశక్తి నగర్ అసెంబ్లీ స్థానం ఫలితంపై తీవ్ర అనుమానాలున్నాయని ఎన్సీపీ (ఎస్‌పీ) అభ్యర్థి ఫహాద్ అహ్మద్ పేర్కొన్నారు. ఎన్సీపీ (అజిత్) అభ్యర్థి సనా మాలిక్ చేతిలో కేవలం 3,378 ఓట్ల తేడాతో ఓటమి చవిచూసిన అనంతరం శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ''99 శాతం చార్జింగ్ ఉన్న ఈవీఎంలన్నింట్లోనూ సనా మాలిక్ ఆధిక్యం కనబరిచారు. తక్కువ చార్జింగ్ ఉన్న ఈవీఎంల్లోనేమో సనా వెనకబడ్డారు. ఇదెలా సాధ్యం?''అని ప్రశ్నించారు. అహ్మద్ అనుమానాలను ఆయన భార్య, సినీ నటి స్వరాభాస్కర్ కూడా బలపరిచారు. ''17 రౌండ్ల దాకా నా భర్తే ఆధిక్యంలో ఉన్నారు. కానీ చివరి మూడు రౌండ్లలో లెక్కించిన ఈవీఎంలన్నీ 99 శాతం బ్యాటరీ చార్జింగ్ ఉన్నవే! వాటన్నింట్లోనూ సనా మాలికే ఆధిపత్యం సాధించడంతో ఫలితమే తారుమారైంది''అని చెప్పుకొచ్చారు. ''రోజంతా ఓటింగ్ ప్రక్రియ కొనసాగాక ఈవీఎం యంత్రాల్లో చార్జింగ్ తగ్గాలి. చాలా ఈవీఎంల్లో అలాగే తగ్గింది కూడా. కానీ కొన్ని ఈవీఎంల్లోనే, ప్రత్యేకించి చివరి మూడు రౌండ్లలో లెక్కించిన వాటిలోనే ఫుల్ చార్జింగ్ ఉంది. ఇదెలా సాధ్యం?''అని ఆమె ప్రశ్నించారు.

అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారు

అబద్ధాల రాజకీయాలను చిత్తుగా ఓడించారు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టీకరణ


ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో కార్యకర్తలకు ప్రధాని మోదీ అభివాదం. చిత్రంలో నడ్డా


న్యూఢిల్లీ: కేవలం అభివృద్ధి రాజకీయాలకే ప్రజలు పట్టం కట్టారని, అబద్ధాల రాజకీయాలను చిత్తుచిత్తుగా ఓడించారని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు రగిల్చిన విద్వేషాలను జనం తిప్పికొట్టారని అన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో శనివారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతోపాటు వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో విభజన శక్తులను, ప్రతికూల రాజకీయాలను, వారసత్వ రాజకీయాలను ప్రజలు పూర్తిగా తిరస్కరించారని తేల్చిచెప్పారు. మహారాష్ట్రలో స్థిరత్వానికే ఓటు వేశారని, సమాజాన్ని అస్థిరపర్చాలని చూసే వారికి తగిన గుణపాఠం నేర్పారని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికలు ఐక్య సందేశాన్ని ఇచ్చాయని, ఏక్ హై తో సేఫ్ హై నినాదాన్ని బలపర్చాయని వెల్లడించారు. జార్ఖండ్ ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నానని, రాష్ట్ర అభివృద్ధి కోసం మరింత ఉత్సాహంగా పని చేస్తామని ప్రకటించారు. జార్ఖండ్ మరికొంత కష్టపడి పనిచేస్తే బీజేపీ గెలిచేదని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే...

విభజన శక్తులను ప్రజలు మట్టి కరిపించారు

''ఏక్ హై తో సేఫ్ హై అనే నినాదం మొత్తం దేశానికి మహామంత్రంగా మారింది. దేశాన్ని కులం, మతం పేరిట ముక్కలు చేయాలని చూస్తున్న దుష్ట శక్తులను ఈ మంత్రం శిక్షించింది. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు బీజేపీకి ఓటు వేసి ఆదరించారు. రాజ్యాంగం పేరిట అబద్ధాలు ప్రచారం చేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను చిన్నచిన్న గ్రూప్‌లుగా విడదీసి లాభపడొచ్చని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు భావించాయి. కానీ, ప్రజలు ఆయా పార్టీల చెంప చెళ్లుమనిపించారు. విభజన శక్తులను మట్టి కరిపించారు. దేశంలో మారుతున్న పరిస్థితులు, వాస్తవాలను గుర్తించడంలో కాంగ్రెస్ విఫలమైంది. అస్థిరతను ఓటర్లు కోరుకోవడం లేదు. దేశమే ప్రథమం(నేషన్ ఫస్టు) అనే సూత్రాన్ని నమ్ముతున్నారు. పదవే ప్రథమం(ఛైర్ ఫస్టు) అని కలలు కంటున్నవారిని ఎంతమాత్రం విశ్వసించడం లేదు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చింది. ఆ హామీలను అమలు చేయడం లేదు. ఆ మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పనితీరు ఆధారంగా మహారాష్ట్రలోనూ ఆ పార్టీపై ప్రజలు ఒక స్పష్టమైన అంచనాకు వచ్చారు. అందుకే ఎన్ని హామీలిచ్చి నా ఎన్నికల్లో గెలిపించలేదు. కాంగ్రెస్ తప్పుడు హామీలు, ప్రమాదకరమైన ఎజెండా మహారాష్ట్రలో పనిచేయలేదు. అంబేడ్కర్ ఇచ్చిన రాజ్యాంగం మాత్రమే పని చేస్తుందని మహారాష్ట్ర ఎన్నికలు తేటతెల్లం చేశాయి''అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.


హష్ మనీ కేసులో ట్రంప్‌కు ఊరట

శిక్ష నిరవధిక వాయిదా



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన రిపబ్లికన్ పార్టీ నాయకుడు డొనాల్డ్ ట్రంప్‌కు కేసుల నుంచి భారీ ఉపశమనం లభిస్తోంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హష్ మనీ కేసులో దోషిగా తేలిన ట్రంప్‌కు శిక్షను న్యాయస్థానం నిరవధికంగా వాయిదా వేసింది. వాస్తవానికి ఈ కేసులో న్యూయార్క్ కోర్టు ఆయనకు నవంబర్ నెలలోనే శిక్ష ఖరారు చేయాల్సి ఉంది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించడంతో కేసుల విషయంలో విచారణ ఎదుర్కోకుండా ఆయనకు రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలోనే హష్ మనీ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన తరఫు న్యాయవాదులు న్యూయార్క్ కోర్టును ఆశ్రయించారు. దీంతో శిక్షపై స్టే కోసం దరఖాస్తు చేయాలని న్యాయస్థానం సూచించింది. ట్రంప్‌కు ఇది భారీ విజయమని ఆయన తరఫు ప్రతినిధులు చెప్పారు. శృంగార తార స్టార్మీ డేనియల్స్‌తో ట్రంప్ ఏకాంతంగా గడిపినట్లు ఆరోపణలు వచ్చాయి. 2016లో జరిగిన అధ్యక్ష ఎన్నికల సమయంలో ఆమె నోరువిప్పకుండా చేయడానికి రిపబ్లికన్ పార్టీకి విరాళంగా అందిన సొమ్ము నుంచి డబ్బులు చెల్లించారని బయటపడింది. ట్రంప్ తన లాయర్ ద్వారా 1.30 లక్షల డాలర్లు ఇచ్చినట్లు రుజువైంది. అంతేకాదు స్టార్మీ డేనియల్స్‌కి చెల్లించిన డబ్బుల వివరాలను ట్రంప్ లెక్కల్లో చూపలేదు.

ఆర్థిక మంత్రిగా స్కాట్ బెసెంట్



వాషింగ్టన్: ప్రముఖ ఇన్వెస్టర్ స్కాట్ బెసెంట్‌ను అమెరికా తదుపరి ఆర్థికమంత్రిగా డొనాల్డ్ ట్రంప్ ఎంపిక చేశారు. పన్నులు తగ్గించి, దిగుమతి సుంకాలను పెంచుతానని ట్రంప్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కీ స్క్వేర్ గ్రూప్ వ్యవస్థాపకుడైన బెసెంట్‌పై ఉంటుంది. 'అంతర్జాతీయ ఇన్వెస్టర్‌గా, ఆర్థిక వ్యూహకర్తగా స్కాట్ బెసెంట్ పేరు ప్రతిష్టలు గడించారు'అని ఆయన నియామకాన్ని ప్రకటిస్తూ ట్రంప్ అన్నారు. ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్‌గా మార్టీ మాకరీని నియమించారు. అలాగే పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రిగా స్కాట్ టర్నర్‌ను ట్రంప్ ఎంపిక చేశారు.

సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 24 । నవంబర్ । 2024



నేడు గాజులతో అలంకరణ

పెనుగంచిప్రోలు: కార్తిక మాసం సందర్భంగా శ్రీతిరుపతమ్మవారు ఆదివారం భక్తులకు గాజుల అలంకరణలో దర్శన మివ్వనున్నారు. దీనికోసం గాజులను సిద్ధం చేశారు.



స్మార్ట్ మీటర్లు వద్దు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నగరశాఖ ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో ర్యాలీ చేశారు.



వేదోక్తంగా సంప్రోక్షణ

విజయవాడ కల్చరల్: టీటీడీ ఆధ్వర్యాన నగరంలోని పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణ మండంపంలో శ్రీ భోగ శ్రీనివాసమూర్తి సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి.

అక్రమం.. అరాచకం..

పాలకులు నిరంకుశత్వంగా వ్యవహరిస్తే అరాచకత్వం స్వైర విహారం చేస్తుంది. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో జరుగుతోంది ఇదే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు దాటుతోంది. పాలకులు వైఎస్సార్ సీపీ నేతలపై కక్ష సాధింపు చర్యలతో చెలరేగిపోతున్నారు. పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేస్తున్నారు. కూటమి పాలకుల వికృత చేష్టలకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రశాంతంగా ఉండే రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారని పలువురు వాపోతున్నారు.

- ఉమ్మడి కృష్ణా జిల్లాలో 'కూటమి' కక్ష సాధింపులకు పరాకాష్ట
- గన్నవరంలో మాజీ ఎమ్మెల్యే వంశీ ప్రధాన అనుచరుల అరెస్టు
- నందిగామలో వేధింపుల పర్వం
- తాజాగా పలువురి వైఎస్సార్ సీపీ నేతల అక్రమ అరెస్టు



అక్రమ కేసులో అరెస్టు అయిన రామకోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, నేతలు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, విజయవాడ: కూటమి ప్రభుత్వం వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు పాల్పడుతోంది. గతంలో కొన్నేళ్ల క్రితం జరిగిన చిన్న చిన్న ఉదంతాలను వక్రీకరిస్తూ అక్రమ కేసులను నమోదు చేస్తోంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని కేసులు బనాయిస్తోంది. సోషల్ మీడియా పోస్టులతో సంబంధం లేకుండా వాట్సాప్ గ్రూపులో ఉన్న వారందరికి నోటీసులు ఇచ్చి వేధిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్.. సోషల్ మీడియా కేసుల నమోదులో రాష్ట్రంలోనే టాప్‌లో ఉంది. టీడీపీ కుట్రను వెల్లడించేలా.. ఇటీవల వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలపై కక్షపూరితంగా తీసుకున్న చర్యలు ఇలా ఉన్నాయి.

నందిగామలో అడ్డు అదుపూ లేకుండా...

నందిగామలో పోలీసులపై కూటమి నేతలు ఒత్తిడి తెచ్చి, అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేసి జైలుకు పంపుతున్నారు. 2022, నవంబరు 4న చంద్రబాబునాయుడు నందిగామలో బాదుడే బాదుడు కార్యక్రమానికి హాజరయ్యారు. చంద్రబాబు సెక్యూరిటీపై రాళ్ల దాడి జరిగిందని అప్పట్లో హడావుడి చేశారు. పోలీసులు కేసు విచారణ చేసి చెట్ల కొమ్మలు గీసుకుని పూలు విసరడంతో అందులోనుంచి పొరపాటున చిన్నరాయి వచ్చి ఉండొచ్చని దాడితో ఎవరికీ సంబంధం లేదని స్పష్టంచేశారు. ఇప్పుడు ఆ కేసును తిరగదోడి, వైఎస్సార్ సీపీ నాయకులే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయించేందుకు రంగం సిద్ధం చేశారు. ఇందులో భాగంగా పరిమి కిషోర్, బెజవాడ కార్తీక్, సతీష్‌రెడ్డి, పరిటాలకు చెందిన మార్త శ్రీనివాసరావు, కన్నెకంటి సజ్జనరావును శనివారం అరెస్ట్ చేశారు.

- కంచికచర్ల మండలం కీసరలో గణేష్ నిమజ్జనం ఊరేగింపులో వైఎస్సార్ సీపీ వారిని, టీడీపీ నేతలు అడ్డుకొని దాడిచేసి కొట్టడమే కాకుండా, పోలీసులతో అక్రమంగా 21 మందిపైన హత్యాయత్నం కేసు నమోదు చేయించారు. పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.
- ఇటీవల కంచికచర్ల మండలం పెండ్యాలలో ఎంపీపీ షేక్ బషీర్ కారుకు టీడీపీ నాయకులు బైకును అడ్డుగా పెట్టారు. వాహనాన్ని తీయాలని అడిగిన ఘటనను ఆసరా చేసుకొని వైఎస్సార్ సీపీ వారిపై టీడీపీ నేతలే దాడి చేశారు. దాడికి గురైన బాధితులు ఏడుగురిపైన పోలీసులు అక్రమంగా హత్యాయత్నం కేసు నమోదు చేసి, ఆరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. దాడి చేసిన టీడీపీ నేతలపై నామమాత్రంగా 324 కేసు కట్టి చేతులు దులుపుకొన్నారు.
- ఈ ఏడాది టీడీపీ నేత కాసరనేని రంగబాబుపై దాడి చేసిన ఘటనలో బాధ్యులైన ఆరుగురిని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపారు. ఇటీవల ఆ అంశాన్ని చూపి మాజీ ఎమ్మెల్యే వంశీ ప్రధాన అనుచరులైన తొమ్మిది మందిపై అక్రమ కేసు నమోదు చేశారు. వారిని అదుపులోకి తీసుకొని కంకిపాడు పీఎస్ తరలించి, రాత్రికి గన్నవరం కోర్టులో హాజరు పరిచారు.



గన్నవరం నుంచి నెల్లూరు సెంట్రల్ జైలుకు వైఎస్సార్‌సీపీ నేతలను తరలిస్తున్న పోలీసులు (ఫైల్)

గన్నవరంలో ఆగని కక్ష సాధింపు

కృష్ణా జిల్లా గన్నవరం నియోజక వర్గంలో కక్ష సాధింపు చర్యలు పరాకాష్టకు చేరాయి. మాజీ ఎమ్మెల్యే వంశీ, ఆయన ప్రధాన అనుచరులే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఇందులో భాగంగా గతంలో గన్నవరంలో టీడీపీ ఆఫీసుపై దాడి జరిగిన ఘటనను ఆధారంగా చేసుకున్నారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అనుకూలంగా పని చేసిన ముఖ్య నేతలపై కక్ష సాధింపులో భాగంగా 71 మందిపై కేసులు నమోదు చేసి వేధించారు. టీడీపీ ఆఫీసు దాడి ఘటనలో కవ్వింపులకు పాల్పడటంతోపాటు, పోలీసులపై దాడి చేసి, రెచ్చగొట్టింది టీడీపీ నాయకులే కావడం గమనార్హం. ఘటనతో సంబంధంలోని పలువురు వైఎస్సార్ సీపీ నేతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు.

గుడివాడలో..

గుడివాడలో మాజీ మంత్రి కొడాలి నానిపై వలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించారని వారితో టీడీపీ నాయకులే తప్పుడు ఫిర్యాదు చేయించి అక్రమ కేసు బనాయించారు. లిక్కర్ లీజు వ్యవహారంలో టీడీపీ నాయకుడు తప్పుడు ఫిర్యాదు చేసి, కొడాలి నానిపై కేసు నమోదు చేయించారు. సోషల్ మీడియాకు సంబంధించి రాష్ట్రంలో అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్‌లో 81 కేసులు నమోదు చేశారు. వందలాది మందికి నోటీసులు ఇచ్చారు. స్టేషన్‌లకు పిలిపించి, వేధింపులకు గురిచేస్తున్నారు. స్టేషన్ల చుట్టూ తిప్పుతూ థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. ఇలా రెడ్‌బుక్ రాజ్యాంగంలో భాగంగా టీడీపీ ప్రభుత్వం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తూ కక్ష సాధింపులకు పాల్పడుతోంది.

న్యూస్‌రీల్

నిత్యాన్నదానానికి విరాళాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదానానికి ఏలూరుకు చెందిన భక్తులు శనివారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఏలూరు గొల్లయిగూడెంకు చెందిన వెంకట పతిరావు దంపతులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఆలయ అధికారులను కలిసి నిత్యాన్నదానానికి రూ. 1,00,116 విరాళాన్ని అందజేశారు. చెన్నై తిరుచ్చికి సమీపంలోని మన్నచ్చన్నలూర్‌కు చెందిన రాధ కన్నన్ దంపతులు వారి కుటుంబ సభ్యులు ఇంద్రకీలాద్రికి విచ్చేసి నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. అనంతరం వారికి ప్రసాదాలు అందజేశారు.

కొత్త ఓటర్ల నమోదుకు ప్రత్యేక శిబిరం



పటమట(విజయవాడతూర్పు): కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ప్రత్యేక క్యాంపు ఏర్పాటుచేసినట్లు చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ అన్నారు. శనివారం ఉదయం మహిళా మాంటిసోరి కళాశాల, బిషప్ అజరయ్య పాఠశాలల్లోని పోలింగ్ బూతులను ఇన్‌చార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, సెంట్రల్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ కమిషనర్ ధ్యాన చంద్ర, ఈస్ట్ ఆఫీసర్ చైతన్యకుమార్‌తో పర్యటించి అక్కడ జరుగుతున్న ఓటర్ నమోదు క్యాంపైన్‌ను పరిశీలించారు. ఎలక్షన్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు శనివారం, ఆదివారం సంబంధిత పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా వీఎంసీ పరిధిలోని 'సెంట్రల్'లో 1 నుంచి 267 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పర్యటనలో వీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్, సూపరింటెండెంట్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్) పి.సత్యకుమారి, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, బూతు లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

108లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుడివాడ టౌన్: 108 వాహనంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మేనేజర్ హరీష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25వ తేదీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జీఎన్‌ఎం, బీఎస్సీ, బీఫార్మసీ, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ(ఎంఎల్‌టీ), బీఎస్సీ (మైక్రోబయాలజీ) పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. వివరాలకు 89191 97050, 98488 47042 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులు నైపుణ్యం ప్రదర్శించాలి

ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి కృతికాశుక్లా




పెనమలూరు: విద్యార్థులు నైపుణ్యం, ప్రతిభా పాటవాలతో రాణించాలని ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి కృతికాశుక్లా అన్నారు. కానూరులో శనివారం స్కాట్‌స్పైస్ అంతర్జాతీయ పాఠశాలలో ది స్కాట్‌స్పైన్స్ ఐ4ఐఫోరమ్ 2024 అకడమిక్ ఫేర్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులు రూపొందించి ఆకట్టుకునేలా ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీరమాచినేని వంశీకృష్ణ, అకడమిక్ డైరెక్టర్ వీరమాచినేని రఘు, అకడమిక్ హెడ్ రమ, సీఈవో కొడాలి జాహ్నవి, ప్రిన్సిపాల్ చలసాని ప్రతిమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిర్యాదుకు తావు లేకుండా ఓటర్ల జాబితా

చల్లపల్లి(అవనిగడ్డ): ఫిర్యాదులకు తావు లేకుండా ఫొటో ఓటర్ల జాబితాను తయారు చేయాలని కృష్ణా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బీఎల్‌వోలను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చల్లపల్లి ఎస్ఆర్‌వైఎస్‌పీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులపై దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం స్వచ్ఛసుందర చల్లపల్లి ఆధ్వర్యంలో నిర్మించిన పబ్లిక్ టాయ్‌లెట్స్‌ని జిల్లా కలెక్టర్ బాలాజీ పరిశీలించారు. టాయ్‌లెట్స్ చాలా పరిశుభ్రంగా ఉన్నాయని ప్రశంసించారు.

చంద్రబాబుది కలల విజన్



మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047.. కలల విజన్ అని వైఎస్సార్ సీపీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రజలు ఇచ్చిన అధికారం ఐదేళ్లే అని.. కానీ 2047 వరకు ప్రణాళికలతో బాబు ఊహా ప్రపంచంలో ఉంటూ నిర్వర్తించవలసిన బాధ్యతలను విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక పేదలకు విద్య అందని ద్రాక్షగా మారిపోయిందన్నారు. విజన్ పేరుతో నాడు చంద్రబాబు చేసిన హడావుడి అంతా ఇంతా కాదని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ హామీలపై ప్రజల దృష్టి మరల్చేందుకు పది సూత్రాలంటూ డ్రామాలాడుతున్నారన్నారు. ప్రధానంగా పేదరిక నిర్మూలన గూర్చి చంద్రబాబు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. 2016 డిసెంబర్ నాటికి ఏపీలో 11.77 శాతం ఉన్న పేదరికం.. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 6.06 శాతానికి తగ్గిందని గుర్తుచేశారు. జనాభాలో 10 శాతం లోపే పేదలు ఉండాలన్న లక్ష్యాన్ని నవరత్నాల పథకాల రూపంలో గత ప్రభుత్వం సాధించిందని.. ఆ పథకాలను రద్దు చేసి పేదల ద్రోహిగా బాబు మారారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి రావడంతోనే 2.65 లక్షల మంది వలంటీర్లను రోడ్డున పడేసి.. ఉద్యోగ, ఉపాధి కల్పన అంటూ కబుర్లు చెబుతున్నారని దుయ్యబట్టారు. రైతులు సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేసిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలంటూ ఆదేశాలు జారీ చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలపై రూ.18 వేల కోట్ల భారాన్ని మోపిందని తెలిపారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మటానికి మరోసారి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని మల్లాది విష్ణు అన్నారు.

గంజాయి రవాణా కట్టడికి చర్యలు

ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్



జంక్షన్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మాట్లాడుతున్న డీఐజీ అశోక్‌కుమార్

హనుమాన్‌జంక్షన్ రూరల్: గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఏలూరు రేంజ్ డీఐజీ జి.వి.జి.అశోక్‌కుమార్ అన్నారు. హనుమాన్‌జంక్షన్ పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని డీఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ ఆర్.గంగాధరరావుతో కలిసి శనివారం ఆయన తనిఖీ చేశారు. కృష్ణా, ఏలూరు జిల్లాల సరిహద్దులో ఉన్న హనుమాన్‌జంక్షన్‌లో కొంతభాగం పొరుగుజిల్లాలోని పెదపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండటంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందనే సమాచారం తన దృష్టికి వచ్చిందని, నేరాలను నియంత్రించడానికి, శాంతిభద్రతల పరిరక్షణకు అప్పనవీడులో పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయనున్నట్లు డీఐజీ తెలిపారు. హనుమాన్‌జంక్షన్ పోలీస్ సర్కిల్ పరిధిలో క్రైం రేట్, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని ఆయన గన్నవరం డీఎస్పీ చేలసాని శ్రీనివాస్, సీఐ కేవీవీఎన్ సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. హనుమాన్‌జంక్షన్, వీరవల్లి, ఆత్కూరు ఎస్ఐలు వి.సురేష్, నరసింహమూర్తి, సీహెచ్ సురేష్ పాల్గొన్నారు.

సమాజంపై బాధ్యతతో మెలగాలి



మాట్లాడుతున్న జస్టిస్ ఎస్వీఎన్ భట్టి

పటమట(విజయవాడతూర్పు): న్యాయమూర్తులు సమాజంపై బాధ్యతాయుతంగా మెలగాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఎస్వీఎన్ భట్టి అన్నారు. పటమటలోని సర్వోత్తమ గ్రంథాలయంలో శనివారం ఉమ్మడి ఏపీ హైకోర్టు న్యాయమూర్తి, అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పని చేసిన అంబటి లక్ష్మణరావు సంస్మరణ సభ జరిగింది. ఆయన మాట్లాడుతూ అంబటి లక్ష్మణరావు పేదలకు అండగా నిలిచేవారని, జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహించేవారన్నారు. పదవీ విరమణ అనంతరం 28 ఏళ్లపాటు సామాజిక సేవ చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన హయాంలో శ్రీశైలం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ద్వారా నష్టపోతున్న 40 గ్రామాల రైతులకు న్యాయం చేశారని, ఆయన చేసిన పనులన్నీ చరిత్రలో నిలిచిపోతాయన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి సిటిజన్ ఫర్ డెమొక్రసీ చైర్మన్ జస్టిస్ జి.భవానీప్రసాద్, రావి శారద తదితరులు పాల్గొన్నారు.

27న జిల్లా స్థాయి జానపద పోటీలు

గుడ్లవల్లేరు: బాలరంగ్ పేరిట జిల్లా స్థాయి సంప్రదాయ జానపద పోటీలను ఈ నెల 27న అంగలూరులోని ప్రభుత్వ జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థ(డైట్)లో నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.లక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 8వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్‌కు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని 12 నుంచి 18ఏళ్ల వయసున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. పోటీల్లో తప్పెట గుళ్ల, కర్రసాము, చెంచుల వేట, థింసా, జాలారి, బంజారా అంశాలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థుల పేర్లను డైట్ అధ్యాపకురాలు ఎస్.జయశ్రీ (83282 14217) మొబైల్ ద్వారా నమోదు చేయించుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలను ఈ నెల 29న తలపడే పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

వక్ఫ్ భూములు.. ఉఫ్

ఉమ్మడి కృష్ణాలో 984.08 ఎకరాలు కబ్జా

- ఆక్రమణల భూములు స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వులు
- మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు!



గుడ్లవల్లేరు మండలం వెణుతురుమిల్లిలో ఆక్రమణల చెరలో వక్ఫ్ భూములు

గుడ్లవల్లేరు: జిల్లాలోని వక్ఫ్‌బోర్డు భూములు కబ్జాకోరల్లో మగ్గుతున్నాయి. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని మసీదులు, ఫకీరు చావిడిల భూములు ఏళ్ల తరబడి ఆక్రమణల చెరలో ఉన్నా పట్టించుకున్నవారే లేరు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో 372 మసీదులు, ఫకీర్ చావిడిలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాల్లో 2,653.56 ఎకరాల్లో వక్ఫ్ భూములున్నాయి. వీటిలో 984.08 ఎకరాలు ఆక్రమణల చెరలో ఉన్నాయి. కబ్జాకు గురైన భూముల్లోని 636.54 ఎకరాల్లో భూముల స్వాధీనానికి అధికారులు చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలోని వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకునేందుకు కలెక్టర్, ఎస్పీలకు తగిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి కట్టా హర్షవర్ధన్ ఈ ఏడాది అక్టోబర్ 10న ఆదేశాలు జారీ చేశారు. ఇంతవరకు వాటిని స్వాధీనం చేసుకోవడంలో వక్ఫ్‌బోర్డుల అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. వక్ఫ్ భూములు ఆక్రమణలకు గురవడంతో చట్ట ప్రకారం ఆక్రమిత భూములను కలెక్టర్ స్వాధీనం చేసుకోవాలని కార్యదర్శి ఉత్తర్వులు ఇచ్చారు. ఆక్రమణదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని ఎస్పీలను ఆదేశించారు. ఆక్రమణ దారుల పేర్లను రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించాలని ఉత్తర్వులు వచ్చాయి.

ఆక్రమణల డొంక కదిలింది ఇలా...

ఇటీవల కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీకి ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ జిల్లాలోనే పమిడిముక్కల మండలం ఫతేలంక మసీదు మాన్యం ఆక్రమణలో ఉన్నట్లుగా వినతిని అందించారు. అంతకు ముందే రాష్ట్రంలో ఆక్రమణలోని వక్ఫ్‌బోర్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఉప లోకాయుక్తను రాత పూర్వకంగా కోరారు. రాష్ట్ర ఉప లోకాయుక్త జస్టిస్ పి.రజని ఉత్తర్వుల మేరకు మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి రాష్ట్రంలోని కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. దీనిపై రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి తగు చర్యలు తీసుకోవాలని కూడా ఉత్తర్వులు ఇచ్చారు.

చట్టం చాటున చుట్టం...



వక్ఫ్‌బోర్డ్ భూములను కబ్జా చేసేది చట్టం చాటున ఉండే చుట్టాలే. దేవుడి ఆస్తిని ముట్టుకోవడం పాపం అని వారికి తెలియదా ? రాజకీయ నాయకులకు పట్టం కట్టే కుట్ర కోణమే ఈ కబ్జాలు. భూములను స్వాధీనం చేసుకోవడంలో చర్యలు వేగంగా తీసుకోకపోతే ఎప్పటి లాగానే ఆ సమస్య జటిలమవుతుంది.

– షేక్ నజీర్, సామాజికవేత్త, విజయవాడ

కబ్జా చేసి.. లీజులకు ఇచ్చి...



రాజకీయ నాయకులు కొందరు వక్ఫ్ భూములను యథేచ్ఛగా కబ్జా చేసి లీజులకు ఇస్తున్నారు. సంక్షేమ ఫలాల మాదిరి పేదలకు ఫల సాయాన్ని అందించాల్సిన వక్ఫ్ భూముల గురించి పేద కుటుంబాల్లో అవగాహన లేకే ఆక్రమణలు సాధ్యమవుతున్నాయి. భూముల స్వాధీనానికి చర్యలు తీసుకోవాలి.

– మహ్మద్ ఇర్ఫాన్, విజయవాడ

దశాబ్దాలుగా కబ్జాలో 37.60 ఎకరాలు



గుడ్లవల్లేరు మండలంలోని వెణుతురుమిల్లిలో ఆరు దశాబ్దాలుగా 37.60 ఎకరాల వక్ఫ్‌బోర్డ్ భూములు అక్రమార్కుల కబ్జాలో ఉన్నాయి. ఆ భూముల కోసం పేద ముస్లింలు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పటికైనా ఆ భూముల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

– మహ్మద్ బహీలిం సొహెబ్, కొతవరం, గుడ్లవల్లేరు మండలం

వక్ఫ్ భూముల ఆక్రమణ వాస్తవమే

వక్ఫ్ బోర్డ్ భూములు ఆక్రమణకు గురైన మాట వాస్తవమే. మా పరిధిలోని ఎన్టీఆర్ జిల్లా, కృష్ణా జిల్లాల్లోని వక్ఫ్ భూముల్లో ఆక్రమణదారులను తొలగించి వాటిని స్వాధీనం చేసుకోనున్నాం. ప్రస్తుతం ఆక్రమణ భూముల విషయమై విచారణ చేస్తున్నాం. ఆక్రమణదారులకు కొన్ని చోట్ల నోటీసులు ఇచ్చి...ఆ సర్వే నంబర్లను బ్లాక్ చేశాం. గత రిజిస్ట్రేషన్లను రద్దు చేయడానికి పని చేస్తున్నాం.

– మహ్మద్ నూహు అలీ షా, వక్ఫ్‌బోర్డ్ ఇన్‌స్పెక్టర్, ఎన్టీఆర్, కృష్ణా జిల్లా

క్లుప్తంగా

రేపటి నుంచి స్కౌట్స్ - గైడ్స్ జిల్లా స్థాయి ట్రైనింగ్

రామవరప్పాడు: సౌత్ సెంట్రల్ రైల్వే భారత్ స్కౌట్స్ - గైడ్స్ జిల్లా స్థాయి ట్రైనింగ్, టెస్టింగ్ కార్యక్రమాన్ని ఈ నెల 25 నుంచి 27 వరకు నున్న కెనడీ హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రత్నకుమారి తెలిపారు. ట్రైనింగ్‌లో సుమారు 150 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొంటారన్నారు. కార్యక్రమాన్ని సౌత్ సెంట్రల్ రైల్వే జిల్లా సెక్రటరీ ఆదేశాల నిమిత్తం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్(సౌత్ సెంట్రల్ రైల్వే) గోపాలకృష్ణ, జిల్లా ట్రైనింగ్ కమిషనర్(స్కౌట్స్) అప్పలరాజు, ఆర్గనైజింగ్ కమిషనర్ సౌజన్య, ట్రైనింగ్ కమిషనర్ గీతాపద్మ తదితరులు పర్యవేక్షిస్తారన్నారు.

26న కలెక్టరేట్ల వద్ద నిరసనను జయప్రదం చేయండి

కృష్ణలంక(విజయవాడతూర్పు): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26వ తేదీన జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓ.నల్లప్ప, అంద్ర మాల్యాద్రి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం తీసుకురావాలని, పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడాలని కోరుతూ దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జరుగునున్న నిరసన ప్రదర్శనల్లో సామాజిక సంఘాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కనీస వేతనాలను అమలు చేయడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారని, రిజర్వేషన్స్ లేకుండా కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్లు దాటిన కార్మిక, కర్షక, పేదలకు రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నాగార్జునకొండలో పర్యాటకుల సందడి



విజయపురిసౌత్: నాగార్జునకొండలో శనివారం పర్యాటకుల సందడి నెలకొంది. స్థానిక లాంచీస్టేషన్ నుంచి నాగార్జునకొండకు లాంచీలలో వెళ్లిన పర్యాటకులు కొండలోని వివిధ ప్రదేశాలను సందర్శించారు. ఎత్తిపోతల జలపాతాన్ని వీక్షించారు. శనివారం లాంచీల ద్వారా రూ.58,000 ఆదాయం పర్యాటక శాఖకు సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

అన్నదాతకు టోకరా !

- మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కు
- 75 కిలోల బస్తా రూ.1,420 మించి పలకని ధర
- ఆర్‌ఎస్‌కేల్లో రైతుల పేర్లతోనే నమోదు



కంకిపాడులో ధాన్యం బస్తాలకెత్తుతున్న కూలీలు

కంకిపాడు: ఆరుగాలం కష్టించి పంట పండించిన రైతు నిట్టనిలువునా దోపిడీకి గురవుతున్నాడు. చేతికొచ్చిన పంట సొమ్ము చేతికి అందే తరుణంగా మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కై రైతు శ్రమను తన్నుకుపోతున్నారు. వాతావరణంలో మార్పులతో రైతులు ఖరీఫ్ వరి ధాన్యం అమ్ముకునేందుకు కోతలు ముమ్మరం చేశారు. అయితే రవాణా వాహనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవటం ఎక్కడ ధాన్యం అక్కడే రాశులుగా, బస్తాలుగా దర్శనమిస్తుంది. రైతు ఆందోళనను సొమ్ము చేసుకునేందుకు వ్యాపారులు రంగంలోకి దిగి అన్నదాత కష్టాన్ని కాజేస్తున్నారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 1.64 లక్షల హెక్టార్లలో వరి సాగు చేశారు. 9.50 లక్షల టన్నులు ధాన్యం దిగుబడి వస్తుందని అధికారుల అంచనా. అయితే పౌర సరఫరాల సంస్థ ద్వారా ఈ ఖరీఫ్ సీజన్‌కు 5.50 లక్షల టన్నులు ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

అస్తవ్యస్తంగా సేకరణ..

ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ అస్తవ్యస్తంగా తయారైంది. ధాన్యం సేకరణకు 302 రైతు సేవా కేంద్రాలను సిద్ధం చేశారు. అయితే పూర్తి స్థాయిలో అన్ని కేంద్రాలు అందుబాటులోకి రాలేదు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 147 మిల్లులను ట్యాగ్ చేశారు. అయితే వీటిలో 71 మిల్లులు మాత్రమే బ్యాంకు గ్యారంటీలను సమర్పించాయి. ఆయా మిల్లుల పరిధిలో మాత్రమే ప్రస్తుతం ధాన్యం సేకరణ సాగుతోంది. గత సీజన్లో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికే ఆయా ధాన్యం సేకరణ కేంద్రాల్లో ముందస్తుగానే గోనె సంచులు అందుబాటులో ఉంచటం, మిల్లులను ట్యాగ్ చేయించి బ్యాంకు గ్యారంటీలు సమర్పించేలా చేయటంతో సేకరణ సజావుగా సాగింది. కానీ ఈ దఫా ఆ ప్రక్రియ సమర్థంగా సాగకపోవటంతో ధాన్యం సేకరణ సమస్యాత్మకంగా తయారైంది.

మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కు..

రైతు సేవా కేంద్రాల ద్వారా రైతు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు సాధారణ రకం క్వింటాకు రూ.2,300, 75 కిలోల బస్తా రూ.1,725 చొప్పున, ఏ గ్రేడు రకం క్వింటా రూ.2,320, 75 కిలోలు బస్తా ధర రూ.1,740 మద్దతు ధర చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దళారులకు ఆస్కారం లేకుండా రైతు నుంచి నేరుగా ధాన్యం సేకరించి రైతులకు మద్దతు ధర దక్కేలా చేస్తామని ప్రచారం చేసింది. అయితే పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. వారం రోజులుగా ఖరీఫ్ వరి కోతలకు ముమ్మరంగా సాగుతున్నాయి. పంటను కల్లాలు, ఖాళీ ప్రదేశాలకు చేర్చి కాటాలు వేసి ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఇదే సమయంలో మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కై రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నారు. 75 కిలోల బస్తా రూ.1420 నుంచి రూ.1,430 చొప్పున ధర అందించే ఒప్పందంతో ధాన్యం కొనుగోళ్లు సాగిస్తున్నారు. ఆ ధరకు ఒప్పుకున్న రైతులు తమ వివరాలను రైతు సేవా కేంద్రాల్లో అందిస్తున్నారు. తద్వారా మిల్లర్లు గోనె సంచులు, వాహనాన్ని సమకూరుస్తున్నారని సమాచారం. కొన్ని గ్రామాల్లో హమాలీ, రవాణా చార్జీలు కూడా రైతులే భరించేలా కూడా ధర నిర్ణయాలు జరుగుతున్నాయి. ఒక్కో రైతు ఎకరాకు రూ.30 వేలు చొప్పున పెట్టుబడులు పెట్టి సాగు చేశారు. పంట చేతికి అందే నాటికి మరో రూ.10 వేలు ఖర్చులు పడుతున్నాయి. కౌలు రైతులు అదనంగా 20 బస్తాలు కౌలు చెల్లించాల్సి ఉంది. ఖర్చులు, కౌలు పోనూ చేతికి వచ్చే 15 బస్తాల్లోనూ కష్టాన్ని దోచుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నత్తనడకన సేకరణ..

జిల్లాలో ధాన్యం సేకరణ నత్తనడకన సాగుతుంది. 147 మిల్లులు ట్యాగ్ అవ్వగా కేవలం 71 మిల్లులు మాత్రమే బ్యాంకు గ్యారంటీలను సమర్పించాయి. మరో వైపు కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. బ్యాంకు గ్యారంటీల జాప్యంతో లక్ష్యాలకు అనుగుణంగా సేకరణ సాగటం లేదు. దీంతో ఏ గ్రామంలో చూసిన ధాన్యం బస్తాలు, ఆరబోసిన ధాన్యం రాశులే కనిపిస్తున్నాయి. ధాన్యం తరలించే వాహనాల కొరత కూడా ఉండటంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈనెల 26వ తేదీ నుంచి తుపాను హెచ్చరికలు ఉండటంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. చేతికి వచ్చిన పంట నోటికి దక్కుతుందో లేదోనన్న భయంతో కోతలను కూడా ముమ్మరం చేశారు. వాహనాల కొరత ఉండటంతో చేసేది లేక ప్రైవేట్ వాహనాలకు జీపీఎస్‌లను అమర్చి వాటిలో ధాన్యం సేకరించి పంటను సొమ్ము చేసుకునేందుకు రైతులు పాట్లు పడుతున్నారు.

అదనపు భారం పడుతుంది..



పంట చేతికొచ్చింది. ధాన్యం సేకరణ మాత్రం ఆశాజనకంగా లేదు. కూలీలు, రవాణా ఖర్చు కూడా భరించాలంటే పెట్టుబడి మరింత పెరుగుతుంది. రైతులకు మద్దతు ధర దక్కేలాచర్యలు తీసుకోవాలి.

– వై.వెంకటేశ్వరరావు, రైతు, మద్దూరు

ఫిర్యాదులు ఏమీ లేవు..

వ్యాపారులు ధాన్యం సేకరించి మిల్లులకు పంపుతున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు ఏమీ అందలేదు. రైతులు కూడా ఆర్‌ఎస్‌కేల్లోనే ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలి.

– డి.సృజన, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్, కృష్ణాజిల్లా

బైక్‌లు చోరీ చేస్తున్న యువకుల అరెస్ట్

ఉంగుటూరు: బైక్‌లు చోరీ చేస్తున్న ముగ్గురు యువకులను శనివారం ఆత్కూరు పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 20న మండలంలోని పెద్ద అవుటపల్లిలోని మూడు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. దొంగతనం ఫిర్యాదులపై కేసు నమోదు చేసిన ఎస్‌ఐ సురేష్ విచారణ చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితులు విజయవాడ రామలింగేశ్వరనగర్‌కు చెందిన అక్బర్ బాషా, అబ్దుల్ అక్బర్, ముర్ల దేవరాజుగా గుర్తించారు. ముగ్గురు యువకులు చిన్నతనం నుంచి గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు బానిసై నేరాల బాట పట్టారు. ఇప్పటికే పలు దొంగతనాలు, గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన కేసులు పెనమలూరు, కంకిపాడు, పటమట పోలీస్ స్టేషన్లలో నమోదయ్యాయి.

శనివారం పొట్టిపాడు టోల్ ప్లాజా దగ్గర ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి చోరీ చేసిన మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసున్నారు. అనంతరం గన్నవరం కోర్టులో న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టగా రిమాండ్ విధించారు. తక్కువ సమయంలో నిందితులను గుర్తించి వారి నుంచి మోటర్ సైకిళ్లు రికవరీ చేసిన ఎస్‌ఐ సురేష్, సిబ్బంది ఆంజనేయులు, పవన్‌కుమార్, నరేష్‌లను జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో క్లీనర్ దుర్మరణం.. ముగ్గురికి గాయాలు



వీరబాబు మృతదేహం

గన్నవరం: స్థానిక విమానాశ్రయం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల సమాచారం ప్రకారం.. ఏలూరు నుంచి కంటైనర్ లారీ విజయవాడ వైపు బయలుదేరింది. స్థానిక ఎయిర్‌పోర్ట్ వద్దకు రాగానే ప్రమాదవశాత్తు సెంట్రల్ డివైడర్‌ను కంటైనర్ లారీ ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన లారీ గాలిలో పల్టీలు కొట్టుకుంటూ జాతీయ రహదారి అవతలి వైపునకు దూసుకువెళ్లింది. అదే సమయంలో కేసరపల్లి వైపు నుంచి గన్నవరం వైపు వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. ప్రమాద సమయంలో లారీ క్యాబిన్ నుంచి కిందకు దూకిన విజయవాడకు చెందిన క్లీనర్ మాగంటి వీరబాబు(27) బలమైన గాయలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న ఎం.చందు, టి.ప్రభాస్, కె.లక్ష్మికి తీవ్రగాయాలయ్యాయి. అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు క్షతగాత్రులను, వీరబాబు మృతదేహాన్ని గన్నవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎల్‌ఐసీ ఉద్యోగుల క్రికెట్ టోర్నీ ప్రారంభం

విజయవాడస్పోర్ట్స్: భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్‌ఐసీ) మచిలీపట్నం డివిజనల్ లెవెల్ కామ్రేడ్ ఎస్ డబ్ల్యూ కల్విత్ క్రికెట్ టోర్నమెంట్ ఆంధ్ర లయోలా కాలేజీ గ్రౌండ్‌లో శనివారం ప్రారంభమైంది. సీనియర్ డివిజనల్ మేనేజర్ డాక్టర్ సుధాకర్‌బాబు ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఉన్న 25 బ్రాంచ్‌లలో పనిచేసే డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, సీనియర్ బిజినెస్ అసోసియేట్‌లు ఈ పోటీలకు ప్రాతినిధ్యం వహించారు. 70 మంది ఉద్యోగులు నాలుగు జట్లు(కామ్రేడ్ మధు దండావతి 11, కామ్రేడ్ ఎస్ డబ్ల్యూ 11, కామ్రేడ్ మనీ 11, కామ్రేడ్ చంద్రశేఖర్ 11)లుగా ఏర్పడి పోటీల్లో పాల్గొన్నారు. లీగ్ పద్ధతిలో పోటీలు జరుగుతాయని నిర్వాహకులు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ ఫీల్డ్ వర్కర్స్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజన్ అధ్యక్షుడు ఎం.సురేష్‌బాబు, సీనియర్ బిజినెస్ అసోసియేట్ ఎం.కృష్ణ ప్రభు, సీనియర్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వై.రవి, జి.రాజేంద్ర, ఎస్.జానకిరామ్, లోవరాజు, అభిలాష్, యోగేంద్ర తెలిపారు.

యువకుడి బలవన్మరణం

భవానీపురం(విజయవాడపశ్చిమ): కుటుంబ కలహాల కారణంగా ఓ యువకుడు ఉరి వేసుకుని బలవన్మరణం చెందిన ఘటనపై సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. అరండల్‌పేటలోని అన్నదాన సమాజం రోడ్‌లో షేక్ సలీం(32) నివసిస్తూ పాలిష్ పని చేస్తూ ఉంటాడు. అతనికి 10 ఏళ్ల క్రితం వివాహం కాగా ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థల కారణంగా కొంత కాలంగా ఇద్దరు గొడవ పడుతున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం ఇంటిలో ఉరేసుకున్నాడు. అది చూసిన అతని కుమారుడు చుట్టుపక్కల వారి సహాయంతో సలీంను కిందకు దింపి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడు. మృతుడి మేనత్త మోతీ బేగం ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

సాంకేతికతతో వైద్యరంగం కొత్త పుంతలు

గుంటూరు మెడికల్: రానున్న రోజుల్లో రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో వైద్యరంగం కొత్త పుంతలు తొక్కనుందని డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. యువ వైద్యులు ఈ విప్లవాత్మక మార్పులపై దృష్టి సారించాలని సూచించారు. గుంటూరు మెడికల్ కాలేజీ జింఖానా ఆడిటోరియంలో జరుగుతున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సులో కీళ్ల మార్పిడిలో రోబోటిక్ పాత్ర అంశంపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రెండు సంవత్సరాల క్రితం వరకు వైద్యరంగంలో రోబోటిక్, ఏఐల పాత్ర అంతంత మాత్రమేనని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రతి విభాగంలోనూ వాటి ముద్ర వేస్తున్నాయని తెలిపారు. ఒక్క కీళ్ల మార్పిడి అంశంలోనే దేశవ్యాప్తంగా 12 వేల రోబోటిక్స్ ఉన్నాయని చెప్పారు. సాంకేతికత వినియోగం పెరిగేకొద్దీ పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని డాక్టర్ నరేంద్ర రెడ్డి వెల్లడించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కృష్ణలంకలోని పద్మావతి ఘాట్ సమీపంలో కృష్ణానదిలో నీటిలో ఒక వ్యక్తి మృతదేహం తేలుతున్నట్లు శనివారం ఉదయం సమాచారం వచ్చింది. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి మగ వ్యక్తిగా గుర్తించారు. కుళ్లిపోయి దుర్వాసన వస్తుందని, వయసు 40 నుంచి 45 ఏళ్లు ఉండవచ్చని తెలిపారు. మృతుడు 5.10 అడుగుల ఎత్తు ఉండి బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, వైలెట్ కలర్ నెక్ టీ షర్ట్, డార్క్ బ్లూ కలర్ షర్ట్ ధరించి ఉన్నాడని చెప్పారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో గానీ, 98498 08555 నంబర్‌లో గానీ సంప్రదించాలని కోరారు.

ఎలుక కొరికి మహిళ మృతి



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ఇంట్లో నిద్రిస్తుండగా ఎలుక కొరకడంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన స్థానిక 57వ డివిజన్ న్యూరాజరాజేశ్వరిపేటలో శనివారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం న్యూఆర్‌ఆర్‌పేటలోని సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో కొత్తకోట సాయమ్మ(52), పైడి నాయుడు దంపతులు నివసిస్తున్నారు. వీరికి ముగ్గురు కుమారులు సంతానం. అందరికీ వివాహాలు కావడంతో ఎవరికి వారు విడిగా ఉంటున్నారు. నాలుగు రోజుల క్రితం సాయమ్మ ఇంట్లో నిద్రిస్తుండగా ఎలుకో, పందికొక్కో ఇంట్లోకి ప్రవేశించి సాయమ్మ కాలును కొరికింది. దీంతో ఆమె ఉదయాన్నే చూసుకొని సబ్బుతో శుభ్రం చేసుకొని వదిలేసింది. అయితే రెండో రోజుకు కాలు బాగా బరువు ఎక్కడం, చేతి దగ్గర కూడా వాపులా నొప్పి వస్తుండడంతో భయపడిన ఆమె శుక్రవారం కొత్త ప్రభుత్వాస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోగా షుగర్ కూడా లేదు ఏమీ కాదు తగ్గిపోద్దని వైద్యులు చెప్పడంతో కాస్త ధైర్యం తెచ్చుకొని, ఇంటికి వచ్చి వారు ఇచ్చిన మందులు వేసుకుంది. అయితే శనివారం ఉదయం కుమారుడితో మాట్లాడుతూ ఉన్నట్లుండి ఆమె ఒక్కసారిగా కళ్లు, తల తిరుగుతున్నాయంటూ కుప్పకూలి పడిపోయింది. ఎంతకీ ఆమె మాట్లాడకపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. 108 రావడం ఆలస్యం కావడంతో ఆటోలో సింగ్‌నగర్ వైపునకు తీసుకువెళ్తుండగా 108 వాహనం ఎదురుగా వచ్చింది. ఆ వాహనంలోకి ఎక్కించి ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో ఆమె మృతిచెందింది. అప్పటి వరకూ కళ్ల ముందు చలాకీగా తిరిగే సాయమ్మ మృత్యువాత పడడంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, చుట్టుపక్కల వారు కన్నీటి పర్యంతమవుతున్నారు.

'ఉక్కు మహిళ నరసాయమ్మ' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సత్యానంద యాజీ

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): స్వాతంత్ర్య పోరాటంలో రాంపిళ్ల నరసాయమ్మ చూపిన తెగువ ఎనలేనిదని, నరసాయమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని స్వాతంత్ర్య సమర యోధుల వారసుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యానంద యాజీ పేర్కొన్నారు. రాంపిళ్ల నరసాయమ్మ సంస్మరణ సభ సయ్యద్ అప్పలస్వామి కళాశాల సమీపంలోని ఆమె స్వగృహంలో శనివారం జరిగింది. సంస్మరణ సభకు ఢిల్లీ నుంచి విచ్చేసిన సత్యానంద యాజీ నరసాయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నరసాయమ్మ స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన పాత్ర, ఆమె జీవిత విశేషాలతో ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ రూపొందించిన ఉక్కు మహిళ సరసాయమ్మ అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. నరసాయమ్మ చిత్రపటానికి ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు, నరసాయమ్మ కుమారులు దుర్గాప్రసాద్ స్వామిజీ, రాంపిళ్ల జయప్రకాష్, గౌరీ శంకర్, కృష్ణా జిల్లా సీనియర్ సిటీజన్స్ సంఘం ప్రధాన కార్యదర్శి మోతుక్కూరి వెంకటేశ్వరరావు, స్వాతంత్ర్య సమరయోధులు వెంకటేశ్వరరావు, ఈగల మల్లేశం, టి.సోనియా, బైపిల్ల చాముండేశ్వరిదేవి పాల్గొన్నారు.

ఉయ్యూరులో చైన్ స్నాచర్ల అరెస్ట్



నిందితులను అరెస్టు చేసి మీడియాకు వివరాలను వెల్లడిస్తున్న సీఐ మురళీకృష్ణ

ఉయ్యూరు: చైన్ స్నాచింగ్ కేసుల్లో ఇద్దరు నిందితులను ఉయ్యూరు రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. రెండు చోరీ కేసుల్లో వారి వద్ద నుంచి 59 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు స్థానిక ఉయ్యూరు రూరల్ పోలీసుస్టేషన్ ఆవరణలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కంకిపాడు సీఐ జె.మురళీకృష్ణ కథనం మేరకు... పామర్రు పీఎస్ పరిధిలో 20.23 గ్రాములు, ఉయ్యూరు రూరల్ పీఎస్ పరిధిలో 38.77 గ్రాములు బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయి. ఈ కేసుల్లో విజయవాడ పటమటకు చెందిన గుల్లంకి కిరణ్ బాబు, ముదునూరుకి చెందిన చప్పిడి రామకృష్ణ నిందితులుగా ఉన్నారు. కిరణ్‌బాబు పాత చెక్‌పోస్టు సెంటరులో బట్టల షాపులో పనిచేస్తున్నాడు. రామకృష్ణ ప్లాక్లైయిన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరికీ చిన్నతనం నుంచి పరిచయం ఉంది. ముదునూరు సమీపంలోని దూసరపాలెంలో ఉన్న తన నాయనమ్మను చూసేందుకు తరచూ కిరణ్‌బాబు ముదునూరు వచ్చేవాడు. దీంతో కిరణ్‌బాబు, రామకృష్ణ విలాసంగా బతకటానికి, ఆర్థిక అవసరాలను తీర్చుకోవటానికి చోరీలను మార్గంగా ఎంచుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో పామర్రు సమీపంలోని జమీగొల్వేపల్లిలోని చిల్లర కొట్టులో ఉన్న మహిళ మెడలోని బంగారు గొలుసు చోరీ చేశారు. ఈనెల 20న జబర్లపూడి వద్ద వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ చేశారు. ఘటనా స్థలం నుంచి బైక్‌పై ఇద్దరు పరారయ్యారు. సీసీ ఫుటేజ్, స్థానికంగా లభించిన వివరాల ఆధారంగా నిందితులు కిరణ్‌బాబు, రామకృష్ణను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. 59 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు మోటరు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. సిబ్బందిని సీఐ మురళీకృష్ణ అభినందించారని చెప్పారు.

చోరీ చేసేందుకు వచ్చి మహిళపై కత్తితో దాడి



కొండపల్లిలో బాధిత మహిళ నుంచి వాగ్మూలం తీసుకుంటున్న పోలీసులు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): చోరీ చేసేందుకు వచ్చిన ఓ దొంగ అడ్డుకున్న మహిళపై కత్తితో దాడి చేసిన ఘటన కొండపల్లి కాకతీయనగర్‌లో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు స్థానిక పీహెచ్‌సీ పక్క ఇంట్లో నివాసం ఉంటున్న అలంక వెంకటలక్ష్మి తెల్లవారు జామున ఇంటి ఆవరణ ఊడ్చేందుకు తలుపు తీసుకుని బయటకు వచ్చింది. అప్పటికే అక్కడ ఉన్న నిందితుడు మహిళ మెడలో బంగారు చైన్ ఉందని భావించి లాంగేందుకు ప్రయత్నించాడు. మెడలో చైన్ లేకపోవడంతో ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం చేశాడు. దీంతో ఒక్కసారిగా ఆమె అతడిని ప్రతిఘటించింది. కేకలు వేస్తున్న సమయంలో జేబులో ఉన్న కత్తి తీసి ఆమె మెడపై పొడిచాడు. ఇంట్లో నుంచి కుటుంబ సభ్యులు వచ్చే సమయానికి దొంగ పారిపోయాడు. ఎస్‌ఐ పాపారావు ఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలు పరిశీలించారు. గొంతుపై దాడి చేయడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. పక్కనే ఉన్న పీహెచ్‌సీలో ఆమెకు చికిత్స అందించారు. ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బాధితురాలు లక్ష్మి నుంచి వాగ్మూలం నమోదు చేశారు. కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

క్లుప్తంగా

లారీ ఓనర్స్ కో ఆపరేటివ్ స్టోర్స్ ఎన్నికలు ఏకగ్రీవం

లబ్బీపేట(విజయవాడతూర్పు):ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ స్టోర్స్ డైరెక్టర్ల స్థానాలకు వెనిగళ్ల హరనాథ్, కరిమికొండ సురేష్, రావి వెంకటేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రధాన ఎన్నికల అధికారి పాలడుగు వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని స్టోర్స్ కార్యాలయంలో శనివారం జరిగిన పాలకవర్గం ఎన్నికల్లో స్టోర్స్ చైర్మన్‌గా కోనేరు వెంకట రమేష్, ఉపాధ్యక్షులుగా పిట్టల వెంకట శివరామప్రసాద్, కార్యదర్శిగా కోనేరు జగదీశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు తెలిపారు.

నగరవాసులు పన్నులు చెల్లించండి

పటమట(విజయవాడతూర్పు):విజయవాడ నగరవాసులు వీఎంసీకి చెల్లించాల్సిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను, నీటి పన్ను, డ్రైనేజీ పన్నులను చెల్లించాలని వీఎంసీ డెప్యూటీ కమిషనర్(రెవెన్యూ) సుజన శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వీఎంసీకి చెల్లించాల్సిన అన్ని రకాల పన్నులు మూడు సర్కిళ్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న క్యాష్ కౌంటర్లలో సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

కుట్టు మిషన్ల పంపిణీ



పటమట(విజయవాడతూర్పు): మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, స్వయం ఉపాధితో మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ వస్తుందని, అందుకు సమాజంలో అందరూ కృషి చేయాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. రోటరీ విజయవాడ సెంట్రల్ క్లబ్ ఆధ్వర్యంలో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ సహకారంతో శనివారం పటమట వాసవ్య మహిళా మండలి భవనంలో శిక్షణ పొందిన పలువురు మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సమాజంలో అవసరాలకు తగ్గట్టుగా రోటరీ , లయన్స్ వంటి సేవా సంస్థలు లక్షలాది రూపాయలు వ్యయంతో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, సి. పద్మాదాస్ ఫౌండేషన్ సీఈవో కె.శివశంకరరావు రోటరీ పూర్వ గవర్నర్ జీవీ మోహన ప్రసాద్, రావూరి సుబ్బారావు, పరుచూరి నరసింహారావు, నెల్లూరి కృష్ణారావు, అజయ్ కుమార్. గరిమెళ్ళ నరసింహారావు ఉమ్మినేని శ్రీనివాస్, మున్వర్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్య విద్యార్థులకు అభినందనలు



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):ఈ నెల 6వ తేదీన 668 గణిత శాస్త్ర సూత్రాలను 52 నిమిషాల్లో పూర్తి చేసి ప్రపంచ రికార్డును చైతన్య విద్యార్థులు సొంతం చేసుకోవడం అభినందనీయమని మాచవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ప్రకాష్ చెప్పారు. గాయత్రీనగర్‌లోని చైతన్య స్కూల్ ఆవరణలో విద్యార్థులను అభినందించే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రకాష్ హాజరై విద్యార్థులను అభినందించారు. చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటుగా వారిలో ఏకాగ్రత, నైపుణ్యాలు పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను చైతన్య విద్యాసంస్థల ఆర్ఐ. ఆర్.పద్మ, ప్రిన్సిపాల్ య.రజిత, చైతన్య విద్యాసంస్థల ఏపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సౌజన్య, జోనల్ కో–ఆర్డినేటర్ రోజారాణి తోపాటుగా ఉపాధ్యాయులు అభినందించారు.

మెరుగైన సేవలు అందించాలి



మధురానగర్(విజయవాడసెంట్రల్):సమన్వయంతో పనిచేసి రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని సూచించారు. దుర్గాపురం పట్టణ ఆరోగ్య కేంద్రంను శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు, ఆయుష్మాన్ భారత్ గుర్తింపు సంఖ్యల నమోదు, ల్యాబ్ పరీక్షలు తదితర సేవలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరూ సంతృప్తితో వెళ్లేలా సిబ్బంది సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్యకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పుల తడకగా జనన నమోదులు

- సరిదిద్దుకునేందుకు నగర ప్రజల పాట్లు
- కార్పొరేషన్‌కు క్యూ కడుతున్న జనం
- దళారులు వేలల్లో వసూలు చేస్తున్న వైనం



తప్పులు సరిదిద్దుకునేందుకు కార్యాలయాల వద్ద వేచి ఉన్న ప్రజలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): జనన నమోదులు తప్పులు తడకలుగా ఉండటంతో వాటిని సరిదిద్దుకునేందుకు నగర ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బర్త్ సర్టిఫికెట్‌లో పేర్లలో స్పెల్లింగ్స్ తప్పులు ఉండటంతో ప్రస్తుతం పెద్ద సమస్యగా మారింది. ప్రస్తుతం విద్యార్థులకు అపార్ (ఆటోమెటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) కార్డు జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో తప్పులు సరిదిద్దుకునేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తప్పుల తడకగా ఉన్న బర్త్ సర్టిఫికెట్స్ పట్టుకుని తిరుగుతూ తల్లిదండ్రులు దళారుల చేతుల్లో పడుతున్నారు. వారు వేలల్లో దండుకుంటున్నారు. ప్రస్తుతం ఇది పెద్ద సమస్యగా మారింది.

ఒక్కో సర్టిఫికెట్‌లో రెండు, మూడు తప్పులు....

- మొగల్రాజపురానికి చెందిన మాధవి ఇంటర్మీడియెట్ చదువుతుంది. ఆమె బర్త్ సర్టిఫికెట్‌లో ఇంటిపేరుతో పాటు, తల్లిదండ్రుల పేరులో స్పెల్లింగ్ మిస్టేక్స్ ఉన్నాయి. వాటిని సరిదిద్దుకునేందుకు 20 రోజుల పాటు మీసేవా, కార్పొరేషన్ చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఇలా అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సర్టిఫికెట్‌లో రెండు, మూడు తప్పులు ఉంటున్నాయి. విద్యార్థి పేరుతో పాటు, తల్లిదండ్రుల పేర్లల్లో కూడా స్పెల్లింగ్ మిస్టేక్స్ ఉంటున్నాయి. ఇంటిపేరును తేడాగా రాస్తున్నారు. వాటిని సవరించుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. తప్పును సరిదిద్దుకునేందుకు రెండు ఎవిడెన్స్‌తో పాటు, నోటరీ చేసిన అఫడవిట్, ఇద్దరు గజిటెడ్ అధికారులు సర్టిఫై చేసిన ఫారమ్ జతచేసి, మీ సేవలో దరఖాస్తు చేయాలి. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఒక్కో తప్పుకు ఒకసారి ఈ సేవాలో ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. మూడు తప్పులు ఉంటే, మూడు సార్లు ఆన్‌లైన్ చేయాలి. ఒక్కో తప్పును సరిదిద్దేందుకు ఐదు నుంచి వారం రోజులు పడుతుంది. మూడు తప్పులకు 21 రోజులు సమయం పడుతుంది. దీంతో ఆన్‌లైన్ దరఖాస్తులు తీసుకుని తల్లిదండ్రులు కార్పొరేషన్‌కు క్యూ కడుతున్నారు.

దళారుల దోపిడీ....

విద్యార్థుల అవసరాన్ని పసిగట్టిన దళారులు యథేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు. తప్పులు తాము సరి చేయిస్తామని వేలల్లో వసూలు చేస్తున్నారు. కార్పొరేషన్ సిబ్బంది సైతం దళారులతో మిలాఖత్ అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు నేరుగా దరఖాస్తు చేసుకున్న వాటి కంటే దళారులకు త్వరగా పనిచేస్తున్నట్లు చెబుతున్నారు. వారి ఆన్‌లైన్‌లో పెట్టిన రోజునే వాటిని సవరిస్తున్నట్లు తెలిసింది. దీంతో వేలల్లో డబ్బులు ఇచ్చుకోలేని నిరుపేదలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

సరళతరం చేస్తాం

జనన, మరణ ధ్రువీకరణ పత్రాల్లో తప్పులు లేకుండా రిజిస్ట్రేషన్స్ చేయాలని ఆస్పత్రులకు ఆదేశాలు ఇచ్చాం. అంతేకాకుండా సవరణలు కూడా వేగంగా జరిగేలా చూస్తాం. గతంలో ఎన్ని తప్పులు ఉన్నా ఒకేసారి సరిదిద్దే పరిస్థితి ఉండేది. ఇటీవల నిబంధనలు మారాయి.

– లక్ష్మీజీ, జిల్లా గణాంక అధికారి

అన్ని తప్పులు ఒకేసారి సవరించాలి....

బర్త్ సర్టిఫికెట్‌లో ఎన్నితప్పులు ఉన్నా గతంలో ఒకేసారి సరిదిద్దేవారు. ప్రస్తుతం ఒక తప్పును సరిదిద్దుకునేందుకే ఆన్‌లైన్‌లో ఆప్షన్ ఉంటుంది. మూడు, నాలుగు సార్లు మీ సేవా కేంద్రాలు, కార్పొరేషన్ చుట్టూ తిరగాల్సి వస్తుంది. దీంతో సమయంతో పాటు, డబ్బులు కూడా ఖర్చు అవుతున్నాయి. మీ సేవాలో దరఖాస్తు చేసిన ప్రతిసారి రూ.120 తీసుకుంటున్నారు. అలా కాకుండా ఎన్ని తప్పులు ఉన్నా ఒకేసారి సరిదిద్దేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పోలీసు ఆంక్షలతో కార్మికులకు ఇక్కట్లు



మహానాడులో అధికంగా ఆగిన వాహనాలు

ఆటోనగర్(విజయవాడతూర్పు): కొన్నేళ్లుగా మహానాడు రహదారి మీదుగానే ఆటోనగర్‌కు లారీలు వస్తున్నాయి. ఆటోనగర్ నుంచి ఏలూరు రోడ్డు వరకు లారీలు వస్తూ పోతున్నాయి. ఇప్పుడు ఆ విధానాన్ని మార్చి ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించి .. పోలీసులకు ఇష్టం వచ్చిన సమయాల్లో లారీలను పంపించడం ఏమిటని కార్మికులు ట్రాఫిక్ పోలీసులను ప్రశ్నిస్తున్నారు. పోలీసువారి హెచ్చరిక అని బోర్డును కూడా పెట్టడం పై కార్మికులు తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మహానాడు జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు గాను లారీలు, టిప్పర్లు, గూడ్స్ వాహనాల రాకపోకలకు ట్రాఫిక్ పోలీసులు సమయాన్ని కేటాయించారు. ఈ హెచ్చరికను పోలీసువారు ఆటోద్వారా మైకు ప్రచారం చేశారు. అతిక్రమిస్తే ఎంవీ యాక్ట్‌ద్వారా చర్యలు తీసుకుంటామని భారీ వాహన యజమానులను పోలీసులు ఆదేశించారు. ఉదయం 8 నుంచి 11గంటల వరకు.. మరలా సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు మాత్రమే అనుమతి అని పోలీస్ హెచ్చరికలు జారీ చేశారు.

ఆటోనగర్ ఏర్పడినప్పటి నుంచి ఈ పరిస్థితిని చూడలేదని పేర్కొంటున్నారు. కార్మికుల పొట్టకొట్టే విధానాన్ని మానుకోవాలని కోరారు. ట్రాఫిక్ పెరిగిందనే మాటతో మహానాడు వైపునకు పెద్ద వాహనాలైన లారీలు, టిప్పర్లు, గూడ్స్ లారీలను రానివ్వకపోవడం పై ట్రాఫిక్ పోలీసుల విధానాన్ని కార్మికులు తప్పుపడుతున్నారు. ఏటీపీ అధ్యక్షుడు రాజనాల వెంకటరమణారావు మాట్లాడుతూ ఏలూరు రోడ్డు నుంచి మహనాడు రోడ్డు మీదుగా ఆటోనగర్‌కు వచ్చే లారీలను యథాతథంగా వచ్చే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. కలాం బ్యాటరీ వర్క్స్ అధినేత అబ్దుల్ కలాం మాట్లాడుతూ ఆటోనగర్ లోపలికి లారీలతో పాటు ఇతర వాహనాలు వచ్చే విషయంలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. ఈ విధానం వల్ల నష్టపోతామని పోలీసులు పునరాలోచించాలని కోరారు.

మహానాడు రోడ్డులో భారీ వాహనాల నిషేధం

పటమట(విజయవాడతూర్పు): నగరంలో పెరగుతున్న ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పటమట ట్రాఫిక్–5వ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ నుంచి మహానాడు రోడ్డులో వెళ్లే భారీ వాహనాల అనుమతుల్లో సమయాలను మార్పులు చేశామని ట్రాఫిక్ సీఐ రామారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు ఆటోనగర్ నుంచి మహానాడు రోడ్డు వైపు వెళ్లే భారీ వాహనాలు నిషేధించామని తెలిపారు. ఆయా వాహనాల వల్ల కూడళ్లలో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతుందని, ప్రమాదాలు కూడా జరుగుతున్నయని వీటిని నిరోధించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలను ఎవరైనా అధిగమిస్తే కఠిన చర్యలు తీసుకోవటమే కాకుండా వానికి భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. లారీ ఓనర్లు, డ్రైవర్లు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.

లారీలు వదలాలని ఏటీపీ ఆధ్వర్యంలో ర్యాలీ



ట్రాఫిక్ సీఐ సురేష్‌కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఏటీపీ అధ్యక్షుడు వెంకటరమణారావు

ఆటోనగర్(విజయవాతూర్పు):మహానాడు రోడ్డు వైపు లారీ వాహనాల రాకపోకలపై సమయాలు కేటాయించడంపై ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ద్విచక్ర వాహనాలతో ఆటోనగర్ నుంచి రామవరప్పాడు రింగ్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్మిక సంఘాల నాయకులతో పాటు కార్మికులు ఆటోనగర్, మహానాడురోడ్డు మీదుగా ఏలూరురోడ్డు గుండా రామవరప్పాడు రింగ్ వద్దకు ర్యాలీ చేశారు. ఏటీపీ అధ్యక్షులు రాజనాల వెంకటరమణారావు ఆధ్వర్యంలో పలు సంఘాల నాయకులు ట్రాఫిక్ సీఐ రమేష్ కుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. అంతకు ముందు తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఏటీపీ కార్యదర్శి రావి రామచంద్రారావు, ఆటోఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్ కలాం, మెకానిక్ సంఘం అధ్యక్షులు గంధం వెంకటేశ్వరరావు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మధురంగా యువ సంగీత సమ్మేళనం



విజయవాడ కల్చరల్: శ్రీ సుబ్రహ్మణ్య సంగీత సమితి ఆధ్వర్యంలో నెల వారీ కార్యక్రమంలో భాగంగా దుర్గాపురంలోని సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సంగీత కార్యక్రమాలు శాస్త్రీయ సంగీత వైభవాన్ని చాటాయి. తిరుపతి సోదరులుగా ప్రసిద్ధి చెందిన యువ సంగీత కళాకారులు తుమ్మలూరి సంపత్‌కుమార్, సంకీర్త కుమార్ వయోలిన్‌పై సంగీత త్రిమూర్తులు ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి, త్యాగరాజ స్వామి రచించి స్వరపరచిన కీర్తనలను వయోలిన్‌పై పలికించారు. అజిత్ శ్రీధర్ మృదంగంపై సహకరించారు. రెండవ కార్యక్రమంగా సౌశాపురపు సోదరులు, వనమాలి, మాధవ్ వేణువుపై సంప్రదాయ కీర్తనలు ఆలపించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగీత విద్వాంసుడు మోదుమూడి సుధాకర్ మాట్లాడుతూ శాస్త్రీయ సంగీతానికి పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసర ముందన్నారు. కార్యదర్శి సీవీరావ్ మాట్లాడుతూ ఏటా యువ సంగీత కళాకారులకు వేదిక కల్పిస్తునట్లు తెలిపారు. యువ సంగీత కళాకారులను నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు.

ప్రేమించి పెళ్లి చేసుకుని వేధిస్తున్నారంటూ ఫిర్యాదు

మధురానగర్(విజయవాడసెంట్రల్):ఇన్‌స్టాగామ్‌తో పరిచయం ప్రేమగామారటంతో వివాహం చేసుకున్న కొద్ది నెలలకే బాలికను భర్త, ఆడపడుచు వేధిస్తున్నారంటూ శనివారం గుణదల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరు జిల్లా వంగాయిగూడెంకు చెందిన నాగిరెడ్డి రేష్మకు ఇద్దరు సంతానం. కుమార్తె నాగిరెడ్డి పద్మావతి (16) పదోతరగతి పరీక్షలు ముగిసిన తరువాత తల్లి మొబైల్‌లో ఇన్‌స్టాగామ్‌లో తల్లిదండ్రులకు తెలియకుండా విజయవాడకు చెందిన వల్లభ రాంపండుతో చాటింగ్ చేసింది. జూన్ 29న ఇంట్లో ఎవరూలేని సమంలో పద్మావతి ఇంట్లోంచి వెళ్లిపోయి రాంపండును వివాహం చేసుకుంది. ఈ నెల 15వ తేదీన పద్మావతి తల్లి రేష్మకు ఫోన్‌చేసి రాంపండు, వాళ్ల అక్క నాగేంద్ర ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని, తన ఇష్టం లేకుండా రాంపండు శారీరకంగా కలుస్తున్నట్లు, డబ్బులు తీసుకురావాలంటూ శారీరకంగా, మానసికంగా వేదిస్తున్నట్లు తెలిపింది. దీంతో రేష్మ శనివారం గుణదల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నైపుణ్యాలతోనే యువతకు బంగారు భవిత



ఒప్పంద పత్రాలను చూపుతున్న కళాశాల, కంపెనీ ప్రతినిధులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):యువత చదువుతో పాటుగా వారిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అప్పడే బంగారు భవిష్యత్తు సొంతం అవుతుందని విశాఖపట్నానికి చెందిన తిలిచో ల్యాబ్స్ వ్యవస్థాపకుడు ఎం.హేమకిరణ్ చెప్పారు. పీబీ సిద్ధార్థ కళాశాల తిలిచో ల్యాబ్స్ మధ్య ఒప్పంద పత్రాల మార్పిడి కార్యక్రమం సిద్ధార్థ కళాశాల ఆవరణలో శనివారం జరిగింది. పత్రాలపై సంతకాలు చేసిన తర్వాత హేమ కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎంతో కష్టపడి సంపాదించుకున్న ఉద్యోగాన్ని నిలబెట్టుకోవాలంటే నైపుణ్యాలు పెంపొందించుకోవడం ఒక్కటే మార్గమని చెప్పారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు మాట్లాడుతూ తమ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్న విద్యార్థులకు మొబైల్ ఫోన్‌లో ఉపయోగించే సాఫ్ట్‌వేర్ రూపొందించడం, వెబ్‌సైట్స్ రూపొందించడం, సాఫ్ట్‌వేర్ పనిచేసే విధానం యువతకు అర్థమయ్యే విధంగా చేయడంలో తిలిచో కంపెనీ సిబ్బంది తమ విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తారని తెలియజేశారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టీఎస్.రవికిరణ్, ప్రిన్సిపాల్ ఎం.రమేష్, అధ్యాపకులు కె.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

సింక్రోనస్ ప్రైమరీ డ్యూయల్ క్యాన్సర్‌కు అరుదైన చికిత్స



అరుదైన క్యాన్సర్ చికిత్స అందించిన డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ మణికుమార్

లబ్బీపేట(విజయవాడతూర్పు): రొమ్ము, గర్భాశయం రెండింటినీ ప్రభావితం చేసే అరుదైన సింక్రోనస్ ప్రైమరీ డ్యూయల్ క్యాన్సర్ బారిన పడిన 61 ఏళ్ల మహిళకు విజయవంతంగా చికిత్స అందించినట్లు అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ ఎస్.సుబ్బారావు తెలిపారు. ఈ సంక్లిష్టమైన కేసుకు చికిత్స అందించడం కోసం తనతో పాటు, డాక్టర్ కళ్యాణ్ పోలవరపు, డాక్టర్ ఎస్.మణికుమార్ బృందం అంతర్జాతీయ ట్యూమర్ బోర్డుతో సంప్రదింపులతో సమగ్రమైన బహుళ అంచెల చికిత్సా విధానాన్ని అనుసరించినట్లు చెప్పారు. డాక్టర్ సుబ్బారావు తెలిపిన వివరాల మేరకు.... నగరానికి చెందిన మహిళ అసాధారణ రక్తస్రావంతో హాస్పటల్‌కు వచ్చినట్లు తెలిపారు. ఆమెకు పరీక్షలు నిర్వహించగా గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ అయినట్లు తెలిపారు. తదుపరి పరీక్షల్లో ఎడమ ఆక్సిలరీ లింప్ నోడ్లలో క్యాన్సర్ కణాలు ఉన్నట్లు వెల్లడైందన్నారు. ఆక్సిలరీ లింఫ్ నోడ్ బయాప్సీ ద్వారా ఆమెకు రొమ్ము, గర్భాశయం రెండింటిలోనూ క్యాన్సర్ ఉందని నిర్ధారించినట్లు తెలిపారు. ఈ పరిస్థితిని సింక్రోనస్ డ్యూయల్ ప్రైమరీ మాలిగ్నన్సీ అంటారని తెలిపారు. దీనికి ప్రత్యేక చికిత్స ప్రొటోకాల్ రూపొందించి విజయవంతంగా చికత్స అందించామని, ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకున్నట్లు పేర్కొన్నారు.

గణిత అబాకస్‌లో అర్జున్ ప్రతిభ



అర్జున్‌ను అభినందిస్తున్న రావి పద్మ, కొల్లి సునీత తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు):అంతర్జాతీయ స్థాయిలో జరిగిన గణిత అబాకస్‌లో శ్రీ చైతన్య ఒలింపియాడ్‌స్కూల్ విద్యార్థి జె.అర్జున్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ స్కూల్ రీజినల్ ఇన్‌చార్జి రావి పద్మ తెలిపారు. తమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న జె.అర్జున్ అంతర్జాతీయ స్థాయిలో 6 వేల మంది విద్యార్థులతో కోల్‌కత్తాలో ఈ నెల 10న జరిగిన పోటీల్లో పాల్గొని, ఉత్తమ ప్రతిభతో నాల్గో స్థానాన్ని కైవసం చేసుకుని, గోల్డ్ మెడల్, కప్‌తో పాటు, మెరిట్ సర్టిఫికెట్ పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన అర్జున్‌ను రావి పద్మ అభినందించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇప్పటి వరకూ చైతన్య స్కూల్లోనే చదువుతూ అంతర్జాతీయ స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అర్జున్‌ను శ్రీచైతన్య విద్యా సంస్థల ఈజీఎం మద్దినేని మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ కొల్లి సునీత, అకడమిక్ డీన్ వెంకటేశ్వర్లు , సి బ్యాక్ ఇన్‌చార్జి సింధు, ఎంబ్యాచ్ ఇన్‌చార్జి అనిత తదితరులు అభినందనలు తెలిపారు.

మైక్రో కంట్రోలర్‌పై అవగాహన



గోవిందరావును సత్కరిస్తున్న కళాశాల ప్రతినిధులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):నేటి తరం యువత మైక్రో కంట్రోలర్ సబ్జెక్టుపై పట్టు సాధించడం ద్వారా అపారమైన ఉపాధి అవకాశాలను సొంతం చేసుకోవచ్చునని మైక్రో లింక్స్ సంస్థ డైరెక్టర్ వి.గోవిందరావు చెప్పారు. పీబీ.సిద్ధార్థ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలోని సెమినార్ హాలులో మైక్రో కంట్రోలర్‌పై అవగాహన సదస్సు శనివారం జరిగింది. గోవిందరావు మాట్లాడుతూ మైక్రో కంట్రోలర్ అనేది ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్‌లో ఉండే చిన్న కంప్యూటర్ వంటిందని చెప్పారు. ఈ మైక్రో కంట్రోలర్ ఎంబెడెడ్ అప్లికేషన్‌ల కోసం రూపొందించబడ్డాయని చెప్పారు. ఇంట్లో ఉపయోగించే ఎలక్ట్రానిక్స్ హోమ్ అప్లయన్స్‌లో అన్నింటినీ ఈ మైక్రోకంట్రోలర్ ద్వారానే పనిచేస్తాయని చెప్పారు. భవిష్యత్తు అంతా ఈ మైక్రో కంట్రోలర్స్ పైనే ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఆఫీస్ మెషన్, రోబెటిక్స్, హోమ్‌అప్లయెన్స్, ఎలక్ట్రానిక్ గాడెజ్ట్స్‌లో మైక్రో కంట్రోలర్ వినియోగం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. అందువల్ల మైక్రో కంట్రోలర్స్ అంశంపై పట్టు సాధించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు చాలా ఉన్నాయన్నారు. కళాశాల ఎలక్ట్రానిక్ విభాగాధిపతి కె.సాంబశివరావు మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల్లోని అంశాలను చదవడం ద్వారా కంటే ఆయా రంగాల్లో నిష్ణాతుల చెప్పడం ద్వారా విద్యార్థులకు మరింత ఎక్కువగా అవగాహన అవుతుందన్నారు. అందువల్లనే ఈ సదస్సును ఏర్పాటు చేశామన్నారు. సదస్సు అనంతరం విద్యార్థుల సందేహాలను గోవిందరావు నివృత్తి చేశారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు తోపాటుగా అధ్యాపకులు గోవిందరావును సత్కరించారు.

వేదోక్తంగా సంప్రోక్షణ కార్యక్రమాలు



ప్రత్యేక వేదికపై ఉత్సవమూర్తులు

విజయవాడ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణమండంపంలో శ్రీ భోగ శ్రీనివాసమూర్తి సంప్రోక్షణ కార్యక్రమాలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఆగమ శాస్త్ర పండితులు నల్లూరి మోహన రంగాచార్యులు పర్యవేక్షణలో వైభవంగా జరుగుతున్నాయి . వైదిక కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా యాగశాలను నిర్మించారు. పుణ్యాహ వాచనం, అకల్మష ప్రాయశ్చిత్తహోమం, పంచగవ్య ప్రసాన, రక్షాబంధన హారతి, అగ్నిప్రతిష్ట తదితర కార్యక్రమాలు ఆగమోత్తంగా నిర్వహించారు. ఆగమ శాస్త్ర పండితులు రంగాచార్యులు మాట్లాడుతూ దేవాలయాలో నిర్వహించే పూజలు, యాగాలు, క్రతువులు ఆగమ శాస్త్ర ప్రకారమే జరుగుతాయని చెప్పారు. సంప్రోక్షణ కార్యక్రమాలు వీక్షించడం జన్మసుకృతంగా భావించాలని తెలిపారు. కామకన భట్టార్, ఆర్ బీఎమ్‌కే అయ్యన్న, సూర్యకుమారాచార్యులు సంప్రోక్షన కార్యక్రమంలో సహకరించారు. నగరానికి చెందిన భక్తుడు భోగశ్రీనివాసుని విగ్రహాన్ని టీటీడీ శిల్పులతో తయారు చేయించి దేవాలయానికి అందించారు. టీటీడీ కల్యాణమండపాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ లలితా రమాదేవి నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నప్రసాదం అందించారు.

డీజీ యాప్ ద్వారా బాలల భద్రతకు చర్యలు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జిల్లా నోడల్ అధికారి జ్యోతి, నవజీవన్ బాలభవన్ ప్రతినిధులు

మధురానగర్(విజయవాడసెంట్రల్):బాలల భద్రతకు హోమ్ లింక్ డీజీ యాప్ చక్కగా ఉపయోగపడుతుందని స్వచ్ఛంద సంస్థలు హోమ్ లింక్ డీజీ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా బాలల సంక్షేమ, సంస్కరణల శాఖ జిల్లా నోడల్ ఆఫీసర్ టి. జ్యోతి అన్నారు. బావాజీపేటలోని నవజీవన్ బాల భవన్ లో డాన్ బోస్కో యంగ్ అండ్ రిస్క్ ఫోరమ్ హైదరాబాద్ ప్రావిన్స్, నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యాన శనివారం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సాఫ్ట్‌వేర్ యాప్‌పై శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కులు పరిరక్షణకు డాన్ బోస్కో యంగ్ అండ్ రిస్క్ ఫోరమ్ హైదరాబాద్ ప్రావిన్స్ రూపొందించిన హోమ్ లింక్ డిజి యాప్ సమర్ధవంతంగా పనిచేస్తుందని చెప్పారు. వీధిబాలలు అదృశ్యమైన బాలలు, బాలలకు అందించే సేవలు, బాలల సంరక్షణా కేంద్రాలు నిర్వహించే కార్యక్రమాలు అన్ని ఒకే యాప్ ద్వారా సమాచారాన్ని భద్రపరుస్తుందని చెప్పారు. స్వచ్ఛంద సంస్థలకు ఈ హోమ్ లింక్ డీజీ యాప్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ యాప్‌ని రూపొందించిన డాన్ బోస్కో యంగ్ అండ్ రిస్క్ ఫోరమ్ హైదరాబాద్ ప్రావిన్స్ , నవజీవన్ బాల భవన్ వారిని అభినందించారు. నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్ మాట్లాడుతూ డాన్ బోస్కో యంగ్ అండ్ రిస్క్ ఫోరమ్ హైదరాబాద్ ప్రావిన్స్ అండ్ స్పానిష్ ప్రభుత్వం సంయుక్తంగా హోమ్ లింక్ అనే సాఫ్ట్ వేర్‌ని అభివృద్ధి చేశారన్నారు. ఈ సాఫ్ట్‌వేర్ ని గత 20 సంవత్సరాలుగా డాన్ బోస్కో సంస్థలలో వాడుతున్నామని వెల్లడించారు. హబ్ కోఆర్డినేటర్ ఎం.స్వర్ణగౌరి, నవజీవన్ బాల భవన్ హెచ్ ఆర్ ఆఫీసర్ జోసెఫ్ డోనాల్డ్, నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



బి.టెక్ సివిల్/మంత్లీ ఇన్కమ్ 2 లక్షలు/ రిటైర్డ్ Govt. గెజిటెడ్ ఇంజినీర్‌కు ఏ బాదరబందీలేని వధువు కావలెను. డైరెక్ట్‌గా సంప్రదించండి. Cont: 8179713792 [H-783363]

SC హిందూ మాల/M.Tech / C.Govt. సైంటిస్ట్ / DRDO / 1 Lakh PM / 6' ఎత్తు /29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-16485]

రజక/కట్నం ప్రసక్తి లేదు/ M.Tech / C. Govt. మేనేజర్/బ్యాంక్ ఆఫ్ బరోడా/18 Lakhs. PA/5'11"ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 6305007091 [HA-16485]

గౌడ/M.Tech, IIT/C.Govt. ఇన్స్‌పెక్టర్/ కస్టమ్స్/GST/1.20Lakhs. PM / 6' ఎత్తు / 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-16485]

యాదవ/కట్నప్రసక్తి లేదు/ BE/C. Govt. సైంటిఫిక్ ఆఫీసర్/NPCL/16 Lakhs. PA/ 5'11"ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-16485]

క్రిస్టియన్ మాదిగ / కట్నం ప్రసక్తి లేదు/ M.Tech, C.Govt. ఇన్స్‌పెక్టర్/ఎక్సైజ్ Dept/ 12 Lakhs. PA/6' ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-16485]

క్రిస్టియన్ మాల/ 28 / 5'10" / B.Tech/ సాఫ్ట్‌వేర్ / విప్రో/Hyd /12 Lakhs. PA/ అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8919759359 [HA-16489]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు / M.Tech (సివిల్)/C.Govt. ఇంజనీర్/ రైల్వే/ 80,000/- PM/5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7075953400 [HA-16489]

మాదిగ/B.Tech, MBA/C.Govt.A.E/ రైల్వే / 98000/-PM / 5'10"ఎత్తు / 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7780299703 [HA-16489]

SC మాల & క్రిస్టియన్/M.Tech/Govt. కస్టమ్స్ ఇన్స్‌పెక్టర్ / 85000/-PM / 5'8" ఎత్తు / 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-16489]

SC మాదిగ & క్రిస్టియన్ / B.Tech, NIT / C.Govt. Jr. ఇంజనీర్/రైల్వే/14 Lakhs. PA/5'8" ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9491555252 [HA-16489]

SC మాల/ 2nd మ్యారేజ్, 44Y, బిజినెస్/ 5Cr ప్రాపర్టీ వెల్ సెటిల్డ్, ఏ బాదరబందీలేని వరునికి తగిన 1వ, 2వ వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. డైరెక్ట్. Ph : 8639431277 [H-783606]

★★

రెడ్డి/45/5'5"/ గవర్నమెంట్ టీచర్/ M.Sc, M.Ed/ తిరుపతి /2nd మ్యారేజ్ / స్థిరాస్తులు కలిగిన /అందమైన వరుడుకు వధువు కావలెను డైరెక్ట్ నో బ్రోకర్స్ ✆ 89192 95915. [B-1242134]

క్రిస్టియన్ - గవర్నమెంట్ టూర్స్ - టీచర్, వయస్సు 36 సం॥లు, ఎత్తు 5'6", క్రైస్తవులు (BC-D) కట్నం, కులం, పట్టింపులేని వరునకు "హౌస్‌వైఫ్"గా ఉండి, దేవునియందు భయభక్తులు గల "క్రిస్టియన్" వధువు కావలెను. "నో బ్రోకర్స్" డైరెక్ట్, ✆: 99632 13831 [R-7206]

వరుడు కావలెను



కుల, ఆస్తి పట్టింపు లేదు/జాబ్, వ్యాపారం, ఫ్లాట్స్, 5L/PM/5 కోట్ల ప్రాపర్టీ గల అందమైన సాంప్రదాయ వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. ఇల్లరికం OK. ముఖాముఖి కల్పించి త్వరగా కుదుర్చబడును. Ph: 8309968531 [H-783364]

రెడ్డి /విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/డిగ్రీ/34Y/ సొంత బిజినెస్, అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం ఐనా OK) 1st/2nd అన్ని వయస్సుల వారికి సంబంధాలు కలవు. Ph: 9515673252 [H-783606]

కమ్మ /37yr/ఫెయిర్/కుల పట్టింపు లేదు/Govt. ఎంప్లాయ్/70K (PM), వెల్ సెటిల్డ్ 4 సొంత ఇళ్ళులు & బిజినెస్ కలిగిన వధువుకి వరుడు కావలెను (1st, 2nd మ్యా్ & ఇల్లరికం OK) సంప్ర: 9640133485 [H-783363]

కాపు /48yr/కుల పట్టింపు లేదు/ఫెయిర్/Govt. ఎంప్లాయ్/3,00,000/- (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 3 సొంత ఇళ్ళులు కలిగిన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 8374802603 [H-783363]

కుల, ఆస్తి పట్టింపు లేదు/విడో/45Y/ Govt. Job (Urban డెవలప్‌మెంట్) 1L PM/Own House (Rents/ 30 ఎ॥ ల్యాండ్/కోట్ల ఆస్తులు గల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9059819737 [H-782789]

రెండవ పెళ్ళి/ విడో/ 50y / ఒంగోలు/ Govt. ఆఫీసర్/1L PM/Own House Rents/ Well Settled / ఏ బాదరబందీలేని ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (సపోర్ట్ ఉండును) Ph: 8519803423 [H-782789]

రాజులు/విడో/48y/5'4"/ MBA/Employee VRS / 90K PM/ Own House/Bar&Restaurants, కమర్షియల్ Rents/3L PM/ పూర్తి ఫ్యామిలీని కోల్పోయిన అందమైన వధువుకు ఇల్లరికపు వరుడు కావలెను (పిల్లలున్నా OK) Ph: 7702043224 [H-782789]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Contact : K.C. Reddy, Hyderabad. Ph : 9849321309 / 9347807015. Please Check my Whatsapp Status. Email: kcreddy43@gmail.com, Facebook.com / Subscribe Telegram Channel- kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech/MS/H1/USA/Bitspilani *1993/5'11"/240K / 30Cr *1995 / 5'7"/ 300K *1993/5'9"/200K/20Cr *Cont: K.C. Reddy - Hyd- Ph: 9347807015

Reddy/BS(USA) MBA (ISB)Hyd / 1995/ 5'7"/2000Cr *(Business) / MBA / 1989/ 5'11"/500Cr *B.Tech/ 1990/6'/1000Cr * Cont. K.C. Reddy- Hyd-Ph: 9849321309

Reddy/B.Tech/MS/USA/1997/6'/400Cr *1998/6'/300Cr *1991/ 5'11"/200Cr * 1998/6'/80Cr * Cont : K.C. Reddy- Hyd. Ph: 9347807015/9849321309

Reddy/ B.Tech / MS/H1/USA *1997/ 5'9"/60Cr *1995/5'9"/50Cr *1995/5'7"/ 300K/10Cr *1995/ 5'10"/100Cr *Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/IIT/B.Tech/MS *1996/6' *1996/6'/ 25Cr *1996/5'7" *1994/5'9" *30Cr *1995/ 5'7" *1994/6'/400K * Cont: K.C. Reddy Mar Bureau-Hyd-Ph: 9849321309

Reddy / Business/ B.Tech/ 1989/ 6'/ 40Cr *1994/5'11"/100Cr *1996/ 5'11"/ 65Cr *1993/5'7"/50Cr * Cont : K.C. Reddy -Hyd. Ph : 9347807015/9849321309

Reddy/Business *1994/70Cr *B.Tech/ MBA *1995/6'/150Cr *1994/5'10"/100Cr *1997/ 5'11"/100Cr *1993/5'7"/50Cr * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/MBBS/PG *1995/5'10"/400Cr *96/ 6'/50Cr *94/5'10"/70Cr *93/5'10"/50Cr *94/5'9"/30Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/USA Doctors/MBBS/MD/ 1992/ 6'/50Cr *1995/5'8"/10Cr *1998/5'8"/50Cr *1989/5'9" *1992/5'11" * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/Divorcee *B.Tech/MS/MBA * 1990/5'9"/230K/40Cr *1981/5'8"/500Cr *1986/ 5'11"/70L/yr/Hyd *95/5'9"/230K/25Cr * Cont: K.C. Reddy -Hyd. Ph: 9849321309 [D-559]

వరుడు కావలెను

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1994/5'4"/260K/*1997/5' 4"/200K *1995/5'6"/200K * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/IIT/B.Tech/*2000/5'7"/45L/yr *98/5'4"/70L/yr *97/5'4"/200K *1995/ 5'6"/200K * Cont : K.C.Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/Most Beautiful * 1995/ 5'5"/ 100Cr *99/5'7"/100Cr *2000/ 5'5"/ 100Cr *95/5'5"/100Cr *97/5'4"/150Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/MBA/Most Beautiful * 1994/ 5'3"/300Cr *93/5'7"/100Cr *88/5'3"/300Cr *1993/5'3"/500Cr * Cont : K.C. Reddy- Hyd- Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/PG *2000/5'6"/100Cr *98/ 5'7"/100Cr *97/5'6"/500Cr *93/5'3"/50Cr *90/5'6"/100Cr *94/5'4"/50Cr * Cont. K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/2002/5'6"/20Cr *94/ 5'4"/ 20Cr *94/5'4"/15Cr *2001/5'3"/ 20Cr *91/ 5'7"/10Cr *94/5'10"/60Cr *97/ 5'5"/ 25Cr * Cont : K.C. Reddy -Hyd-Ph: 9347807015

Reddy/B.Tech/1995/5'8" / 100Cr *91/ 5'4"/ 10Cr *96/5'7"/ 50Cr *99/5'8"/15Cr *98/5'5"/50Cr *95/5'3"/50Cr *Cont: K.C. Reddy-Hyd.Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/MS/H1/USA *1997/ 5'4"/ 100Cr *99/5'6"/100Cr *99/5'7"/100Cr *97/ 5'5"/60Cr *92/5'7"/100Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA *2002/5'6"/20Cr *89/5'6"/30Cr *98/5'4"/10Cr *94/5'4"/10Cr *97/5'5"/10Cr *95/5'5"/15Cr * Cont : K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/Divorcee/B.Tech/1989/5'3"/100Cr *85/5'5"/400Cr *88/5'6"/30Cr *92/5'5"/50Cr *93/5'6"/50Cr *87/5'6"/15Cr *86/5'6"/30Cr * Cont : K.C. Reddy- Hyd-Ph: 9849321309

వయస్సు: 35yrs, ఎత్తు 5'5"/ గవర్నమెంట్ జాబ్/1.2 Lakhs జీతం గల అందమైన అమ్మాయికి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు (పిల్లలున్నా OK) Ph: 8019954482 [H-782789]

ముదిరాజ్ / B.Tech / Govt. Asst. ఇంజనీర్ / ఎలక్ట్రికల్ Dept / 60,000/-PM/ 5'5"ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-16485]

SC హిందూ మాదిగ / MBA/C.Govt. Jr. స్టెనోగ్రాఫర్/అగ్రికల్చర్ Dept/ 60,000/-PM / 5'4"ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-16485]

విశ్వబ్రాహ్మణ/M.Sc / Govt.Jr. Asst./ MRO. ఆఫీస్ / 45000/-PM / 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6305007091 [HA-16485]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Business, BE, 27, 6' 1", Very Rich Family, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MS (USA), 35, 5' 11", Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 31, 5' 8", Analyst, 175 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 9", Apple, 50 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, MS, 27, 5' 2", 100 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, MBA, 33, 5' 3", 100 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 25, 5' 6", SWE, 100 K, H1, USA, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS (USA), 29, 5' 7", Lead Analyst, 22 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Citizen, BS, 28, 6', Microsoft, USA, Rich Family, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 31, 6' 1", Sr. SWE, 110 K, 10 Crores, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 6' 1", PG Doctor, Rich Family, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MS (USA), 32, 5' 8", 40 Crores, Hyderabad, Handsome Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (ISB), 27, 5' 4", 28 L P/A, 10 Crores, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, MBA, 26, 5' 5", Analyst, 11.6 L P/A, 25 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 28, 5' 4", PG Doctor, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 4", SWE, 200 K, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. LETTER

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/MBBS, MD/ Govt.మెడికల్ ఆఫీసర్/1 Lakh PM/ 5'5"ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు Any SWE/ Govt. వరుడు కావలెను. Ph: 9908222406 [HA-16485]

కుమ్మరి/50 లక్షల ఆస్తి/B.Sc/Govt. A.E.O/ అగ్రికల్చర్ Dept./42000/-PM/ 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-16485]

కమ్మ/రెడ్డి /50/విడో/5'5"/V.Fair/Govt.Rtd. Teacher / సొంత ఇల్లు/ Apts/ రెంట్స్/మార్బుల్ బిజినెస్ / 30 ఎకరాల పొలం తోటలు గల వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 8499909096 [H-783508]

రెడ్డి/28y/Un Married/5'4"/General Physician/గల అందమైన వధువుకి కుల పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 9676585199 [H-783508]

SC మాల హిందూ/ B.Tech / 25y/5'4"/ సాఫ్ట్‌వేర్ కాంగ్నిజెంట్ (Hyd)/60K Per Month చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-783508]

వైశ్య/ విడో / సెంట్రల్ గవర్నమెంట్ జాబ్/50Y/Shopping Complex/68 Accres Land గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 9989394054 [H-783508]

రెడ్డి /33yr/5'5" / కుల పట్టింపు లేదు / Ph.D/ Govt.ఎంప్లాయ్/ 85K (PM), వెల్ సెటిల్డ్ & సొంత ఇల్లు కలిగిన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం, 1st & 2nd మ్యాప్ OK) సంప్ర : 9133672661 [H-783363]

రెడ్డి /కుల పట్టింపు లేదు/ఏజ్ : 55yrs/2nd Mach/5'5" / ఫెయిర్ / Govt.జాబ్ / 95K (PM)/ ఒంటరి/ప్రాపర్టీ గల వధువుకి ఇల్లరికం వరుడు కావలెను. #9581120134 [H-783364]

హిందూ మాల/ డైవర్సీ /40y/5'2"/ M.Tech, State Govt., 50,000/-PM. వధువుకు M.Tech/B.Tech, Govt/Pvt జాబ్ ఉన్న వరుడు కావలెను. Ph: 9490167547 [H-783364]

కాపు/విడో/5'2"/ప్రొఫెసర్ Khammam/పిల్లలు లేరు/ Hyd లో సొంత బిజినెస్/రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను (ఇల్లరికం) వారికే ప్రాధాన్యత (నో బ్రోకర్స్) 7799083500, 7386660643 [H-783364]

రెడ్డి/కుల పట్టింపు లేదు/26Y/5'4"/ B.Tech/ పెద్ద స్థిరాస్తి కలిగి తండ్రి లేని ఏకైక వధువుకు మిడిల్ క్లాస్ వరుడు కావలెను. మీ ఫోటోలు వాట్సాప్‌లో సెండ్ చెయ్యండి. Ph: 9133640971 [HA-16489]

యాదవ/ B.Tech, IIT / C.Govt.కస్టమ్స్ ఆఫీసర్/ 85000/-PM/5'4"ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093, 9515755529 [HA-16489]

మాదిగ/ B.Tech / C.Govt. J.T.O/ BSNL / 42000/-PM / 5'4" ఎత్తు / 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7780299703 [HA-16489]

వడ్డెర/ CA/ Govt. అకౌంటెంట్/ 40,000/-PM / 5'4"ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 7075953400 [HA-16489]

రజక/M.Tech/ Govt.Asst. ఇంజనీర్/ ఇరిగేషన్ Dept / 65000/-PM / 5'4" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400 [HA-16489]

రెడ్డి /2nd మ్యారేజ్ (కుల, ఆస్తి) పట్టింపు లేదు, 33Yrs, B.Com (Pvt Job-Land-Rents) వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) అన్ని వయస్సుల వారికి 1st-2nd సంబంధాలు కలవు. Ph: 9573002847 [H-783606]

రెడ్డి /విడో/కుల, ఆస్తి, ప్రసక్తి లేదు/Age: 36/ B.Com/Pvt Job, అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం అయినా OK) All Cast marriages Available. Ph: 7207510801 [H-783606]

2వ పెళ్ళి/3,00,000PM. ఎలాంటి కుల ప్రసక్తి లేదు, కోట్ల ప్రాపర్టీ కల్గి బాగా స్థిరపడిన అమ్మాయికి అందమైన వరుడు కావలెను. ఇల్లరికం. పిల్లలు ఉన్నా OK. 9381696641 [H-783606]

మాల 26Yrs / 5'4" / B.Tech / IIT/ PSU Cent Govt. Officer/Sal: 20 Lacs, P/A, వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9493285326 [H-783361]

M.S. (Comp) Software చదివిన 27 సం॥ వధువునకు కెనడాలో స్థిరపడిన MD / MS / MBA జాబ్ హోల్డర్ వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Dr. T. Krishna-98482 42880 [B-1172562]

Age 24 B.Tech(Electrical) Fair Complexion Software Engineer in MNC Height 5.3" Mala Community Own House In Hyd. Req: Working In MNC's, Govt/Doctors/Engineers (Job Holders Only) Settled in Hyd, RR Own House & Well Settled (Groom Age 26 /27 Age of Same Community) Cont: 9948516705 [H-783078]

★★

రజక, 29 సం॥లు, ఎత్తు: 5'5", M.Sc., HYD టిసీఎస్ కంపెనీలో జాబ్ చేస్తున్న అందమైన వధువుకు వరుడు కావలెను. సంప్రదించండి : 76739 26517. [B-1172519]

వేదికలు



కావ్య మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ లేట్ మ్యారేజెస్, డైవర్స్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులాల వారికి త్వరగా కుదుర్చబడును. (స్త్రీలకు ఫ్రీ) Ph: 7702526428 [H-782789]

రజక/ డాక్టర్స్, ఇంజనీర్స్, లాయర్స్, ఇండియా, అబ్రాడ్, గవర్నమెంట్ జాబ్ వధూవరుల వివాహ సంబంధాలకై సంప్ర॥ కోట్ల శ్రీనివాస్. Ph: 9391265304/8106303155 [H-783508]

మనిషి జీవితం శాశ్వతం కానిది. ఉన్నంత కాలం సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారా? మీ జీవిత భాగస్వామి కోసం సంప్ర. కుల పట్టింపులేని వారికి 35 సం॥ to 65 సం॥ చూడబడును (ఫీజు 1000/- మాత్రమే) సంప్ర : 7286001653 [H-783363]

హిందూ సాంప్రదాయమైన అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధములు చూడబడును. 1వ, 2వ మరియు లేటు సంబంధములు చూడబడును. ఆంధ్ర & తెలంగాణ సంప్ర : 9347919193 [H-783364]

కాపు/మున్నూరు కాపు వధూవరుల స్వయంవరం Free Register 15/Dec/2024న కమలానగర్ వెల్ఫేర్ ఆఫీస్, ECIL, Hyderabad నందు. Ph: 9704656103, 9533608887 Whatsapp [HA-1194]

డాక్టర్స్ స్పెషలిస్ట్- MBBS, MD, DM, BDS, BAMS, BHMS, B.VSc అన్ని కులములకు, అన్ని ప్రాంతాలకు పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, ✆ 7093722724. [T-3202]

★★

మాల (క్రైస్తవ, హిందూ) B.Tech, M.Tech, MS, MBA, MBBS చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్ జాబ్ చేస్తున్న వధూవరుల వివరాలకు kalyanamala.org ✆ 9440545049 [B-1172570]

ఏఆర్ డెయిరీలో ఏపీ పోలీసుల విచారణ

సాక్షి, చెన్నై: తిరుమల లడ్డూ కల్తీ వివాదం నేపథ్యంలో తమిళనాడులోని దిండుగల్‌లో ఉన్న ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో 11 మందితో కూడిన ఏపీ పోలీసుల బృందం శనివారం విచారణ చేపట్టినట్లు తెలిసింది. తిరుమల లడ్డూ వివాదంలో కల్తీ జరిగినట్టుగా వచ్చిన ఆరోపణలను ఆదినుంచి ఏఆర్ డెయిరీ తోసిపుచ్చుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో ఏపీ పోలీసులు స్థానిక పోలీసుల సహకారంతో ఆ పరిశ్రమలోకి వెళ్లినట్టు సమాచారం.

ఎన్డీయే, మహాయుతి కూటమికి పవన్‌కళ్యాణ్ అభినందనలు

సాక్షి, అమరావతి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే, మహాయుతి కూటమి ఘన విజయం సాధించడం పట్ల ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభినందనలు తెలుపుతూ 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. ఈ ఫలితాలు మోదీ నాయకత్వంపై మహారాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద సంబరాలు

సాక్షి, అమరావతి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించడంతో శనివారం విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద పార్టీ నేతలు, కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసి మిఠాయిలు పంచుకున్నారు. రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

'అదానీ' కుంభకోణంపై చట్టపరమైన చర్యలు

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి

భీమవరం: అదానీ గ్రీన్ ఎనర్జీ కుంభకోణంపై చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. శనివారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండగా ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఆయా ప్రభుత్వాలు అదానీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నాయని, బీజేపీకి, కేంద్ర ప్రభుత్వానికి అదానీ గ్రీన్ ఎనర్జీ కుంభకోణాలతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఇండియా కూటమి మహారాష్ట్రలో 'విభజించు పాలించు' అనే సూత్రాన్ని పాటించినప్పటికీ ఆ రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమికి పట్టం కట్టారన్నారు. జార్ఖండ్‌లో బీజేపీ వెనుకబడటానికి గల కారణాలను పరిశీలిస్తామని తెలిపారు.

అక్రమ కేసులు, అరెస్టులు ఆపాలి

పోలీసులే ఆర్గనైజ్డ్ క్రిమినల్స్‌గా మారిపోయారు

- సోషల్ మీడియా యాక్టివిస్టులను దారుణంగా వేధిస్తున్నారు
- పోలీసులు అచ్చం టీడీపీ నేతల్లా మాట్లాడుతున్నారు
- మా ఫిర్యాదులపై ఒక్క కేసూ పెట్టడంలేదు
- వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం. మనోహర్‌రెడ్డి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగం ప్రకారం కాకుండా నారా లోకేశ్ రాసుకున్న రెడ్ బుక్ ప్రకారం పాలన సాగుతోందని, అందుకే సోషల్ మీడియా యాక్టివిస్టులను దారుణంగా వేధిస్తున్నారని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం. మనోహర్‌రెడ్డి వెల్లడించారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐదు నెలల్లోనే అన్ని రంగాల్లో దారుణంగా విఫలమైన కూటమి ప్రభుత్వం, ప్రశ్నిస్తున్న వారిపై కక్ష సాధిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతి, అమలుకాని హామీలు, వైఫల్యాలు ఎవరు వేలెత్తి చూపినా, సోషల్ మీడియాలో ప్రశ్నించినా తప్పుడు కేసులు బనాయించి వేధించే దుష్ట సంప్రదాయానికి ఈ ప్రభుత్వం తెరతీసిందన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

ఇప్పటికే 300 మందికిపైగా సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టారు. ఏడేళ్లలోపు శిక్షపడే కేసుల్లో 41ఏ కింద నోటీసులివ్వాలి. ఆ తర్వాత విచారణకు సహకరించని పక్షంలో అరెస్టుచేయాలని చట్టాలు చెబుతున్నా వాటిని ఉల్లంఘించి అర్ధరాత్రి అక్రమంగా అరెస్టుచేస్తున్నారు. వారిని ఎక్కడ ఉంచుతున్నారో కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంలేదు. హెబియస్ కార్పస్ పిటిషన్లు వేస్తే తప్ప వారి వివరాలు చెప్పడంలేదు, పైగా అక్రమ కేసులు బనాయిస్తున్నారు. బాధితులను కోర్టు ముందు హాజరుపరచడంలేదు. హైకోర్టు ఆదేశిస్తేనే పోలీసులు స్పందిస్తున్నారు. విచారణ పేరుతో ఇష్టారాజ్యంగా తిప్పుతున్నారు. అలా ఇంటూరి రవికిరణ్‌పైన 16 కేసులు, పెద్దిరెడ్డి సుధారాణిపై 14 కేసులు పెట్టారు.

ఆర్గనైజ్డ్ క్రిమినల్స్‌లా పోలీసులు..

ఒక్కమాటలో చెప్పాలంటే ఆర్గనైజ్డ్ క్రైమ్స్‌కు పాల్పడుతోంది పోలీసులే. ఒకే కంటెంట్ మీద ఒకటి కన్నా ఎక్కువ కేసులు నమోదు చేస్తున్నారు. ఐదేళ్ల క్రితం పోస్టుల ఆధారంగా సోషల్ మీడియా యాక్టివిస్టులను అరెస్టుచేస్తున్నారు. ఇప్పటికే 30 మందిని నిర్బంధించి 108కి పైగా కేసులు బనాయించారు. వైఎస్సార్సీపీ నాయకులు, మహిళలపై ఐటీడీపీ పెట్టిన పోస్టులపై ఫిర్యాదుచేసి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడంలేదు. మాజీ సీఎం వైఎస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులపై పెట్టిన పోస్టులపై చేసిన ఫిర్యాదులపై ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. పైగా వాటిని ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు. వ్యవస్థలను నాశనం చేసే ఇలాంటి పరిణామాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో వాటిపై ప్రతిచర్యలు కూడా తీవ్రంగానే ఉంటాయి. డీజీపీ, డీఐజీ, ఎస్పీలు టీడీపీ నేతల్లా మాట్లాడుతున్నారు. రాయలసీమ రేంజ్ ఐజీ కోయ ప్రవీణ్‌కుమార్ పక్కా రాజకీయ నాయకుడిలా మాట్లాడుతున్నారు. తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ గుంటూరు లాలాపేట పోలీస్‌స్టేషన్‌లో మాజీ సీఎం జగన్‌ను ఉద్దేశించి నోటికొచ్చినట్లు తన పరిధి దాటి మాట్లాడారు. పోలీసులు ఇకనైనా చట్టబద్ధంగా వ్యవహరించి సోషల్ మీడియా యాక్టివిస్టులపై వేధింపులు ఆపాలి.

బీఎన్ఎస్ సెక్షన్-111 ప్రయోగం..

ఇటీవల భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) పేరుతో తెచ్చిన సెక్షన్-111ను సోషల్ మీడియా యాక్టివిస్టులపై ప్రయోగిస్తున్నారు. ల్యాండ్ గ్రాబింగ్‌లు, వరుస దోపిడీలు, కిడ్నాప్‌లు, దొంగతనాలు, ఆర్థిక నేరాలకు, డబ్బుల కోసం చేసే సుపారీ హత్యలు వంటి వాటిపై విధించాల్సిన ఈ సెక్షన్‌ను ప్రయోగించి వేధిస్తున్నారు. అయితే ఇలాంటి వాటిని న్యాయస్థానాలు తిరస్కరిస్తున్నాయి. నిజానికి.. ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసిన వెంటనే 24 గంటల్లో వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. దాన్ని కోర్టుకు పంపాలి. కానీ, పోలీసులు అవేవీ చేయడంలేదు. అరెస్టుచేసిన తర్వాత కూడా 41-ఏ నోటీసులివ్వడంలేదు. కోర్టులకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. కొన్ని కేసుల్లో రిమాండ్ రిపోర్టులు ఇవ్వడంలేదు.

'ధర్మాన'పై తుళ్ళూరులో ఫిర్యాదు

అమరావతి రైతులను కించపరిచారని ఆరోపణ

తాడికొండ: వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్‌పై తుళ్ళూరు పోలీస్ స్టేషన్‌లో టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. 2020 అక్టోబర్ 4వ తేదీన శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని దేశవానిపేటలో గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ధర్మాన కృష్ణదాస్ అమరావతి రైతులను కించపరుస్తూ మాట్లాడారని పెదపరిమి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కర్నాటి శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నూరుశాతం ఫలితాల సాధనే లక్ష్యం

కేజీబీవీ కార్యదర్శి దేవానందరెడ్డి

సాక్షి, అమరావతి: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయల్లో (కేజీబీవీల్లో) విద్యాప్రమాణాలను పెంచేందుకు చర్యలు చేపట్టామని కేజీబీవీ కార్యదర్శి డి.దేవానందరెడ్డి తెలిపారు. ఆయన శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ఎ.కొండూరు, రెడ్డిగూడెం కేజీబీవీలను పరిశీలించారు. ఏ కొండూరు పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థినుల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ స్కిల్స్‌ను పరిశీలించారు. రెడ్డిగూడెంలో టెన్త్ విద్యార్థినులకు స్లిప్ టెస్ట్ నిర్వహించి ఫలితాలను సమీక్షించారు. విద్యార్థుల్లో ప్రమాణాల పెంపునకు అనుసరించాల్సిన విధానాలపై టీచర్లకు సూచనలు చేసినట్టు ఆయన తెలిపారు.



ఏ. కొండూరు కేజీబీవీలో విద్యార్థినులకు పరీక్ష నిర్వహిస్తున్న దేవానందరెడ్డి

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ జయమంగళ రాజీనామా



కైకలూరు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజుకు శనివారం అందజేశారు. ఏలూరు జిల్లా ఆటపాకలోని తన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలు, ఆరోగ్య సమస్యల రీత్యా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుచెప్పారు. పార్టీకి రాజీనామా చేసిన పత్రాన్ని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి పంపించానన్నారు. తన అభిమానులతో త్వరలో సమావేశం జరిపి వారి అభిప్రాయం మేరకు ఏ పార్టీలో చేరుతాననే విషయాన్ని వెల్లడిస్తానని చెప్పారు. కొల్లేరు బీసీ బిడ్డగా తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు.. తనను మోసం చేశారని చెప్పిన జయమంగళ ఇప్పుడు వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేయడం గమనార్హం.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాల్సిందే



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్

- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విరమిస్తున్నట్టు మోదీ ప్రకటించాలి
- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి డిమాండ్
- రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన పోరాట సమితి

సీతంపేట (విశాఖ): విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను విరమించుకోవడంతోపాటు ప్లాంట్‌ను సెయిల్ (స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్)లో విలీనం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి డిమాండ్ చేసింది. ఈ నెల 29న విశాఖ వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఈ మేరకు ప్రకటన చేయాలని కోరుతూ తీర్మానించింది. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో శనివారం అఖిలపక్ష రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం 1,380 రోజులుగా కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు పోరాటం చేయడం గొప్ప విషయమన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని రాజకీయ కోణంలో చూడరాదని, 5 కోట్ల ఆంధ్రుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉందన్న విషయాన్ని పాలకులు గ్రహించాలన్నారు. టీడీపీ, జనసేనకు చెందిన 18 మంది ఎంపీల మద్దతు ఉపసంహరిస్తే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కుప్పకూలిపోతుందన్నారు. కేంద్రానికి మద్దతు ఉపసంహరిస్తున్నట్టు చంద్రబాబు ప్రకటిస్తే ఆయనకు పాలాభిషేకం చేస్తానన్నారు. కర్ణాటకలో స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.15వేల కోట్లు సాయం అందించిందని, మరో రూ.15 వేల కోట్లు ఇస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల జీతాలు, హెచ్ఆర్ఏ తగ్గింపు, వీఆర్ఎస్ సర్వే, ఉద్యోగులు తమంతట తాము మానేసే విధంగా ప్లాంట్‌ను నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్నారన్నారు. 2,200 ఎకరాల స్టీల్‌ప్లాంట్ భూమి రూ.2 లక్షల కోట్ల విలువ ఉంటుందని, దానిని పల్లీలకు అమ్మేస్తారా అని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ అప్పుల్లో ఉంది కానీ, నష్టాల్లో లేదని గుర్తించాలన్నారు. గతంలో ఒకే ఏడాది 950 కోట్లు లాభం ఆర్జించిందన్నారు. సొంత గనులు కేటాయించాలనే డిమాండ్ తన చిన్నప్పటి నుంచే ఉందని, కేంద్రంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు చేపట్టే ఉద్యమానికి వైఎస్సార్‌సీపీ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు.

రాజకీయాలకు అతీతంగా పోరాడాలి

వైఎస్సార్‌సీపీ నాయకుడు తిప్పల దేవన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం పోరాడాలన్నారు. ప్లాంట్ ఉద్యోగుల జీతాల తగ్గింపుతో గాజువాకలో వ్యాపారాలు బాగా తగ్గిపోయాయన్నారు. రూ.200 కోట్ల టర్నోవర్ తగ్గిపోయిందన్నారు. పరిరక్షణ కమిటీ చైర్మన్లు ఆదినారాయణ, అయోధ్యరామ్, మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ.. జనవరి 27 నాటికి ఉక్కు ప్రైవేటీకరణ పోరాట ఉద్యమం ప్రారంభించి నాలుగేళ్లు పూర్తవుతుందన్నారు. విశాఖ వస్తున్న ప్రధాని మోదీ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమిస్తున్నట్టు ప్రకటించాలని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని, సెయిల్‌లో విలీనం చేస్తామని ప్రకటించాలని తీర్మానిస్తున్నట్టు తెలిపారు. దీనికి అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. మోదీ రాక సందర్భంగా బైక్ ర్యాలీలు, నిరాహార దీక్షలు వంటి కార్యక్రమాలతో ఈ నెల 28న ప్రత్యేక ఉద్యమ కార్యాచరణ చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, జనసేన పార్టీ నాయకులు మద్రివేముల శ్రీనివాస్, సీపీఐ (ఎంఎల్) నేత గణేష్ పాండా, ఏఐటీయూసీ నేత కె.శంకరరావు, ఎస్‌యూసీఐ నేత సీహెచ్ ప్రమీల, ఆప్ నేత శీతల్, బీఎస్పీ నేత శివప్రసాద్, ఆర్‌పీఐ నేత బొడ్డు కల్యాణరావు, కాంగ్రెస్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రీసర్వే వద్దు..

ప్రోత్సాహకాలే ముద్దు

- రీసర్వే ప్రాజెక్టుపై అడ్డగోలు అభాండాలు వేసిన చంద్రబాబు
- ఇప్పుడు దానిపైనే రూ.500 కోట్ల ప్రోత్సాహకాలు తీసుకునేందుకు సిద్ధం
- ప్రతిపాదనలు పంపాలని ఇటీవల రాష్ట్రాన్ని కోరిన కేంద్రం



సాక్షి, అమరావతి: భూముల రీసర్వే గురించి అబద్ధాలే సిగ్గుపడేలా దుష్ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందిన చంద్రబాబు.. ఇప్పుడు ఆ రీసర్వే ద్వారానే కేంద్రం నుంచి నిధులు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. గత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారనే అక్కసుతో రీసర్వేను నిలిపివేసినా.. దాని ఫలాలు అందుకునేందుకు మాత్రం చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో భూముల రీసర్వే నిర్వహించాలని చెబుతున్న కేంద్రం... ఇప్పటికే వైఎస్ జగన్ హయాంలో సర్వే జరిగిన తీరును మెచ్చుకుని ఈ మోడల్‌ను అనుసరించాలని పలు రాష్ట్రాలకు సూచించింది. రీసర్వేను ప్రోత్సహించే క్రమంలో సర్వే చేసిన రాష్ట్రాలకు భారీగా ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇప్పటికే ఏపీలో రీసర్వే విజయవంతంగా జరగడంతో ఆ ప్రోత్సాహకాలను మొదట మన రాష్ట్రమే అందుకోనుంది.

వైఎస్ జగన్ ముందుచూపు.. రూ.500 కోట్ల ప్రోత్సాహకం

వైఎస్ జగన్ హయాంలో ఏపీలో 6,800 గ్రామాల్లో రీసర్వే పూర్తయిన నేపథ్యంలో రూ.500 కోట్ల ఇన్సెంటివ్ పొందేందుకు అర్హత సాధించినట్టు కేంద్రం ఇటీవల రాష్ట్రానికి సమాచారం ఇచ్చింది. గత నెల 17న గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్ కార్యదర్శి మనోజ్ జోషి రాష్ట్రంలో పర్యటించి భూముల రీసర్వే జరిగిన తీరు గురించి తెలుసుకున్నారు. రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో ప్రోత్సాహకాలు పొందేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. భూ రికార్డుల ఆధునికీకరణ, రీసర్వే చేసిన రాష్ట్రాలను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో ఇప్పటికే ఆ పనిని చాలా వరకూ పూర్తి చేసిన ఏపీకి ఇన్సెంటివ్ మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. భూముల సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఇస్తామని కేంద్రం బడ్జెట్‌లో ప్రతిపాదించింది.

రీసర్వేపై తప్పుడు ప్రచారం చేసి...

రాష్ట్రంలో జరిగిన భూముల రీసర్వేపై తప్పుడు ముద్ర వేసి రద్దు చేయడానికి చంద్రబాబు ప్రయత్నించారు. గత ప్రభుత్వ హయాంలో దిగ్విజయంగా జరిగిన సర్వేను అధికారంలోకి రాగానే నిలుపుదల చేశారు. రాజకీయ స్వార్థంతో ఎన్నికల సమయంలో ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని ఒక భూతంగా, భూముల రీసర్వేను దారుణమైనదిగా ప్రచారం చేసి చంద్రబాబు కూటమి లబ్ధి పొందింది. భూములు పోతాయని, లాగేసుకుంటారని భయపెట్టి ప్రజలకు, సమాజానికి ఎంతగానే మేలుచేసే కార్యక్రమంపై విషం కక్కారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు చేస్తుండటమే కాకుండా నాలుగున్నరేళ్ల అత్యంత ప్రతిష్టాత్మకంగా, దేశంలో ఎక్కడా లేనివిధంగా జరిగిన భూముల రీ సర్వేను నిలిపివేశారు. కానీ.. ఇప్పుడు అవే కార్యక్రమాలు అన్ని రాష్ట్రాల్లో జరగాలని కేంద్రం కుండబద్దలు కొట్టినట్టు చెప్పింది. రీసర్వే ప్రాజెక్టుకు కేంద్రం ప్రాధాన్యత ఇస్తుండటంతో దాన్ని ఇప్పటికే చేసిన నేపథ్యంలో ఆ వివరాలు పంపి ప్రోత్సాహకాలు పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది.

పార్లమెంట్‌కు వెళ్లాలి.. బెయిల్ షరతులు సడలించండి

హైకోర్టులో మిథున్‌రెడ్డి పిటిషన్లు



సాక్షి, అమరావతి: పుంగనూరు పట్టణ పోలీసులు నమోదు చేసిన కేసులో తనకు బెయిల్ మంజూరు సందర్భంగా విధించిన షరతులను సడలించాలని కోరుతూ రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరు కావాల్సి ఉందని, దర్యాప్తు అధికారి ముందు ప్రతినెల రెండుసార్లు హాజరవ్వాలంటూ ఇచ్చిన బెయిల్ షరతులను సడలించాలని ఆయన తన పిటిషన్లలో హైకోర్టును కోరారు. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 24 వరకు లోక్‌సభ సమావేశాలు జరగనున్నాయని తెలిపారు. కమిటీ ఆఫ్ ఫైనాన్స్‌తోపాటు హోం వ్యవహారాల సంప్రదింపుల కమిటీలో కూడా సభ్యునిగా ఉన్నానని వివరించారు. అందువల్ల రాష్ట్ర ప్రయోజనాల నిమిత్తం తాను లోక్‌సభకు హాజరుకావడం తప్పనిసరని పేర్కొన్నారు. బెయిల్ షరతులను సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని హైకోర్టును కోరారు.

ఆక్రమణల పేరిట పేదల ఇళ్ల కూల్చివేత

- టీడీపీ నేతల ధనదాహానికి పేదలు బలి
- గుంటూరు జిల్లా లాం గ్రామంలో బాధితుల ఆవేదన

తాడికొండ: గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం గ్రామంలో శనివారం తెల్లవారుజామున పేదల ఇళ్లపై టీడీపీ నాయకులు తమ ప్రతాపం చూపారు. ఇళ్లను కూల్చేశారు. కోర్టు ఆదేశాలను అడ్డుపెట్టి తమ కనుసన్నల్లో రెవెన్యూ, పోలీసు అధికారుల పేరిట ఈ తతంగం నడిపించారు. గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల మేరకు అధికారులు సర్వేచేసి ఇక్కడ 43 అక్రమ నిర్మాణాలున్నాయని తేల్చి నోటీసులు కూడా జారీచేశారు. గత తహసీల్దార్, వీఆర్వో సంతకాలున్న పొజిషన్ సర్టిఫికెట్లతోనే ఇక్కడ నిర్మాణాలు జరిగాయని సర్వేలో తేల్చారు. టీడీపీ నాయకుడు షేక్ సుభాని కోర్టుకెళ్లి పేదలకు వ్యతిరేకంగా వ్యవహరించాడు. కోర్టు ఆదేశాలు నిరుపేదలకు వ్యతిరేకంగా రావడంతో ఇప్పుడు ఆక్రమణల కూల్చివేత పేరిట విలువైన స్థలాన్ని కాజేయాలని టీడీపీ వారు పన్నాగం పన్నారు. అధికారులపై ఒత్తిడి తెచ్చి పేదలపై ప్రతాపం చూపారు. ఆక్రమిత భూమి అయితే పొజిషన్ సర్టిఫికెట్లు, ఇంటిపన్ను, కరెంటు బిల్లు ఎలా ఇచ్చారని బాధితులు నిలదీస్తున్నారు. తహసీల్దార్ కె.నాసరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కూల్చివేతలకు సీఐ కె.వాసు పోలీసు బందోబస్తు నిర్వహించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.


విద్యుత్ షాక్‌తో గజరాజు మృతి



భాకరాపేట: అడవి పందుల కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ తీగలు తగిలి ఏనుగు మృతిచెందినట్లు తిరుపతి డీఎఫ్‌వో వివేక్ తెలిపారు. తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట పంచాయతీ, దేపట్ల వారి పల్లె సమీప పొలాల్లోని శివారెడ్డి మామిడి తోటలో శుక్రవారం రాత్రి అడవి పందుల కోసం 11 కేవీ విద్యుత్ లైన్ నుంచి తీగలు లాగి ఫెన్సింగ్ అమర్చారు. అర్ధరాత్రి సమయంలో ఏనుగుల గుంపు పంట పొలాల్లోకి ప్రవేశించింది. ముందుగా ఒక మగ ఏనుగు మామిడి తోటలోకి వచ్చింది. తోటలో ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో మృతి చెందింది. మృతిచెందిన ఏనుగు కాలుకు, తొండానికి విద్యుత్ తీగ తగిలి కాలిన గాయాలున్నాయి. ఏనుగు మృతి చెందిన తరువాత వేటగాళ్లు అక్కడ ఉన్న విద్యుత్ తీగలను కట్ చేశారు. మిగిలిన తీగలు అలానే వదిలేశారు. దీన్ని బట్టి ఏనుగు మృతి చెందిన తరువాత వేటగాళ్లు ఆ ప్రాంతంలో సంచరించినట్లు నిర్ధారించారు. ఏనుగు కళేబరాన్ని సీసీఎఫ్ సెల్వం సందర్శించారు. తిరుపతి జూ పార్కు వైద్యులు తోయిబాసింగ్ బృందం, భాకరాపేట పశువైద్యాధికారి స్రవంతి ఆధ్వర్యంలో ఏనుగుకు పోస్టుమార్టం నిర్వహించి అక్కడే ఖననం చేశారు.

సింగపూర్‌తో సంబంధాలను పునరుద్ధరించండి

అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



సాక్షి, అమరావతి: సింగపూర్‌తో మళ్లీ చెట్టాపట్టాల్‌కు సీఎం చంద్రబాబు సిద్ధమయ్యారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అంతర్జాతీయ సహకారం అవసరమని.. సింగపూర్ ప్రభుత్వాన్ని కలిసి విశ్వసనీయతను పునరుద్ధరించాలని తన కార్యాలయ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. గతంలో మాదిరిగా పరస్పర నమ్మకంతో సహకారం, సంబంధాలు కొనసాగేలా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.

అదుపులోకి రాని అతిసార

గాజువాకలో 28కి పెరిగిన బాధితులు

గాజువాక: విశాఖపట్నం జిల్లా గాజువాకలో నీటి కాలుష్యం కారణంగా సంభవించిన అతిసార వ్యాధి ఇంకా అదుపులోకి రాలేదు. తొలి రోజు శుక్రవారం 19 మంది వ్యాధి బారిన పడగా రెండో రోజు శనివారం నాటికి ఈ సంఖ్య 28కి పెరిగింది. గాజువాక 67వ వార్డు సాయిరామ్ నగర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనలో తొలిరోజు 19 మంది విరేచనాలు, వాంతులతో అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. శనివారం మరో 9 కేసులు నమోదయ్యాయి. సాయంత్రానికి కూడా ఇంకా కొత్త కేసులు వెలుగు చూస్తూనే ఉన్నాయి. 28 మంది బాధితుల్లో పల్లా పద్మావతి ఉక్కునగరం ఆస్పత్రిలో, బగ్గం త్రివేణి గాజువాకలోని ఆర్కే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. త్రివేణికి ప్లేట్‌లెట్లు పడిపోయినట్టు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. వీరు కాకుండా దీనమ్మ అనే మహిళ అగనంపూడి ప్రభుత్వాస్పత్రిలో, పది నెలల చిన్నారి కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

3న ఎన్‌డబ్ల్యూడీఏ పాలకమండలి భేటీ

గోదావరి–పెన్నా–కావేరి అనుసంధానంపై చర్చ

సాక్షి, అమరావతి: దేశంలో నదుల అనుసంధానం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ జల వనరుల అభివృద్ధి సంస్థ(ఎన్‌డబ్ల్యూడీఏ) 74వ పాలకమండలి సమావేశాన్ని ఢిల్లీలో డిసెంబర్ 3వ తేదీన నిర్వహిస్తోంది. కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఎన్‌డబ్ల్యూడీఏ డైరెక్టర్ జనరల్ బలేశ్వర్ ఠాకూర్‌తోపాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని రాష్ట్రాల జలవనరుల శాఖల ప్రత్యేక కార్యదర్శులు, ఈఎన్‌సీలు పాల్గొంటారు. గోదావరి–పెన్నా–కావేరి అనుసంధానంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఛత్తీస్‌గఢ్ వాడుకోని ఆ రాష్ట్ర వాటా జలాల్లో 147.91 టీఎంసీలను ఇచ్చంపల్లి నుంచి ఎత్తిపోసి.. నాగార్జునసాగర్ (కృష్ణా), సోమశిల(పెన్నా) మీదుగా కావేరికి తరలించేలా ఎన్‌డబ్ల్యూడీఏ రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ఇప్పటికే బేసిన్ పరిధిలోని రాష్ట్రాలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతోంది. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఎన్‌డబ్ల్యూడీఏ పాలకమండలి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.



అంతరిస్తున్న కళ.. ఆదరించకుంటే ఎలా..?

తొలుబొమ్మలాట... పూర్వం దీనికి ప్రత్యేకస్థానం ఉండేది. సినిమాలు, టీవీలు లేని రోజుల్లో ఈ కళ దేశప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించింది. తొలుబొమ్మలాటను గ్రామీణ ప్రజలు విశేషంగా ఆదరించేవారు. డిజిటల్ రంగం ప్రవేశంతో.. ఈ కళ తన ప్రాభవాన్ని కోల్పోయింది. కానీ విజయవాడలో ఏటా నిర్వహించే 'లేపాక్షి హస్తకళల ప్రదర్శన'లో మాత్రం దీనికి ప్రత్యేక స్థానమే ఉంది. తెరవెనుక ఒక చేత్తో బొమ్మల కదలికలు, పాత్రకు తగిన సంభాషణలు, వాయిద్యాలు ఇలా కళాకారులు ఎంతో నేర్పుగా ప్రదర్శిస్తున్నారు. ఈ కళను భావితరాలకు కూడా అందించాలని వారు కోరుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

అద్వైత సిద్ధికి.. అమరత్వ లబ్ధికి..!


టెంపుల్ టూరిజానికి క్యూ కడుతున్న జనం

ఆలయాల సందర్శనలో ఏటా గణనీయ వృద్ధి

ప్రపంచంలోనే అత్యధికులు దర్శించే క్షేత్రం స్వర్ణ దేవాలయం

తిరుమల క్షేత్రానికి రెండో స్థానం

మూడో స్థానంలో వైష్ణోదేవి క్షేత్రం.. నాలుగో స్థానంలో షిర్డీ



సాక్షి ప్రతినిధి, కర్నూలు: పుణ్యక్షేత్రాలను దర్శించే భక్తుల సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోంది. కార్తీక మాసంలో శైవక్షేత్రాలు, బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమల, దసరా నవరాత్రుల్లో అమ్మవారి క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడటం సాధారణమే. కానీ.. ఇటీవల కాలంలో దేశంలోని ప్రముఖ ఆలయాల్లో రోజువారీ భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 25, 30 ఏళ్ల కిందట సాధారణ, మధ్య తరగతి కుటుంబాలకు రోజువారీ జీవితం గడవడమే కష్టంగా ఉండేది. దీంతో సమీపంలోని ఆలయాలకు వెళ్లి.. మొక్కులు తీర్చుకునేవారు. ప్రస్తుత తరుణంలో ప్రజల ఆర్థిక, కొనుగోలు శక్తి పెరిగింది. అందులోనూ కోవిడ్ సంక్షోభం జనం ఆలోచన తీరును పూర్తిగా మార్చేసింది. ఉన్నంతలో మంచిగా బతుకుతూ.. సంపాదించిన మొత్తంలో తమ సంతోషాలకు కొంత ఖర్చు చేయాలనే ధోరణి పెరిగింది. ఈ నేపథ్యంలో యువకులు పర్యాటక ప్రాంతాల సందర్శనకు ప్రాధాన్యత ఇస్తుంటే.. మధ్య వయసు, పెద్దవారితో పాటు ఇంటిల్లిపాది పుణ్యక్షేత్రాలకు వెళ్లేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఫలితంగా ప్రధాన ఆలయాలకు భక్తుల తాకిడి పెరిగింది.

మారిన జీవనశైలీ కారణమే

ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయాయి. భార్య, భర్త, పిల్లలు మాత్రమే కుటుంబంగా ఉన్నారు. భార్య, భర్త ఇద్దరూ ఉద్యోగాలు చేసేవారు, వ్యాపారస్తులు వ్యక్తిగత జీవితం కంటే వృత్తిపరమైన జీవితంలోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. దీంతో ఒంటరి జీవితం గడుపుతున్నామనే భావనతో ఒత్తిడికి గురవుతున్నారు. దీంతో ఏడాదిలో కనీసం రెండుసార్లు కుటుంబంతో బయటకు వెళ్లేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో మహిళలు ఆలయాల సందర్శనకే మొగ్గు చూపుతున్నారు.

స్వర్ణ దేవాలయం ప్రపంచంలోనే టాప్

అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని రోజూ సగటున లక్షమంది భక్తులు దర్శించుకుంటున్నారు. అందుకే ఈ క్షేత్రం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకుని ప్రపంచంలోనే అత్యధిక భక్తులు దర్శించే క్షేత్రంగా పేరొందింది. తిరుమలకు రోజుకు సగటున 70 వేల మంది వెళ్తుండగా.. ఆ క్షేత్రం రెండో స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో జమ్మూలోని వైష్ణోదేవి ఆలయం మూడో స్థానంలో నిలిచింది. తరువాత స్థానం షిర్డీకి దక్కింది. ఈ క్షేత్రంలో రోజుకు సగటున 25 వేల మంది భక్తులు వెళ్తున్నారు. అయోధ్యలో కొత్త రామ మందిరం నిర్మించిన తర్వాత అక్కడ కూడా ప్రస్తుతం రోజూ లక్షమందికిపైగా భక్తులు వెళ్తున్నారు. ఆ తరువాత స్థానాల్లో శ్రీశైలం, సింహాచలం, అన్నవరం, విజయవాడ కనకదుర్గ ఆలయాలు ఉన్నాయి. ఇటీవల తిరువణ్ణామలైలోని అరుణాచలం క్షేత్రాన్ని తెలుగువారు ఎక్కువగా దర్శించుకుంటున్నారు. దీంతో పాటు ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు మొత్తం చూడాలనుకునే వారి సంఖ్య కూడా పెరుగుతోంది.

7.50 లక్షల ఆలయాలు

ప్రపంచంలో అత్యధిక ఆలయాలు ఉన్న దేశం భారత్. ఇక్కడ 7.50 లక్షల ఆలయాలు ఉన్నాయి. ఇవికాకుండా 25,700 చర్చిలు, 6,414 గురుద్వారాలు, 8,949 జైన్ టెంపుల్స్ ఉన్నాయి. ఆయా మతాలకు చెందిన సంబంధిత క్షేత్రాలను దర్శించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కొన్ని కుటుంబాలు లేదా ఒక సమూహంగా ఆలయాలను సందర్శించేందుకు వీరంతా 'టూర్ ఆపరేటర్ల'ను కలుస్తున్నారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై లాంటి కేంద్రాలతో పాటు జిల్లా, పట్టణ కేంద్రాల్లో కూడా టూర్ ఆపరేటర్లు ప్రత్యేక యాత్ర ప్యాకేజీలను ప్రకటిస్తున్నారు. బస్సు, రైలుతో పాటు ఈ ప్యాకేజీలలో విమానాలను చేర్చి తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాలను సౌకర్యవంతంగా చూపిస్తున్నారు. గత ఐదేళ్లలో ప్రముఖ పుణ్యక్షేత్రాల పరిధిలోని విమానాశ్రయాలలో ప్రయాణికుల రాకపోకల సంఖ్య 11 నుంచి 75 శాతం పెరిగిందంటే టెంపుల్ టూరిజానికి డబ్బును ఖర్చు చేయడంలో ప్రజలు ఏమాత్రం వెనుకాడటం లేదని స్పష్టమవుతోంది.

మఠం నిర్వాహకుడిపై టీడీపీ వర్గీయుల దాడి

- రోడ్డు ఆక్రమణను ప్రశ్నిస్తే తల పగులగొట్టారు
- రాడ్లతో కొట్టిన టీడీపీ నేత ఊకా విజయ్‌కుమార్ అనుచరులు



మహేంద్రస్వామికి చికిత్స అందిస్తున్న సిబ్బంది

సాక్షి టాస్క్‌ఫోర్స్: కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రెచ్చిపోతున్న టీడీపీ నేతలు దాడులు, దౌర్జన్యాలను కొనసాగిస్తూనే ఉన్నారు. తాజాగా నదీతీరంలో మఠం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న స్వామిపై దాడిచేశారు. దారి ఆక్రమిస్తుండటాన్ని ప్రశ్నించిన స్వామి తలను రాడ్డుతో పగులగొట్టారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలో శనివారం ఏపీ అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ నాయకుడు ఊకా విజయ్‌కుమార్ అనుచరులు ఈ దారుణానికి పాల్పడ్డారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. చంద్రగిరి మండలం నాగయ్యగారిపల్లికి చెందిన మహేంద్రస్వామి స్వర్ణముఖినది ఒడ్డున నిజరూపమఠం ఏర్పాటు చేసుకున్నారు. మఠం పక్కన నది వెంబడి ఉన్న దారిని శనివారం విజయ్‌కుమార్ అనుచరులు ఆక్రమించుకుని యంత్రాలతో పనులు చేపట్టారు. ఈ ఆక్రమణను మహేంద్రస్వామి ప్రశ్నించారు. తమ నాయకుడు ఊకా విజయ్‌కుమార్ చెబితేనే పనులు చేస్తున్నామని, అడగడానికి నువ్వు ఎవడివి.. అంటూ వారు దురుసుగా చెప్పారు. వెంటనే వెళ్లిపొమ్మని హెచ్చరించారు. మహేంద్రస్వామి వెళ్లకపోవడంతో రాడ్లతో దాడిచేసి తల పగులగొట్టారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చి మహేంద్రస్వామిని ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయన తలకు కుట్లు వేశారు.

టీడీపీ అధికారంలోకి వస్తే దాడులు చేస్తున్నారు

టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు తనపై ఆ పార్టీ నాయకులు దాడులు చేస్తున్నారని మహేంద్రస్వామి ఆవేదనతో చెప్పారు. గతంలోను ఊకా విజయ్‌కుమార్ పలుమార్లు తనపై దాడిచేసినట్లు తెలిపారు. గతంలో తన పళ్లు రాలగొట్టారని, రుయా ఆస్పత్రికి వెళ్లి ఎంఎల్‌సీ కింద చికిత్స పొంది పోలీసులకు ఫిర్యాదు చేసినా తనకు న్యాయం జరగలేదని చెప్పారు. న్యాయం చేయకపోతే తాను మరణించినట్లు సర్టిఫికెట్ ఇవ్వాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఏనాడు ఈ కబ్జాలు, దౌర్జన్యాలు జరగలేదని, ఇప్పుడు మళ్లీ అవి పెరిగాయని చెప్పారు. సీఎం చంద్రబాబు వద్దకు వెళ్లి న్యాయం చేయాలని కోరతానని తెలిపారు.

హత్యాచార బాధిత కుటుంబానికి వైఎస్సార్‌సీపీ ఆర్థికసాయం



రూ.10 లక్షల చెక్కు అందిస్తున్న మేరుగు నాగార్జున, వెంకటేశ్

చీరాల టౌన్: ఈ ఏడాది జూన్‌లో బాపట్ల జిల్లా, ఈపూరుపాలేనికి చెందిన యువతి(21)పై లైంగికదాడి చేసి ఆమెను దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనను మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ చీరాల ఇన్‌చార్జ్ కరణం వెంకటేశ్, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లి ఆ పేద చేనేత కుటుంబానికి పార్టీ తరఫున అండగా నిలవాలని కోరారు. ఈ మేరకు పార్టీ అధినేత వైఎస్ జగన్ పంపిన రూ.10 లక్షల చెక్కును శనివారం బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున, ఇన్‌చార్జ్ కరణం వెంకటేశ్ మృతురాలి తల్లిదండ్రులకు అందజేశారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఫోర్బ్స్ జాబితాలో 'తారామండల్'

వైఎస్ జగన్ హయాంలో ఆ–హబ్‌లో ప్రారంభమైన స్టార్టప్

సాక్షి, విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఆ–హబ్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తారామండల్ స్టార్టప్ ప్రతిష్టాత్మక గుర్తింపును సొంతం చేసుకుంది. ఏపీలోనే మొట్టమొదటి స్పేస్ టెక్ స్టార్టప్‌గా చరిత్ర సృష్టించిన తారామండల్ టెక్నాలజీస్.. ఫోర్బ్స్ ఇండియా–2024, డీ గ్లోబలిస్ట్ ప్రకటించిన టాప్–200 స్టార్టప్స్‌లో చోటు దక్కించుకుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50 దేశాల నుంచి 30,000కి పైగా స్టార్టప్స్‌లు ఈ జాబితాలో చోటు దక్కించుకునేందుకు పోటీపడ్డాయి. ఇందులో 200 స్టార్టప్స్‌ను ఎంపిక చేశారు. ఏపీ నుంచి తారామండల్ మాత్రమే ఉండటం విశేషం. సుస్థిరమైన ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించేలా అంతరిక్ష వ్యర్థాల్ని తగ్గించే ప్రపంచ మిషన్‌కు దోహదపడే అంశాలపై తారామండల్ స్టార్టప్ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆ–హబ్‌ని ఏర్పాటు చేసింది. దీనిలో 150కిపైగా స్టార్టప్‌లు పురుడు పోసుకొని.. అద్భుత విజయాలు సాధిస్తున్నాయి. ఈ సందర్భంగా తారామండల్ వ్యవస్థాపక సీఈవో ఎ.వినీల్ జడ్సన్ ఆనందం వ్యక్తం చేశారు.

కనీస మార్కులొస్తేనే హోంగార్డులకు ఉద్యోగాలు

హైకోర్టులో పోలీసు నియామక బోర్డు చైర్మన్ రవిప్రకాశ్ కౌంటర్

సాక్షి, అమరావతి: ప్రాథమిక రాత పరీక్షలో కనీస మార్కులు రాని హోంగార్డులకు ఉద్యోగాలు ఇవ్వలేమని రాష్ట్ర పోలీసు నియామక బోర్డు (ఎస్ఎల్‌పీఆర్‌బీ) చైర్మన్ ఎం.రవిప్రకాశ్ హైకోర్టుకు నివేదించారు. పోలీస్ కానిస్టేబుల్ ఎంపిక కోసం నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్షలో కనీస అర్హత మార్కులు సాధించలేదంటూ తమను అనర్హులుగా ప్రకటించారంటూ పలువురు హోంగార్డులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించిన అభ్యర్థులను దేహదారుఢ్య, తుది రాత పరీక్షలకు అనుమతించాలని పోలీసు నియామక బోర్డును ఆదేశిస్తూ ఈ నెల 12న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసు నియామక బోర్డు చైర్మన్ రవిప్రకాశ్ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. పోలీస్ కానిస్టేబుల్ నియామకాలకు సంబంధించిన ప్రాథమిక రాత పరీక్షలో అర్హులు కాని వారికి పోస్టుల భర్తీ నిమిత్తం జారీ చేసిన నోటిఫికేషన్‌ను ప్రశ్నించే హక్కులు ఉండవని, ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు సైతం స్పష్టం చేసిందని పేర్కొన్నారు. పోస్టులకు దరఖాస్తు చేసే సమయంలోనే నోటిఫికేషన్‌లో పేర్కొన్న షరతుల గురించి పిటిషనర్లందరికీ స్పష్టంగా తెలుసని, వాటికి అంగీకరించిన తరువాతే వారంతా ప్రాథమిక రాత పరీక్షకు హాజరయ్యారన్నారు. ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేకపోవడంతో వారంతా ఇప్పుడు నోటిఫికేషన్‌ను తప్పుపడుతున్నారని తెలిపారు. నోటిఫికేషన్‌లోని పేరా–7లో పేర్కొన్న స్పెషల్ కేటగిరీలు హారిజాంటల్ రిజర్వేషన్ (హోంగార్డులు, ఎన్‌సీసీ, ప్రతిభావంతులైన క్రీడాకారులు, పోలీసు సిబ్బంది పిల్లలు, మరణించిన పోలీసుల పిల్లలు తదితరాలు) కిందకు వస్తాయన్నారు. ఈ హారిజాంటల్ రిజర్వేషన్ కిందకు వచ్చే పోస్టులను కచ్చితంగా సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా భర్తీ చేసి తీరాల్సిందేనని తెలిపారు.

అలా చేస్తే రిజర్వేషన్లు 50 శాతం దాటిపోతాయి

రూల్ ఆఫ్ రిజర్వేషన్‌తో సంబంధం లేకుండా హోంగార్డుల కోసం కేటాయించిన కోటాలో హోంగార్డులకు ప్రత్యేక మెరిట్ జాబితా తయారు చేస్తే రిజర్వేషన్లు 50 శాతం దాటిపోతాయని, ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమవుతుందని రవిప్రకాశ్ వివరించారు. పిటిషనర్ల అభ్యర్థనను ఆమోదిస్తే మెరిట్‌కు పూర్తిగా తిలోదకాలు ఇచ్చినట్టవుతుందని, పిటిషనర్లు తమ కులం ఆధారంగా వయసు మినహాయింపు కోరుతున్నారని పేర్కొన్నారు. అయితే, తమ కేటగిరీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ కింద కనీస అర్హత మార్కులను మాత్రం ఆమోదించడం లేదన్నారు. ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని తెలిపారు. స్పెషల్ కేటగిరీ కింద హోంగార్డుల్లో కూడా ఓసీ 40 శాతం, బీసీ 35 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 30 శాతం కనీస అర్హత మార్కులుగా నిర్ణయించామన్నారు. కనీస అర్హత మార్కుల్లో ఎలాంటి మినహాయింపులు కోరే హక్కు అభ్యర్థులకు లేదని సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పులో సైతం స్పష్టం చేసిందని, వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసి సంబంధిత పిటిషన్లన్నీ కొట్టేయాలని హైకోర్టును అభ్యర్థించారు.



పెళ్లయిన కొత్త... పడలేదు..
విడిపోయారు...
పెళ్లయ్యి పదేళ్లు... విడిపోయారు...
ఇవి అందరికీ తెలిసినవే.
కాని పెళ్లయ్యి ముప్పై-నలభై ఏళ్లు
అయ్యాక కూడా విడిపోవాలా?
వీటిని 'గ్రే డివోర్స్'లని
'సిల్వర్ స్ప్లిటింగ్' అంటున్నారు.
నటుడు ఆశీష్ విద్యార్థి తన 60వ ఏట
విడాకులు తీసుకుంటే
ఇప్పుడు రెహమాన్ జంట కేసు కూడా
గ్రే డివోర్స్‌ను చర్చాంశం చేసింది.
సైకాలజిస్ట్‌లు మాత్రం జుట్టు తెల్లబడేకొద్దీ
వైవాహిక జీవితం గట్టిపడేలా జాగ్రత్తలు
తీసుకోవాలని సూచిస్తున్నారు.

నెరుస్తున్న బంధాలు

ఆశీష్ విద్యార్థి కుమారుడు అమెరికాలో చదువుకుంటున్నారు. అతని గ్రాడ్యుయేషన్ సెరిమనీకి ఆశీష్ తన భార్య రాజోషి బారువాతో వెళ్లాడు. కాని వారు మరోసారి అలా కలిసి వెళ్లలేని విధంగా 2022లో విడిపోయారు. 'మా సొంత ఇష్టాలు, ఆసక్తులు నెరవేర్చుకునే సమయం ఇది అనిపించింది' అన్నారు వారు. 'తండ్రిగా ఆషిష్‌లో ఏ వంకా వెతకలేము. భార్యగా నాకుండే కంప్లయింట్లు ఉంటాయి' అని విడిపోయాక అతని గురించి రాజోషి అంది. వారు ఒకరి మీద ఒకరు గౌరవం చూపుతూనే విడిపోయారు. కాని సైకాలజిస్టులు ఏమంటారంటే ఒకరి మీద ఒకరు గౌరవం చూపుతూ కలిసి ఉండొచ్చుగా?

హృదయాలు ఎందుకు పగలాలి?

ఏ.ఆర్.రెహమాన్ 57 ఏళ్ల వయసులో అతని భార్య సైరా బాను 57 సంవత్సరాల వయసులో విడాకులు తీసుకోవాల్సి వచ్చింది. 'ఇద్దరికీ ఒకరంటే ఒకరికి ప్రేమ అలాగే ఉంది. కాని హృదయాలు పగిలేంతగా అగాధాలు వచ్చాయి' అని వారిద్దరూ తెలిపారు. అయితే అగాధాలు ఒక్క రోజే వచ్చిపడవు. పగుళ్లు కనిపిస్తూనే ఉంటాయి. వాటిని గుర్తించి సరి చేసుకునేందుకు ప్రయత్నించాలి. 99 సార్లు ప్రయత్నం చేసి నూరవసారి ఈ తీవ్ర నిర్ణయానికి రావచ్చు.

జాగ్రత్త పడాల్సింది ఇప్పుడే

అమెరికాలో గ్రే డివోర్సులు గత పదేళ్లలో పెరిగాయి. ఆశ్చర్యం ఏమంటే 50 ఏళ్ల వయసులో డివోర్స్ తీసుకునే వారు 13 శాతం ఉంటే 65 ఏళ్ల తర్వాత డివోర్స్ తీసుకునేవారు 29 శాతం ఉన్నారు. భారత దేశంలో విడాకుల వరకూ వెళ్లే వారి సంఖ్య తక్కువే అయినా ఏళ్ల తరబడి భర్త ఒక సంతానం దగ్గర, భార్య ఒక సంతానం దగ్గర, లేదంటే ఒకే చూరు కింద అపరిచితుల్లా ఉన్నవారు అనేకమంది ఉన్నారు. పెళ్లినాటి నుంచే మొదలయ్యే బంధాల నిర్వహణాలోపం కాలక్రమంలో ఇక్కడిదాకా తెస్తుంది. ఇక్కడ దాకా వచ్చాక విడిపోవడంలో సౌలభ్యం ఉందని చెప్పినా కొత్త జీవితంలో కూడా అంతే సౌలభ్యం పొందగలరా అనేది ప్రశ్నార్థకం. అందులో ఎదురయ్యే సవాళ్లు అల్రెడీ ఉన్న సంసారిక జీవితంలో ఎదురయ్యే సవాళ్ల కంటే గట్టివైతే ఏమిటి చేయడం?

గ్రే డివోర్సులకు కారణాలు- నివారణ

● **ఖాళీ ఇల్లు:** పిల్లలు పెద్దవారయ్యే వెళ్లిపోయాక అంత వరకూ తల్లిదండ్రులుగా ఉన్నవారు తాము భార్యాభర్తలుగా ఉండటం మర్చిపోయామని గ్రహిస్తారు. భార్యాభర్తలుగా ఉండటం కొత్తగా మొదలెట్టాక సమస్యలు మొదలవుతున్నాయి. అంటే పిల్లలతో పాటుగా కుటుంబంగా ఉండటం సాధన చేస్తే ఈ 'ఖాళీ' రాదు. పిల్లలు లేని ఏకాంతం భార్యాభర్తల్లో మరింత ఇష్టాన్ని, విహారాన్ని, కబుర్లని ఇవ్వాలిగాని తగూలాటను కాదు. సమస్యను దాచి పిల్లల ముందు వ్యవహరించడం వల్ల ఇప్పుడు ఆ సమస్య విడాకులు కోరుతోంది.

● **మరింత అధికారం:** భార్యాభర్తల మధ్య పొజెసివ్‌నెస్ ఉంటుంది. నాకే చెందాలి అని. ఉద్యోగాల్లో ఉండగా పట్టిపట్టి చూడటం కుదరదు. ఈ రిటైర్‌మెంట్ తర్వాత భర్త తరచూ క్లబ్‌లో కూచుంటున్నా భార్య తరచూ బంధువులతో గంటల ఫోన్లలో ఉన్నా చిరాకులు తలెత్తుతాయి. ఏం చేసినా వీలైనంత వరకూ ఉమ్మడి అనుబంధాలలో గడపడం ఈ వయసులో చాలా ముఖ్యం. అంటే కామన్ ఫ్రెండ్స్, కామన్ ఆసక్తులే బంధాలను నిలుపుతాయి. ఇక అనుమానాలకు చోటిచ్చే ఇతర ఏ ఆకర్షణవైపుకు వెళ్లకపోవడమే ఉత్తమం.

● **రూపాయి తగాదా:** డబ్బు నీదీ, నాదీ అంటూ కాపురం సాగి ఉంటే ఆ రూపాయి భూతంలా మారే సందర్భం ఇదే. నా డబ్బు నేను ఇచ్చుకుంటాను, నా ఆస్తి నేను పంచుకుంటాను అని భార్య/భర్త ఎప్పుడైతే అనుకుంటారో అగాధాలు మొదలవుతాయి. డబ్బు ఒకరికి తెలియకుండా మరొకరు దాచకుండా ముందు నుంచి సంసారం సాగాలి. ఆర్థిక నిర్ణయాలు పరస్పర అంగీకారంతో జరగాలి. రిటైర్మెంట్ తర్వాత ఎలా ఆర్థికంగా ఉండబోతున్నారో ఆస్తులు ఎవరికి ఎలా ఇవ్వబోతున్నారో పదే పదే చర్చించుకుని సంతృప్తి పడితే సమస్య రాదు.

● **అనారోగ్య సమయాలు:** అనారోగ్యాలు ఎదురయ్యే ఈ సమయంలో భార్య/భర్త దీర్ఘకాలిక అనారోగ్యంతో ఉంటే ఓదార్పు కోసం కొత్త స్నేహానుబంధాల్లోకి వెళ్లడం విడాకులకు మరో కారణం. ఈ సమయంలో ఉండే అభద్రతను దృష్టిలో ఉంచుకుని జీవిత భాగస్వామి మరింత బాధ్యతగా ఉండాలి. ఇలాంటి సమయాల్లో విడిపోయే దాకా రావడం భార్యాభర్తల కంటే పిల్లలకు పెద్ద విఘాతం కాగలదు.

కలిసి ఉంటే కలదు సుఖము

పెళ్లయిన నాటి నుంచి తగాదాల కాపురం అయితే అందులో ఒక సమర్థింపు ఉండొచ్చుగాని హఠాత్తుగా ముప్పయి నలభై ఏళ్ల తర్వాత విడాకులంటే ఏదో నిర్లక్ష్యం భార్యాభర్తల్లో ఉన్నట్టే. జవాబుదారీతనం లేదులే అనుకోవచ్చుగాని విడిపోవడం అంత సులువు కాదు. పైగా అది ఒకరు గట్టిగా తీసుకొంటే మరొకరి పెనుఘాతం కావచ్చు. ఇష్టంతో, గౌరవంతో విడిపోయినా మళ్లీ 'సాధారణస్థితి'కి రావడానికి చాలా కాలం పడుతుంది. కలిసి జీవించి పిల్లలకు జన్మనిచ్చి వారితో సంతోషంగా కాలం గడపాల్సిన ఈ వేళలో మరింత శ్రద్ధ. ప్రేమలను అనుబంధంలో పెంచడమే భార్యాభర్తలు చేయాల్సింది.

ఇంటి పట్టు నుంచి ఐటీపై పట్టు

మహిళలకు కుటుంబ బాధ్యతలు కెరీర్ గ్యాప్‌కు కారణమవుతుంటాయి. కొంతమందిని పూర్తికాలం గృహిణిగానే ఉంచేస్తాయి. కానీ బిందు వినోష్ పడిలేచిన కెరటంలాగ సొంత కంపెనీ స్థాపించారు. బిందు స్థాపించిన వెబ్‌సికిల్ ఐటీ సొల్యూషన్స్ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించే దిశగా సాగుతోంది.



కేరళకు చెందిన బిందు వినోష్ ఎంసీఏ చేసి కొంతకాలం ఐటీ రంగంలో ఉద్యోగం చేశారు. పెళ్లి తర్వాత కుటుంబ బాధ్యతల్లో భాగంగా ఉద్యోగం మానేయాల్సి వచ్చింది. దశాబ్దానికి పైగా ఇల్లే ప్రపంచంగా ఉండిపోయారామె. నలభై ఏళ్లు దాటేటప్పటికి ఐటీ రంగం మీదున్న ఇష్టం ఆమెను తిరిగి కెరీర్ వైపు అడుగులు వేయమని ప్రోత్సహించింది. 44 ఏళ్ల వయసులో ఓ పెద్ద ఐటీ కంపెనీ నుంచి ఫ్రాంచైజీ తీసుకున్నారు. ఫ్రాంచైజీకి, ఆఫీస్ ఏర్పాటు చేయడానికి 16 లక్షలతో ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారారు. అనతికాలంలోనే సొంతంగా వెబ్‌సికిల్ ఐటీ సొల్యూషన్స్ కంపెనీని ప్రారంభించారు. 2023లో ఇద్దరు వ్యక్తులతో మొదలైన ఆమె వ్యాపార సంస్థ ఇప్పుడు ఏడుగురు నిపుణులతో ఏడాదికి పాతిక లక్షలతో నడుస్తోంది.

వెబ్‌సికిల్ ఐటీ రంగంలో వెబ్‌సైట్ డెవలప్‌మెంట్, మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్‌తోపాటు కస్టమ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ కూడా అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వెబ్‌సికిల్ సేవలందుకుంటున్న క్లయింట్‌లలో ప్రతిష్ఠాత్మకమైన కంపెనీలు పాతిక వరకు ఉన్నాయి. నేడామె ఐటీ సంస్థకు యజమానిగా కొత్తగా కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు.

● పురస్కారం



సుధాచంద్రన్

జంగిల్‌లో జింగిల్స్

మొదట్లో సుధాచంద్రన్‌కు పక్షులతో కాస్తో కూస్తో పరిచయం కూడా లేదు. అదృష్ట పల్లకి ఆమెను కేరళలోని తట్టెక్కాడ్ అభయారణ్యం వరకు తీసుకెళ్లింది. అది పక్షుల విశ్వవిద్యాలయం. ఆ విశ్వ విద్యాలయంలో ఎన్నో పక్షులకు సంబంధించి ఎన్నో విషయాలు తెలుసుకుంది. పక్షి ప్రేమికురాలుగా మారింది. 'ఫారెస్ట్ గైడ్'గా పర్యావరణ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తోంది. పర్యావరణ పరిరక్షణ కోసం సామాన్య ప్రజలు చేస్తున్న కృషికి ఇచ్చే 'పీవి థంపీ మెమోరియల్' అవార్డ్ అందుకుంది...

అద్భుతమైన సంగీతాన్ని వినడానికి సుధాచంద్రన్ ఏ సంగీత కచేరికి వెళ్లదు. ప్రతిరోజు ఉదయాన పక్షుల కిలకిలారావాలు వింటుంది. అందులో ఆమోఘమైన రాగాలెన్నో వింటుంది. ముఖ్యంగా రాకెట్-టెయిల్డ్ డ్రోంగ్ మేలుకొలుపు జింగిల్స్ వినడం అంటే సుధకు ఎంతో ఇష్టం.

మూడు దశాబ్దాలకు పైగా తట్టెక్కాడ్ పక్షుల అభయారణ్యంతో అనుబంధం ఉన్న సుధ 300కి పైగా పక్షి జాతులను గుర్తించగలదు. వాటి పిలుపులు, బ్రీడింగ్ సీజన్, ఫీడింగ్ సీజన్, అలవాట్లు మరియు ఆవాసాలు, వలసలపై ఆమెకు పూర్తి అవగాహన ఉంది. 'ఈ అడవి నా కుటుంబం లాంటిది' అంటున్న సుధ నవ వధువుగా 1971లో తట్టెక్కాడులోకి అడుగు పెట్టింది.

'ఆ కాలంలో ఇది దట్టమైన అడవి. ఇందులోకి అడుగు పెట్టినప్పుడు మొదట భయం వేసింది. అడవి నుంచి వచ్చే శబ్దాలు నన్ను భయపెట్టేవి' అంటుంది సుధ. ఆమె భర్తకు తట్టెక్కాడ్‌లో టీ షాప్ ఉండేది. భర్త అకాల మరణం తరువాత సుధ అనేక సవాళ్లను, కష్టాలనూ ఎదుర్కొంటూనే ఇద్దరు పిల్లల్ని చదివించింది, ఒకవైపు టీ దుకాణం నడుపుతూనే డ్రైవింగ్, పడవ నడపడం నేర్చుకుంది. ఫొటోగ్రాఫీలో మెలకువలు తెలుసుకుంది.

సుధ టీ షాప్‌కు పక్షుల ప్రేమికులు, పక్షి శాస్త్రవేత్తలు వచ్చేవాళ్లు. వారితో సంభాషించడం వల్ల తనకు కూడా పక్షుల ప్రపంచంపై ఆసక్తి మొదలైంది. ప్రఖ్యాత పక్షి శాస్త్రవేత్త సలీం అలీ శిష్యుడు ఆర్.సుగతన్ నిర్వహించే సమావేశాలకు హాజరయ్యేది. 'నేను క్లాసు బయట నిల్చోవడం చూసి సుగతన్ సర్ లోపలికి వచ్చి క్లాసు వినాల్సిందిగా కోరేవారు' అని గతాన్ని గుర్తు తెచ్చుకుంది సుధ.

పక్షి ప్రేమికులు, పక్షి శాస్త్రవేత్తలతో కలిసి అడవిలో పక్షులను చూడడానికి వెళ్లేది. 'నేను ఎంతో మంది వ్యక్తుల నుంచి ఎన్నో నేర్చుకున్నాను. నేర్చుకుంటున్నాను. నాకు తెలిసిన విషయాలను ఇతరులకు చెబుతుంటాను' అంటుంది సుధ.

ఇంగ్లీష్ బాగా మాట్లాడడం నేర్చుకున్న సుధ ఎన్నో భారతీయ భాషలను అర్థం చేసుకోగలదు.

ఇష్టమైన పక్షులను చూడడంలో అదృష్టం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని నమ్ముతుంది సుధ.

'ఒకసారి ఈ అభయారణ్యానికి వచ్చిన ఒక పక్షి శాస్త్రవేత్త మలబార్ ట్రోగాన్‌ను చూడాలనుకున్నారు. అయితే ఆయన ఆ పక్షిని గుర్తించలేక పోయాడు. నిరాశతో ఆయన వెనక్కి వెళ్లిపోదామనుకుంటున్నప్పుడు నేను ఆ పక్షిని చూపిస్తాను అని చెప్పాను. అదృష్టవశాత్తు ఆ పక్షి మాకు కనిపించింది. అప్పుడు మాకు కలిగిన సంతోషం అంతా ఇంతా కాదు' అని గతాన్ని గుర్తు చేసుకుంది సుధ.

లైసెన్స్ పొందిన మొదటి మహిళా ఫారెస్ట్ గైడ్‌లలో ఒకరైన సుధాచంద్రన్ శాంక్చురి వైల్డ్‌లైఫ్ సర్వీస్ అవార్డ్(2023)తో సహా ఎన్నో అవార్డులు అందుకుంది.

హెల్త్

బాగా డబ్బుంటే ఎన్ని రకాల దానాలైనా చేయడం సాధ్యమే. కానీ అవయవదానం అలాకాదు. ఎంతో పెద్దమనసుంటే తప్ప అది సాధ్యం కాదు. అది అనేక మందికి కొత్త జీవితాల్ని ప్రసాదిస్తుంది. ఆ జీవిపై ఆధారపడ్డ అనేక మంది జీవితాలను నిలబెడుతుంది. ఇలా ప్రత్యక్షంగా ఒక్కళ్ల బతుకునే కాకుండా పరోక్షంగా ఎన్నో జీవితాలను కాపాడుతుంది. ఎన్నో జీవితాల్ని కాపాడే అవయవదానంపై అవగాహన కోసం ఈ ప్రత్యేక కథనం.



అవయవ దానకర్ణులమవుదాం



అవయవదానాలు రెండు విధాలుగా చేయడం సాధ్యం. మొదటిది దాతలు బతికుండగానే ఇవ్వగలిగేవీ, రెండు మృతి చెందాక మాత్రమే సాధ్యమయ్యేవి. జీవించి ఉండగానే ఇవ్వదగ్గ దానాల్లో తేలిగ్గా చేయగలిగేది రక్తదానం. దాతలు రక్తదానం చేసిన 24 గంటల్లోపే మళ్లీ ఆ రక్తం తిరిగి భర్తీ అవుతుంది. ఇలా కేవలం ఒక రోజులో తిరిగి భర్తీ అయ్యే రక్తాన్ని ఇవ్వడానికే దాతలు ఒకపట్టాన ముందుకు రారు. ఇక అవయవదానం అంటే ఎంత మంది ముందుకొస్తారో ఎవరికైనా ఊహకు తట్టే విషయమే.

మన దేశంలోని వివిధ సాంస్కృతిక నేపథ్యాల కారణంగా అవయవ దానాలు చాలా తక్కువ. వీటికి తోడు చాలామంది చదువుకున్నవాళ్లలోనూ ఉన్న మూఢ నమ్మకాల వల్ల అవయవదానం అంత విస్తృతంగా జరగడం లేదు.

బతికి ఉండగానే ఇవ్వగలిగేవి...

జీవించి ఉండగానే ఇవ్వగలిగిన దానాల్లో ప్రధానమైనది రక్తం. దాదాపు 120 సీ.సీ. రక్తం కేవలం 24 గంటల్లోనే తిరిగి మళ్లీ దాతల ఒంట్లో భర్తీ అవుతుంది. అయితే రక్తంలోని ఇతర కణాలూ, అంశాలూ మళ్లీ పుట్టడానికి ఎనిమిది వారాల సమయం పడుతుంది. అందుకే ఒకసారి రక్తదానం చేసినవారు కనీసం మూడు నెలల తర్వాతే ఇవ్వమని డాక్టర్లు సూచిస్తారు. కాలేయంలో కొంత ముక్క తొలగించినా మళ్లీ పూర్తిగా యథారూపానికి పెరుగుతుంది కాబట్టి కాలేయం వంటి కొన్నింటిని దాత జీవించి ఉండగానే ప్రదానం చేయవచ్చు. ఇక రెండు మూత్రపిండాల్లో ఒక కిడ్నీని బతికి ఉండగానే ఇవ్వడం సాధ్యమే. అయితే ఈ మూత్రపిండాల దానం విషయంలో అనేక అక్రమాలు, అవయవదానం స్వీకరించేవారి నుంచి ప్రలోభాలూ, కిడ్నీ అవసరమైనవారికి అక్రమంగా కట్టబెట్టడానికి అవినీతితో కూడిన వ్యాపారాలూ... అలాంటి అనేక అనుచితమైన విధానాలూ, మోసాలూ వెలుగులోకి రావడంతో ఈ దానంపై సర్కారు అతి కఠినమైన ఆంక్షలు విధించింది. చాలా కట్టుదిట్టమైన నిబంధనల పరిధిలోనే, అందునా రక్తసంబంధీకుల మధ్యనే కిడ్నీ దానాలు జరిగేలా ప్రభుత్వం కట్టడి చేస్తోంది.

ఇవేగాక జీవించి ఉండగానే మరికొన్ని అవయవదానాలూ చేయడానికి అవకాశముంది. వాటిలో ఇవి కొన్ని...

● చర్మం (ఉదాహరణకు అగ్ని ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డవారికి గ్రాఫ్టింగ్ కోసం చర్మం ఉపయోగపడుతుంది) ● ఎముకలోని మూలుగ (బోన్‌మ్యారో) ● మూలకణాలు తిరిగి ఆవిర్భవించేలా చేయడానికి బొడ్డుతాడులోని రక్తం ● రక్తంలోని అంశాలైన ప్లేట్‌లెట్లు, ప్లాస్మా (ఇందులో ప్లేట్‌లెట్లు ప్రధానంగా డెంగీ కేసుల్లోనూ, ప్లాస్మా అనే రక్తాంశం అగ్నిప్రమాదాల్లో గాయపడ్డవారికి పనికి వస్తాయి) ● ఎముకల్లోని కొంత భాగం ● పేగుల్లోన్ని కొంత భాగం ● పాంక్రియాటిక్ (క్లోమ) గ్రంథిలో కొంతభాగం.

ఇవి మృతి తర్వాతే...

ఇక దేహంలోని కొన్ని కీలకమైన అవయవాలను కేవలం మృతిచెందాక మాత్రమే ప్రదానం చేయడం సాధ్యమవుతుంది. తాము జీవించి ఉండగానే తమ మరణానంతరం అవయవాలను ప్రదానం చేస్తామంటూ కొందరు ప్రతిన (ప్లెడ్జ్) బూనడం వల్ల ఈ దానాలు సాధ్యమవుతాయి. అలాగే రోడ్డు లేదా ఇతరత్రా ప్రమాదాలకు గురైన కొంతమందిని కొంతమంది నిపుణుల ఆధ్వర్యంలో హాస్పిటల్‌లో బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటిస్తారు. యాక్సిడెంట్‌లో తలకు లేదా ఇతరత్రా తీవ్రమైన గాయాలు కావడం దాంతో మెదడు పూర్తిగా దెబ్బతినడం/ మెదడులో రక్తస్రావం కావడం వంటి కొన్ని పరిస్థితుల్లో శరీరంలోని అవయవాలు జీవించి ఉన్నప్పటికీ వారి మెదడు మృతిచెందుతుంది. ఎలాంటి చికిత్సలతోనూ వీరు తిరిగి జీవించే అవకాశం లేనందున వారి బంధువుల అనుమతితో బ్రెయిన్‌డెడ్ వ్యక్తుల అవయవదానం సాధ్యమవుతుంది. ఇలాంటి జీవన్మృతుల్లో సైతం కొద్దిసేపు శరీరం బతికి ఉన్నప్పుడే అవయవాలను సేకరించగలగాలి. లేకపోతే క్రమంగా శరీరమూ... తర్వాత లోపలి అవయవాలూ మృతిచెందడం మొదలైపోతుంది. ఈలోపే సేకరణ ప్రక్రియ జరగాలి.



డా. చంద్రశేఖర్ రెడ్డి,
సీనియర్
న్యూరో ఫిజీషియన్

జీవన్మృతుల నుంచి సేకరించగలిగే అవయవాలు

● కళ్లు / కళ్లలోని నల్లగుడ్డు (కార్నియా) ● మూత్రపిండాలు (జీవన్మృతుల నుంచి రెండు కిడ్నీలూ సేకరించి అవసరమైన మరో ఇద్దరికి అమర్చడం ద్వారా రెండు ప్రాణాలు కాపాడవచ్చు) ● కాలేయం ● ఊపిరితిత్తులు ● గుండె ● గుండె కవాటాలు (వాల్వ్స్) ● పేగులు ● ప్యాంక్రియాస్ (క్లోమ గ్రంథి)

అవయవ ప్రదానాల్లో మన దేశం...

భారత పార్లమెంట్‌లో 1994లో ''ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్ - 1994'' అనే చట్టం రూపొందినప్పటి నుంచి మన దేశంలో అవయవదానాలకు అవకాశం సమకూరింది. ఇక నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (ఎన్‌ఓటీటీఓ) అనేది అవయవాల సేకరణ, పంపిణీల విషయంలో మన దేశంలో ఉన్న అత్యున్నత సంస్థ. చట్టబద్ధంగా అనుమతి ఉన్నప్పటికీ ఆరోగ్యమంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం జీవన్మృతుల నుంచి జరిగిన అవయవదానాల సంఖ్య 2014లో 6,916 కాగా 2022 నాటికి ఈ సంఖ్య 16,041కి పెరిగింది. ఇలా ఈ సంఖ్య అంతో ఇంతో పెరుగుతూ వచ్చినప్పటికీ... పాశ్చాత్య దేశాలైన యూఎస్, స్పెయిన్ వంటి వాటితో పోలిస్తే ఇప్పటికీ మనదేశం ఎంతో వెనకబడి ఉంది. అంటే 2019 గణాంకాల ప్రకారం... స్పెయిన్‌లో ప్రతి పదిలక్షల మందికి 35.1 (పీఎంపీ... అంటే పర్ మిలియన్ పాప్యులేషన్), యూఎస్‌లో ప్రతి పదిలక్షల మందికి 21.9 (పీఎంపీ) అవయవదానాలు చేస్తుండగా మన దగ్గర ఆ సంఖ్య ప్రతి పదిలక్షల మందికి కేవలం 0.65 (పీఎంపీ)గా మాత్రమే ఉంది. (ఒకప్పుడు ఈ సంఖ్య కేవలం 0.34 పీఎంపీ మాత్రమే).



యూఎస్ తర్వాత మన దేశంలోనే ఎక్కువగా అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరగడం కొంతలో కొంత ఆనందించాల్సిన అంశం. దేశంలో కేవలం 13 రాష్ట్రాల్లో మాత్రమే అవయవదానాలు ఓ మోస్తరుగా జరుగుతున్నాయి. మన దేశంలో అవయవదానాల్లో ముందున్న రాష్ట్రాల్లో మొదటిది తెలంగాణ రాష్ట్రం కాగా... తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోనూ అత్యధికంగా అయవయదానాలు జరుగుతున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణభారత రాష్ట్రాల్లోనే అవయవ దానాలు ఎక్కువ.

మన దేశంలో అవయవాలు కావలసిన వాళ్లు చాలా ఎక్కువ కాగా... ఆ అవయవాల లభ్యత చాలా చాలా తక్కువ. దాంతో అవయవాలకు భారీ డిమాండు ఉంది. అవయవదానం కోసం ఎదురు చూస్తూ జీవితకాలంలో అవి దొరకనందున కన్నుమూసేవారి సంఖ్య మనదేశంలో చాలా ఎక్కువ. జీవన్మృతుల నుంచి అవయవాలు సేకరించి వాటిని అవసరమైన వారికి అందించడం అనే సమన్వయ కార్యకలాపాలు నిర్వహణలో 'జీవన్‌దాన్' అనే సంస్థ కార్యాలయాలు మన దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ కృషిచేస్తున్నాయి.

'సేనా'ధిపతి షిండే!

- 81 స్థానాల్లో పోటీ చేసి 57 స్థానాలు కైవసం
- బాల్‌ఠాక్రే రాజకీయ వారసుడిగా గుర్తింపు



సాక్షి, నేషనల్ డెస్క్: అసలైన శివసేన ఎవరిదో తేలిపోయింది. మరాఠా పులి బాల్‌ఠాక్రే రాజకీయ వారసుడు ఎవరన్నదానిపై మహారాష్ట్ర ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చేశారు. శివ సైనికులు ఏక్‌నాథ్ శంభాజీ షిండేను తమ నాయకుడిగా గుర్తించారు. కుట్రదారుడిగా ప్రత్యర్థుల నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న షిండే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తుఫాను సృష్టించారు. గర్జించిన బెబ్బులిలా అత్యంత బలమైన మరాఠా నాయకుడిగా అవతరించారు. బీజేపీ నేతృత్వంలోని మహాయుతిలో భాగమైన శివసేన(షిండే) 81 స్థానాల్లో పోటీ చేసింది. 57 సీట్లు సాధించింది. మహా వికాస్ అఘాడీలో భాగస్వామి అయిన శివసేన మరో చీలిక వర్గం శివసేన(ఉద్ధవ్ ఠాక్రే) 95 సీట్లలో పోటీ చేసి కేవలం 20 సీట్లలో గెలిచింది. ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 15 సీట్లలో పోటీ చేసిన శివసేన(షిండే) 7 సీట్లు గెలుచుకుంది. 21 సీట్లలో పోటీ చేసిన శివసేన(ఉద్ధవ్ ఠాక్రే) 9 సీట్లు సొంతం చేసుకుంది. లోక్‌సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ చక్కటి ఫలితాలు సాధించిన షిండే అసలైన శివసేన అధినేతగా తన స్థానం పదిలపర్చుకున్నారు.

ఉపకరించిన సంక్షేమ పథకాలు

ముఖ్యమంత్రిగా షిండే అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మహాయుతి విజయానికి దోహదపడ్డాయి. ప్రధానంగా లాడ్లీ బెహన్ యోజన విశేషమైన ప్రభావం చూపింది. ఈ పథకం కింద 2.5 కోట్ల మంది పేద మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున అందజేశారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఈ మొత్తాన్ని రూ.2,100కు పెంచుతామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతిఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, వృద్ధులకు ఉచితంగా యాత్రలు, పేద విద్యార్థినులకు ఉచితంగా వృత్తి విద్య వంటి హామీలు ప్రజలను ఆకట్టుకున్నాయి. శివసేన వాస్తవానికి హిందుత్వ పార్టీగా పుట్టుకొచ్చింది. ఉద్ధవ్ ఠాక్రే వర్గం కాంగ్రెస్‌తో చేతులు కలపడం ఆ పార్టీ అభిమానులకు నచ్చలేదు. షిండే వర్గం బీజేపీతో జట్టుకట్టడం హిందుత్వవాదులను ఆకట్టుకున్నట్లు తెలుస్తోంది.

కార్మిక ఉద్యమాలతో రాజకీయ ప్రస్థానం

ఏక్‌నాథ్ షిండే 1964 ఫిబ్రవరి 9న సతారా జిల్లాలో జన్మించారు. మరాఠా సామాజికవర్గానికి చెందిన షిండే శివసేన వైపు ఆకర్షితులయ్యారు. తొలుత కార్మిక ఉద్యమాల్లో పాల్గొన్నారు. బలమైన కార్మిక నాయకుడిగా గుర్తింపు పొందారు. 2004లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచారు. వరుసగా నాలుగు పర్యాయాలు విజయం సాధించారు. 2014 నుంచి 2019 దాకా మంత్రిగా సేవలందించారు. పలు కీలక శాఖలను నిర్వర్తించారు. 2022లో ఏక్‌నాథ్ షిండే తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి శివసేన నుంచి బయటకు వచ్చారు. శివసేన(షిండే) పార్టీగా గుర్తింపు పొందారు. బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2022 జూన్ 30న ముఖ్యమంత్రి అయ్యారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్నందుకు షిండే రాజకీయ జీవితం అంతమవుతుందని అప్పట్లో విశ్లేషకులు అంచనా వేశారు. కానీ, తాను ఎంచుకున్న దారే సరైనదేనని షిండే నిరూపించారు.

జార్ఖండ్‌లో ఎన్‌డీఏ ఎందుకు ఓడింది?

రాంచీ: ప్రధాని మోదీ మొదలు బీజేపీ అగ్రనేతలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రచారంచేసినా మెజారిటీకి సరిపడా ఓట్లు రాలకపోవడంతో బీజేపీ అధిష్టానంలో అంతర్మథనం మొదలైంది. స్థానిక అంశాలను పట్టించుకోకుండా జాతీయ అంశాలపై దృష్టిపెట్టిన బీజేపీ తగిన మూల్యం చెల్లించుకుందన్న విశ్లేషణలు వెలువడ్డాయి. బీజేపీ కూటమి ఓటమికి కారణాలుగా చెబుతున్న వాటిల్లో కొన్ని...

- జేఎంఎం, కాంగ్రెస్ కూటమి తరఫున బలమైన హేమంత్ సోరెన్‌కు పోటీగా బీజేపీ కూటమి గిరిజన ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ప్రకటించలేదు.
- కేవలం సోరెన్ సర్కార్ అవినీతిపై, బంగ్లాదేశ్ చొరబాట్ల చుట్టూతా బీజేపీ ప్రచారం సాగింది.
- సొంత రాష్ట్రంలోని నేతలను ముందుపెట్టి ప్రచారంచేయాల్సిందిపోయి పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన అగ్రనేతలతోనే ప్రచారపర్వాన్ని పూర్తిచేసింది.
- రాష్ట్ర సీనియర్ నేతలకు తగు ప్రాధాన్యత ఇవ్వలేదు. చాన్నాళ్లుగా పార్టీనే అంటిపెట్టుకున్న వాళ్లను కాదని కాంగ్రెస్, జేఎంఎం నుంచి వలసవచ్చిన నేతలకే పార్టీ టికెట్లు ఇచ్చారన్న విమర్శలొచ్చినా బీజేపీ కేంద్రనాయకత్వం పట్టించుకోలేదు. దీంతో కొందరు బీజేపీ నేతలు పార్టీని వీడారు.
- బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కేదార్ హజ్రా, మాజీ మంత్రి లూయిస్ మరాండీలు జేఎంఎం తీర్థం పుచ్చుకున్నారు. దాంతో ఆ మేరకు ఓట్లు జేఎంఎం వైపునకు మళ్లాయి
- రాష్ట్ర సమస్యలను గాలికొదిలేసి కేవలం జాతీయ అంశాలనే ప్రచారాస్త్రాలుగా చేసుకుని ముందుకెళ్లిన బీజేపీకి ఒరిగిందేమీ లేదని రాజకీయ విశ్లేషకులు డాక్టర్ బగీశ్ చంద్ర వర్మ చెప్పారు.
- దశాబ్దాలుగా ముస్లింలు, క్రైస్తవులు, గిరిజనులు జేఎంఎంకే ఓటేశారు. ఈసారి మహిళలు వాళ్లకు తోడయ్యారు
- మైయాయ్‌న్ సమ్మాన్ యోజన కింద ఇచ్చే రూ.1,000 ఆర్థికసాయాన్ని రూ.2,500కు పెంచుతానన్న జేఎంఎం హామీ బాగా పనిచేసింది. మహిళలను ఆకట్టుకునే హామీని బీజేపీ ఇవ్వలేదని తెలుస్తోంది.
- నియోజకవర్గాలవారీగా చూస్తే 81 నియోజకవర్గాలకుగాను 68 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ మంది ఉన్నారు. దీంతో అధిక మహిళల ఓట్లతోనే జేఎంఎం అధికారాన్ని కాపాడుకోగల్గిందని వర్మ విశ్లేషించారు
- కొన్ని చోట్ల లోక్‌తాంత్రిక్ క్రాంతికారీ మోర్చా, ఏజేఎస్‌యూ పార్టీలు ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చాయి. దీంతో బీజేపీకి నష్టం చేకూరింది.

ఒకే ఒక్కడు హేమంత్

- అటు బీజేపీ తరఫున ఐదుగురు ముఖ్యమంత్రులు, ప్రధాని ప్రచారం
- ఇటు ఒక్కడే విస్తృత ప్రచారం చేసిన కమలకూటమి వెన్నువిరిచిన గిరిజన నేత



భార్యాపిల్లలతో విజయాన్ని పంచుకుంటున్న హేమంత్ సోరెన్

సాక్షి, నేషనల్ డెస్క్:

హేమంత్ సోరెన్. జార్ఖండ్ అత్యంత యువ ముఖ్యమంత్రిగా రికార్డ్ సృష్టించిన గిరిజన నేత. ముఖ్యమంత్రిగా పదవిలో కొనసాగుతుండగానే ఎన్నో సవాళ్లు. భూవివాదంలో చిక్కుకుని ఈడీ అరెస్ట్‌తో జైలుపాలైనా, అంతర్గత కుమ్ములాటలతో పార్టీ ప్రతిష్ట మసకబారినా, వదిన సీత సోరెన్, అత్యంత ఆప్తుడైన నేత చంపయీ సోరెన్ పార్టీని వీడి తిరుగుబాటు జెండా ఎగరేసినా అన్నింటినీ తట్టుకుని సవాళ్లకు ఎదురొడ్డి జార్ఖండ్ శాసనసభ సమరంలో జార్ఖండ్ ముక్తి మోర్చా(జేఎంఎం)ను విజయతీరాలకు చేర్చి జార్ఖండ్ గిరిజన కోటపై తనకు ఎదురులేదని మరోసారి నిరూపించుకున్నారు. హేమంత్ సోరెన్ ఒక్కడే అంతా తానై, అన్నింటా ముందుండి నడిపించిన జేఎంఎం, కాంగ్రెస్ కూటమికి ఘన విజయం దక్కేలా చేసి తన రాజకీయపటిమను మరోసారి చాటిచెప్పారు. విపక్ష బీజేపీ కూటమి తరఫున ప్రధాని మోదీ మొదలు కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, హిమంత బిశ్వ శర్మ తదితరులు కాళ్లకు బలపం కట్టుకుని విస్తృతస్థాయి ప్రచారం చేసినా హేమంత్ సోరెన్ ప్రభ ముందు అదంతా కొట్టుకుపోయింది. జేఎంఎం మిత్రపక్షం కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ, ఖర్గే కొన్ని చోట్ల ప్రచారం చేసినా కూటమి తరఫున పూర్తి ప్రచార బాధ్యతల్ని హేమంత్ తన భుజస్కంధాలపై మోపి కూటమిని విజయశిఖరాలపై నిలిపారు. తన అరెస్ట్‌తో ఆదివాసీ సెంటిమెంట్‌ను తెరమీదకు తీసుకొచ్చి సక్సెస్ అయ్యారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు జేఎంఎం మాత్రమే పాటుపడగలదని ప్రచారంచేసి మెజారిటీ ప్రజల నమ్మకాన్ని చూరగొన్నారు. తండ్రి, జేఎంఎం దిగ్గజం శిబూ సోరెన్ నుంచి రాజకీయ వారసత్వం పొందినా తొలినాళ్ల నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించి సిసలైన సీఎంగా పేరు తెచ్చుకున్నారు.

2009లో రాజ్యసభలో అడుగుపెట్టి..

మూడోసారి ముఖ్యమంత్రిగా దాదాపు ఖరారైన హేమంత్ రాజకీయ ప్రస్థానం శాసనసభకు బదులు రాజ్యసభలో మొదలైంది. 2009లో తొలిసారిగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే అనివార్యకారణాల వల్ల కొద్దికాలానికే రాజీనామాచేయాల్సి వచ్చింది. నాటి మిత్రపక్షంగా బీజేపీ సారథ్యంలోని అర్జున్‌ముండా ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే రెండేళ్లకే ప్రభుత్వం కుప్పకూలడం రాష్ట్రపతిపాలన అమలుకావడంతో సోరెన్ జేఎంఎం పగ్గాలు చేపట్టారు. తర్వాత కాంగ్రెస్, ఆర్జేడీ మద్దతులో 2013లో 38 ఏళ్ల వయసులోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. అయితే ఏడాదికే పదవిని కోల్పోవాల్సి వచ్చింది. 2014లో అధికార పీఠాన్ని బీజేపీ హస్తగతం చేసుకోవడంతో సోరెన్ విపక్షనేత బాధ్యతలు నెత్తినేసుకున్నారు.

మలుపుతిప్పిన 2016..

2016లో నాటి బీజేపీ ప్రభుత్వం జార్ఖండ్‌లో గిరిజన అటవీ భూములను సులభంగా వ్యవసాయేతర అవసరాలకు బదలాయించేందుకు వీలుగా అత్యంత వివాదాస్పద 'చోటానాగ్‌పూర్ టెనెన్సీ యాక్ట్ 1908(సవరణ)ఆర్డినెన్స్, సంథాల్ పరగణ టెనెన్సీ యాక్ట్ 1949(సవరణ) ఆర్డినెన్స్‌లను తీసుకొచ్చింది. గిరిజనులు అధికంగా ఉండే రాష్ట్రంలో వారి భూములను ప్రభుత్వం అన్యాయంగా స్వాధీనంచేసుకుని సొంత వ్యక్తులు, బడా పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేస్తోందని హేమంత్ సోరెన్ 2016లో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమం లేవదీశారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం చేసిన ఈ ఉద్యమం విజయవంతమవడంతో సోరెన్ శక్తివంత గిరిజన నేతగా అవతరించారు.

2019లో కొనసాగిన హవా

కాంగ్రెస్, ఆర్జేడీల మద్దతుతో 2019లో హేమంత్ మరోసారి సీఎం పదవిని నిలబెట్టుకున్నారు. 81 సీట్లున్న అసెంబ్లీలో జేఎంఎం పార్టీ ఒక్కటే ఏకంగా 30 సీట్లను కైవసం చేసుకోవడంలో హేమంత్ కృషి దాగిఉంది. అయితే 2023లో భూవివాదంలో మనీ లాండరింగ్ జరిగిందంటూ హేమంత్‌ను అరెస్ట్‌చేసి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కటకటాల వెనక్కి నెట్టింది. జనవరి 31న అరెస్ట్‌కు ముందు సీఎం పదవికి రాజీనామాచేసి పార్టీలో అత్యంత నమ్మకస్తుడైన చంపయీ సోరెన్‌కు పగ్గాలు అప్పజెప్పి జైలుకెళ్లారు. జార్ఖండ్ హైకోర్టు జూన్‌లో బెయిల్ ఇవ్వడంతో మళ్లీ సీఎంగా పగ్గాలు చేపట్టారు. అయితే తనను అవమానకర రీతిలో సీఎం పదవి నుంచి కిందకు తోశారని చంపయీ సోరెన్, పార్టీలో విలువ ఇవ్వట్లేరని వదిన సీతా సోరెన్ జేఎంఎంను వీడి హేమంత్‌కు తలనొప్పిగా మారారు.

ప్రజలకు చేరువగా పథకాలు

పలు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేసి ప్రజారంజక నేతగా హేమంత్ పేరు తెచ్చుకున్నారు. ముఖ్యమంత్రి మయ్యాన్ సమ్మాన్ యోజన ఆర్థిక ప్రయోజనం లబ్ధిని పెంచారు. 18–51 ఏళ్ల మహిళలకు ప్రతి నెలా రూ.1,000 ఆర్థికసాయం అందేలా చేశారు. దాదాపు 1.75 లక్షలకు పైగా రైతులకు రుణ మాఫీ చేసి రైతన్నల మన్ననలు అందుకున్నారు. గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించారు. సహజవనరులతో తులతూగే జార్ఖండ్ నుంచి సహజ సంపదను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యథేచ్ఛగా దోచేస్తోందని ప్రచారకార్యక్రమాల్లో ప్రధానంగా ప్రస్తావించి బీజేపీ పట్ల ఓటర్లలో ఆగ్రహం పెంచారు. బొగ్గు గనుల తవ్వకానికి సంబంధించి మోదీ సర్కార్ నుంచి రాష్ట్రానికి రావాల్సిన రూ.1.36 లక్షల కోట్ల బకాయిలపై నిలదీసి గిరిజనులకు అండగా తానొక్కడినే ఉన్నానని ఓటర్ల మనసుల్లో ముద్రవేశారు. 2022లో సొంతంగా మైనింగ్ లీజుకు ఇచ్చుకున్నాడనే అపవాదుతో ఎమ్మెల్యే పదవికి అనర్హుడయ్యే ప్రమాదం నుంచి కాస్తలో తప్పించుకున్నారు. జార్ఖండ్ పేదలను మోదీ సర్కార్ తన స్వప్రయోజనాల కోసం నిమ్మకాయ పిండినట్లు పిండుతోందని హేమంత్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో తెగ పాపులర్ అయ్యాయి. గిరిజనుల హక్కులు, సంక్షేమ పథకాలు, నమ్మకస్తులైన ఓటర్లు అంతా కలిసి హేమంత్‌కు మరోసారి ఘన విజయమాల వేశారు.

రాజ్యాంగం, భూముల పరిరక్షణకు దక్కిన విజయం

జార్ఖండ్ ఫలితాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: జార్ఖండ్‌లో ఇండియా కూటమికి దక్కిన విజయం దేశ రాజ్యాంగం, నీరు, అడవులు, భూముల పరిరక్షణకు దక్కిన విజయంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అభివర్ణించారు. జార్ఖండ్, మహారాష్ట్ర ఫలితాలపై ఆయన శనివారం 'ఎక్స్'లో స్పందించారు. జార్ఖండ్ ప్రజలకు, మహారాష్ట్రలో ఇండియా కూటమిని ఓటు వేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు అభినందనలు తెలిపారు. మహారాష్ట్రలో ఊహించని ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. అక్కడ పరాజయానికి కారణాలేమిటో అన్వేషిస్తామని వివరించారు. వయనాడ్ లోక్‌సభ స్థానం ఉప ఎన్నికలో తన సోదరి ప్రియాంకా గాంధీ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల రాహుల్ గాంధీ హర్షం వ్యక్తంచేశారు.

విభజన రాజకీయాలను తిరస్కరించారు: ఖర్గే

అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించిన జార్ఖండ్ ప్రజలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలియజేశారు. బీజేపీ విభజన, తప్పుడు రాజకీయాలను రాష్ట్ర ప్రజలు నిర్మొహమాటంగా తిరస్కరించారని చెప్పారు.

క్లుప్తంగా...

విజయవాడలో 29 నుంచి బిజినెస్ ఎక్స్‌పో

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని వ్యాపార అవకాశాలు, ఉత్పత్తులపై ప్రచారం కల్పించేందుకు ఈనెల 29 నుంచి వచ్చే నెల 1 వరకు విజయవాడలో బిజినెస్ ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు ఏపీ చాంబర్స్ ప్రకటించింది. ఎస్‌ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేస్తున్న ఈ ఎక్స్‌పోను సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని ఏపీ చాంబర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు తెలిపారు. ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్, బ్యాంకింగ్, టూరిజం, ఇన్‌ఫ్రా, మహిళా సాధికారత, రియల్ ఎస్టేట్, పునరుత్పాదక ఇంధనం తదితర అంశాలపై ఎక్స్‌పోలో చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 వరకు ఈ ఎక్స్‌పోను సందర్శించవచ్చన్నారు.

'ఏఐ'తో వ్యాపార అవకాశాలపై సదస్సు

సాక్షి, అమరావతి: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను వినియోగించుకోవడం ద్వారా వ్యాపార అవకాశాలు పెంచుకోవడంపై ఆంధ్ర చాంబర్ ఆఫ్ కామర్స్ డిసెంబర్ 4వ తేదీన విజయవాడలో అవగాహన సదస్సు నిర్వహిస్తోంది. విజయవాడలోని హోటల్ వివంతలో నిర్వహించే ఈ సదస్సులో చిన్న, మధ్య తరగతి, ఔత్సాహిక వ్యాపారులు, కుటీర పరిశ్రమల నిర్వాహకులు పాల్గొనవచ్చని విజయవాడ రీజియన్ అధ్యక్షుడు మలినేని రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ నెల 30లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. వివరాలకు 9848077227, andhrachambervijayawada@gmail.comను సంప్రదించాలని సూచించారు.

25 వరకు నేచురోపతి కోర్సుకు వెబ్ ఆప్షన్స్

సాక్షి, అమరావతి: డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రెండో దశ వెబ్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ జారీ చేసింది. బ్యాచిలర్ ఆఫ్ నేచురోపతి, యోగిక్ సైన్స్ సీట్ల భర్తీకి అభ్యర్థులు ఈనెల 25 వరకు వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవాలని ఓ ప్రకటనలో సూచించింది.

స్పెషల్ స్ట్రే వేకెన్సీలో 76 ఎంబీబీఎస్ సీట్ల భర్తీ

స్పెషల్ స్ట్రే వేకెన్సీ రౌండ్ కౌన్సెలింగ్ కింద కన్వీనర్ కోటా ఎంబీబీఎస్ సీట్లను భర్తీ చేసినట్టు ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 76 కన్వీనర్ కోటా సీట్లను శనివారం రాత్రి కేటాయించారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 26 మధ్యాహ్నంలోగా కళాశాలల్లో చేరాలని విజ్ఞప్తి చేశారు.

నవజాత శిశువుల్లో హైపోగ్లైసీమియా

- రక్తంలో చక్కెర నిల్వలు తగ్గడమే హైపోగ్లైసీమియా
- దేశంలో పుడుతున్న ప్రతి 100 మందిలో 76 మందికి ఈ సమస్య
- శిశువుల్లో 72 గంటల్లోపు చక్కెర నిల్వలు సాధారణ స్థాయికి తీసుకురాకుంటే ప్రమాదం
- గర్భిణులకు పోషకాహారం అందకపోతే బిడ్డలకు ఈ వ్యాధి సోకే ప్రమాదం
- 'సాక్షి'తో ఈశాన్య రాష్ట్రాల ఎండోక్రైన్ సొసైటీ ఈసీ మెంబర్ డాక్టర్ బారో అగర్వాల్



సాక్షి ఇంటర్వ్యూ

సాక్షి, విశాఖపట్నం: నవజాత శిశువుల్లో చక్కెర స్థాయిలు తగ్గుతుండటం ఆందోళన కలిగించే విషయమని ఈశాన్య రాష్ట్రాల ఎండోక్రైన్ సొసైటీ ఈసీ మెంబర్, వైద్య పరిశోధకురాలు డాక్టర్ అభామోనీ బారో అగర్వాల్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు జన్మిస్తున్న వారిలో 25 శాతం మంది ఈ హైపోగ్లైసీమియా వ్యాధి బారిన పడుతున్నారని వెల్లడించారు. శిశువుల్లో 72 గంటల్లో సాధారణ స్థాయిలకు చక్కెర నిల్వలు తీసుకురాకపోతే ప్రమాదకరంగా మారుతుందని హెచ్చరించారు. ఎండోక్రైన్ జాతీయ వైద్య సదస్సులో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన సందర్భంగా డాక్టర్ బారో అగర్వాల్ 'సాక్షి'తో మాట్లాడారు. శిశువుల్లో హైపోగ్లైసీమియా లక్షణాలు, వ్యాధిని గుర్తించడం, చికిత్స పద్ధతులు, నిర్లక్ష్యం చేస్తే వచ్చే ఇబ్బందుల గురించి వివరించారు.

హైపోగ్లైసీమియా ఎందుకు వస్తుందంటే...

రక్తంలో చక్కెర (గ్లూకోజ్) స్థాయి చాలా తక్కువగా ఉన్నప్పుడు హైపోగ్లైసీమియా అని పిలుస్తారు. మెదడు, శరీరానికి ఇంధనంలా పనిచేసే ప్రధాన వనరు గ్లూకోజ్. నవజాత శిశువుల్లో అనేక కారణాల వల్ల రక్తంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. ఇది శిశువుల్లో వణుకు, చర్మం నీలంగా మారిపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులను కలిగిస్తుంది. ముఖ్యంగా గర్భధారణ సమయంలో తల్లికి సరైన పోషకాహారం అందకపోవడం, గర్భిణుల్లో మధుమేహం సరిగా నియంత్రించకపోవడం వల్ల ఎక్కువగా ఇది సంక్రమిస్తుంటుంది. నెలలు నిండకుండా పుట్టినవారికి, తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు, వివిధ కారణాల వల్ల మందులు ఎక్కువగా వాడిన గర్భిణులకు పుట్టిన పిల్లల్లో ఈ వ్యాధి ఎక్కువగా బయటపడుతుంది. ప్యాంక్రియాస్ కణితి వంటి ఇతర కారణాల వల్ల శిశువు మలం ద్వారా ఎక్కువ ఇన్సులిన్ బయటికిపోతుంది. ఇది కూడా ఓ కారణమేనని చెప్పవచ్చు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే రోజూ జన్మిస్తున్న వారిలో 25 శాతం మంది శిశువులు హైపోగ్లైసీమియా బారిన పడుతున్నారు. మన దేశంలో ప్రతి 100 మంది నవజాత శిశువుల్లో 76 మందికి ఈ వ్యాధి నిర్ధారణ అవుతోంది.

గర్భిణులే జాగ్రత్త వహించాలి

బిడ్డ కడుపులో పడినప్పటి నుంచి గర్భిణులు అత్యంత జాగ్రత్తగా నడచుకోవాలి. అప్పుడే ఈ తరహా వ్యాధులు చిన్నారుల దరికి చేరవు. ముఖ్యంగా పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు వ్యాయామం చేస్తూ ఒత్తిడి లేని జీవితం గడపాలి. చక్కెర స్థాయిలు సక్రమంగా ఉండేటట్లుగా ఆహారపు అలవాట్లలోనూ మార్పులు చేసుకోవాలి.

ముందుగా గుర్తిస్తే మేలు

శిశువుల్లో హైపోగ్లైసీమియాను గుర్తించేందుకు రక్తంలో గ్లూకోజ్ స్థాయిల కోసం సాధారణ రక్త పరీక్షలు చేస్తే సరిపోతుంది. ఒకవేళ శిశువుల్లో ఈ సమస్య ఉంటే వెంటనే దానిపై దృష్టిసారించాలి. పుట్టినప్పుడు తల్లి పాలు తాగిన తర్వాత 4 గంటల్లోపు గ్లూకోజ్ రీడింగ్ నమోదు చేయాలి. చక్కెర స్థాయిలు తక్కువగా ఉంటే వైద్యం అందించాలి. తర్వాత 24 గంటల్లోపు చెక్ చేసుకోవాలి. అలా ప్రతి 12 నుంచి 24 గంటలకు ఒకసారి పర్యవేక్షిస్తూ 72 గంటల్లోగా సాధారణ స్థాయికి తీసుకురావాలి. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే.. పిల్లలు పెరిగే కొద్దీ ప్రమాదకరంగా మారుతుంది. దేశంలో కేవలం 55 శాతం మంది నవజాత శిశువుల్లో మాత్రమే ముందుగా ఈ వ్యాధిని గుర్తిస్తున్నారు. వీరికే సకాలంలో వైద్యం అందుతోంది. 45 శాతం మందికి ఆలస్యంగా గుర్తిస్తున్నారు. దీనివల్ల ఆ చిన్నారులు ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది.

అందుబాటులో అత్యుత్తమ వైద్యసేవలు

ఈ వ్యాధి బారిన పడిన శిశువులను 72 గంటల్లో ఆరోగ్యవంతులుగా మార్చేందుకు అనేక అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. పుట్టిన శిశువు బరువు, నెలలు నిండాయా... లేదా..? ఇలా ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశీలించి వైద్యం అందిస్తుండాలి. అప్పుడే చక్కెర స్థాయిలు సాధారణ స్థితికి వచ్చి.. శిశువు సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా మారుతాడు. గ్లూకోజ్ లెవెల్స్ మరీ దారుణంగా ఉన్న శిశువులకు 40శాతం డెక్స్‌ట్రోస్ (చక్కెరలాంటి ఒక రూపం) జెల్‌ను నేరుగా నోటికి పూస్తారు. ఇలా వైద్య విధానాలు అందుబాటులోకి రావడం వల్లే చిన్నారుల ప్రాణాలు నిలబడుతున్నాయి. చిన్న వ్యాధే కదా.. అని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో పెద్ద ఆరోగ్య సమస్యలు వేధిస్తుంటాయి.

3 చేపల కథ!



అమ్రాబాద్



కల్సుబాయి

అమ్రాబాద్ అభయారణ్యంలోని నీటిపాయల్లో కొత్త రకం చేప గుర్తింపు

కల్సుబాయి, రాధానగరి వైల్డ్ లైఫ్ రిజర్వ్‌లలో మరో రెండు చేపల రకాలు కూడా..

తాజాగా గుర్తించిన జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

సాక్షి, హైదరాబాద్: ఏడు చేపల కథ తెలుసుగానీ ఈ మూడు చేపల కథ ఏంటి కొత్తగా అనుకుంటున్నారా? ముందుగా రాష్ట్రంలోని అమ్రాబాద్‌తోపాటు కల్సుబాయి, రాధానగరి పేర్లు విన్నారా? అవి దేశంలోని ప్రముఖ అభయారణ్యాలు. ఈ అభయారణ్యాల్లోని నీటిపాయల్లో తాజాగా మూడు రకాల చేపల జాతులను జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జెడ్ఎస్ఐ) గుర్తించింది. ఈ చేపల రకాలు ఇండోరియోనెక్టెస్ జాతికి చెందినప్పటికీ కాస్త వేర్వేరు లక్షణాలు కలిగి ఉండటంతో వాటికి మూడు వేర్వేరు పేర్లు పెట్టారు. అందులో మొదటి రకం చేపను తెలంగాణలోని అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో గుర్తించారు. అందుకే దానికి ఇండోరియెనెక్టెస్ ఆమ్రాబాద్ అని పేరు పెట్టారు. ఇది అక్కడ మాత్రమే జీవిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇక రెండో రకం చేప జాతిని మహారాష్ట్రలోని పశ్చిమ కనుమలలో ఉన్న కల్సుబాయి అభయారణ్యంలో గుర్తించిన సైంటిస్టులు.. దానికి ఇండోరియెనెక్టెస్ కల్సుబాయిగా నామకరణం చేశారు. మూడో రకం చేప జాతిని మహారాష్ట్రలోని రాధానగరి అభయారణ్యంలోని ఓ నదీ ప్రవాహంలో గుర్తించారు. దీనికి ఇండోరియోనెక్టెస్ రాధానగరిగా పేరుపెట్టారు. ఇండోరియోనెక్టెస్ వర్గానికి చెందిన చేపలు చాలా వరకు గోదావరి, కృష్ణా, కావేరి నదీ వ్యవస్థల్లో ఎక్కువగా కనిపిస్తాయని శాస్త్రవేత్త శ్రీకాంత్ జాదవ్ వివరించారు. మహారాష్ట్ర, గుజరాత్, గోవా, కర్ణాటక, కేరళలలో ఇవి ఎక్కువగా ఉంటాయని తెలిపారు. తెలంగాణలో తొలిసారిగా 2020లో ఇదే వర్గానికి చెందిన ఇండోరియోనెక్టెస్ తెలంగాణెన్సిస్‌ను కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో కనుగొన్నారు. ఇప్పటివరకు ఈ రకానికి చెందిన ఆరు జాతుల చేపలను శాస్త్రవేత్తలు గుర్తించారు.



రాధానగరి

చైతన్యస్ఫూర్తి 'సత్యసాయి'

సత్యసాయి జయంతిలో గవర్నర్ అబ్దుల్ నజీర్



దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను పంపిణీ చేస్తున్న గవర్నర్

ప్రశాంతి నిలయం: మానవాళికి నిస్వార్థ సేవలు అందించి, ఆధ్యాత్మిక బోధనలతో సన్మార్గం వైపు పయనింపజేసిన చైతన్యస్ఫూర్తి సత్యసాయి అని గవర్నర్ అబ్దుల్ నజీర్ కొనియాడారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శనివారం సత్యసాయి బాబా 99వ జయంతి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరై మాట్లాడారు. మత సామరస్యాన్ని పాటిస్తూ మానవత్వమే అందరి మతమన్న సందేశంతో మానవాళిని ఏకం చేసేందుకు సత్యసాయి కృషి చేశారన్నారు. నేటి సమాజానికి ఆయన సేవా స్ఫూర్తి ఆదర్శనీయమన్నారు. ట్రస్ట్ చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. సత్యసాయి శతజయంతిని పురస్కరించుకుని 'సాయికల్పతరు' పేరుతో చేపట్టిన కోటి మొక్కలు నాటే కార్యక్రమం ఎంతో గొప్పదన్నారు. రాష్ట్రంలో 44 వేల ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 33 లక్షల మంది విద్యార్థులకు పౌష్టికాహారంలో భాగంగా రాగి జావ అందించేందుకు సత్యసాయి ట్రస్ట్ సహకారం అందించడం అభినందనీయమన్నారు. సత్యసాయి మానవాళికి అందించిన సేవలకు గుర్తింపుగా గత ప్రభుత్వం పుట్టపర్తి కేంద్రంగా శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. బాబా చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు దేశంలోని మిగిలిన సేవా సంస్థలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. అనంతరం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'సత్యసాయి దివ్యాంగ్జన్' పథకం ద్వారా దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలను గవర్నర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సెంట్రల్ ట్రస్ట్ వార్షిక నివేదికను గవర్నర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. 99 కేజీల బర్త్‌డే కేక్‌ను కట్ చేసి భక్తులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్, సవిత, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

శీతాకాలం శోభ



చలికాలం ప్రారంభమవడంతో స్వెట్టర్లు, మంకీ క్యాపులు, మఫ్లర్ల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. గుంటూరులోని ఏసీ కళాశాల ఎదుట నగరవాసులు వాటిని కొనుగోలు చేస్తుండటంతో ఆ ప్రాంతమంతా కొనుగోలుదారులతో సందడి నెలకొంది.

గిరిజనుల ఆనంద హేల



ధర్తీ అభా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా కేంద్రం చేపట్టిన గిరిజన స్వాభిమాన ఉత్సవాలు విశాఖలో ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ఆర్‌కే బీచ్ వద్ద గిరిజనులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

పుస్తకాలతో కుస్తీ...



విజయనగరం జిల్లా కేంద్రంలో గురజాడ కళాభారతి పరిసర ప్రాంతంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతూ.. నేలపై కూర్చోని చదువుకుంటున్న యువతీయువకులు

క్లుప్తంగా...

అప్పన్న సేవలో జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ దర్శించుకున్నారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయన ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని బేడామండపంలో ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయం స్వామి ప్రసాదం, జ్ఞాపికలను ఏఈవో ఆనంద్‌కుమార్ అందజేశారు.

26న జిల్లా కేంద్రాల ముట్టడి

శ్రీకాళహస్తి: ప్రధాని మోదీ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 26న దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాల ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు తెలిపారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో వ్యవసాయ, కార్మిక రంగం కుదేలైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతన జీవులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

సత్తెనపల్లి: నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించిన ఘటన పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో శనివారం జరిగింది. అచ్చంపేట మండలం చిగురుపాడు గ్రామానికి చెందిన యువతి పట్టణంలోని వెంకటపతి నగర్‌లో గల సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహంలో ఉంటూ గుంటూరులో నర్సింగ్ ఏఎన్ఎం ప్రథమ సంవత్సరం విద్యనభ్యసిస్తుంది. శనివారం కళాశాలకు వెళ్లిన విద్యార్థిని మెట్లు ఎక్కుతూనే అలసటకు గురి కావడంతో కళాశాల ప్రిన్సిపల్ వసతి గృహ వార్డెన్‌కు ఫోన్ చేశాడు. వార్డెన్తో పాటు యువతి సోదరుడు కూడా వచ్చి వైద్యశాలకు తరలించారు. ఎలాంటి ఆహారం తీసుకోకుండా కడుపు నొప్పికి మాత్రలు వేసుకోవడం వలన అస్వస్థత గురైనట్లు పేరెంట్స్ తెలుపుతున్నారు. 20 వరకు మాత్రలు మింగగా కొన్ని శరీరంలో కలిసిపోయాయని, మరికొన్ని వైద్యులు కక్కించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ మందు బిళ్ళల ప్రభావం రెండు రోజులు తర్వాత స్పష్టత వస్తుందని వైద్యులు నిర్ధారించారు. ఆత్మహత్యాయత్నానికి వ్యక్తిగత ఆరోగ్య సమస్యలు కారణమా? లేక మరేదైనా సమస్యలు ఉన్నాయా అనేది విద్యార్థిని వెల్లడించాల్సి ఉంది.

పెద్దలదే పెత్తనం



కొల్లేరులోని 122 లంక గ్రామాల్లో కట్టుబాట్ల పేరుతో కఠిన ఆంక్షలు

- అన్ని కేసుల్లోనూ పెదరాయుళ్ల తీర్పే ఫైనల్
- పంచాయితీలకు సమాంతరంగా పెద్దల పాలన
- తీర్పు మీరితే గ్రామ బహిష్కరణ, ఆదాయంలో కోతలు
- కొన్ని ఘటనల్లో నష్టపోతున్న బాధితులు

కొల్లేరులో పెదరాయుళ్ల జమానా బలంగా నడుస్తోంది. అడ్డగోలు తీర్పులతో కుటుంబాలను విభజించడం, అన్యాయంగా కొన్ని కేసుల్లో బాధితులను ఇబ్బందులు పెట్టేలాంటి తీర్పులు తరచూ లంక గ్రామాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఏళ్ల తరబడి ఒకే తరహా తీర్పులతో కుల కట్టుబాట్ల పేరుతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నా ఉన్నతాధికారులు నోరుమెదపలేని పరిస్థితి. అనేక ఘటనలు తెర మీదకు వచ్చి ఎస్పీ, కలెక్టర్లకు ఫిర్యాదులు చేసినా విచారణల పేరుతో వదిలేస్తున్నారు. తాజాగా చేతబడి నెపంతో ఒక కుటుంబాన్ని తీవ్రంగా కొట్టి గాయపరచడం, మరో కేసులో అడ్డగోలుగా భార్యాభర్తలకు విడాకులు ఇప్పించడం వివాదాస్పదంగా మారాయి.

– సాక్షి ప్రతినిధి, ఏలూరు

కొల్లేరులో పంచాయతీలకు సమాంతరంగా బంటాపెద్దలు తీర్పులు చెబుతూ సమాంతర పంచాయితీ నడుపుతున్నారు. సాధారణంగా తప్పు చేస్తే స్టేషన్‌కు వెళ్లే సంస్కృతి లేకుండా తప్పు జరిగితే బంటా పెద్దలకు ఫిర్యాదు చేయడం, వారే సెటిల్మెంట్ చేయడం కొల్లేరులోని ప్రజలు వారి తీర్పును వ్యతిరేకిస్తే గ్రామానికి వచ్చే అక్రమ చేపల చెరువుల ఆదాయంలో వాటాలు ఇవ్వబోమని బెదిరించడం, సాంఘిక బహిష్కరణ చేస్తామని హెచ్చరించడం చేస్తూ నిరాటంకంగా తమ జమానా కొనసాగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొల్లేరు పెదరాయుళ్ళ హవా రెట్టించింది. అన్ని రాజకీయ పార్టీలకూ కొల్లేరు ఓట్లు అత్యంత కీలకం. 4 నియోజకవర్గాలు.. 9 మండలాల్లో విస్తరించిన కొల్లేరులో 122 గ్రామాలున్నాయి. బంటా పెద్దలదే పెత్తనం, ఓటింగ్ విషయంలో వీరి మాటే చెల్లుతుండటంతో అధికార పార్టీ సహా అందరూ పెద్దల మాటకు తలొగ్గాల్సిన పరిస్థితులున్నాయి.

కొల్లేరు స్వరూపం ఇదీ..

నియోజకవర్గాలు: ఉంగుటూరు, దెందులూరు, ఉండి, కైకలూరు

మండలాలు: కైకలూరు, మండవల్లి, ఏలూరు రూరల్ మండలం, పెదపాడు, దెందులూరు, భీమడోలు, నిడమర్రు, గణపవరం, ఉండి

గ్రామాలు : 122

జనాభా: 3.50 లక్షలు

కుటుంబాలు: 78 వేలు

ఓట్లు : 1.75 లక్షలు



చేతబడి నెపంతో దాడికి గురైన సైదు రఘు

కట్టేసి కొట్టడమే కొన్నింటిలో శిక్షలు

ఉదాహరణకు భార్య, భర్త విడిపోతే వివాహ సమయంలో భర్త తీసుకున్న లాంచనాలు సర్వం చెల్లించేస్తే విడాకులు మంజూరవుతాయి. వివాహేతర సంబంధం కేసుల్లో అయితే వివాహేతర సంబంధం ఉన్న వ్యక్తి వివాహిత భర్తకు పరిహారం ఇస్తే కేసు సెటిల్ అయిపోతుంది. అది కూడా కేసును బట్టి లక్షల్లోనే ఉంటుంది. ఇక చేతబడులు, ఇతరత్రా అనుమానాలు అయితే కట్టేసి కొట్టడమే శిక్ష. ఇలాంటి అనైతిక చర్యలు నేటికీ కొల్లేరులో కొనసాగుతున్నాయి. తాజాగా కైకలూరు మండలం చటాకాయి గ్రామంలో చేతబడి నేపథ్యంలో ముగ్గురు వ్యక్తులను కొల్లేరు పెద్దల తీర్పుతో చితకబాదారు. అక్టోబరు 25న కమ్యూనిటీ హాలు వద్ద స్తంభాలకు కట్టేసి గ్రామపెద్దల సమక్షంలో 18 మంది కలసి కర్రలతో కొట్టారు. వీరిలో బాధితుడు సైదు రఘు ఏకంగా మంగళగిరి టీడీపీ కార్యాలయానికి వెళ్లి గోడు వెళ్లబోసుకున్నాడు. మరో ఇద్దరు మోరు రాంబాబు, జయమంగళ ధనుంజయ ఏలూరు ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఈ కేసులో ఆరుగురిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. జైలు నుంచి వచ్చిన తర్వాత కూడా కొందరు బాధితులపై వేధింపులకు పాల్పడుతున్నారు. ఏలూరు రూరల్ మండల శ్రీపర్రులో భార్యాభర్తలకు విడాకులు అడ్డగోలుగా ఇప్పించడంపై భార్య ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. శ్రీపర్రు గ్రామానికి చెందిన సుభాష్‌తో కైకలూరు మండలం చటాకాయి గ్రామానికి చెందిన మహిళకు 2012లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. భార్యాభర్తల మధ్య విభేదాలు వచ్చాయి. గత నెల 27న గ్రామ పెద్దలు ఏకంగా రాతపూర్వకంగా విడాకుల తంతు పూర్తి చేశారు. దీంతో బాధిత మహిళ.. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ కేపీఎస్ కిషోర్‌లకు ఇటీవల ఫిర్యాదు చేసింది.

1952 నుంచి తీర్పులు

ఒడిశాకు చెందిన ఒక తెగ వందల ఏళ్ల క్రితం కొల్లేరు ప్రాంతానికి వచ్చి చేపలు పట్టుకోవడం ప్రధాన వృత్తిగా ఎంచుకుని లంక గ్రామాల్లో స్థిరపడిపోయింది. 1952 నుంచి కొల్లేరులో బంటా పెద్దల పాలనకు తెర లేచింది. అందరికీ ఆదాయాన్ని చూపి పెద్దల పెత్తనం సాగిస్తుంటారు. ఉదాహరణకు ఒక గ్రామ పరిధిలో 500 ఎకరాల్లో అభయారణ్యం ఉంటే దానిలో కొందరు పెట్టుబడిదారులతో చెరువులు వేయించి ఎకరాకు రూ.లక్ష చొప్పున కౌలుకు తీసుకుని గ్రామంలో ఎంత మంది మగవారు ఉంటే అంతమందికి వాటా లేసి ప్రతి ఏటా బంటా పెద్దలు ఆదాయం ఇస్తుంటారు. కొన్ని కీలక ఘటనల్లో బాధితులు స్టేషన్లకువెళ్లినా..ఉన్నతాధికారులను కలిసినా వారిని కట్టుబాట్ల పేరుతో వేధించడం, బహిష్కరణకు గురి చేస్తున్నారు. 122 గ్రామాల్లో పంచాయతీ పాలన ఉండి, సర్పంచులు ఉన్నప్పటికీ వ్యవస్థ నడిపేది బంటా పెద్దలే. ఒక్కో గ్రామంలో 10 మందితో పెద్దలు కమిటీలా ఏర్పడి ప్రతిరోజూ కమ్యూనిటీ హాలు వద్ద పంచాయితీలు చేస్తుంటారు.

వామ్మో...వెడ్డింగ్ ఇన్విటేషన్లు!

వాట్సాప్‌లో డాట్ ఏపీకే ఫైల్‌తో నకిలీ ఆహ్వానాలు

- పెళ్లిపత్రిక అనుకుని టచ్ చేస్తే అంతే సంగతులు
- మొబైల్‌లోని డాటా మొత్తం హ్యాకర్ల కంట్రోల్లోకి
- ఆపై ఖాతాలో డబ్బులుంటే హ్యాకర్లపాలే





వాట్సాప్ వచ్చే మ్యారేజి ఇన్విటేషన్ వీడియో ఫైల్ ఇలా

పలమనేరు: గతంలో ఎవరిదైనా వివాహ శుభకార్యమైతే ఇళ్లకు వెళ్లి పెళ్లిపత్రికలు ఇచ్చేవారు. ఇప్పుడంతా డిజిటల్ మయమైంది. అన్నింటికీ స్మార్ట్ ఫోనే దిక్కుగా మారింది. అందులోనే వివాహ ఆహ్వాన పత్రికలను బంధువులు, స్నేహితులకు పంపుతున్నారు. వెడ్డింగ్ కార్డు కాబట్టి తప్పకుండా వాట్సాప్‌లో వచ్చిన మెసేజీని టచ్ చేసి చూడాల్సి వస్తోంది. ఇదే ఇప్పుడు హ్యాకర్ల పాలిట వరంలా మారింది. ఆయా ప్రాంతాల్లో బాగా తెలిసిన వారి పెళ్లి డిటిటల్ కార్డును హ్యాకర్లు డౌన్‌లోడ్ చేసుకుని దాన్ని డాట్ ఏపీకే ఫైల్‌గా మార్చి వేలాదిమందికి వాట్సాప్‌లో పంపుతున్నారు. కచ్చితంగా చూడాలి కాబట్టి మనం ఆ మెసేజ్‌ను టచ్ చేశామో అంతే సంగతులు. మన ఫోన్ హ్యాకర్ల చేతిలోకి వెళ్లి మన వ్యక్తిగత డేటా, మన బ్యాంకు వివరాలన్నీ హ్యాకర్ల చేతిలోకి వెళ్లిపోతాయి. దీంతో మనకు తెలియకుండానే మన బ్యాంకు ఖాతాల్లోని డబ్బు స్కామర్లకు చేరిపోతోంది.

వెలుగు చూసిందిలా...

చిత్తూరు జిల్లా పలమనేరుకు సమీపంలోని నంగిళిలో ఓ వ్యాపారి తన కుమార్తె పెళ్లి కార్డులను మంచి వెడ్డింగ్ ఇన్విటేషన్ వీడియో చేయించి దాన్ని బంధువులకు, స్నేహితులకు వాట్సాప్‌కు పంపారు. దీన్నే కొందరు హ్యాకర్లు కాపీ చేసి అందులో డాట్ ఏపీకే (ఆండ్రాయిడ్ ప్యాకేజి కిట్) ఫైల్‌ను సెట్‌చేసి పలువురి మొబైళ్లకు పంపారు. దీన్ని ఓపెన్ చేసినవారి ఫోన్లలోకి డాట్ ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ అయి వారి మొబైళ్లు హ్యాక్ అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కొందరు మొబైల్‌లో డాట్ ఏపీకే ఫైల్‌ను రీసెట్ చేయడం ద్వారా మెయిల్, పాస్‌వర్డ్ మార్చుకుని టూస్టెప్ వ్యాలిడేషన్ చేసుకుని ఆపై డిలీట్ చేసుకున్నారు. మరికొందరి ఖాతాల్లోంచి దాదాపు 1.60లక్షల దాకా పోగొట్టుకున్నట్టు తెలిసింది. దీంతో కొందరు బాధితులు మాత్రం సైబర్‌సెల్‌కు సెల్‌ఫోన్ ద్వారానే ఫిర్యాదులు కూడా చేశారు. కానీ పోయిన నగదు వారికి వస్తుందో లేదో తెలియని పరిస్థితి నెలకొంది.

అనిరుధ్.. ఆల్ ది బెస్ట్!

- పాటల పోటీల్లో అదరగొడుతున్న కర్నూలు కుర్రోడు
- నేడు హిందీ ఇండియన్ ఐడల్‌లో పోటీ
- ఓటు వేసి ఎలిమినేట్ కాకుండా చూడాలని బంధుమిత్రుల వినతి



అనిరుధ్

కర్నూలు(హాస్పిటల్): అతని పేరు సుస్వరం అనిరుద్... ఇంటిపేరుకు తగ్గట్టుగానే అతను సుస్వరాలను అద్భుతంగా ఆలపిస్తున్నారు. కర్నూలుకు చెందిన ఈ కుర్రోడు ప్రస్తుతం సోనీ టీవీ నిర్వహిస్తున్న 'హిందీ ఇండియన్ ఐడల్' పాటల పోటీల్లో ప్రతిభ చాటుతున్నాడు. ఈ పోటీ కోసం గత నెలలో నిర్వహించిన ఆడిషన్స్‌కు దేశవ్యాప్తంగా సుమారు లక్ష మంది హాజరయ్యారు. వీరిలో కొందరిని స్టూడియో రౌండ్‌కు ఎంపిక చేశారు. వారిలో నుంచి థియేటర్ రౌండ్‌కు 16 మందిని ఎంపిక చేయగా, దక్షిణాది రాష్ట్రాల నుంచి అనిరుద్ ఒక్కడే ఉండటం విశేషం. రెండు ఎపిసోడ్‌లకు ఒకరిని చొప్పున ఎలిమినేట్ చేస్తూ మార్చి నెల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. మార్చిలో ఫైనల్ పోటీలు ఉంటాయి. సోనీ లైవ్‌లో ప్రతి ఆదివారం రాత్రి 9 గంటల నుంచి 10.30 గంటల వరకు ఈ పాటల పోటీలు ప్రసారమవుతుంది. ఈ నెల 24వ తేదీ (ఆదివారం) రాత్రి ప్రసారమయ్యే ఇండియన్ ఐడల్ కార్యక్రమంలో అనిరుధ్ పాటలు పాడనున్నాడు. ఈ సందర్భంగా టీవీలో వచ్చే లింక్‌ను క్లిక్ చేసి అనిరుధ్‌కు ఓటేసి తెలుగు యువకుడిపై అభిమానాన్ని చాటుకోవాలని, ఎలిమినేట్ కాకుండా చూడాలని అతని బంధుమిత్రులు, స్నేహితులు కోరుతున్నారు.

చిన్నతనం నుంచే...

సుస్వరం వాసుదేవరావు, రజని దంపతుల కుమారుడైన అనిరుద్ ఇంటర్ వరకు కర్నూలులోనే చదివాడు. బీ.టెక్, ఎం.టెక్‌లను ఐఐటీ మద్రాస్‌లో అభ్యసించాడు. ప్రస్తుతం చెన్నైలో అమెరికాకు చెందిన బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్ మిలాన్‌లో సీనియర్ డేటా అనలిస్ట్‌గా పనిచేస్తున్నాడు. అనిరుద్ చిన్నతనం నుంచే పాటలు పాడటం ప్రారంభించాడు. ఐదేళ్లకు స్టేజీమీద పాటలు పాడాడు. 3వ తరగతి చదువుతున్న సమయంలో సుప్రసిద్ధ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం నిర్వహించిన 'పాడాలని ఉంది' కార్యక్రమంలో పాల్గొన్నాడు. తర్వాత 'స్వరనీరాజనం', 'పాడవే కోయిల', 'ఎదతుంబి హాడు విను'(కన్నడ), 'సూపర్ సింగర్', 'స్వరాభిషేకం' తదితర కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ చాటాడు. తెలుగు ఇండియన్ ఐడల్-2, తమిళ్‌లో స్టార్ విజయ్ సూపర్ సింగర్‌లో ఫైనల్స్‌కు చేరాడు. తాజాగా సోని టీవీ నిర్వహిస్తున్న హిందీ ఇండియన్ ఐడల్‌లో దక్షిణాది నుంచి వేలాది మంది పోటీపడగా అనిరుధ్ ఒక్కడే ఎన్నికయ్యాడు.

తొమ్మిదో తరగతి విద్యార్థినిపై కరస్పాండెంట్ దౌర్జన్యం

బంధువులతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స

కరస్పాండెంట్ తీరుపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ఆకివీడు: విద్యార్థినిని స్కూల్ కరస్పాండెంట్ చితక్కొట్టిన ఘటన శనివారం రాత్రి వెలుగులోకి వచ్చింది. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు నగర పంచాయతీ కార్యాలయం వెనుక భాగాన ఉన్న ఒక ప్రైవేట్ విద్యా సంస్థ కరస్పాండెంట్ తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినిని చెంపలు వాయించి, పీక నులిమేసి భయభ్రాంతురాలిని చేశాడు. ప్రైవేట్ విద్యా సంస్థలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని.. స్కూలు ముగిసిన వెంటనే ఇంటికి వెళ్లే క్రమంలో బస్సు డ్రైవర్ మాటలకు వంత పాడుతూ విద్యార్థిని పలకడంతో ఆ విషయాన్ని డ్రైవర్ స్కూల్‌కి వచ్చి కరస్పాండెంట్‌కి చెప్పాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన స్కూల్ కరస్పాండెంట్ కేఎస్‌వీ సత్యనారాయణ..విద్యార్థిని చెంపలు వాచిపోయే విధంగా కొట్టాడు. పీక పట్టుకుని తన ప్రతాపాన్ని ప్రదర్శించాడు. సహచర విద్యార్థుల మధ్య ఈ ఘటన అంతా జరిగింది. దీనికి భయాందోళన చెందిన విద్యార్థిని ఇంటికి వెళ్ళిపోయింది. విద్యార్థిని తాత నరసింహారావు స్వగ్రామమైన నందమిల్లిపాడు గ్రామంలో వారి ఇంటి వద్ద పెరుగుతూ చదువుకుంటోంది. చెంపలు వాయడంతో తాత నరసింహారావు ఆరా తీయగా విద్యార్థిని తనకు జరిగిన అవమానాన్ని తాత ఎదుట చెప్పి విలపించింది. విద్యార్థిని బంధువులు శనివారం రాత్రి ఆమెను ఆకివీడు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి వైద్యం చేయించారు. ఆసుపత్రి వైద్యురాలు ఆమె నుంచి వివరాలు సేకరించి వైద్యం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని వద్దకు స్కూలు సిబ్బంది వచ్చి రాజీ ప్రయత్నాలు ప్రారంభిస్తున్నట్టు తెలిసింది.

ఆధ్యాత్మిక సమాచారం

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 16 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 63,731 మంది స్వామివారిని దర్శించుకోగా 22,890 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.94 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టికెట్లు లేని వారికి 8 గంటలు , ఎస్ఈడీ టోకెన్‌లు ఉన్నవారికి 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

తిరుచానూరు బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

తిరుపతి(అలిపిరి): తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈవో శ్యామలరావు ఆదేశించారు. ఆయన శనివారం తిరుపతిలోని శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్‌లో టీటీడీ తిరుపతి జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తదితర అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ 6న నిర్వహించనున్న పంచమి తీర్థం రోజున భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని, పుష్కరిణిలో తోపులాట జరగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా పోలీసులు, విజిలెన్స్ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో వాహన సేవల అనంతరం భక్తులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

ద్వారకాతిరుమల కిటకిట



ద్వారకాతిరుమల: ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చిన వెంకన్న ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడం, కార్తీకమాస పర్వదినాలను పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు క్షేత్రానికి తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచి భక్తుల రాక ప్రారంభం కావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. తూర్పు రాజగోపుర ప్రాంతం, అనివేటి మండపం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం, టికెట్ కౌంటర్లు, కేశఖండనశాల ఇతర విభాగాలు భక్తులతో పోటెత్తాయి. సాయంత్రం వరకు క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది.

రత్నగిరి.. భక్తజనఝరి

అన్నవరం: భారీగా తరలివచ్చిన భక్తులతో రత్నగిరి శనివారం కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకూ వేలాదిగా భక్తులు సత్యదేవుని సన్నిధికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం, వ్రత మండపాలు, క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తుల వాహనాలతో పార్కింగ్ స్థలం నిండిపోయింది. సాయంత్రం 4 గంటల వరకూ భక్తుల రద్దీ కొనసాగింది. సుమారు 60 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సత్యదేవుని వ్రతాలు 5,800 జరిగాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.60 లక్షల ఆదాయం వచ్చిందని దేవస్థానం అధికారులు తెలిపారు. రత్నగిరిపై ఆది, సోమవారాల్లో కూడా భక్తుల రద్దీ కొనసాగనుంది. ఆదివారం సుమారు 80 వేలు, సోమవారం లక్ష మంది భక్తులు వస్తారనే అంచనాతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

విద్యా సమాచారం

విద్యార్థులు కెరీర్‌పై అవగాహన పెంచుకోవాలి

రాయచోటి టౌన్: చదువు పూర్తి కాగానే ఉద్యోగాలకు వెళ్లే విద్యార్థులు ప్రధానంగా కెరీర్ గైడెన్స్‌పై అవగాహన పెంచుకోవాలని ఏసీపీ, ఎన్ఐఏ న్యూఢిల్లీకి చెందిన కె. అచ్చినాయుడు సూచించారు. శనివారం రాయచోటిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యంతో పాటు రాయచోటి రోటరీ క్లబ్ వారు సంయుక్తంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్సు పూర్తి అయ్యేలోగా ప్రతి విద్యార్థి జనరల్ ఇంగ్లీష్, రీజనింగ్, ఆప్టిట్యూడ్, సింపుల్ మ్యాథ్‌మాటిక్స్, జనరల్‌నాలెడ్జ్ వంటి అంశాలపై పట్టు సాధించాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో పోటీలు



మదనపల్లె సిటీ: నెట్‌బాల్ పోటీలు మూడు రోజుల పాటు జరుగుతాయని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వసంత తెలిపారు. ఈ పోటీలు లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరుగుతాయన్నారు. టోర్నమెంటుకు అబ్జర్వర్‌గా రామాంజనేయులు నియమించారన్నారు. 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులలో రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయన్నుట్లు తెలిపారు. ఈ జట్టు సభ్యులు పంజాబ్ రాష్ట్రం లూథియానాలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. అలాగే, బాలికల నెట్‌బాల్-17 రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చి క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడామైదానం క్రీడాకారులతో సందడిగా మారింది.

సాక్షి ప్లస్
ఆదివారం | 24-11-2024





ఆయుధపోరులో అడవి బిడ్డలే సమిధలు

బస్తర్ అడవుల్లో దూసుకుపోతున్న భద్రతాదళాలు

- ఈ ఏడాదిలో ఇప్పటికే 207 మంది మావోయిస్టుల మృతి..వీరిలో 99 శాతం మంది ఆదివాసీలే
- విమర్శలకు తావిస్తున్న జవాన్ల సంబరాలు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం:

బస్తర్ అడవుల్లో సాగుతున్న ఆయుధపోరులో ఈ ఏడాదిలో ఇప్పటివరకు 207 మంది మావోయిస్టులు చనిపోయారు. ఇలా ప్రాణాలు కోల్పోయిన వారిలో నూటికి తొంభై తొమ్మిది మంది స్థానిక ఆదివాసీలే ఉంటున్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రతీసారి మృతుల పేర్లను పరిశీలిస్తే కోసా, సుక్కు, మడావి, మంగు వంటివే కనిపిస్తాయి. ఆ తరహా పేర్లు మైదాన ప్రాంత ప్రజల్లో కనిపించవు. కేవలం ప్రకృతి, అడవులను నమ్ముకొని జీవనం సాగించే ఆదివాసీలకే ఈ పేర్లు ప్రత్యేకం.



భద్రాద్రి జిల్లాలోని ఓ వలస ఆదివాసీ గ్రామంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడుతున్న ఇల్లు (ఫైల్)

ప్రకృతితో పెనవేసుకొని..

నిత్య జీవితంలో రోజూ కనిపించే అంశాలతోనే బస్తర్ ఆదివాసీల జీవితం ముడిపడి ఉంది. దీనిని ప్రతిబింబించేలా అక్కడి ప్రజల పేర్లు ఉంటాయి. ఉదాహరణకు ఆదివారం పుట్టిన మగబిడ్డ అయితే అయితాల్ అని, ఆడబిడ్డ అయితే అయితి అనే పేరు పెట్టుకుంటారు. ఇలా వారాల పేరు మీద సుక్కు, సుక్కి(శుక్రవారం), బుద్రాల్, బుద్ధి, సోమాల్, సోమే, మంగు, మంగీ తదితర పేర్లు ఉంటాయి, పుట్టినబిడ్డ నల్లగా ఉంటే జూరు(పు), జూరి(స్త్రీ), ఎర్రగా ఉంటే మాలు, మాలి అని పేర్లు పెడతారు. పూలచెట్ల పేరుతో కోసా, కోసి పండుగల పేర్లతో మడావి అనే పేర్లు ఇలా తమ చుట్టూ, తమ జీవితంలో జరిగే అంశాల ఆధారంగానే పేర్లు పెట్టుకుంటారు. జంతు బలుల ఆచారం ఉన్నా, ఆవు నుంచి పాలు కూడా తీయడానికి వారు ఇష్టపడరు. ఆహారం కోసం తప్పితే ఆహ్లాదం కోసం ఆదివాసీలు ఎన్నటికీ వేటాడరు.

సాయుధ దళాలుగా

బస్తర్ ప్రాంతాన్ని రాజులు పాలించిన సమయంలోనూ ఆదివాసీల జీవితాల్లోకి పూర్తిగా తొంగి చూడలేదు. అటవీ చట్టం పేరుతో తొలిసారిగా బ్రిటిషర్లు ఈ పని చేశారు. దీంతో గుండాధుర్ ఆధ్వర్యంలో భూంకాల్ పోరాటం నడిచింది. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా ఈ ప్రాంత ప్రజల చెంతకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వెళ్లింది తక్కువే. దీంతో బ్రిటిష్ చట్టాల ఆధారంగా అటవీశాఖ పెత్తనమే ఎక్కువైంది. మరోవైపు దేశంలో నక్సల్బరీ ఉద్యమం మొదలైన తర్వాత బస్తర్ అటవీ ప్రాంతాన్ని గెరిల్లా జోన్‌గా అభివృద్ధి చేయాలని అప్పటి పీపుల్స్‌వార్ నిర్ణయించింది. ఈ క్రమంలో బస్తర్ ఆదివాసీలతో నక్సలైట్లు పూర్తిగా మమేకమయ్యారు. ఆధునిక వైద్యం, వ్యవసాయం, ప్రజాసంఘాల ఏర్పాటును పరిచయం చేశారు. కమ్యూనిజం, మావోయిజాలను అక్కడి ప్రజలకు నూరిపోసి, చివరకు సాయుధ దళాలు కలిగిన జనతన సర్కార్ స్థాపించారు.

పిట్టల్లా రాలిపోతున్నారు..

దేశ భద్రతకు మావోయిస్టులతో ముప్పు ఉందంటూ సల్వాజుడుం, ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లను భారత ప్రభుత్వం చేపట్టింది. ఇప్పుడది ఆపరేషన్ కగార్(ఫైనల్ మిషన్)గా మారింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 207 మంది మావోయిస్టులు చనిపోయారు. ఇందులో నవంబర్ 22న జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది, అక్టోబర్ 4న జరిగిన ఎదురు కాల్పుల్లో 38 మంది, ఏప్రిల్ 17న జరిగిన ఘటనలో 29 మంది మావోయిస్టులు చనిపోయారు. ఒక్కో ఎన్‌కౌంటర్‌లో పదుల సంఖ్యలో చనిపోతున్నది పూర్తిగా ఆదివాసీలే కావడం ఆందోళన కలిగిస్తోంది.

సంబరాలపై విమర్శలు

ఆదివాసీల వైఖరికి భిన్నంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారు భావిస్తున్నారు. అన్ని రకాలుగా అత్యంత వెనుకబాటుకు గురైన ప్రజలు పోరుబాట పట్టారని ప్రభుత్వమే తుపాకులు ఎక్కుపెట్టడం, ఆ పోరాటంలో వారు నేలకొరిగితే సానుభూతి చూపించాల్సింది పోయి ప్రభుత్వ దళాలు సంబరాలు చేసుకోవడం ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది. ఆయుధం పట్టిన ఆదివాసీలను సీమాంతర ఉగ్రవాదులు, వేర్పాటువాదులను ఒకే గాటిన కట్టడం ఏంటనే ప్రశ్నలు వస్తున్నాయి.

మైదానానికి వస్తున్నా...

అల్లోకల్లోల పరిస్థితుల నడుమ బస్తర్ అడవులను వదిలి మైదాన ప్రాంతాలకు అక్కడి ఆదివాసీలు వలస వస్తున్నారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉన్న అడవుల్లో కొత్తగా పల్లెలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక్కడ కూలీనాలీ చేసుకొని జీవిస్తున్నారు. పోడు బదులు సుస్థిర వ్యవసాయం నేర్చుకుంటున్నారు. ఆకు పసరు వదిలి కాన్పుల కోసం ఆస్పత్రికి వస్తున్నారు. ప్రభుత్వ పథకాలను నేర్పుగా అందిస్తే స్వీకరించేందుకు గిరిజనులు సిద్ధంగానే ఉన్నారు.



ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శుక్రవారం ఎన్‌కౌంటర్ తర్వాత జవాన్ల సంబరాలు

దుష్మన్లు దుష్ప్రచారం ఆపాలి

ఎంపీ 'చామల' ట్వీట్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందంటూ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. 'బీఆర్ఎస్ పాలనలో కంటే.. కాంగ్రెస్ పాలనలో స్థిరాస్తి వ్యాపారం దూసుకుపోతోందని, దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ నంబర్ వన్‌గా ఉందని స్పష్టమైంది. దుష్మన్లు ఇకనైనా దుష్ప్రచారం ఆపాలి'.. అంటూ ఆ ట్వీట్‌లో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లను ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు.

మా కృషితోనే అవార్డు..

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ కృషికి కేంద్రం నుంచి అవార్డు వస్తే.. కేసీఆర్ వల్లే వచ్చిందని మాజీ మంత్రి కేటీఆర్ అబద్ధాలు ఆడుతున్నారని తెలంగాణ రాష్ట్ర మత్స్యకార సొసైటీల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ వ్యాఖ్యానించారు. కేటీఆర్ వ్యాఖ్యలు చూసి రాష్ట్రంలోని మత్స్యకారులు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సాయికుమార్ శనివారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తికి కేంద్రం ఇచ్చిన అవార్డు ఎవరి వల్ల వచ్చిందో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ అవార్డులు కాంగ్రెస్ ప్రభుత్వ కృషితో వచ్చాయి తప్ప.. బీఆర్ఎస్ గొప్పతనం కాదని సాయికుమార్ స్పష్టం చేశారు.

ప్రియాంక భవిష్యత్తు ఉన్న నాయకురాలు

గాంధీభవన్‌లో పాలాభిషేకం చేసిన మాజీ ఎంపీ వీహెచ్



సాక్షి, హైదరాబాద్: బంపర్ మెజార్టీతో తొలిసారి చట్టసభల్లోకి అడుగుపెడుతున్న ప్రియాంకాగాంధీ మంచి భవిష్యత్తు ఉన్న నాయకురాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు వ్యాఖ్యానించారు. వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి 4 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శనివారం గాంధీభవన్‌లో రాష్ట్ర ఫిషరీస్ సొసైటీ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి ప్రియాంక చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో గెలిచింది మోదీ, అమిత్ షాలు కాదని, అదానీ, అంబానీల డబ్బులు గెలిచాయని వీహెచ్ వ్యాఖ్యానించారు.

పల్లెల్లో ప్రజా విజయోత్సవాల్లో పాల్గొనండి: మంత్రి సీతక్క



సాక్షి, హైదరాబాద్: ఈ నెల 26న గ్రామ పంచాయతీల్లో జరిగే ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగస్వాములు కావాలని గ్రామీణ ప్రాంత ఎమ్మెల్యేలకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు 26న రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2,750 కోట్ల నిధులతో గ్రామ పంచాయతీల్లో పనులను చేపట్టనున్నారు. ఈ పనుల్లో స్థానిక ఎమ్మెల్యేలను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో శనివారం ఎమ్మెల్యేలకు మంత్రి సీతక్క లేఖలు రాశారు. తెలంగాణలో మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా... అందులో 95 గ్రామీణ నియోజకవర్గాల అధికార, విపక్ష ఎమ్మెల్యేలకు ఆమె లేఖలు పంపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూ.1,372 కోట్లు, సీఆర్ఆర్ నిధులు రూ.1,378 కోట్లు వెరసి మొత్తం రూ. 2,750 కోట్ల నిధులతో గ్రామాల్లో పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయి. ఈ పనుల్లో ఎమ్మెల్యేలంతా పాల్గొనాలని సీతక్క తన లేఖలో కోరారు. ఈ పనులను నవంబర్‌లో 26న ప్రారంభించి..ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేసే లక్ష్యంతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా (పశువుల పాకలు, కంపోస్ట్ గుంతలు, కోళ్ల ఫారాలు), పొలం బాటలు (వ్యవసాయ పొలాలకు బాటలు), నర్సరీలు, జలనిధి (చెక్ డ్యామ్‌లు, కుంటలు), గ్రామీణ మౌలిక వసతులు (సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు), గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ పనులను చేపట్టనున్నారు.

నర్సింగ్ ఆఫీసర్ పరీక్షకు 95.69% హాజరు

సాక్షి, హైదరాబాద్: నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్సు) పోస్టులకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్‌బీ) శనివారం నిర్వహించిన కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ)కు 95.69 శాతం అభ్యర్థులు హాజరైనట్లు బోర్డు మెంబర్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు దరఖాస్తు చేసిన 42,244 మంది అభ్యర్థుల్లో.. 40,423 మంది హాజరైనట్లు పేర్కొన్నారు.





మహారాష్ట్ర గెలుపు సంబరం

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడంతో హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతల సంబరాలు

లోన్ పట్టు.. ఇల్లు కట్టు!

ఇల్లు కొనేవారిలో 79 శాతం మంది రుణాలతోనే..

- సొంతిల్లు ఉండాలని ఆశపడుతున్న 80 శాతం మంది
- 52 శాతం మంది అపార్ట్‌మెంట్లలో ఉండేందుకు మొగ్గు
- నైట్ ఫ్రాంక్ 'బ్యాంకింగ్ ఆన్ బ్రిక్స్' సర్వేలో వెల్లడి

సాక్షి, హైదరాబాద్: 'ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు'అన్నారు పెద్దలు. జీవితంలో ఆ రెండు ఘట్టాలు దాటిన వారు సప్త సముద్రాలు దాటినట్టే లెక్క. అయితే ఈ తరంలో ఇల్లు యజమాని కావడం అంటే ఆషామాషీ కాదు. అయినా కూడా సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ఎన్నో ప్రయాసలు పడుతున్నారు. కలల సౌధం నిర్మించుకుని.. ఓ ఇంటి వాడయ్యేందుకు ప్రతిక్షణం కష్టపడుతున్నారు. నగరాల్లో ఇండిపెండెంట్ ఇల్లు కట్టుకునే పరిస్థితి ఎప్పుడో పోయింది. కాస్తో కూస్తో.. కుదిరితే ఏ అపార్ట్‌మెంట్‌లోనో ఓ ఫ్లాట్ కొనుక్కుని బతుకు బండి లాగిద్దామనుకునే వారే ఎక్కువ మంది. దానికి కూడా కూడబెట్టుకున్న కాస్త డబ్బుకు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని కొత్తింట్లో అడుగుపెడుతున్నారు. తాజాగా నైట్ ఫ్రాంక్ అనే సంస్థ విడుదల చేసిన 'బ్యాంకింగ్ ఆన్ బ్రిక్స్'అనే సర్వేలో కూడా ఇదే విషయం వెల్లడైంది.



79% రుణాలపైనే భారం

దేశవ్యాప్తంగా నగరాల్లో సొంతింటి కల నెరవేర్చుకున్నవారిపై లండన్‌కు చెందిన నైట్ ఫ్రాంక్ సంస్థ ఓ సర్వే నిర్వహించింది. దాదాపు 1,629 మంది పాల్గొన్న ఈ సర్వేలో అనేక ఆసక్తికరమైన వివరాలు వెలుగులోకి వచ్చాయి. సర్వేలో పాల్గొన్నవారిలో దాదాపు 79 శాతం మంది ఇల్లు కొనుక్కునేందుకు బ్యాంకు రుణాన్ని ఆప్షన్‌గా ఎంచుకున్నట్టు తెలిపారు. 52 శాతం మంది అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్‌వైపు మొగ్గు చూపగా, 19 శాతం మంది స్టూడియో (చిన్నపాటి) అపార్ట్‌మెంట్లు, 17 శాతం మంది మాత్రం ఇండిపెండెంట్ ఇళ్లు కోరుకున్నారు. 7 శాతం మంది గేటెడ్ కమ్యూనిటీల్లో ఇల్లు కొనేందుకు, 5 శాతం మంది మాత్రం ఖాళీ భూమి కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపారు.

సొంతిల్లే కావాలి

సర్వేలో పాల్గొన్నవారిలో 80 శాతం మంది తమకు సొంతిల్లు అవసరమని చెప్పారు. 19 శాతం మంది మాత్రం సొంతిల్లు కన్నా అద్దెకు ఉండటమే బెటర్ అని భావిస్తున్నారు. 1 శాతం మంది ఎటూ తేల్చుకోలేకపోయారు. సొంతిల్లు విషయంలో ఒక్కో తరాన్ని బట్టి ఒక్కో విధంగా ఆలోచనలు ఉన్నాయి. బేబీ బూమర్స్ (1946-1964 మధ్య పుట్టిన వారు) 79 శాతం మంది సొంతిల్లు ఉంటే బాగుంటుందని ఆలోచిస్తున్నారు. జెన్ ఎక్స్ (1965-1980 మధ్య పుట్టిన వారు)లో 80 శాతం మంది, మిలీనియల్స్ (1981-1996 మధ్య పుట్టిన వారు)లో 82 శాతం మంది సొంతిల్లు కావాలని కోరుకుంటున్నారు. అయితే వెరైటీగా జెన్-జీ (1997-2012) మధ్య జన్మించిన వారిలో 71 శాతం సొంతిల్లు ఉండాలని భావిస్తుండగా, ఏకంగా 27 శాతం మంది అద్దె ఇంట్లో ఉంటేనే బెటర్ అని భావిస్తుండటం గమనార్హం.

సొంతిల్లు ఎందుకంటే?

సొంతిల్లు కావాలని చాలా మంది కోరుకుంటున్నా.. అందుకు కారణాలపై మాత్రం ఒక్కో తరం వారిలో ఒక్కో ఆలోచన ఉంది. బేబీ బూమర్స్ జెనరేషన్‌కు చెందినవారు ఇల్లు కొనుక్కోవడం అనేది ఓ పెట్టుబడిగా ఆలోచిస్తున్నారు. అదే మిలీనియల్స్ జెనరేషన్ వాళ్లు మాత్రం వారి సంపదను మరింత పెంచుకోవడంలో భాగంగా ఇల్లు కట్టుకుంటున్నారని సర్వేలో తేలింది. బేబీ బూమర్స్‌లో 29 శాతం మంది ఇల్లు కొనడాన్ని పెట్టుబడిగా భావిస్తే.. 15 శాతం మంది మాత్రం రిటైర్‌మెంట్ ప్లాన్‌గా కొనుగోలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. సర్వేలో పాల్గొన్న వారందరిలో 37 శాతం మంది ఉన్న ఇంటిని లగ్జరీ ఇళ్లుగా మార్చుకోవాలని భావిస్తున్నారు. ఒకప్పుడు ఈ ట్రెండ్ కొన్ని నగరాల్లోనే ఉండగా, ఇప్పుడు దేశంలోని ప్రథమ శ్రేణి నగరాలన్నింటిలో కనిపిస్తోంది. 32 శాతం మంది మాత్రం తొలిసారిగా ఇల్లు కొన్నామని, జీవితాంతం అదే గృహంలోనే ఉంటామని చెప్పారు. 25 శాతం మంది పెట్టుబడిగా కొనుక్కున్నామని, 7 శాతం మంది రిటైర్‌మెంట్, రెండో ఇల్లు ఉండాలని, వెకేషన్ కోసం అంటూ పలు కారణాల వల్ల ఇల్లు కొన్నామని వివరించారు.

ప్రీమియం వైపు ఆలోచనలు..

దేశంలో ఇల్లు కొనేవారి ఆలోచనల్లో మార్పులు వస్తున్నాయి. తాజాగా మేం జరిపిన అధ్యయనంలో కూడా ఇదే విషయం తేలింది. దాదాపు 80 శాతం మంది సొంతిల్లు కట్టుకోవాలని ఆలోచిస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లో ప్రీమియం, లగ్జరీ ఇళ్లు కట్టుకోవాలనే ట్రెండ్ పెరుగుతోంది. కేవలం దేశ ఆర్థిక వృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనకు మాత్రమే దేశ స్థిరాస్తి రంగం ఉపయోగపడదు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడమే కాకుండా కొనేవారి ప్రాధాన్యాలను కూడా అంచనా వేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది.

– శిశిర్ బైజల్, నైట్ ఫ్రాంక్ ఇండియా, చైర్మన్, ఎండీ

హీరోషియస్

వెండితెరపై వీలైనప్పుడల్లా ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్స్ చేస్తుంటారు హీరోయిన్లు. కొన్ని చిత్రాల్లో ఫెరోషియస్ రోల్స్ చేస్తుంటారు. పూర్తి స్థాయి యాక్షన్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, ట్రైనింగ్ తీసుకుని మరీ ఫైట్స్ చేస్తుంటారు. హీరోలా సినిమాని నడిపించేలా హీరోషియస్ రోల్స్ చేస్తున్న కొంతమంది హీరోయిన్స్‌పై కథనం.


● 'ఘాటి'లో అనుష్క

ప్రతీకారం

పవర్‌ఫుల్ ఉమన్ రోల్స్ చేసే అగ్రశ్రేణి హీరోయిన్స్ జాబితాలో అనుష్కా శెట్టి ముందు వరసలో ఉంటారు. 'అరుంధతి, భాగమతి' వంటి బ్లాక్‌బస్టర్ మూవీస్‌లో అనుష్క చేసిన నెక్ట్స్ లెవల్ పెర్ఫార్మెన్స్‌ను ఆడియన్స్ అంత సులభంగా మర్చిపోలేరు. కొంత గ్యాప్ తర్వాత ఇలాంటి ఓ పవర్‌ఫుల్ రోల్‌నే 'ఘాటి' చిత్రంలో చేస్తున్నారు అనుష్క. క్రిష్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల 'ఘాటి' సినిమా గ్లింప్స్ విడుదలైంది. ఈ వీడియోలో ఓ మనిషి తలను అతి క్రూరంగా కొడవలితో నరికిన మహిళగా అనుష్క కనిపించారు. ఈ విజువల్స్ ఆమె పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉంటుందో స్పష్టం చేశాయి. 'ఘాటి' షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. త్వరలోనే విడుదల తేదీపై స్పష్టత రానుంది. ఇక వ్యాపారంలో అత్యుత్తమంగా ఎదుగుతున్న ఓ మహిళను కొందరు దారుణంగా మోసం చేస్తారు. ఈ మోసంతో ఆ మహిళ మనసు విరిగిపోయి, కఠినంగా మారుతుంది. తనను మోసం చేసిన వారిపై ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటుంది. ఎక్కడైతే ఓడిపోయిందో అక్కడే గెలవాలనుకుంటుంది. ఆ మహిళ ఎలా గెలిచింది? అన్నదే 'ఘాటి' కథ అని సమాచారం. ఈ సంగతి ఇలా ఉంచితే... క్రిష్ దర్శకత్వంలో 2010లో వచ్చిన 'వేదం' సినిమాలో అనుష్క ఓ లీడ్ రోల్ చేసిన సంగతి గుర్తుండే ఉంటుంది.


● 'ఓదెల 2'లో తమన్నా


శివ శక్తి

దాదాపు ఇరవైఏళ్ల సినీ కెరీర్‌లో హీరోయిన్ తమన్నా డిఫరెంట్ రోల్స్ చేశారు. వీటిలో కొన్ని యాక్షన్ తరహా చిత్రాలూ ఉన్నాయి. అయితే ఈసారి కొంచెం కొత్తగా యాక్షన్‌తో కూడిన ఆధ్యాత్మిక పాత్ర నాగసాధువు శివశక్తిగా కనిపించనున్నారు తమన్నా. దర్శకుడు సంపత్ నంది కథతో అశోక్ తేజ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఓదెల 2' సినిమాలోనే నాగసాధువు శివశక్తిగా తమన్నా కనిపిస్తారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్ పతాకాలపై డి. మధు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్. సింహా, యువ, నాగమహేశ్ వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి ఈ సినిమాలోని ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఓదెల మల్లన్న ఆలయం, ఆ గ్రామంలో జరిగే కొన్ని ఊహాతీత ఘటనల నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది.


● 'రాక్కాయి'లో నయనతార

కూతురి కోసం...

ఓ రాక్షసుడి నుంచి తన చిన్నారి కుమార్తెను కాపాడుకోవడానికి ఓ తల్లి రాక్షసిగా మారింది. ఈ రాక్షసుడిపై యుద్ధం ప్రకటించింది. ఈ యుద్ధంలో ఆ తల్లి ఎలా పోరాడింది? అనే ఇతివృత్తంతో తెరకెక్కుతున్న తమిళ సినిమా 'రాక్కాయి'. నయనతార లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం ఇది. ఇందులో కూతురి రక్షణ కోసం ఎంతకైనా తెగించే తల్లి పాత్రలో నయనతార నటిస్తున్నారు. సెంథిల్ నల్లసామి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇటీవల ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఓ చేతిలో బరిసె పట్టుకుని, ఆ బరిసెకు కొడవలి బిగించి, మరో చేతిలో మరో కొడవలిని పట్టుకుని ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్న నయనతార విజువల్స్ 'రాక్కాయి' టైటిల్ గ్లింప్స్‌లో కనిపించాయి. ఇప్పటివరకు 'డోరా, ఐరా, నెట్రిక్కన్' వంటి హారర్ ఫిల్మ్స్, 'కర్తవ్యం' వంటి సామాజిక సందేశం ఉన్న సినిమాల్లోనే నయనతార ఎక్కువగా నటించారు. తొలిసారిగా ఆమె 'రాక్కాయి' వంటి పూర్తి స్థాయి యాక్షన్ సినిమా చేస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి.


● 'మా ఇంటి బంగారం'లో సమంత

వంట గదిలో తుపాకీ

కిచెన్‌లో గరిటె పట్టుకునే గృహిణిగానే కాదు... అవసరమైతే అదే చేత్తో తుపాకీ కూడా పట్టుకోగలదు. ఇంతకీ ఆ గృహిణి పూర్తి కథ ఏంటో తెలుసుకోవాలంటే 'మా ఇంటి బంగారం' సినిమా థియేటర్స్‌లోకి వచ్చేంత వరకూ వేచి ఉండాలి. ఇందులో సమంత లీడ్ రోల్‌లో నటిస్తారు. 'ట్రా లా లా' పిక్చర్స్ పతాకంపై ఈ సినిమాను సమంతనే నిర్మిస్తుండటం విశేషం. ఈ ఏడాది సమంత బర్త్ డే సందర్భంగా ఏప్రిల్ 28న ఈ సినిమాను ప్రకటించారు. అయితే ఈ సినిమాలోని ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, షూటింగ్ అప్‌డేట్స్ వంటి విషయాలపై అధికారిక సమాచారం రావాల్సి ఉంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారని, షూట్ మొదలైందని సమాచారం. ఇక 'ది ఫ్యామిలీ మేన్' వెబ్ సిరీస్‌లో సమంత ఓ యాక్షన్ రోల్ చేసి, బుల్లితెరపై సూపర్‌హిట్ అయ్యారు. ఇప్పుడు వెండితెరపైనా ఈ రిజల్ట్‌ను రిపీట్ చేయాలనుకుని యాక్షన్ బేస్డ్ మూవీ 'మా ఇంటి బంగారం'కి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని టాక్.


● 'రివాల్వర్ రీటా'లో కీర్తీ సురేష్

హ్యాండ్ బాగ్‌లో బాంబు

ఓ అమ్మాయి హ్యాండ్ బ్యాగ్‌లో ఏముంటాయి? మేకప్ కిట్, మొబైల్ ఫోన్... వగైరా వస్తువులు ఉండటం కామన్. కానీ ఓ అమ్మాయి హ్యాండ్‌బ్యాగ్‌లో మాత్రం రక్తంతో తడిసిన కత్తి, ఓ తుపాకీ, బాంబు ఉన్నాయి. ఆ అమ్మాయి ఎవరు అంటే రివాల్వర్ రీటా. వెండితెరపై రివాల్వర్ రీటాగా చేస్తున్నారు కీర్తీ సురేష్. పవర్‌ఫుల్ ఉమన్ రోల్స్ చేయడంలో సిద్ధహస్తురాలైన హీరోయిన్స్‌లో ఒకరైన కీర్తీ సురేష్ 'రివాల్వర్ రీటా'లో మరోసారి నటిగా తానేంటో చూపించనున్నారు. ఈ సినిమాను తమిళ దర్శకుడు కె. చంద్రు తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా రిలీజ్‌పై త్వరలోనే ఓ స్పష్టత రానుంది.


● 'గాంధారి'లో తాప్సీ

గాంధారి గతం

కిడ్నాప్‌కు గురైన తన కుమార్తెను రక్షించుకోవడం కోసం ఓ తల్లి చేసే సాహసాల నేపథ్యంలో రూపొందుతున్న చిత్రం 'గాంధారి'. ఈ చిత్రంలో తల్లి పాత్రలో తాప్సీ నటిస్తున్నారు. ఈ ఫిల్మ్‌లోని కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌లను ఆమె డూప్ లేకుండా చేశారు. దేవాశిశ్ మఖీజా దర్శకత్వంలో ఈ సినిమాను కనికా థిల్లాన్ నిర్మిస్తున్నారు. ఓ తల్లి గతం వల్ల ఆమె కూతురు ఎలాంటి ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుంది? కూతుర్ని కాపాడుకోవడం కోసం ఆ తల్లి ఏం చేసింది? అనే అంశాలతో 'గాంధారి' చిత్రకథ ఉంటుందని సమాచారం.

ఇలా యాక్షన్ రోల్స్ చేసే హీరోయిన్స్ మరికొంతమంది ఉన్నారు.

- ముసిమి శివాంజనేయులు

Gold Memories

ఆల్ టైమ్ క్లాసిక్... నాలుగు దశాబ్దాల సాగర సంగమం



సాగరసంగమం

సాగర సంగమం... నృత్యంలోనే సుఖాన్ని, దుఃఖాన్ని, ప్రేమను, విరహాన్ని చవి చూసిన ఓ నిస్వార్థ కళాకారుని కథ ఇది.

1983 జూన్ 3న తెలుగులో 'సాగర సంగమం'గా రూపొందించి, తమిళంలో 'సలంగై ఒలి'గా, మలయాళంలో 'సాగర సంగమం'గా అనువదించి, విడుదల చేశారు. మూడు భాషల్లోనూ ఒకే రోజు విడుదలైన ఈ చిత్రం అఖండ విజయం సాధించింది. 'శంకరాభరణం' అంతటి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన చిత్రం తరువాత అదే కాంబినేషన్ అయిన కె. విశ్వనాథ్–నిర్మాత ఏడిద నాగేశ్వరరావు కలయికలో వచ్చిన మరో కళా ఖండం 'సాగర సంగమం'.

'సప్తపది' తర్వాత నృత్య కళాకారుడి జీవితం నేపథ్యంలో కమల్‌హాసన్‌తో ఓ సినిమా చేయాలనుకున్నారు దర్శకులు కె. విశ్వనాథ్. ఈ చిత్రానికి చేగొండి హరిరామజోగయ్య, అల్లు అరవింద్, వీవీ శాస్త్రి నిర్మాతలు. సంగీత దర్శకుడిగా ఎమ్మెస్ విశ్వనాథన్‌ని ఎంపిక చేసుకొని మ్యూజిక్ సిట్టింగ్స్ ఆరంభించారు. ఆ సినిమా ఆగిపోయింది. 'సీతాకోక చిలుక' తర్వాత తనతో సినిమా చేయడానికి వచ్చిన నిర్మాత ఏడిద నాగేశ్వరరావుకి ఈ ఆగిపోయిన సినిమా కథను వినిపించారు విశ్వనాథ్. అది నచ్చడంతో నిర్మాణ పనులు మొదలు పెట్టారు ఏడిద నాగేశ్వరరావు. ముందుగా ఈ సినిమాకు వేరే పేరు అనుకున్నారు. నిజానికి ఏడిద నాగేశ్వరరావు 'సీతాకోక చిలుక' సినిమాకు ముందుగా 'సాగర సంగమం' టైటిల్ పెడదామనుకున్నారు. కానీ చివరగా 'సీతాకోక చిలుక'ను ఖరారు చేశారు. అప్పట్లో ఈ సినిమా టైటిల్ ఏడిద నాగేశ్వరరావు దగ్గరే ఉంది. 'సాగర సంగమం'కి ముందుగా 'మహా మనిషి'తో పాటు పలు టైటిల్స్ పరిశీలనకు వచ్చాయి. కానీ 'సీతాకోక చిలుక' సినిమా కోసం అనుకున్న 'సాగర సంగమం'ను ఈ సినిమాకు పెట్టారు. కె. విశ్వనాథ్, కమల్‌హాసన్ కాంబినేషన్‌లో వచ్చిన మొదటి చిత్రం కూడా ఇదే.

నిరాకరించిన కమల్‌హాసన్

హీరో పాత్రకు కమల్‌హాసన్‌ని సంప్రదించగా ఆయన నిరాకరించారు. సినిమా అంతా ముసలివాడిగా కనిపిస్తే ఆ తర్వాత అలాంటి పాత్రలే వస్తాయన్నది కమల్ భయం. పైగా అంతకుముందు ముసలివాడిగా నటించిన 'కడల్ మీన్‌గళ్' అనే తమిళ మూవీ ఫ్లాప్ కావడంతో ఆయన ఆ సెంటిమెంట్‌ను బలంగా పట్టుకున్నారు. అయితే.. ఆ పాత్రను కమల్‌తోనే చేయించాలని ఏడిద నాగేశ్వరరావు ఐదారు నెలలు ఆయన వెంటపడి బతిమాలి మరీ ఒప్పించారట. ఇక హీరోయిన్‌గా ముందు జయసుధను అనుకున్నారు. ఆమెకు వేరే సినిమాలతో ఖాళీ లేకపోవడంతో జయప్రదను ఎంచుకున్నారు. శైలజ పాత్రకు క్లాసికల్ డ్యాన్స్ తెలిసిన ఓ కొత్త అమ్మాయిని ఎంపిక చేసుకోవాలనుకున్నారు విశ్వనాథ్. ఆ సమయంలో డ్యాన్స్ నేర్చుకుంటున్న ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చెల్లెలు ఎస్పీ శైలజను ఆ పాత్రకు నిర్మాత నాగేశ్వరరావే సిఫార్సు చేశారట. 'శంకరాభరణం'తో మంచి పేరు తెచ్చుకున్న మంజు భార్గవి ఈ సినిమాలో ఓ పెళ్లి సన్నివేశంలో నృత్య ప్రదర్శన ఇస్తూ కనిపించారు.

ఆ పాట కోసం 30 అడుగుల బావి సెట్

ఈ సినిమాను మద్రాసు, విశాఖ, హైదరాబాద్, ఊటీలో చిత్రీకరించారు. 'వేవేల గోపెమ్మలా...' పాటను విశాఖ భీమిలి బీచ్‌లో ఉన్న పార్క్ హోటల్లో, అందులో వచ్చే ఊహా దృశ్యాలను మద్రాసులోని విజయా గార్డెన్స్‌లో తీశారు. జయప్రద ఇంట్లో జరిగే సన్నివేశాలు, 'మౌనమేలనోయి...' పాట, సముద్రపు ఒడ్డులోని సన్నివేశాల్నీ విశాఖలోనే షూట్ చేశారు. 'ఓం నమఃశివాయ' పాటను హైదరాబాదులో చిత్రీకరించారు. పత్రికా కార్యాలయంలోని సన్నివేశాలను ఖైరతాబాద్‌లోని ఈనాడు కార్యాలయంలో తీశారు. మద్యం మత్తులో బావి మీదున్న పైపుపై కమల్‌హాసన్ డ్యాన్స్ చేసే 'తకిట తధిమి...' సాంగ్‌ను మద్రాసులోని అరుణాచలం స్టూడియోలో 30 అడుగుల బావి సెట్ వేసి తీశారు. 'నాద వినోదము...' పాటను ఊటీలో తీశారు. శాంతారాం తీసిన 'ఝనక్ ఝనక్ పాయల్ బాజే, నవరంగ్' సినిమాలకు నృత్య దర్శకత్వం వహించిన గోపీకృష్ణ ఈ పాటకు డ్యాన్స్ డైరెక్షన్ చేశారు. ఆయన ఈ పాట కోసమే ప్రత్యేకంగా బొంబాయి నుండి వచ్చారు. క్లైమాక్స్‌లో వచ్చే 'వేదం అణువణువున నాదం...' పాట చిత్రీకరణకు ముందు కమల్ కాలికి ఓ హిందీ సినిమా షూటింగులో తీవ్రమైన గాయమైంది. దాంతో నెల రోజులపాటు షూటింగ్ ఆగింది. అప్పటికీ ఆయన కోలుకోలేదు. అడుగు తీసి అడుగేసే పరిస్థితి లేదు. అయినా సినిమా రిలీజ్‌కు లేటవుతుందని కమల్ ఆ పాటకు డ్యాన్స్ చేయడానికి ముందుకొచ్చారు. షాట్ అనగానే డ్యాన్స్ చేయడం కట్ చెప్పగానే కింద పడిపోవడం. అలా ఆ పాట పూర్తి చేశారు.

ఆ పాత్రకు డబ్బింగ్ చెప్పిన రాజేంద్రప్రసాద్

శరత్‌బాబుతో కలిసి సరదాగా డబ్బింగ్ థియేటరుకి వచ్చిన నటుడు రాజేంద్రప్రసాద్‌ను నిర్మాత ఏడిద నాగేశ్వరరావు అడగడంతో ఈ సినిమాలో శైలజ ప్రియుడిగా నటించిన అరుణ్ కుమార్‌కు డబ్బింగ్ చెప్పారు. జయప్రద భర్తగా చేసిన మోహన్ శర్మకు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం డబ్బింగ్ చెప్పారు. 'వేవేల గోపెమ్మలా...' పాటలో దర్శకుడిగా నటించిన వ్యక్తికి నిర్మాత నాగేశ్వరరావు డబ్బింగ్ చెప్పారు.

రెండు జాతీయ అవార్డులతో సహా...

'సాగర సంగమం' విడుదలై నాలుగు దశాబ్దాలవుతోంది. అయితే ఇప్పటికీ ఈ సినిమా గురించి అక్కడక్కడా ప్రస్తావన వస్తుంటుంది. నాటి ఈ క్లాసిక్‌ది సినీ చరిత్రలో ప్రత్యేకమైన పేజీ. ఈ 'ఆల్ టైమ్ క్లాసిక్' చిత్రం ఉత్తమ సంగీతదర్శకత్వం (ఇళయరాజా), ఉత్తమ నేపథ్య గాయకుడు (ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం)... విభాగాల్లో రెండు జాతీయ అవార్డులు సొంతం చేసుకుంది. ఇంకా నంది అవార్డులతో పాటు పలు అవార్డులను కూడా దక్కించుకుంది.

- అలిపిరి సురేష్

ప్రేమకు నువ్వే చిరునామా


● విజయ్ సేతుపతి

విజయ్ సేతుపతి, సూరి, మంజు వారియర్, భవాని శ్రీ, లీడ్ రోల్స్‌లో నటించగా, వెట్రి మారన్ దర్శకత్వంలో రూపొందిన తమిళ చిత్రం 'విడుదలై 2' ('విడుదల 2'). ఎల్రెడ్ కుమార్, వెట్రిమారన్ నిర్మించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా డిసెంబరు 20న విడుదల కానుంది. కాగా ఈ సినిమా తెలుగు వెర్షన్‌ను శ్రీ వేదాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాలోని 'పావురమా పావురమా... ప్రేమకు నువ్వే చిరునామా..' పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. ''చెమటకు కూడా మనసుంది... చేమంతికి అది తెలిసింది... నా చిన్ని గుండెను కలిసింది... కొత్త కొత్త దారులు తెరిచింది'' అంటూ సాగుతుందీ పాట. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా స్వరకల్పనలో కాసర్ల శ్యామ్ ఈ పాటకు సాహిత్యం అందించారు. ఇళయరాజా, అనన్యా భట్ ఆలపించారు. ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ– ''వెట్రిమారన్ దర్శకత్వంలోని ఈ సినిమాలో మంచి కమర్షియల్ వేల్యూస్ కూడా ఉన్నాయి. ప్రేక్షకులు థియేటర్స్‌లో చూడండి'' అని అన్నారు.

''కెరీర్ తొలి రోజుల్లో నేను ఎప్పుడూ విచారంగా ఉండేదాన్ని. అందుకేనేమో ఏడ్చే సన్నివేశాలు, భావోద్వేగ సన్నివేశాల్లో సులభంగా నటించేదాన్ని. ఇప్పుడు అలాంటి సన్నివేశాలు చేయడం కొంచెం కష్టంగా మారింది. బహుశా నేనిప్పుడు చాలా ఆనందంగా ఉంటున్నానేమో'' అన్నారు హీరోయిన్ నిత్యా మీనన్. అందం, అభినయంతో నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు మలయాళ

ఏడ్చే సన్నివేశాల్లో సులభంగా నటించేదాన్ని

బ్యూటీ నిత్యా మీనన్. తమిళ చిత్రం 'తిరుచిత్రంబళం'(తెలుగులో తిరు) సినిమాలో తన అద్భుతమైన నటనకుగాను ఇటీవల జరిగిన 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు నిత్యా మీనన్. కాగా ప్రస్తుతం గోవాలో జరుగుతున్న 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా'(ఇఫీ)లో పాల్గొన్న నిత్యామీనన్.. సినిమాల్లో తన పాత్రల ఎంపిక గురించి మాట్లాడారు. ''నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో నటనకు అంత ప్రాధాన్యం లేని పాత్రలు ఎంచుకున్నాను. ఆ సమయంలో చాలా మంది నన్ను విమర్శించారు. ఆ తర్వాత కథలను ఎంపిక చేసుకునే విధానాన్ని మార్చుకున్నా. నటనకి ప్రాధాన్యం ఉన్న క్యారెక్టర్లే ఎంచుకున్నాను. నటన అనేది భావోద్వేగానికి సంబంధించినది. దానికి వ్యక్తిగత అనుభవం అవసరం లేదు. సినిమాలో తల్లి పాత్ర పోషించడానికి అనుభవం అవసరం లేదు.. అందులో ఉండే భావోద్వేగాన్ని తెరపై చూపగలిగితే చాలు. మనం చేసే పాత్రలపై మనకు పూర్తి విశ్వాసం ఉండాలి. ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వాటిని ఎంచుకుంటే మంచి ఆదరణ లభిస్తుంది. మనసు ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి. లేదంటే ఆ ప్రభావం చేసే పాత్రపై పడుతుంది'' అని పేర్కొన్నారు నిత్యా మీనన్. ప్రస్తుతం ఆమె ధనుష్‌తో 'ఇడ్లీ కడై', విజయ్ సేతుపతితో ఓ సినిమా, 'గోల్డెన్ వీసా' చిత్రంలోనూ నటిస్తున్నారు.


● నిత్యా మీనన్

క్రైమ్... థ్రిల్


● విజయ్ ఆంటోని, అజయ్ దీషన్

విజయ్ ఆంటోని హీరోగా నటించిన తాజా చిత్రం 'గగన మార్గన్'. లియో జాన్ పాల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అజయ్ దీషన్, సముద్ర ఖని, ప్రీతిక, కనిమొళి తదితరులు ఇతర పాత్రలు పోషించారు. మీరా విజయ్ ఆంటోని సమర్పణలో విజయ్ ఆంటోనీ ఫిల్మ్స్ కార్పొరేషన్‌పై రూపొందిన ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ చిత్రంలో విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్ దీషన్ విలన్‌గా నటించినట్లు యూనిట్ పేర్కొని, పోస్టర్‌ను విడుదల చేసింది. ''మర్డర్ మిస్టరీ, క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'గగన మార్గన్'. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే హృద్యమైన కుటుంబ చిత్రంగా రాబోతోంది'' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: యువ .ఎస్, సంగీతం: విజయ్ ఆంటోని.

బిజినెస్ రీల్

నానో లిక్విడ్ యూరియా ఉత్పత్తిలోకి నేషనల్ ఫెర్టిలైజర్స్

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్) తాజాగా నానో లిక్విడ్ యూరియా ఉత్పత్తి విభాగంలోకి ప్రవేశించనున్నట్లు వెల్లడించింది. తమ నంగల్ ప్లాంట్‌లో అధునాతన నానో టెక్నాలజీని ఉపయోగించి దీన్ని తయారు చేయనున్నట్లు వివరించింది. ఒక్కోటి 500 మిల్లీలీటర్లు ఉండే బాటిల్స్‌ను రోజుకు 1.5 లక్షల ఉత్పత్తి చేస్తామని పేర్కొంది. మార్కెట్లో వివిధ రకాల నానో యూరియా వేరియంట్ల ఆమోదయోగ్యతపై, వాటి పని తీరుపైన క్షేత్ర స్థాయిలో పరిశోధనలు చేస్తున్నట్లు కంపెనీ వివరించింది.

బీమా రంగంలోకి సెంట్రల్ బ్యాంక్



ముంబై: పీఎస్‌యూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. బీమా బిజినెస్‌లోకి ప్రవేశించేందుకు ఆర్‌బీఐ నుంచి అనుమతిని పొందింది. జనరాలి గ్రూప్‌తో భాగస్వామ్య ప్రాతిపదికన బీమాలోకి ప్రవేశించేందుకు గ్రీన్‌సిగ్నల్ లభించినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ నిబంధనల ప్రకారం భాగస్వామ్య సంస్థ(జేవీ)కు తెరతీయనున్నట్లు తెలియజేసింది. ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ(ఎఫ్‌జీఐఐసీఎల్), ఫ్యూచర్ జనరాలి ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ(ఎఫ్‌జీఐఎల్ఐసీఎల్)లలో వాటాల కొనుగోలుకి సెంట్రల్ బ్యాంక్‌ను కాంపిటీషన్ కమిషన్(సీసీఐ) అక్టోబర్‌లోనే అనుమతించింది. రుణ సంక్షోభంలో చిక్కుకున్న ఫ్యూచర్‌ఎంటర్‌ప్రైజెస్(ఎఫ్ఈఎల్)కు చెందిన జీవిత, సాధారణ బీమా వెంచర్‌లో వాటా కొనుగోలుకి ఈ ఏడాది ఆగస్ట్‌లో విజయవంత బిడ్డర్‌గా ఎంపికైనట్లు సెంట్రల్ బ్యాంక్ పేర్కొన్న సంగతి తెలిసిందే..

స్టాన్‌ఫడ్ సీడ్ నెట్‌వర్క్ సదస్సు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న స్టాన్‌ఫడ్ సీడ్ ట్రాన్స్‌ఫర్మేషన్ నెట్‌వర్క్ దక్షిణాసియా వార్షిక సదస్సు నిర్వహిస్తోంది. నవంబర్ 28 నుంచి 30 వరకు జరిగే ఈ కార్యక్రమానికి గోవా ఆతిథ్యం ఇస్తోంది. సదస్సు ద్వారా ఈ ప్రాంతంలో సహకారాన్ని పెంపొందించడం, వ్యాపార వృద్ధిని నడపడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు స్టాన్‌ఫడ్ సీడ్ ట్రాన్స్‌ఫర్మేషన్ నెట్‌వర్క్ తెలిపింది. అంతర్జాతీయంగా 1,100లకుపైగా వ్యాపారవేత్తలు ఈ నెట్‌వర్క్‌లో సభ్యులుగా ఉన్నారు.

టెలికం సైబర్ సెక్యూరిటీ నిబంధనలపై నోటిఫికేషన్



న్యూఢిల్లీ: దేశ కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, సర్వీసులకు భద్రత కల్పించే దిశగా టెలికం సైబర్ సెక్యూరిటీ నిబంధనలను కేంద్రం నోటిఫై చేసింది. సైబర్ సెక్యూరిటీకి భంగం కలగకుండా పాటించాల్సిన మార్గదర్శకాలు, ఒకవేళ ఉల్లంఘన ఉదంతాలేమైనా తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలు మొదలైనవి వీటిలో ఉన్నాయి. వీటి ప్రకారం ప్రతి టెలికం సంస్థ సైబర్ సెక్యూరిటీ పాలసీని (భద్రత చర్యలు, రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలు, శిక్షణ, ఉత్తమ విధానాలు.. టెక్నాలజీలను వినియోగించడం మొదలైనవి) అమలు చేయాల్సి ఉంటుంది. చీఫ్ టెలికమ్యూనికేషన్ సెక్యూరిటీ ఆఫీసర్‌ని నియమించుకోవాల్సి ఉంటుంది. సెక్యూరిటీ ఉల్లంఘన జరిగితే ఆరు గంటల్లోగా ప్రభావిత సిస్టం వివరాలను కేంద్రానికి తెలియజేయాలి. 24 గంటల వ్యవధిలో ఏ ప్రాంతంలో, ఎంత మంది యూజర్లపై, ఎంత సేపు ప్రభావం పడింది, తీసుకున్న దిద్దుబాటు చర్యలేమిటి తదితర వివరాలను ఇవ్వాలి. అలాగే, మొబైల్ పరికరాల తయారీ సంస్థలు ఆయా ఉత్పత్తులను విక్రయించడానికి ముందే, వాటి ఐఎంఈఐ నంబరును ప్రభుత్వం దగ్గర నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. సైబర్ సెక్యూరిటీని మెరుగుపర్చే దిశగా టెలికం సంస్థల నుంచి ట్రాఫిక్ డేటా, ఇతరత్రా వివరాలను తీసుకునేందుకు ప్రభుత్వానికి అధికారాలు ఉంటాయి.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

24-11-2024

విశాఖ	580-00
చిత్తూరు	593-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	593-00
విజయవాడ	590-00
రిటైల్ ధర (డజను)	84.00
హైదరాబాద్	575-00
వరంగల్	577-00
రిటైల్ ధర	6.35

ఎలాంటి తప్పులకు పాల్పడలేదు

- పూర్తి సమీక్ష తర్వాత ప్రతిస్పందిస్తాం
- అదానీ గ్రూప్ సీఎఫ్‌వో జుగేశిందర్



న్యూఢిల్లీ: అదానీ వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌతమ్ అదానీపై యూఎస్‌లో నమోదైన లంచం అభియోగంపై గ్రూప్ సీఎఫ్‌వో జుగేశిందర్ రాబీ సింగ్ ఎక్స్ వేదికగా స్పందించారు. 11 లిస్టెడ్ సంస్థలతో కూడిన అదానీ గ్రూప్ పోర్ట్‌ఫోలియో కంపెనీల్లో ఏ ఒక్కటీ ఎలాంటి తప్పులకు పాల్పడలేదని ఆయన స్పష్టం చేశారు. న్యాయపరమైన ఆమోదాలు పొందిన తర్వాత యూఎస్‌లో నేరారోపణపై అదానీ గ్రూప్ వివరణాత్మక వ్యాఖ్యను చేస్తుందని సింగ్ చెప్పారు. 'సంబంధం లేని అంశాలను ఎంచుకుని, శీర్షిక సృష్టించడానికి ప్రయత్నించే వార్తలు, నివేదికలు చాలా ఉన్నాయి. లీగల్ ఫైల్‌లో సమర్పించిన విషయాన్ని మేము వివరంగా సమీక్షించిన తర్వాత పూర్తి సమయంలో ప్రతిస్పందిస్తాం. నేరారోపణపై ఏ న్యాయస్థానం ఇంకా తీర్పు ఇవ్వలేదు. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ యొక్క న్యాయవాదులు వివరించినట్లుగా ఇవి ఆరోపణలు మరియు నిందితులు నిర్దోషిగా భావించబడతారు. నేరారోపణ అదానీ గ్రీన్ యొక్క ఒక ఒప్పందానికి సంబంధించినది. ఇది అదానీ గ్రీన్ యొక్క మొత్తం వ్యాపారంలో దాదాపు 10 శాతం. దీని గురించి చాలా ఖచ్చితమైన, సమగ్రమైన వివరాలు ఉన్నాయి. మేము తగిన వేదికలో విశదీకరిస్తాము' అని జుగేశిందర్ రాబీ సింగ్ వివరించారు.

కెన్యాలో విమానాశ్రయ నిర్వహణ ఒప్పందం కుదుర్చుకోలేదు

కెన్యా ప్రధాన విమానాశ్రయాన్ని నిర్వహించడానికి తాము ఎటువంటి ఒప్పందాన్ని కుదుర్చుకోలేదని అదానీ గ్రూప్ స్పష్టం చేసింది. యూఎస్‌లో లంచం ఆరోపణల నేపథ్యంలో 2.5 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఒప్పందాలను కెన్యా రద్దు చేసిందనే వార్తలపై బిలియనీర్ గౌతమ్ అదానీ గ్రూప్ శనివారం స్పందించింది. కెన్యా అధ్యక్షుడు విలియం రూటో ఆ దేశ ప్రధాన విమానాశ్రయ ప్రాజెక్టు రద్దుకు ఆదేశించినట్లు వచ్చిన నివేదికలను ధృవీకరించుకోవడానికి స్టాక్ ఎక్స్ఛేంజీలు పంపిన నోటీసులకు అదానీ గ్రూప్ ప్రతిస్పందించింది. విమానాశ్రయ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్.. ఈ ఏడాది ఆగస్టులో కెన్యాలో విమానాశ్రయాలను అప్‌గ్రేడ్ చేయడానికి, ఆధునీకరణకు, నిర్వహణకై ఒక అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లు ఒక ఫైలింగ్‌లో తెలిపింది. ఈ రోజు వరకు కంపెనీకి లేదా దాని అనుబంధ సంస్థలకు కెన్యాలో ఏ విమానాశ్రయ ప్రాజెక్ట్‌ను అప్పగించలేదని, ఏ విమానాశ్రయానికి సంబంధించి ఏదైనా కట్టుబడి లేదా ఖచ్చితమైన ఒప్పందాన్ని కుదుర్చుకోలేదని సంస్థ తెలిపింది.

పవర్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుపై..

కెన్యాలో 30 ఏళ్లపాటు కీలకమైన విద్యుత్ పంపిణీ వ్యవస్థ నిర్మించి, నిర్వహించడానికి గత నెలలో సంతకం చేసిన ఒప్పందంపై మాట్లాడుతూ.. సవరించిన సెబీ లిస్టింగ్ నిబంధనల ప్రకారం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క షెడ్యూల్-3, పార్ట్ ఏ, ప్యారా-బీ ఐటెం 4 పరిధిలోకి ప్రాజెక్ట్ రాదని కంపెనీ తెలిపింది. దీని ప్రకారం దక్కించుకున్న, సవరించిన లేదా రద్దు అయిన కాంట్రాక్టుల గురించి ఎలాంటి బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని గ్రూప్ పేర్కొంది. రద్దును నిర్ధారించడానికి లేదా తిరస్కరించడానికి గ్రూప్ నిరాకరించింది. పవర్ ట్రాన్స్‌మిషన్ లైన్లను నిర్వహించే అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ కెన్యాలో ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్ట్‌ను దక్కించుకున్నట్టు అక్టోబర్ 9న ప్రత్యేక ఫైలింగ్‌లో తెలిపింది. దీనికి అనుగుణంగా కెన్యాలో అనుబంధ సంస్థను నెలకొల్పినట్టు వివరించింది.

అదానీ చైర్మన్‌కు సమన్లు

న్యూయార్క్: యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమీషన్ (ఎస్ఈసీ) చేసిన లంచం ఆరోపణలపై తమ వైఖరిని వివరించాల్సిందిగా అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌతమ్ అదానీ మరియు అతని మేనల్లుడు, అదానీ గ్రీన్ ఎనర్జీ డైరెక్టర్ సాగర్‌లకు సమన్లు అందాయి. 21 రోజుల్లోగా ఎస్ఈసీకి సమాధానం ఇవ్వాలని న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ కోర్టు నుంచి అహ్మదాబాద్‌లోని అదానీ శాంతివన్ ఫామ్ నివాసానికి, అదే నగరంలోని అతని మేనల్లుడు సాగర్ నివాసానికి సమన్లు జారీ అయ్యాయి.

పీవీఆర్ ఐనాక్స్ మరో 100 స్క్రీన్స్

- రూ.200 కోట్లు పెట్టుబడి
- ఈడీ సంజీవ్ కుమార్ బిజ్లి

న్యూఢిల్లీ: సినిమా ప్రదర్శన వ్యాపారంలో ఉన్న పీవీఆర్ ఐనాక్స్ వచ్చే ఏడాది కొత్తగా సుమారు 100 స్క్రీన్లను జోడిస్తోంది. ఇందుకోసం రూ.200 కోట్లు పెట్టుబడి చేయనున్నట్టు కంపెనీ ఈడీ సంజీవ్ కుమార్ బిజ్లి వెల్లడించారు. రాబోయే కాలంలో ఏటా 100 స్క్రీన్లను ప్రారంభిస్తామని తెలిపారు. 'ఈ సంవత్సరం ఇప్పటివరకు 70 దాకా స్క్రీన్లను తెరిచాము. 45-50 తెరలను మూసివేశాం. 2024లో మరో 40 జతచేస్తాం. అలాగే మరో 10-15 మూసివేస్తాం. మొత్తంగా ఈ ఏడాది దాదాపు 75 మూసివేసి, 120 స్క్రీన్లను జోడించాలనే ఆలోచన ఉంది. అసెట్ లైట్ మోడల్‌ను అనుసరిస్తాం. పెట్టుబడికి పెద్ద సహకారం డెవలపర్ల నుండి వస్తోంది. డిసెంబర్ త్రైమాసికం ఇప్పుడు మెరుగైన స్థానంలో ఉన్నట్లు కనిపిస్తోంది. అక్టోబర్ కాస్త నిస్తేజంగా ఉంది. కానీ నవంబర్ ఇప్పటికే జోరు మీద ఉంది. కొత్త సినిమాలు విడుదల కానుండడంతో క్యూ3 చాలా మెరుగ్గా కనిపిస్తోంది. ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ భాగం చాలా మెరుగ్గా ఉంది. ఏప్రిల్-సెప్టెంబర్ కాస్త స్తబ్దుగా ఉంది. ఎందుకంటే చాలా సినిమాల రిలీజ్‌లు అక్టోబర్-మార్చికి వాయిదా పడ్డాయి. కంపెనీ క్యూ3, క్యూ4లో విడుదలయ్యే కొత్త సినిమాలతో జోరుమీద ఉంది' అని సంజీవ్ కుమార్ వివరించారు. మూవీ జాకీ పేరుతో ఆర్టిఫీషియల్ ఆధారిత వాట్సాప్ చాట్‌బాట్‌ను కంపెనీ అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం పీవీఆర్ ఐనాక్స్ దేశవ్యాప్తంగా 111 నగరాల్లోని 355 ప్రాపర్టీలలో 1,744 తెరలను కలిగి ఉంది.



ఐపీవోలో సెక్యూరిటీ డిపాజిట్‌కు నో

నిబంధనలు రద్దు చేసిన సెబీ

న్యూఢిల్లీ: ఏదైనా కంపెనీ పబ్లిక్ ఇష్యూకి వచ్చేముందు స్టాక్ ఎక్స్ఛేంజీల వద్ద తప్పనిసరిగా డిపాజిట్ చేయవలసిన నిబంధనలను తాజాగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ రద్దు చేసింది. ఐపీవో చేపట్టే ప్రణాళికలుగల అన్‌లిస్టెడ్ కంపెనీలకు సెక్యూరిటీ డిపాజిట్‌పై వెసులుబాటు కల్పిస్తూ సెబీ తాజా నిర్ణయాన్ని తీసుకుంది. దీంతో ఇకపై ఇష్యూ పరిమాణంలో 1 శాతాన్ని స్టాక్ ఎక్స్ఛేంజీల వద్ద డిపాజిట్ చేయవలసిన అవసరం ఉండదు. సులభతర బిజినెస్ నిర్వహణకు వీలు కల్పించే బాటలో సెబీ వెనువెంటనే అమల్లోకి వచ్చేవిధంగా సర్క్యులర్‌ను జారీ చేసింది. ఇప్పటి వరకూ పబ్లిక్ ఇష్యూ ముగిశాక సెక్యూరిటీ డిపాజిట్‌ను స్టాక్ ఎక్స్ఛేంజీలు తిరిగి చెల్లిస్తున్నాయి. ఐపీవో లేదా రైట్స్‌కు ముందు 1 శాతం మొత్తాన్ని సెక్యూరిటీ డిపాజిట్ చేసే నిబంధన రద్దుపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సెబీ చర్చాపత్రానికి తెరతీసింది. ప్రస్తుతం ఐపీవో ప్రక్రియలో ఇన్వెస్టర్ల ఖాతాలకు అస్బా అమలుకావడం, యూపీఐ చెల్లింపులు, డీమ్యాట్ ఖాతాల్లోకి షేర్ల అలాట్‌మెంట్ అమలు జరుగుతున్న నేపథ్యంలో సెక్యూరిటీ డిపాజిట్ అవసరానికి కాలం చెల్లినట్లు సెబీ వివరించింది.

గూగుల్ క్రోమ్‌ను అమ్మాల్సిందే..!

వాషింగ్టన్: ఆన్‌లైన్ సెర్చ్‌లో గూగుల్ చట్టవిరుద్ధమైన గుత్తాధిపత్యాన్ని నిరోధించడానికి ఆ సంస్థ తన క్రోమ్ బ్రౌజర్‌ను విక్రయించాల్సిందేనంటూ అమెరికా న్యాయశాఖ స్పష్టం చేస్తోంది. ఈ మేరకు న్యాయశాఖ తన స్పష్టమైన వైఖరిని వ్యక్తం చేసినట్లు అమెరికా డిస్ట్రిక్ట్ కోర్ట్ (ది డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా)లో దాఖలు చేసిన 28 పేజీల ఫైల్ స్పష్టం చేస్తోంది. గూగుల్ "గుత్తాధిపత్యం" చేస్తోందన్న ఇటీవలి కోర్టు తీర్పును ప్రస్తావిస్తూ, టెక్ దిగ్గజాన్ని దాని ఆధిపత్య మార్కెట్ స్థానం నుండి తొలగించే చర్యలను అమెరికా న్యాయశాఖ సూచించింది. న్యాయశాఖ ప్రతిపాదనతో అమెరికా డిస్ట్రిక్ట్ కోర్ట్ (ది డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా) న్యాయమూర్తి మెహతా అంగీకరిస్తే, క్రోమ్‌ను గూగుల్ విక్రయించాల్సి రావచ్చన్నది నిపుణుల విశ్లేషణ. గూగుల్ చట్టవిరుద్ధ గుత్తాధిపత్య ధోరణులను అరికట్టడానికి ఉన్న మార్గాల్లో క్రోమ్ వెబ్ బ్రౌజర్‌ను విక్రయించడం ఒకటని అమెరికా న్యాయశాఖతో పాటు పలు రాష్ట్రాలూ ప్రతిపాదనలు పెట్టడం గమనార్హం. "గూగుల్ ఒక గుత్తాధిపత్య సంస్థ. దాని గుత్తాధిపత్యం కొనసాగడానికి ఈ గుత్తాధిపత్యమూ పనిచేసింది" అని ఈ ఏడాది ఆగస్టులో అమెరికా డిస్ట్రిక్ట్ కోర్ట్ ఆఫ్ కొలంబియా న్యాయమూర్తి అమిత్ మెహతా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి.

జరిగేదేమిటి?

జడ్జి మెహతా ప్రభుత్వ సిఫార్సులను ఆమోదిస్తే, తుది తీర్పు వెలువడిన ఆరు నెలల్లోపు గూగుల్ తన 16 ఏళ్ల క్రోమ్ బ్రౌజర్‌ను విక్రయించాల్సి వస్తుందని అసోసియేటెడ్ ప్రెస్ నివేదిక పేర్కొంది. "కానీ కంపెనీ ఖచ్చితంగా అప్పీల్‌కు వెళుతుంది. ఇదే జరిగితే ఇప్పటికే నాలుగేళ్లుగా సాగిన ఈ వివాదం మరింతకాలం కొనసాగే అవకాశం ఉంది. పొడిగించే అవకాశం ఉంది. ఇది యూట్యూబ్ వంటి దాని స్వంత సేవలను విస్తృతపరచకుండా గూగుల్‌ను నిలువరిస్తుంది" అని కూడా ప్రెస్ నివేదిక వ్యాఖ్యానించింది.

- అప్పుడే ఆన్‌లైన్ సెర్చ్‌లో ఆ సంస్థ గుత్తాధిపత్య నిరోధం సాధ్యం
- అమెరికా డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియాలో ఆ దేశ న్యాయశాఖ వాదనలు

ఇతర టెక్ దిగ్గజాలపైనా ఇవే కేసులు

ఇటీవలి సంవత్సరాలలో అమెజాన్, మెటా, గూగుల్ వంటి అనేక పెద్ద టెక్ కంపెనీలపై అమెరికా ప్రభుత్వ సంస్థలు 'గుత్తాధిపత్యానికి సంబంధించి' ఇదే తరహా కేసులు నమోదు చేశాయి. ఆయా సంస్థలు గుత్తాధిపత్యాన్ని సృష్టిస్తున్నాయని, మార్కెట్‌లోని ఇతర సంస్థల పోటీని అణిచివేస్తున్నాయని ఈ కేసుల సారాంశం. ఆపిల్, శామ్‌సంగ్ వంటి సంస్థలకు వాటి స్మార్ట్‌ఫోన్లు, వెబ్ బ్రౌజర్లపై ఆటోమేటిగ్గా తన సెర్చ్ ఇంజన్ లింక్ వచ్చే విధంగా గూగుల్ బిలియన్ డాలర్లు చెల్లిస్తున్నట్లు 2020లోనే అమెరికా న్యాయశాఖ, కాలిఫోర్నియా, కొలరాడో, న్యూజెర్సీ మరియు న్యూయార్క్‌సహా పలు అమెరికా రాష్ట్రాలు కేసులు దాఖలు చేశాయి. గూగుల్ గుత్తాధిపత్యం ప్రదర్శిస్తోందంటూ జడ్జి మెహతా ఆగస్టులో చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై తాజా పరిణామాలకు దారితీశాయి. సంస్థ గుత్తాధిపత్యాన్ని సరిదిద్దడానికి పరిష్కారాలను సమర్పించమని జడ్జి మెహతా న్యాయశాఖ అలాగే రాష్ట్రాలకు సూచించడం గమనార్హం.

గూగుల్ మాతృ సంస్థ ఖండన



కాగా తాజా పరిణామాలపై గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ చీఫ్ లీగల్ ఆఫీసర్ కెంట్ వాకర్ ఒక బ్లాగ్‌లో వ్యాఖ్యానిస్తూ, న్యాయశాఖ ప్రతిపాదనను ఒక సంస్థను "అస్థిరపరిచేది"గా అలాగే "అనవసర జోక్యం ఎజెండా"ను ముందుకు తెచ్చేదిగా ఉందని పేర్కొన్నారు. న్యాయశాఖ విధానం ప్రభుత్వ విపరీత జోక్యానికి దారి తీస్తుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి ధోరణి అమెరికన్ వినియోగదారులకు, డెవలపర్లకు, చిన్న వ్యాపారాలకు హాని కలిగిస్తుందన్న ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ప్రపంచ ఆర్థిక, సాంకేతిక నాయకత్వాన్ని అవసరమైన సమయంలో ప్రమాదంలో పడేసే విధానంగా విశ్లేషించారు.

రోష్నీ నాడార్‌కు సెబీ గ్రీన్‌సిగ్నల్



ఓపెన్ ఆఫర్‌ల నుంచి మినహాయింపు



న్యూఢిల్లీ: ఐటీ సేవల దిగ్గజం హెచ్‌సీఎల్ గ్రూప్ ప్రమోటర్ రోష్నీ నాడార్ మల్హోత్రాకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఓపెన్ ఆఫర్ అంశంపై వెసులుబాటును కల్పించింది. గ్రూప్ సంస్థలలో అదనపు వాటా కొనుగోలు ప్రతిపాదనల నేపథ్యంలో సెబీ తాజా నిర్ణయాన్ని తీసుకుంది. ఇందుకు రోష్నీ నాడార్ చేసుకున్న అభ్యర్థనకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

ఎందుకంటే

గ్రూప్ కంపెనీలు హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌సీఎల్ ఇన్ఫోసిస్టమ్స్‌లలో రోష్నీ నాడార్ వాటాను పెంచుకునేందుకు ప్రతిపాదించారు. దీంతో టేకోవర్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ వాటాదారులకు ఓపెన్ ఆఫర్ ప్రకటించవలసి ఉంటుంది. అయితే ఇందుకు మినహాయింపును కోరుతూ సెప్టెంబర్ 30న విడిగా సెబీకి దరఖాస్తు చేశారు. కుటుంబ వాటాల మార్పిడిలో భాగంగా వాటాల కొనుగోలు ప్రతిపాదనలు చేయడంతో సెబీ మినహాయింపునకు సానుకూలంగా స్పందించింది. రెండు కంపెనీలలోనూ నిలకడైన యాజమాన్యాన్ని కొనసాగించే యోచనతో అదనపు వాటా కొనుగోలుకి తెరతీయనున్నట్లు దరఖాస్తులలో నాడార్ పేర్కొన్నారు. తద్వారా తండ్రి శివ నాడార్ నుంచి బహుమతి రూపేణా రెండు కంపెనీలలోనూ 47 శాతం వాటాను అందుకోనున్నారు. దీంతో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌సీఎల్ ఇన్ఫోసిస్టమ్స్ ప్రమోటర్లు హెచ్‌సీఎల్ కార్పొరేషన్, వామ సుందరి ఇన్వెస్ట్‌మెంట్స్(ఢిల్లీ) పీవీటీ లిమిటెడ్ నుంచి వాటాలు లభించనున్నాయి. ప్రస్తుతం రెండు ప్రమోటర్ సంస్థలలోనూ రోష్నీ నాడార్ 10.33 శాతం చొప్పున వాటాను కలిగి ఉన్నారు. వెరసి హెచ్‌సీఎల్‌కార్పొరేషన్, వామ సుందరి ఇన్వెస్ట్‌మెంట్స్‌లో రోష్నీ నాడార్ వాటా 57.33 శాతానికి చేరనుంది. అయితే ఈ లావాదేవీల తదుపరి హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌సీఎల్ ఇన్ఫోసిస్టమ్స్‌లలో ప్రమోటర్ల వాటాలు యథాతథంగా అంటే 60.82 శాతం, 62.89 శాతం చొప్పున కొనసాగనున్నాయి.

ఇన్సూర్‌టెక్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు

- ఐదేళ్లలో 2.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- భవిష్యత్తులో మరిన్ని నిధుల రాక
- బీసీజీ, ఐఐఏ నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ: భారత ఇన్సూర్‌టెక్ రంగానికి గణనీయమైన వృద్ధి అవకాశాలున్నాయని ఒక నివేదిక తెలిపింది. గడిచిన కొన్నేళ్లలో ఈ రంగం 2.5 బిలియన్ డాలర్లు సమీకరించగా.. భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు ఈ రంగంలోకి వస్తాయని అంచనా వేసింది. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ), ఇండియా ఇన్సూర్‌టెక్ అసోసియేషన్ (ఐఐఏ) ఈ నివేదికను రూపొందించాయి. "ప్రస్తుతం భారత్‌లో 150 ఇన్సూర్‌టెక్ కంపెనీలు (బీమా రంగ టెక్నాలజీ సంస్థలు) ఉన్నాయి. ఇందులో 10 యూనికార్న్‌లు, సూనికార్న్‌లు, 45కు పైగా మినీకార్న్‌లు ఉండగా, గడిచిన ఐదేళ్లలో ఆదాయం 12 రెట్లు పెరిగి 750 మిలియన్ డాలర్లకు చేరింది. మొత్తం మీద ఈ రంగంలోకి వచ్చిన నిధులు 2.5 బిలియన్ డాలర్లు. దీంతో మొత్తం ఎకోసిస్టమ్ విలువ 13.6 బిలియన్ డాలర్లను అధిగమించింది" అని ఈ నివేదిక వివరించింది. డిమాండ్, పంపిణీపై ఇన్సూర్‌టెక్‌లు ఎక్కువగా దృష్టి సారిస్తున్నాయని, అండర్ రైటింగ్ (రిస్కుల మదింపు), క్లెయిమ్‌లు, సేవల్లో ఆవిష్కరణలకు గణనీయమైన అవకాశాలున్నట్టు ఈ నివేదిక అభిప్రాయపడింది.

అపార అవకాశాలు..

గడిచిన ఐదేళ్లలో భారత ఇన్సూర్‌టెక్ రంగం ఆదాయం 12 రెట్లు పెరిగినప్పటికీ.. భవిష్యత్తులో మరింతగా వృద్ధి చెందే అవకాశాలున్నట్టు బీసీజీ, ఐఐఏ నివేదిక వెల్లడించింది. "అండర్ రైటింగ్, క్లెయిమ్‌లలో డేటా, టెక్నాలజీ సామర్థ్యాల ను వినియోగించుకునేందుకు ఇన్సూర్‌టెక్ కంపెనీలకు అపార అవకాశాలున్నాయి" అని బీసీజీలో ఇండియా ఇన్సూరెన్స్ ప్రాక్టీస్ లీడ్, ఈ నివేదికకు సహ రచయితగా వ్యవహరించిన పల్లవి మలాని తెలిపారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడంలో ఇన్సూరెన్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇన్సూరెన్స్ పరంగా చెప్పుకోతగ్గ పురోగతి సాధించినప్పటికీ.. హెల్త్ ఇన్సూరెన్స్ విస్తరణ ఇప్పటికీ ఎంతో ప్రాధాన్య అంశంగా ఉందన్నారు. 45 శాతం వైద్య చికిత్సల వ్యయాలను జేబుల నుంచే వ్యయం చేయాల్సి వస్తున్నట్టు వివరించారు. దీంతో 2047 నాటికి నూరు శాతం ప్రజలకు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజీని సాధించడంతోపాటు, జేబు నుంచి చేసే వ్యయాలను 10 శాతం లోపునకు పరిమితం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని ఈ నివేదిక సూచించింది. ఇక అంతర్జాతీయంగా ఇన్సూర్‌టెక్ రంగంలోకి నిధుల రాక తగ్గినట్టు, ఆసియా పసిఫిక్ ప్రాంతం ఈ విషయంలో బలంగా నిలబడినట్టు ఈ నివేదిక తెలిపింది.

క్విక్ కామర్స్‌లోకి మింత్రా



న్యూఢిల్లీ: లైఫ్‌స్టైల్ ఈ-కామర్స్ దిగ్గజం మింత్రా క్విక్ కామర్స్‌లోకి అడుగుపెడుతోంది. ప్రయోగాత్మకంగా బెంగుళూరులో ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎం-నౌ పేరుతో రెండు గంటల్లో ఉత్పత్తులను డెలివరీ చేస్తోంది. 'ఈ పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రస్తుతానికి ఎంపిక చేసిన ప్రొడక్టులను మాత్రమే అందిస్తున్నాం. ఇందులో వచ్చిన ఫలితాల ఆధారంగా ఇతర ప్రాంతాలకు సేవలను విస్తరిస్తాం' అని మింత్రా ప్రతినిధి తెలిపారు. మెట్రో నగరాల్లో 2022లో మింత్రా ఎక్స్‌ప్రెస్ డెలివరీ సేవలకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ఆర్డర్ పెట్టిన 24-48 గంటల్లో ఉత్పత్తులను డెలివరీ చేస్తోంది. మరోవైపు క్విక్ కామర్స్ రంగంలో ఉన్న సంస్థలు బ్యూటీ, ఫ్యాషన్ విభాగాలను జోడిస్తున్న తరుణంలో.. క్విక్ కామర్స్‌లోని ఎంట్రీ ఇస్తున్న తొలి ఫ్యాషన్ ప్లాట్‌ఫామ్ మింత్రా కావడం గమనార్హం. మింత్రా వేదికగా ఏటా నాలుగు కోట్ల మంది కస్టమర్లు కొనుగోళ్లు నిర్వహిస్తున్నారు.

అంతర్జాతీయ సంస్థతో అరబిందో జట్టు



న్యూఢిల్లీ: శ్వాసకోశ సంబంధ ఔషధాల అభివృద్ధి, విక్రయానికై ఒక అంతర్జాతీయ ఫార్మా దిగ్గజంతో యూఎస్‌లోని తమ అనుబంధ కంపెనీ లైసెన్సింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకుందని అరబిందో ఫార్మా శనివారం తెలిపింది. దీని ప్రకారం ఇరు సంస్థలు కలిసి ఉత్పత్తులను వాణిజ్యీకరిస్తాయి. భాగస్వామ్య కంపెనీకి చెందిన ప్లాంట్లలో తయారీ ఉంటుందని, మార్కెటింగ్ ఇరు సంస్థలు చేపడతాయని అరబిందో తెలిపింది. ఔషధ అభివృద్ధికి అయ్యే వ్యయాన్ని ఇరు కంపెనీలు సమపాళ్లలో పంచుకుంటాయి. ఈ ఔషధ అభివృద్ధి కాలంలో అరబిందో గరిష్టంగా 90 మిలియన్ డాలర్ల మేర ఖర్చు చేయనుంది. ప్రపంచ తయారీ హక్కులను భాగస్వామ్య కంపెనీ కలిగి ఉంటుంది.



రిషితా రెడ్డికి ఐటీఎఫ్ టైటిల్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ యువ టెన్నిస్ ప్లేయర్ రిషితా రెడ్డి ఐటీఎఫ్ జూనియర్ ర్యాంకింగ్ జే60 సింగిల్స్ టైటిల్ కైవసం చేసుకుంది. గువాహటిలో జరిగిన టోర్నీ మహిళల సింగిల్స్ ఫైనల్లో రిషితా రెడ్డి 7–5, 6–4 తేడాతో ప్రియాంక రాణా (అమెరికా)పై విజయం సాధించింది. టోర్నీ ఆసాంతం నిలకడగా రాణించిన రిషిత ప్రత్యర్థులకు ఒక్క సెట్ కూడా కోల్పోకుండా టైటిల్ గెలుచుకుంది. సెమీఫైనల్లో 6–1, 6–3తో ఐశ్వర్య జాదవ్‌పై, క్వార్టర్ ఫైనల్లో 6–0, 6–0తో మహికా ఖన్నాపై విజయాలు సాధించింది. ఐటీఎఫ్ ర్యాంకింగ్స్‌లో 252వ స్థానంలో ఉన్న రిషిత జూనియర్ స్థాయిలో భారత రెండో ర్యాంకర్‌గా కొనసాగుతోంది.

సెమీఫైనల్లో సాకేత్ జోడీ



సాక్షి, హైదరాబాద్: యోకోహామా ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టెన్నిస్ టోర్నమెంట్లో భారత డేవిస్ కప్ జట్టు సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ సాకేత్ మైనేని పురుషుల డబుల్స్ విభాగంలో సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. జపాన్‌లో జరుగుతున్న ఈ ఏటీపీ ఈవెంట్‌లో శనివారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాకేత్ (భారత్)–బెంజమిన్ హసన్ (లెబనాన్) జోడీ 7–6 (8/6), 6–7 (4/7), 11–9తో 'సూపర్ టైబ్రేక్'లో రెండో సీడ్ వాసిల్ కిర్కొవ్ (అమెరికా)–మార్కస్ విలిస్ (బ్రిటన్) జంటపై విజయం సాధించింది. జపాన్ లో ఈ టోర్నీ జరుగుతోంది. ఒక గంట 55 నిమిషాలపాటు జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాకేత్–హసన్ ద్వయం రెండు ఏస్‌లు సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. రెండు జోడీలు తమ సర్వీస్‌లను మూడు సార్లు చొప్పున కోల్పోయాయి. నిర్ణాయక సూపర్ టైబ్రేక్ లో సాకేత్ జంట పైచేయి సాధించి విజయాన్ని ఖరారు చేసుకుంది.

పంత్‌పైనే అందరి కళ్లు

స్టార్ హిట్టర్‌పై రూ. కోట్లు కురిపించేందుకు సై అంటే సై

ఫ్రాంచైజీల చేతిలో ఉన్నవి రూ. 641.50 కోట్లు... కొనుగోలు చేయాల్సిన ఆటగాళ్లు 204... అందుబాటులో ఉన్న ప్లేయర్లు 577 మంది... అత్యధిక మొత్తం ఉన్న ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ రూ 110.50 కోట్లు. ఈ అంకెలు చాలు ఐపీఎల్ ఆటనే కాదు... వేలం పాట కూడా సూపర్‌హిట్ అవుతుందని! రెండు రోజుల పాటు జరిగే ఈ వేలం వేడుకకు సర్వం సిద్ధమైంది. వేలం పాట పాడే ఆక్షనీర్ మల్లికా సాగర్, పది ఫ్రాంచైజీ యాజమాన్యాలు, హెడ్ కోచ్‌లు, విశ్లేషకులు వెరసి అందరి కళ్లు హార్డ్ హిట్టర్, వికెట్ కీపర్-బ్యాటర్ రిషభ్ పంత్‌పైనే నెలకొన్నాయి. అంచనాలు మించితే రూ. పాతిక కోట్లు పలికే భారత ప్లేయర్‌గా రికార్డులకెక్కేందుకు పంత్ సై అంటున్నాడు.

- రాహుల్, అయ్యర్‌లు హాట్ కేకులే!
- అర్ష్‌దీప్‌పై భారీ అంచనాలు
- నేడు, రేపు ఆటగాళ్ల మెగా వేలం

మధ్యాహ్నం గం. 3:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

జిద్దా (సౌదీ అరేబియా): వచ్చే సీజన్ ఐపీఎల్ ఆటకు ముందు వేలం పాటకు వేళయింది. నేడు, రేపు జరిగే ఆటగాళ్ల మెగా వేలంలో భారత స్టార్లతో పాటు పలువురు విదేశీ స్టార్లు ఫ్రాంచైజీలను ఆకర్షిస్తున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేసిన రిషభ్ పంత్‌పై పది ఫ్రాంచైజీలు కన్నేశాయి. మెగా వేలంలోనే మెగా ధర పలికే ఆటగాడిగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సారథ్యం, వికెట్ కీపింగ్, మెరుపు బ్యాటింగ్ ఇవన్నీ కూడా పంత్ ధరను అమాంతం పెంచే లక్షణాలు. దీంతో ఎంతైన వెచ్చించేందుకు ఫ్రాంచైజీలు ఎగబడనున్నాయి. ఇతనితో పాటు భారత స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్, ఈ సీజన్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) విజయసారథి శ్రేయస్ అయ్యర్, సీమర్లు అర్ష్‌దీప్ సింగ్, సిరాజ్‌లపై రూ. కోట్లు కురవనున్నాయి. విదేశీ ఆటగాళ్లలో జోస్ బట్లర్, లివింగ్‌స్టోన్ (ఇంగ్లండ్), స్టార్క్, వార్నర్ (ఆస్ట్రేలియా) రబడా (దక్షిణాఫ్రికా)లపై ఫ్రాంచైజీలు దృష్టిపెడతాయి. గతేడాది వేలంపాట పాడిన ప్రముఖ ఆక్షనీర్ మల్లికా సాగర్ ఈ సారి కూడా వేలం ప్రక్రియను నిర్వహించనుంది.

116 మందిపైనే వేలం వెర్రి

వేలానికి 577 మంది ఆటగాళ్లతో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తుది జాబితాను సిద్ధం చేసినప్పటికీ మొదటి సెట్‌లో వచ్చే 116 మందిపైనే ఫ్రాంచైజీల దృష్టి ఎక్కువగా ఉంటుంది. దీంతో పాట రూ. కోట్ల మాట దాటడం ఖాయం. ఎందుకంటే ఇందులో పేరు మోసిన స్టార్లు, మ్యాచ్‌ను ఏకపక్షంగా మలుపుతిప్పే ఆల్‌రౌండర్లు, నిప్పులు చెరిగే సీమర్లు ఇలా అగ్రశ్రేణి ఆటగాళ్లంతా ముందు వరుసలో వస్తారు. దీంతో వేలం పాట రేసు రసవత్తరంగా సాగడం ఖాయమైంది. ఇక 117 నుంచి ఆఖరి దాకా వచ్చే ఆటగాళ్లపై వేళ్లమీద లెక్కించే స్థాయిలోనే పోటీ ఉంటుంది. అంటే ఇందులో పది, పదిహేను మందిపై మాత్రమే ఫ్రాంచైజీలు పోటీ పడే అవకాశముంది. మిగతా వారంతా ఇలా చదివితే అలా కుదిరిపోవడం లేదంటే వచ్చి వెళ్లిపోయే పేర్లే ఉంటాయి. పది ఫ్రాంచైజీలు కలిపి గరిష్ఠంగా 204 మందినే ఎంపిక చేసుకుంటాయి.

ఆర్టీఎమ్‌తో 'లాక్' చేయలేరు

రైట్ టు మ్యాచ్ (ఆర్టీఎమ్) కార్డుతో తమ ఆటగాడిని వెనక్కి తీసుకోవాలనుకునే ఫ్రాంచైజీలకు సవరించిన నిబంధన ఇబ్బందిపెట్టనుంది. ఏదైనా ఫ్రాంచైజీ ఆటగాడిని కొనుగోలు చేస్తే ఆర్టీఎమ్‌తో పాత ఫ్రాంచైజీ దక్కించుకునే వీలుండేది. కానీ ఇప్పుడు ఆర్టీఎమ్‌తో ఆ ఆటగాడిని 'లాక్' చేయడం కుదరదు. అంటే ఉదాహరణకు రిషభ్ పంత్ వేలంలో రూ. 20 కోట్లు పలికితే ఢిల్లీ ఆర్టీఎమ్ కార్డ్‌తో దక్కించుకోలేదు. ఆ మొత్తంపై పెంచేందుకు, వేలంపాట పొడిగించేందుకు మిగతా ఫ్రాంచైజీలకు అవకాశముంటుంది. దీంతో రూ. 20 కోట్ల వద్ద అన్‌లాక్ అయి రూ. 25 కోట్ల వరకు వెళ్లిపోయే చాన్స్‌వుంది.




సిరాజ్



అర్ష్‌దీప్



వార్నర్



స్టార్క్

అర్ష్‌దీప్ అ'ధర'హో ఖాయం

అంతర్జాతీయ క్రికెట్‌లో గత మూడు సీజన్లుగా భారత సీమర్ అర్ష్‌దీప్ సింగ్ నిలకడగా రాణిస్తున్నాడు. 96 అంతర్జాతీయ టి20లాడిన అర్ష్‌దీప్ 96 వికెట్లు తీశాడు. ముఖ్యంగా ఈ ఏడాది సఫారీగడ్డపై జరిగిన టి20 ప్రపంచకప్ డెత్ ఓవర్లలో సీనియర్ స్టార్ బుమ్రాకు దీటుగా బౌలింగ్ వేసి దక్షిణాఫ్రికాను కట్టడి చేసిన అతనిపై ఫ్రాంచైజీలు ఎగబడటం ఖాయం. తరచూ పూర్తి జట్టును మారుస్తున్న పంజాబ్ కింగ్స్ వద్దే పెద్ద మొత్తంలో డబ్బులు (రూ.110 కోట్లు) ఉన్నాయి. ఈ నేపథ్యంలో స్టార్‌డమ్‌ను తీసుకొచ్చేందుకు పంత్‌ను, బౌలింగ్ పదును పెంచేందుకు అర్ష్‌దీప్‌ను కొనుగోలు చేసేందుకు ఎక్కువ సానుకూలతలు పంజాబ్‌కే ఉన్నాయి.

బట్లర్ వైపు ఆర్సీబీ చూపు

పంజాబ్ తర్వాత రెండో అధిక పర్సు రూ. 83 కోట్లు కలిగివున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) డాషింగ్ ఓపెనర్ జోస్ బట్లర్‌పై రూ. కోట్లు వెచ్చించే అవకాశముంది. రాహుల్, అయ్యర్ సహా ఆల్‌రౌండర్ దీపక్ చహర్ కోసం పోటీపడనుంది. ఢిల్లీ క్యాపిటల్స్ (రూ. 73 కోట్లు), గుజరాత్ టైటాన్స్ (రూ.69 కోట్లు), లక్నో సూపర్‌జెయింట్స్ (రూ.69 కోట్లు), చెన్నై సూపర్‌కింగ్స్ (రూ. 55 కోట్లు), కోల్‌కతా నైట్‌రైడర్స్ (రూ. 51 కోట్లు), ముంబై ఇండియన్స్ (రూ.45 కోట్లు), సన్‌రైజర్స్ హైదరాబాద్ (రూ. 45 కోట్లు), రాజస్తాన్ రాయల్స్ (రూ.41 కోట్లు)లు కూడా అందుబాటులో ఉన్న వనరులతో మేటి ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి.



పంత్

మోహన్ బగాన్ గెలుపు



కోల్‌కతా: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) ఫుట్‌బాల్ టోర్నీలో మోహన్ బగాన్ సూపర్ జెయింట్ జట్టు 3–0తో జంషెడ్‌పూర్ ఎఫ్‌సీపై ఘనవిజయం సాధించింది. టామ్ ఆల్‌డ్రెడ్ (15వ ని.), లిస్టన్ కొలాకొ (45+2వ ని.), జేమి మెక్‌లారెన్ (75వ ని.) తలా ఒక గోల్ చేశారు. తాజా విజయంతో మోహన్ బగాన్ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. 8 మ్యాచ్‌లాడిన ఈ జట్టు ఐదింట గెలుపొంది ఒక మ్యాచ్‌లో ఓడింది. 2 మ్యాచ్‌ల్ని డ్రా చేసుకుంది. మరో మ్యాచ్‌లో నార్త్‌ఈస్ట్ యునైటెడ్ జట్టు 2–1తో పంజాబ్ ఎఫ్‌సీపై గెలుపొందింది. నార్త్ ఈస్ట్ జట్టులో గులెర్మో ఫెర్నాండెజ్ (15వ ని.), నెస్టర్ అల్బియాక్ (18వ ని.) చెరో గోల్ చేశారు. పంజాబ్ తరఫున ఇవాన్ నొవొసెలెక్ (88వ ని.) గోల్ సాధించాడు.



తిలక్ తడాఖా

టి20ల్లో వరుసగా మూడో సంచరీ

- ముస్తాక్ అలీ ట్రోఫీలో హైదరాబాద్ బోణీ
- మేఘాలయపై 179 పరుగుల తేడాతో గెలుపు

ముంబై: టీమిండియా ప్లేయర్ ఠాకూర్ తిలక్ వర్మ టి20ల్లో నయా చరిత్ర లిఖించాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో రెండు సెంచరీలతో విజృంభించిన ఈ హైదరాబాదీ బ్యాటర్... దేశవాళీ టి20 క్రికెట్ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అదే జోరు కొనసాగిస్తూ భారీ సెంచరీతో కదంతొక్కాడు. తద్వారా టి20ల్లో వరుసగా మూడు సెంచరీలు చేసిన తొలి బ్యాటర్‌గా తిలక్ రికార్డుల్లోకెక్కాడు. గ్రూప్ 'ఎ'లో భాగంగా శనివారం రాజ్‌కోట్ వేదికగా మేఘాలయతో జరిగిన పోరులో హైదరాబాద్ జట్టు 179 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 248 పరుగులు చేసింది. ఈ టోర్నీలో హైదరాబాద్ జట్టుకు ఇదే అత్యధిక స్కోరు. కెప్టెన్ తిలక్ వర్మ (67 బంతుల్లో 151; 14 ఫోర్లు, 10 సిక్సర్లు) భారీ సెంచరీతో చెలరేగాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా చివరి రెండు టి20ల్లో శతకాలు సాధించిన తిలక్... మేఘాలయపై బౌండ్రీల సునామీ సృష్టించాడు. ఈ క్రమంలో టి20ల్లో 150+ పరుగులు చేసిన తొలి భారత పురుష క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (23 బంతుల్లో 55; 4 ఫోర్లు, 5 సిక్సర్లు) అర్ధశతకంతో ఆకట్టుకోగా... రాహుల్ బుద్ధి (30) రాణించాడు. మేఘాలయ బౌలర్లలో డిప్పు సంగ్మా 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం మేఘాలయ 15.1 ఓవర్లలో 69 పరుగులకే ఆలౌటైంది. అర్పిత్ (27) టాప్ స్కోరర్ కాగా... మిగిలిన వాళ్లు విఫలమయ్యారు. హైదరాబాద్ బౌలర్లలో అనికేత్ రెడ్డి 4, తనయ్ త్యాగరాజన్ మూడు వికెట్లు పడగొట్టారు. లీగ్‌లో భాగంగా తదుపరి మ్యాచ్‌లో సోమవారం బెంగాల్‌తో హైదరాబాద్ జట్టు తలపడనుంది.

1 టి20 ఫార్మాట్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సెంచరీలు చేసిన తొలి భారత ఆటగాడిగా తిలక్ వర్మ రికార్డుల్లోకెక్కాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో సెంచూరియన్‌లో జరిగిన రెండో టి20లో అజేయంగా 107 పరుగులు చేసిన తిలక్.. జొహన్నెస్‌బర్గ్ మ్యాచ్‌లో 120 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

1 టి20ల్లో 150+ పరుగులు చేసిన తొలి భారత పురుష క్రికెటర్‌గా తిలక్ రికార్డు నెలకొల్పాడు. 2022 సీనియర్ మహిళల టి20 ట్రోఫీలో నాగాలాండ్ జట్టుకు ప్రాతనిధ్యం వహించిన భారత మహిళా క్రికెటర్ కిరణ్ నవిగెరె... అరుణాచల్ ప్రదేశ్‌పై 162 పరుగులు చేసింది. ఓవరాల్‌గా కిరణ్ నవిగెరె అగ్రస్థానంలో ఉండగా... తిలక్ రెండో స్థానంలో ఉన్నాడు.

శ్రేయస్ సెంచరీ



సాక్షి, హైదరాబాద్: టీమిండియా ప్లేయర్ శ్రేయస్ అయ్యర్ (57 బంతుల్లో 130 నాటౌట్; 11 ఫోర్లు, 10 సిక్సర్లు) భారీ సెంచరీతో ఆకట్టుకోవడంతో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై జట్టు శుభారంభం చేసింది. గ్రూప్ 'ఈ'లో భాగంగా హైదరాబాద్ జింఖానా వేదికగా శనివారం జరిగిన పోరులో ముంబై జట్టు 26 పరుగుల తేడాతో గోవాపై విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ముంబై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 250 పరుగులు చేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అజేయ శతకంతో కదంతొక్కగా... షమ్స్ ములానీ (24 బంతుల్లో 41; 4 ఫోర్లు, 2 సిక్సర్లు), పృథ్వీ షా (33; 5 ఫోర్లు, ఒక సిక్సర్) రాణించారు. కోల్‌కతా నైట్ రైడర్స్ సారథిగా వ్యవహరించిన శ్రేయస్ అయ్యర్‌ను ఆ ఫ్రాంచైజీ వేలానికి వదిలేయగా... ఐపీఎల్–2025 మెగా వేలానికి ముందు ఈ ముంబైకర్ తనలోని విధ్వంసకర బ్యాటర్‌ను మరోసారి పరిచయం చేశాడు. గోవా బౌలింగ్‌ను చీల్చి చెండాడుతూ ఫోర్లు, సిక్సర్లతో విధ్వంసం సృష్టించాడు. గోవా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ 4 ఓవర్లలో 48 పరుగులిచ్చి వికెట్ పడగొట్టలేకపోయాడు. అనంతరం లక్ష్యఛేదనలో గోవా జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 224 పరుగులు చేసింది. సుయాశ్ ప్రభుదేశాయ్ (36 బంతుల్లో 52; 9 ఫోర్లు) అర్ధశతకం సాధించగా... ఇషాన్ గాడెకర్ (16 బంతుల్లో 40; 4 ఫోర్లు, 3 సిక్సర్లు), వికాస్ సింగ్ (21 బంతుల్లో 47 నాటౌట్; 4 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపులు మెరిపించారు. ముంబై బౌలర్లలో రోస్టన్ డియాస్, సుయాన్ష్ షెడ్గె చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

సెమీస్‌లో ఓడిన సాత్విక్–చిరాగ్ జోడీ

చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ



షెన్‌జెన్ (చైనా): భారత అగ్రశ్రేణి డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టిలకు చైనా మాస్టర్స్ సూపర్–750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో సెమీఫైనల్లో చుక్కెదురైంది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత బరిలోకి దిగిన ఈ టోర్నీలో నిలకడైన ఆటతీరు కనబరిచిన ప్రపంచ మాజీ నంబర్‌వన్ భారత ద్వయానికి అనూహ్యంగా అన్‌సీడెడ్ కొరియన్ జంట చేతిలో ఓటమి ఎదురైంది. సాత్విక్–చిరాగ్ జోడీ 18–21, 21–14, 16–21తో జిన్ యంగ్–సియో సంగ్ జె (కొరియా) జంట చేతిలో పరాజయం చవిచూసింది. గంటా 14 నిమిషాల పాటు జరిగిన ఈ పోరులో భారత ద్వయం పైచేయి సాధించినా... కీలకదశలో వరుసగా పాయింట్లు కోల్పోయి మూల్యం చెల్లించుకుంది. తొలి గేమ్‌లో 11–10తో, తర్వాత 15–12తో ఆధిక్యం కనబరిచిన సాత్విక్–చిరాగ్‌లు తర్వాత వెనుకబడి గేమ్‌ను కోల్పోయారు. కానీ రెండో గేమ్‌లో అద్భుతంగా ఆడి ప్రత్యర్థుల్ని ఓడించినప్పటికీ నిర్ణాయక మూడో గేమ్‌లో కొరియన్ జోరు ముందు నిలువలేకపోయారు. గత సీజన్ చైనా మాస్టర్స్ టోర్నీలో ప్రపంచ మాజీ నంబర్‌వన్ డబుల్స్ జోడీ ఫైనల్ చేరి రన్నరప్‌తో తృప్తి పడగా... ఈ సారి సెమీస్‌లోనే కంగుతింది.

పోరాడి ఓడిన తెలుగు టైటాన్స్



నోయిడా: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ సీజన్‌లో జోరు మీదున్న తెలుగు టైటాన్స్ జట్టుకు వరుసగా మూడు విజయాల తర్వాత పరాజయం ఎదురైంది. శనివారం జరిగిన పోరులో తెలుగు టైటాన్స్ 28–31 పాయింట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్ చేతిలో ఓటమి పాలైంది. టైటాన్స్ తరఫున విజయ్ 15 పాయింట్లతో సత్తాచాటగా.. ఆశీష్ నర్వాల్ 7 పాయింట్లు సాధించాడు. గుజరాత్ టైటాన్స్ తరఫున ప్రతీక్ దహియా 11 పాయింట్లతో రాణించాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ 16 రెయిడ్ పాయింట్లు సాధించగా... తెలుగు టైటాన్స్ 21 పాయింట్లు సాధించింది. అయితే ట్యాక్లింగ్‌లో జెయింట్స్ 12 పాయింట్లతో సత్తాచాటగా... టైటాన్స్ 6 పాయింట్లకే పరిమితమై పరాజయం పాలైంది. తాజా సీజన్‌లో 13 మ్యాచ్‌లాడిన తెలుగు టైటాన్స్ 8 విజయాలు, 5 పరాజయాలతో 43 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. గుజరాత్ జెయింట్స్‌కు ఇది మూడో విజయం కాగా... 20 పాయింట్లతో ఆ జట్టు పట్టికలో 11వ స్థానంలో ఉంది. మరో మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 43–30 పాయింట్ల తేడాతో జైపూర్ పింక్ పాంథర్స్‌పై గెలుపొందింది. స్టీలర్స్ తరఫున వినయ్, శివమ్ చెరో 11 పాయింట్లతో కదంతొక్కగా... జైపూర్ తరఫున అర్జున్ దేశ్వాల్ 16 పాయింట్లతో ఒంటరి పోరాటం చేశాడు. హరియాణా స్టీలర్స్ 13 మ్యాచ్‌ల్లో 10 విజయాలు 3 పరాజయాలతో 51 పాయింట్లతో పట్టిక 'టాప్'లో నిలిచింది. లీగ్‌లో భాగంగా ఆదివారం పుణేరి పల్టన్‌తో బెంగాల్ వారియర్స్ (రాత్రి 8 గంటలకు), పట్నా పైరేట్స్‌తో యూపీ యోధాస్ (రాత్రి 9 గంటలకు) తలపడతాయి.

మహారాష్ట్ర ఫలితాలపై కాంగ్రెస్‌లో నిరాశ

- జార్ఖండ్‌లో విజయంతో ఊరట
- కర్ణాటక ఉప ఎన్నికల్లో గెలుపుతో ఉపశమనం
- వయనాడ్‌లో ప్రియాంక విజయం పట్ల సంబరం

కొంత మోదం.. కొంత ఖేదం

మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కొంత నిరాశం, కొంత ఉపశమనం కలిగించాయి. మహారాష్ట్రలో కూటమి పక్షాలతో కలిసి అధికార బీజేపీ కూటమికి ఓటమి రుచి చూపిద్దామన్న కసితో పనిచేసిన కాంగ్రెస్‌కు ఫలితాలు ఊహించని షాక్ ఇచ్చియి. సీట్ల పంపకాల్లో తప్పిదాలు, ఓట్ల బదిలీ జరగకపోవడం, పార్టీ ఇచ్చిన గ్యారంటీలను ప్రజలు పెద్దగా నమ్మకపోవడం ఘోర పరాజయానికి దారితీశాయి. జార్ఖండ్‌లో మాత్రం తన బలాన్ని నిలుపుకోవడం, కూటమి పార్టీతో కలిసి తిరిగి అధికారంలోకి రావడం కాంగ్రెస్‌కు ఊపిరినిచ్చింది. – సాక్షి, న్యూఢిల్లీ


వయనాడ్‌లో గెలిచిన ప్రియాంకా గాంధీని సత్కరిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

మహారాష్ట్రలో ఊహించని దెబ్బ

ఆరు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ అద్భుత ప్రదర్శన కనబరించింది. మొత్తం 48 పార్లమెంట్ స్థానాలకు గానూ 30 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో కాంగ్రెస్ 16.12 శాతం ఓట్లను రాబట్టుకొని 13 స్థానాలను గెలుచుకుంది. మిత్రపక్షాలైన శివసేన (ఉద్ధవ్) 9, ఎన్సీపీ(శరద్ పవార్) 8 స్థానాలు దక్కించుకున్నాయి. కానీ, అసెంబ్లీ ఎన్నికలకు వచ్చేసరికి కాంగ్రెస్ కేవలం 15 సీట్లకే పరిమితమైంది. తన ఓట్ల శాతాన్ని సైతం కోల్పోయి కేవలం 12 శాతం ఓట్లకు పరిమితమైంది. 2019 ఎన్నికల్లో 147 సీట్లలో పోటీ చేసి 44 సీట్లు రాబట్టుకున్న కాంగ్రెస్ ప్రస్తుత ఎన్నికల్లో 101 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ తన పేలవ ప్రదర్శనతో 15 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీనికి ప్రధాన కారణం తమకు బలమైన ఓటు బ్యాంకు కలిగిన ఉన్న నియోజకవర్గాలను మిత్రపక్షాలకు వదిలేయడమేనని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. మిత్రపక్షాలకు కేటాయించిన స్థానాలపై కాంగ్రెస్ ఎన్నికల కమిటీ భేటీలో అగ్రనేత రాహుల్‌గాంధీ సైతం అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ విజయావకాశాలను, సీట్లను తగ్గించేలా నియోజకవర్గాల ఎంపిక జరిగిందని ఆరోపించారు. దీనికి తోడు 75 స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ ముఖాముఖి పోటీపడ్డాయి. ఆయా స్థానాల్లో 65కి పైగా స్థానాలను బీజేపీ గెలుచుకుంది. హిందువుల ఓట్ల ప్రాబల్యంతోపాటు గరిష్ఠ సంఖ్యలో మరాఠాలు బీజేపీకి జైకొట్టడంతో కాంగ్రెస్‌కు పరాజయం ఎదరయ్యింది.

జార్ఖండ్‌తో దక్కిన పరువు

జార్ఖండ్‌లోనూ ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని ఎగ్జిట్‌పోల్స్ చెప్పినప్పటికీ కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి నెగ్గింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పూర్వవైభవాన్ని నిలబెట్టుకుంది. గత ఎన్నికల్లో 31 స్థానాల్లో పోటీ చేసి 16 సీట్లు గెలిచిన ఆ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో 30 స్థానాల్లో పోటీచేసి 16 స్థానాలు దక్కించుకుంది. జేఎంఎం 41 స్థానాల్లో పోటీ చేసింది. కాంగ్రెస్ నుంచి పూర్తి సహకారం అందడంతో జేఎంఎం గెలుచుకున్న స్థానాలు 30 నుంచి 34కి పెరిగాయి. పొత్తులపై ముందునుంచే అవగాహన ఉండడం, జార్ఖండ్‌లో రాహుల్ గాంధీ విస్తృతంగా పర్యటించడం ఇండియా కూటమికి కలిసొచ్చింది.

ఉప ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు

వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లో 9 స్థానాలకు ఎన్నికలు జరగ్గా, మిత్రపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ 2 స్థానాలు గెలుచుకుంది. ఇక్కడ కాంగ్రెస్ పోటీ చేయలేదు. కాంగ్రెస్ నుంచి సరైన మద్దతు లేకపోవడంతో మరో 2 స్థానాలు గెలిచే అవకాశమున్నా ఎస్పీ తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయింది. పశ్చిమ బెంగాల్‌లో ఉప ఎన్నికలు జరిగిన 6 స్థానాల్లోనూ మిత్రపక్షమైన తృణమూల్ కాంగ్రెస్ గెలిచింది. ఈ ఎన్నికల్లో పొత్తు లేకపోవడంతో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసి ఓటమి చవిచూసింది. పంజాబ్‌లోనూ నాలుగు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీతో పొత్తు లేకపోవడంతో కాంగ్రెస్ ఒక స్థానంలో నెగ్గింది. మూడు స్థానాల్లో ఆప్ గెలుపొందింది. రాజస్తాన్‌లో 7 స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక స్థానంలో విజయం సాధించగా, బీజేపీ, దాని మిత్రపక్షాలు ఆరింటిని గెలుచుకున్నాయి. కర్ణాటకలో 3 స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా, అన్నింటినీ కాంగ్రెస్ సొంతం చేసుకుంది. మరోవైపు వయనాడ్ లోక్‌సభ స్థానం ఉప ఎన్నికలో ప్రియాంక గాంధీ విజయం పట్ల కాంగ్రెస్‌లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

శరద్ పవార్ శకం ముగిసినట్లే!

- ఫలించని మరాఠా యోధుడి చాణక్యం
- అసెంబ్లీ ఎన్నికల్లో 10 స్థానాలకే పరిమితం

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ(శరద్ పవార్) ఘోర పరాజయం పాలైంది. మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)లో భాగస్వామి అయిన ఆ పార్టీ పొత్తులో భాగంగా 86 స్థానాల్లో పోటీ చేసింది. కేవలం 10 స్థానాలు గెలుచుకుంది. ఎన్సీపీ చీలిక వర్గం ఎన్సీపీ(అజిత్‌పవార్) 59 స్థానాల్లో పోటీచేసింది. 41 స్థానాల్లో విజయం సాధించింది. శరద్ పవార్‌కు కంచుకోట అయిన బారామతి అసెంబ్లీ నియోజకవర్గంలో అజిత్ పవార్ జయకేతనం ఎగురవేశారు. ఇక్కడ ఎన్సీపీ(శరద్ పవార్) అభ్యర్థిగా పోటీ చేసిన శరద్ పవార్ మనవడు యుగేంద్ర పవార్ ఓడిపోయాడు. ఐదు నెలల క్రితం ఇదే బారామతి లోక్‌సభ నియోజకవర్గంలో శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే విజయం సాధించారు. అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్‌ను ఆమె ఓడించారు. లోక్‌సభ ఎన్నికల్లో 10 సీట్లలో పోటీ చేసిన శరద్ పవార్ పార్టీ 8 సీట్లు గెలుచుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం చేదు అనుభవం ఎదురైంది.


ఇకపై ఎన్నికలకు దూరం

శరద్ పవార్ సోదరుడి కుమారుడు అజిత్ పవార్ గత ఏడాది జూలైలో ఎన్సీపీని చీల్చారు. బీజేపీ–శివసేన(షిండే) కూటమితో చేతులు కలిపారు. ఉప ముఖ్యమంత్రి దక్కించుకున్నారు. అసలైన ఎన్సీపీ తమదేనంటూ శరద్ పవార్ చేసిన పోరాటం ఫలించలేదు. పార్టీని, పార్టీ గుర్తును కేంద్ర ఎన్నికల సంఘం అజిత్ పవార్‌కే కేటాయించింది. కుట్రదారులను ఓడించాలంటూ శరద్ పవార్ చేసిన విజ్ఞప్తిని మహారాష్ట్ర ప్రజలు మన్నించలేదు. 57 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో శరద్ పవార్ బారామతి అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల నుంచే ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది పదవీ కాలం ముగియనుంది. ఇకపై ఎన్నికల్లో పోటీ చేయబోనని అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటించారు.

కేంద్రంలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను ఏకం చేయడంలో శరద్ పవార్ క్రియాశీలకంగా వ్యవహరించారు. 'ఇండియా'కూటమి ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు. మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ ఏర్పాటులో ఆయనదే కీలక పాత్ర. కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్)ని తమ కూటమిలోకి తీసుకొచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో 48 సీట్లకు గాను ఎంవీఏ ఏకంగా 30 సీట్లు కైవసం చేసుకుంది. అదే ఉత్సాహంతో అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగింది. తగిన ప్రభావం చూపలేక చతికిలపడింది. రాజకీయ దురంధరుడిగా పేరుగాంచిన శరద్ పవార్ చాణక్యం ఈ ఎన్నికల్లో పనిచేయలేదు. 2019 ఎన్నికల్లో 54 సీట్లు గెలుచుకున్న శరద్ పవార్ ఈసారి 10 సీట్లకే పరిమితమయ్యారు.

సోనియాతో విభేదించి కాంగ్రెస్‌తో పొత్తు

1940 డిసెంబర్ 12న మహారాష్ట్రలోని బారామతిలో జన్మించిన శదర్ పవార్ విద్యార్థి దశలోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. మహారాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి యశ్వంతరావు చవాన్ శిష్యుడిగా రాజకీయ పాఠాలు నేర్చుకున్నారు. కాంగ్రెస్‌లో అంచెలంచెలుగా ఎదిగారు. 1967లో 27 ఏళ్ల వయసులోనే తొలిసారి బారామతి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1978లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం కూలిపోవడంతో తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి జనతా పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. పవార్ ప్రభుత్వం ఎక్కువ రోజులు కొనసాగలేదు. 1986లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. మొత్తం నాలుగు సార్లు ముఖ్యమంత్రి, రెండు సార్లు కేంద్ర మంత్రిగా పనిచేశారు. కీలకమైన రక్షణ, వ్యవసాయ శాఖలు ఆయన లభించాయి. కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ విదేశీయురాలు అని విమర్శిస్తూ 1999లో కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ)ని స్థాపించారు. తర్వాత అదే కాంగ్రెస్‌తో కలిసి మహారాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్–ఎన్సీపీ ప్రభుత్వం 15 ఏళ్ల పాటు అధికారంలోకి కొనసాగింది. తాజా ఎన్నికల్లో శరద్ పవార్ దారుణ పరాజయం మూటగట్టుకున్నారు. మహారాష్ట్ర రాజకీయాల్లో శరద్ పవార్ శకం ఇక ముగిసినట్లేనని విశ్లేషకులు అభిప్రాయడుతున్నారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

ఉద్ధవ్‌కు ఎదురుదెబ్బ

- వికటించిన సెక్యులర్ ప్రయోగం
- కాంగ్రెస్, ఎన్సీపీ(శరద్ పవార్)తో పొత్తు పెట్టుకోవడంతో నష్టం

ముంబై: హిందుత్వ ఫైర్‌బ్రాండ్ బాల్ ఠాక్రే కుమారుడైన ఉద్ధవ్ ఠాక్రే అదే హిందుత్వకు దూరమై, అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. మహారాష్ట్రలో సరిగ్గా ఐదేళ్ల క్రితం బీజేపీతో జట్టు కట్టి, ముఖ్యమంత్రి కూడా అయిన ఉద్ధవ్ ఇప్పుడు మళ్లీ ప్రతిపక్ష పాత్ర పోషించడానికి సిద్ధమవుతున్నారు. మహా వికాసఅఘాడీ పేరిట చేసిన సెక్యులర్ ప్రయోగం ప్రయోజనం చేకూర్చలేదు. శివసేన సిద్ధాంతానికి సరిపడని కాంగ్రెస్, ఎన్సీపీ(శరద్ పవార్)తో కలిసి కూటమి కట్టడం ఉద్ధవ్‌కు నష్టం చేకూర్చింది. కూటమి పొత్తులో భాగంగా 95 సీట్లలో పోటీకి దిగిన శివసేన(ఉద్ధవ్) 20 సీట్లు మాత్రమే సాధించగలిగింది. ఉద్ధవ్ రాజకీయ భవితవ్యంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి.

సమాధానం చెప్పాల్సిందే

శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ బాల్ ఠాక్రే వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన ఉద్ధవ్ తొలుత సొంత పార్టీ నేతల నుంచే తీవ్రమైన పోటీని ఎదుర్కొన్నారు. సీనియర్ నేత నారాయణ రాణేతో పాటు వరుసకు సోదరుడయ్యే రాజ్ ఠాక్రే నుంచి సవాళ్లు ఎదురయ్యాయి. అయినప్పటికీ తండ్రి అండతో నిలదొక్కుకున్నారు. బీజేపీతో దశబ్దాలుగా కొనసాగుతున్న పొత్తు శివసేనకు లాభించింది. 2019 ఎన్నికల్లో బీజేపీ–శివసేన కూటమి నెగ్గింది. ఉద్ధవ్‌ను ముఖ్యమంత్రి పదవి వరించింది. కోవిడ్–19 మహమ్మారి ఉధృతి సమయంలో ఉద్ధవ్ అందించిన సేవలు ప్రశంసలందుకున్నాయి. సీఎం అయిన కొన్నాళ్లకే ఉద్ధవ్‌పై సొంత పార్టీలో అసంతృప్తి బయలుదేరింది. శివసేనలో ఒక వర్గం నేతలు తిరుగుబాటు జెండా ఎగురవేశారు. 2022 జూన్‌లో శివసేనను ఏక్‌నాథ్ షిండే చీల్చేశారు. ఉద్ధవ్ ప్రభుత్వం కూలిపోయింది. మరోదారి లేక ఉద్ధవ్ ఠాక్రే కాంగ్రెస్, ఎన్సీపీ(శరద్ పవార్)తో పొత్తు పెట్టుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పొత్తు పనిచేయలేదు. అసలైన శివసేన తమదేనని ఏక్‌నాథ్ షిండే శనివారం ఫలితాల తర్వాత ప్రకటించారు. ఉద్ధవ్‌ఠాక్రే వయసు64 ఏళ్లు. పార్టీలో అరకొరగా మిగిలిన నేతలను, కార్యకర్తలను ఆయన ముందుకు నడిపించగలరా? పార్టీని సజీవంగా ఉంచగలరా? అనేదానిపై చర్చ మొదలైంది. శివసేన పార్టీ, ఆ పార్టీ గుర్తు ఇప్పటికే ఏక్‌నాథ్ షిండే వర్గానికి దక్కాయి. వాటిని తిరిగి సాధించుకోవడం అనుకున్నంత సులభం కాదు.

అధ్యక్షుడినే చంపేయిస్తా

- నా ప్రాణాలను హాని జరిగితే ఎవ్వరినీ వదలను
- అధ్యక్షుడి భార్యను, దిగువసభ స్పీకర్‌నూ అంతం చేస్తా
- ఫిలిప్పీన్స్ ఉపాధ్యక్షురాలి సంచలన ప్రకటన

మనీలా: ఆగ్నేయాసియా దేశం ఫిలిప్పీన్స్‌లో రెండు శక్తివంత రాజకీయ కుటుంబాల మధ్య మళ్లీ అగ్గి రాజుకుంటోంది. ఈ కుటుంబాల మధ్య పాత వైరం మరోసారి బట్టబయలైంది. తన ప్రాణానికి ముప్పు వాటిల్లితే ఫిలిప్పీన్స్ దేశాధ్యక్షుడు ఫెర్డినాడ్ మార్కోస్ జూనియర్‌ను చంపేస్తానని ఉపాధ్యక్షురాలు సారా డ్యుటెర్టే బహిరంగ ప్రకటన చేసి దేశ వ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టించారు. సారా డ్యుటెర్టే తండ్రి రోడ్రిగో డ్యుటెర్టేకు, ఫెర్డినాడ్ తండ్రి మార్కోస్ సీనియర్‌కు మధ్య చాన్నాళ్ల క్రితం బద్ధశత్రుత్వం ఉన్న విషయం తెల్సిందే. ఫెర్డినాడ్ జూనియర్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా రాజీనామాచేసినప్పటికీ సారా ఇంకా దేశ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఇటీవలికాలంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులకు అస్సలు పొసగట్లేదు. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున సారా ఆన్‌లైన్‌లో మీడియాసమావేశంలో మాట్లాడారు. ''నా యోగక్షేమాల గురించి ఎవరికీ ఎలాంటి భయాలు అక్కర్లేదు. అయితే మీకో విషయం చెప్తా. ఇటీవల నేను ఒక కాంట్రాక్ట్ కిల్లర్‌తో మాట్లాడా. నా ప్రాణాలను హాని ఉండి, నన్ను ఎవరైనా చంపేస్తే వెంటనే దేశాధ్యక్షుడు ఫెర్డినాడ్, ఆయన భార్య లిజా అరనేటా, పార్లమెంట్‌లో ప్రతినిధుల సభ స్పీకర్ మార్టిన్ రోమాల్డేజ్‌ను చంపేసెయ్. ప్రాణాలు పోయాయని నిర్ధారించుకునేదాకా దాడిచెయ్ అని చెప్పా. అందుకే తను సరేనన్నాడు. ఇది సరదాకి చెప్పట్లేను. ఇది జోక్ కానేకాదు''అని సారా చెప్పారు. అధ్యక్షుడిని అంతం చేయాలని కాంట్రాక్ట్ కిల్లర్‌తో మాట్లాడినట్లు స్వయంగా ఉపాధ్యక్షురాలే ప్రకటన చేయడంతో అధ్యక్షుడి కమ్యూనికేషన్స్ కార్యాలయం అప్రమత్తమైంది. ''అధ్యక్షుని ప్రాణాలకు ఇంతటి హాని పొంచి ఉందని తెలిశాక భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నాం. రక్షణ బాధ్యతలను అధ్యక్షుడి రక్షణ దళాలకు అప్పజెప్తున్నాం. సారా వ్యాఖ్యలపై తగు చర్యలకు సిద్ధమవుతున్నాం''అని కార్యనిర్వాహక కార్యదర్శి లూకాస్ బెర్సామిన్ చెప్పారు. 2022 మేలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా మార్కోస్, ఉపాధ్యక్షురాలిగా సారా పోటీచేసి ఘన విజయం సాధించిన విషయం తెల్సిందే. వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా ఆధిపత్య ధోరణులు, తదితర అంతర్జాతీయ, దేశీయ అంశాల్లో ఇద్దరు నేతల మధ్య ఇటీవలికాలంలో తీవ్ర బేధాభిప్రాయాలొచ్చాయి. ఈమధ్య ఓసారి అధ్యక్షుడి తలను నరుకుతున్నట్లు ఆలోచనలొస్తున్నాయని సారా వ్యాఖ్యానించారు. ''అధ్యక్షుడు అవినీతిలో కూరుకుపోయారు. పరిపాలించే సత్తా లేదు. అబద్ధాలకోరు. మా కుటుంబాన్ని రాజకీయంగా బలహీనపరచాలని కుట్ర పన్నుతున్నారు''అని సారా ఆరోపించారు. సారా తండ్రి రోడ్రిగో డ్యుటెర్టో ఫిలిప్పీన్స్‌లో కరడుగట్టిన రాజకీయనేతగా పేరొందారు. దేశంలో మాదకద్రవ్యాల ముఠాలపై ఉక్కుపాదం మోపారు. దావో సిటీ మేయర్‌గా, ఆతర్వాత దేశాధ్యక్షుడిగా తన పరిపాలనాకాలంలో 'డెత్ స్క్వాడ్'పేరిట వేలాది మంది డ్రగ్స్‌ముఠా సభ్యులను అంతమొందించారు. ఆనాడు దేశాధ్యక్షుడిగా ఉంటూ మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఆయన అంతర్జాతీయ న్యాయస్థానంలో కేసు విచారణను ఎదుర్కొంటున్నారు. సారా ప్రకటనపై దేశ సైన్యాధ్యక్షుడు జనరల్ రోమియో బ్రేవ్‌నర్ ఒక ప్రకటన విడుదలచేశారు. ''లక్షన్నరకుపైబడిన దేశ సైనికులు ఎల్లప్పుడూ పక్షపాతరహితంగా పనిచేస్తారు. ప్రజాస్వామ్యయుత రాజ్యాంగబద్ధ సంస్థలు, పౌరవ్యవస్థల ఆదేశాలను శిరసావహిస్తారు''అని అన్నారు.


ఉపాధ్యక్షురాలు సారా డ్యుటెర్టే


అధ్యక్షుడు మార్కోస్

కుటుంబ రాజకీయాలకు చెక్..!

జేడీఎస్ అధిపతి దేవెగౌడకు చుక్కెదురు

సాక్షి బెంగళూరు: కర్ణాటక రాష్ట్రంలోని మూడు విధానసభ నియోజకవర్గాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో మూడు చోట్ల కాంగ్రెస్ పార్టీ విజయభేరీ మోగించింది. బీజేపీ, జేడీఎస్ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమికి ఘోర పరాజయం ఎదురైంది. అయితే ఉప ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే కుటుంబ రాజకీయాలకు కన్నడిగులు చెక్ పెట్టినట్లు అర్థం అవుతోంది. చెన్నపట్టణ, శిగ్గావి నియోజకవర్గాల్లో కుటుంబ రాజకీయాల నుంచి వచ్చిన అభ్యర్థులను ఓటర్లు తిరస్కరించారు. ఒక్క సండూరులో మాత్రమే ఈ.తుకారాం సతీమణి అన్నపూర్ణకు గెలుపు వరించింది. బీజేపీ అభ్యర్థి బంగారు హనుమంతప్పపై ఈమె గెలిచారు. చెన్నపట్టణలో కేంద్ర మంత్రి, జేడీ(ఎస్)చీఫ్ హెచ్‌డీ కుమారస్వామి కుమారుడు నిఖిల్ కుమారస్వామి, శిగ్గావిలో మాజీ ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై కుమారుడు భరత్ బొమ్మై ఓటమి పాలయ్యారు. హెచ్‌డీ కుమారస్వామి, డీసీఎం డీకే శివకుమార్‌ల ప్రతిష్టాత్మక పోటీగా నిలిచిన చెన్నపట్టణ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థిగా బరిలో నిలిచిన నిఖిల్ కుమారస్వామి ఓడిపోవడం ద్వారా ప్రత్యక్ష ఎన్నికల్లో హ్యాట్రిక్ ఓటమిని సాధించినట్లు అయింది. ఇక్కడ బీజేపీ నుంచి ఎన్నికల ముందు టికెట్ దక్కక కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సీనియర్ నేత సీపీ యోగేశ్వర విజయం సాధించారు. జేడీఎస్ పార్టీ కంచుకోట అయిన రామనగర జిల్లా నాలుగు నియోజకవర్గాల్లో ఒకటైన చెన్నపట్టణను కోల్పోవడం ఎన్డీఏను తీవ్రంగా నిరాశ పరిచింది. 2023 విధానసభ ఎన్నికల్లోనూ రామనగర నుంచి పోటీ చేసిన నిఖిల్ ఓడిపోయారు. అలాగే 2019 లోకసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి, సీనియర్ నటి సుమలతా అంబరీశ్ చేతిలో కూడా నిఖిల్ పరాజయం పొందారు. తాజాగా చెన్నపట్టణలో కూడా ఓటమి పలకరించింది. హేమాహేమీలు ఇక్కడ నిఖిల్ తరపున ప్రచారం చేపట్టారు. అయినప్పటికీ సత్ఫలితాన్ని పొందలేకపోయారు. అయితే శిగ్గావిలో తొలిసారి అదృష్టాన్ని పరీక్షించుకున్న మాజీ సీఎం బసవరాజు బొమ్మై కుమారుడు, బీజేపీ అభ్యర్థి భరత్ బొమ్మైకు నిరాశే ఎదురైంది. ఎన్నికల తొలినాళ్లలో తన కుమారుడికి టికెట్ వద్దని చెప్పిన బసవరాజు బొమ్మై ఆ తర్వాత చివరి నిమిషంలో మనసు మార్చుకుని టికెట్ ఇప్పించుకున్నారు. ఆలస్యంగా బరిలో దిగడం, ప్రచారానికి తక్కువ సమయం ఉండటంతో ఎక్కువమంది ఓటర్లను చేరుకోలేకపోయారు. దీంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం భరత్‌కు కష్టంగా మారింది. భరత్ ఓటమికి ఇది కూడా ఒక కారణమే. కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్ అహ్మద్‌ఖాన్ 13వేల ఓట్ల మెజారిటీతో భరత్‌పై గెలిచారు.

బీజేపీ 'మహా' షో వెనక...

మహాయుతి విజయానికి కారణాలెన్నో

ఐదు నెలల కిందటి ముచ్చట. గత మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో బీజేపీకి తేరుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. 48 సీట్లకు ఆ పార్టీ సారథ్యంలోని అధికార మహాయుతి సంకీర్ణానికి దక్కింది కేవలం 17. అధికారం కోసం పుట్టుకొచ్చిన అవకాశవాద కూటమి అంటూ అసలే ఇంటాబయటా విమర్శలు. పైపెచ్చు శివసేన, ఎన్సీపీలను చీల్చిందంటూ బీజేపీకి అంటిన మరక. కాంగ్రెస్ సారథ్యంలోని ఎంవీఏకు ఏకంగా 30 లోక్‌సభ స్థానాలు. ప్రభుత్వ వ్యతిరేకత. రైతులతో పాటు పలు వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నేపథ్యంలో విపక్ష ఎంవీఏ కూటమి జైత్రయాత్ర అసెంబ్లీ ఎన్నికల్లో కొనసాగడం ఖాయమని, అధికార కూటమి పుట్టి మునగడం ఖాయమని జోరుగా విశ్లేషణలు. ఇన్ని ప్రతికూలతలను అధిగమిస్తూ బీజేపీ దుమ్ము రేపింది. దేశ రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా మరోసారి రుజువు చేసుకోవడమే గాక అతి కీలకమైన పెద్ద రాష్ట్రంలోపై పూర్తిగా పట్టు సాధించడంలో కూడా కాషాయ పార్టీ విజయవంతమైంది. ఐదంటే ఐదు నెలల్లో మహారాష్ట్ర ప్రజల తీర్పులో ఇంతటి మార్పు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది! ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా మెజారిటీ సాధించలేక చతికిలపడ్డ బీజేపీ మహారాష్ట్రలో మరీ పేలవ ప్రదర్శనే చేసింది. 28 చోట్ల పోటీ చేసి 9 స్థానాలే గెలిచింది. 2019తో పోలిస్తే ఏకంగా 14 సీట్లు కోల్పోయింది. కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేన, శరద్ పవార్ ఎన్సీపీలతో కూడిన మహా వికాస్ అఘాడీ కూటమి మొత్తం 48 లోక్‌సభ స్థానాల్లో ఏకంగా 30 సీట్లు కైవసం చేసుకుంది. అధికారం కోసం శివసేన, ఎన్సీపీలను చీలిచ్చినందుకు రాష్ట్ర ప్రజలు బీజేపీకి ఇలా గట్టి గుణపాఠం చెప్పారంటూ కాంగ్రెస్ తదితర విపక్షాలన్నీ ఎద్దేవా చేశాయి. ఈ నేపథ్యంలో తాజా అసెంబ్లీ ఎన్నికలు బీజేపీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. సంకీర్ణ భాగస్వాములైన షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీలతో కలిసికట్టుగా తిరుగులేని ప్రదర్శన చేసి తీరాల్సిన అనివార్యతను పార్టీ ఎదుర్కొంది. కనీవినీ ఎరగనంతటి ఘనవిజయంతో ఈ కఠిన పరీక్షలో నెగ్గిన తీరు పరిశీలకులనే అబ్బురపరుస్తోంది. తరచి చూస్తే మహాయుతి సాధించిన అద్భుత ఫలితాలకు దోహదపడ్డ కారణాలెన్నో...

మహిళల ఓట్లు

లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో వచ్చిన వ్యతిరేక ఫలితాలకు కారణాలను బీజేపీ విశ్లేషించుకుని సకాలంలో దిద్దుబాటు చర్యలు చేపట్టింది. కూటమి పక్షాలను కలుపుకుని పోతూనే ఎక్కడికక్కడ స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించింది. లోక్‌సభ ఫలితాల నుంచి పాఠాలు నేర్చుకున్నామని, వాటిని తూచా తప్పకుండా అమలు చేయడమే ఇంతటి విజయానికి కారణమని ఎన్సీపీ చీఫ్, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చేసిన వ్యాఖ్యలు దీనికి అద్దం పడుతున్నాయి. ఎప్పట్లాగే ఈసారి కూడా రాష్ట్రంలో మహిళల ఓటింగ్ శాతం హెచ్చుగా నమోదైంది. దాంతో మహిళలకు, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలకు కూటమి బాగా ప్రాధాన్యమిచ్చింది. ముఖ్యంగా ఆర్థికంగా వెనకబడ్డ వర్గాల్లోని 18–60 ఏళ్ల మధ్య వయసు మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం అందిస్తూ ఇటీవలి బడ్జెట్లో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి మఝీ లడ్కీ బెహన్ పథకం సూపర్‌హిట్‌గా నిలిచింది. దీనితో ఏకంగా 2.35 కోట్ల మందికి లబ్ధి కలిగింది. నాటినుంచే వాతావరణం బీజేపీ కూటమికి అనుకూలంగా మారడం మొదలైంది. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఘనవిజయానికి ప్రధాన కారణమైన ఈ పథకం మహారాష్ట్రలోనూ పని చేసింది. ఈసారి గెలిస్తే ఆ మొత్తాన్ని రూ.2,100కు పెంచుతామని ప్రకటించడం అధికార కూటమికి మరింత కలిసొచ్చింది. తామొస్తే మహిళలకు నెలకు ఏకంగా రూ.3,000 ఇస్తామన్న ఎంవీఏ ప్రకటనను ప్రజలు పెద్దగా నమ్మలేదు. కర్నాటక వంటి రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం వంటి ఎన్నికల హామీలకు కాంగ్రెస్ కత్తెర వేయనుందన్న వార్తలు కూడా ఇందుకు కొంతవరకు కారణమని చెబుతున్నారు.



- లోక్‌సభతో పోలిస్తే ఈ ఎన్నికల్లో ఏకంగా 70 లక్షల ఓట్లు అదనంగా పోలయ్యాయి.
- వీటిలో 43 లక్షలు మహిళల ఓట్లే! వాటిలో అత్యధిక ఓట్లు మహాయుతికే పడ్డట్టు స్పష్టమవుతోంది.

నిలబెట్టిన నినాదాలు

హిందూత్వ భావజాలంతో కూడిన దూకుడైన నినాదాలు ఈ ఎన్నికల్లో ఓటర్లపై గట్టిగా ప్రభావం చూపాయి. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ 'కటేంగే తో బటేంగే', మోదీ ఇచ్చిన 'ఏక్ హై తో సేఫ్ హై'నినాదాలు రాష్ట్రమంతటా మార్మోగాయి. ముస్లిం ఓటర్లు ఎంవీఏ వైపు సంఘటితం అవుతున్నారన్న సంకేతాలతో ప్రచారం చివరి దశలో ఈ నినాదాల జోరును బీజేపీ మరింత పెంచింది. బీజేపీ 'ఓట్ జిహాద్'కు పాల్పడుతోందంటూ విపక్షాలు దుయ్యబడితే ఆ విమర్శలను కూడా తమకు అనుకూలంగా మలచుకుంది. వాటికి కౌంటర్‌గా రాష్ట్ర బీజేపీ అగ్ర నేత, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఇచ్చిన 'ఓట్ల ధర్మయుద్ధం'వంటి నినాదాలు కూడా గట్టిగానే పేలాయి.

ఓటు బదిలీ - పోల్ మేనేజ్‌మెంట్

గ్రామ, బూత్ స్థాయి దాకా బీజేపీ కూటమి ఎక్కడికక్కడ సమర్థంగా పోల్ మేనేజ్‌మెంట్ నిర్వహించింది. దీనికి తోడు మహాయుతి కూటమి పార్టీల మధ్య ఓట్ల బదిలీ విజయవంతంగా జరిగింది. ఎంవీఏ కూటమి పార్టీలు ఈ విషయంలో దారుణంగా విఫలమయ్యాయి. లోక్‌సభ ఎన్నికల్లో బాగా కలిసొచ్చిన కులగణన కార్డు ఈసారి అంతగా పని చేయకపోవడానికి మహాయుతి పార్టీల మధ్య జరిగిన ఓట్ల బదిలీ ప్రధాన కారణంగా నిలిచింది.

హిందూత్వ - ఆరెస్సెస్ దన్ను

సర్వం మోదీమయంగా వ్యవహరిస్తున్న బీజేపీ తీరుపై దాని మాతృ సంస్థ ఆరెస్సెస్ తీవ్ర అసంతృప్తితో ఉందని, అందుకే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీతో అంటీముట్టనట్టుగా వ్యవహరించిందని వార్తలు రావడం తెలిసిందే. యూపీ వంటి కీలక రాష్ట్రాల్లో ఇది బీజేపీకి చాలా నష్టం చేసింది. మహారాష్ట్రలో అలా జరగకుండా పార్టీ ముందునుంచే జాగ్రత్త పడింది. దానికి తోడు ఈ ఎన్నికలను రాష్ట్రంలో బీజేపీకి చావో రేవో తరహా పోరాటంగా భావించి ఆరెస్సెస్ కూడా అన్నివిధాలా దన్నుగా నిలిచింది. రెండూ కలిసి హిందూత్వ భావజాలాన్ని రాష్ట్రంలో మూలమూలలకూ తీసుకెళ్లాయి. ఇందుకు సోషల్ మీడియాను కూడా విస్తృతంగా ఉపయోగించుకున్నాయి. ఈ విజయం తాలూకు ఘనతలో సింహభాగం ఆరెస్సెస్ కార్యకర్తలదేనన్న సీనియర్ జర్నలిస్టు ప్రకాశ్ అకోల్కర్ వ్యాఖ్యలే ఆ సంస్థ పోషించిన పాత్రకు నిదర్శనం.

– సాక్షి, నేషనల్ డెస్క్

తెలంగాణలో 'కొలనుపాక' దేనికి ప్రసిద్ధి?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

కాకతీయుల అనంతర రాజ్యాలు

ముసునూరి వంశం:

కాకతీయుల పతనం తర్వాత అరాచక పరిస్థితుల నుంచి త్రిలింగ దేశాన్ని రక్షించడానికి ముసునూరి ప్రోలయ నాయకుడు, అతడి తమ్ముడి కుమారుడైన ముసునూరి కాపయ నాయకుడు నాయకత్వం వహించారు.

ముసునూరి ప్రోలయ నాయకుడు (క్రీ.శ. 1325–1332):

ముసునూరి వంశస్థుల తొలి చరిత్ర గురించి అంతగా ఆధారాలు లభించడం లేదు. వీరు కమ్మ వర్గానికి చెందినవారని అత్యధిక మంది చరిత్రకారుల అభిప్రాయం. వీరి వంశకర్త పోతన నాయకుడు. అతడికి పోచ, దేవ, కాయ అనే ముగ్గురు కుమారులు. వేంగి విషయానికి (మండలానికి) నాయకుడైన పోచ నాయకుని కుమారుడు ప్రోలయ నాయకుడు. ఇతడు అతి పరాక్రమశాలి. గోదావరి తీరంలో మన్యప్రాంతమైన 'రేకపల్లి దుర్గం' ఇతడి కార్యక్రమాలకు ముఖ్య కేంద్రం. విదేశీయుల దాడులను ఎదుర్కోవడానికి కాకతీయ ప్రతాపరుద్రుడి కాలంలో 75 మంది నాయంకర్ల సంతతికి చెందినవారు కృషి చేశారు. వీరిలో ప్రధానంగా అద్దంకి వేమారెడ్డి, రేచర్ల సింగమనాయుడు, కొప్పుల వెలమ ప్రోలయ నాయకుడు, ముసునూరి కాపయ నాయకుడు తదితరులు ఉన్నారు. వీరందరూ మహమ్మదీయులకు వ్యతిరేకంగా ప్రోలయ నాయకుడు చేసిన పోరాటానికి సహకారం అందించారు. ప్రోలయ నాయకుడు 'రేకపల్లి దుర్గాన్ని' రాజధానిగా చేసుకొని కోస్తాంధ్ర, త్రిలింగ మండలాల్లో మహమ్మదీయుల పాలన నుంచి తెలుగువారికి విముక్తి కల్పించాడు. అందువల్ల ప్రోలయనాయకుడికి 'అవక్రవిక్రమ యశస్యంభావ్య బాహార్గలుడు' అనే బిరుదు ఉన్నట్లు కాపయ నాయకుడు వేయించిన పోలవరం శాసనం వివరిస్తోంది. దుర్గాలన్నింటిని తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. త్రిలింగ దేశాన్ని సముద్ధరించాడు.

ముసునూరి కాపయ నాయకుడు (క్రీ.శ.1332–1368):

ప్రోలయ నాయకుడి మరణానంతరం అతడి తమ్ముడి కుమారుడు కాపయ నాయ కుడు క్రీ.శ.1332లో యుద్ధానికి నాయకత్వం వహించాడు. కర్ణాటక హోయసాల పాలకుడైన మూడో వీరభల్లాలుడి సహాయంతో మహమ్మదీయుల ఆధీనంలో ఉన్న ఓరుగల్లు దుర్గాన్ని చేజిక్కించుకున్నాడు. దీని పాలకుడైన మాలిక్ మక్బుల్ యుద్ధం నుంచి పారిపోయాడు. కాపయ నాయకుడు క్రీ.శ. 1337లో ఓరుగల్లును ఆక్రమించాడు. తెలంగాణలోని మెదక్ సీమ, ఇందూరు (నిజామాబాద్)లోని కౌలాస కోట, నల్గొండ, పానగల్లు, దేవరకొండ, భువనగిరి ప్రాంతాలతో పాటు కృష్ణా, గోదావరి ప్రదేశాలను కూడా ఇతడు తన రాజ్యంలో కలుపుకున్నాడు. ఇతడిని 'అరుమనగంటి పురవరాధీశ్వరుడు' అని గణపేశ్వర శాసనంలో పేర్కొన్నారు. ఈ శాసనం ఇతడిని సమస్త రాజాశ్రయుడని, సమస్త జనపరివృతాలంకృతుడని కూడా వర్ణించింది. అరుమనగల్లే కాలక్రమంలో 'ఆమనగల్లు'గా వ్యవహారంలోకి వచ్చింది. కాపయ నాయకుడిని కలువచేరు శాసనంలో కాపావనీశ్వరుడిగా, పిల్లలమర్రి శాసనంలో ఆంధ్ర దేశాధీశ్వరుడిగా, ముమ్మిడినాయకుడి ఆర్యావటి శాసనంలో ప్రఖ్యాతాంధ్ర సురత్రాణుడిగా వర్ణించారు. ఆంధ్రదేశాన్ని రాజకీయంగా ఐక్యం చేసిన కాపయ నాయకుడి ఆశలు కొద్దికాలంలోనే భగ్నమయ్యాయి. ఇతడిని ధిక్కరించి అద్దంకిలో ప్రోలయ వేమారెడ్డి, రాచకొండలో రేచర్ల పద్మనాయకులు, కొండవీడులో రెడ్డి రాజులు, పిఠాపురంలో కొప్పుల వెలమలు చిన్న చిన్న స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేశారు. దీంతో ఆంధ్రదేశం మరోసారి ముక్కలైంది.

బహమనీ, విజయనగర రాజ్యాలతో సంబంధాలు:

క్రీ.శ. 1347లో అల్లా ఉద్దీన్ హసన్ గంగూ స్థాపించిన బహమనీ రాజ్యానికి కాపయ నాయకుడు సహాయం చేసినట్టు ఫెరిస్టా రచనల ద్వారా తెలుస్తోంది. ఢిల్లీ సుల్తానులు దండయాత్రలు చేస్తే బహమనీ రాజ్యం తమకు రక్షణగా ఉంటుందనే ఆలోచనతో కాపయ నాయకుడు వారికి సహాయం చేసి ఉండొచ్చని చరిత్రకారుల అభిప్రాయం. అల్లా ఉద్దీన్ హసన్ గంగూ రాజ్య విస్తరణలో భాగంగా ఓరుగల్లుపై దండెత్తి కాపయ నాయకుడిని ఓడించాడు. కాపయ నాయకుడు గత్యంతరం లేక నిజామాబాద్‌లో కౌలస దుర్గాన్ని హసన్ గంగూకు ఇచ్చి సంధి కుదుర్చుకున్నాడు. గంగూ మరణానంతరం (1359) అతడి కుమారుడు మొదటి మహ్మద్‌షా రాజ్యానికి వచ్చాడు. హసన్ గంగూ ఆక్రమించిన తమ భూ భాగాలను తిరిగి అప్పగించాలని విజయనగర రాజులు, కాపయ నాయకుడు మహమ్మద్‌షా ఆస్థానానికి రాయబారం నడిపినట్లు ఫెరిస్టా రచనల ద్వారా తెలుస్తోంది. ఈ రాయబారం విఫలమైనందువల్ల విజయనగర మొదటి బుక్కరాయల సహాయంతో కాపయ నాయకుడి కుమారుడు వినాయకదేవుడు కౌలస కోట (నిజామాబాద్)ను ముట్టడించారు. ఈ యుద్ధంలో బహమనీలు వినాయకదేవుడిని క్రూరంగా వధించారు. దీంతో కాపయనాయకుడు విజయనగర రాజులతో కలిసి బహమనీ రాజ్యాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో ఢిల్లీ సుల్తాన్ ఫిరోజ్‌షా తుగ్లక్ సహాయాన్ని అర్థించారు. దీన్ని ఢిల్లీ సుల్తాన్ తిరస్కరించాడు. దీంతో బహమనీ మహమ్మద్ షా కోపోద్రిక్తుడై ఓరుగల్లుపై దండెత్తాడు. ఈ విధ్వంసకాండ నుంచి ప్రజలను రక్షించడానికి కాపయ నాయకుడు తన ఆధీనంలోని గోల్కొండ కోటను మహ్మద్‌షాకు ఇచ్చి సంధి చేసుకున్నాడు. ఇదే అదనుగా రేచర్ల అనపోతనాయకుడు కాపయ నాయకుడిపై దండెత్తాడు. వీరిద్దరికి భీమవరం వద్ద జరిగిన యుద్ధం(1367–68)లో కాపయ నాయకుడు మరణించాడు.

రాచకొండ–దేవరకొండ వెలమలు (పద్మ నాయకులు)

క్రీ.శ. 1368లో భీమవరం యుద్ధంలో రేచర్ల వెలమ నాయకుడైన అనపోత నాయకుడు ఓరుగల్లును స్వాధీనం చేసుకున్నాడు. రేచర్ల పద్మనాయకుల వంశ చరిత్రను తెలిపే 'వెలుగోటి వారి వంశావళి' గ్రంథం ప్రకారం అనపోత నాయకుడికి ఖడ్గ నారాయణ, గాయ గోవాళ, హిందూ రాయసురత్రాణ లాంటి బిరుదులు ఉన్నట్లు తెలుస్తోంది. ముసునూరి వంశపాలన తెలంగాణాలో అంతమైన తర్వాత రేచర్ల పద్మనాయకులు, కొండవీటి రెడ్డి రాజుల మధ్య కృష్ణా–గోదావరి పరిసర ప్రాంతాలపై ఆధిపత్యం కోసం సుమారు 50 ఏళ్ల భీకర యుద్ధాలు జరిగాయి.

ముసునూరి నాయకుల పాలన తర్వాత రేచర్ల వెలమలు మహమ్మదీయులను ఎదుర్కొని తెలంగాణలో రాజకొండ (రాచకొండ) రాజ్యాన్ని స్థాపించారు. వీరు రాచకొండ, దేవరకొండ రాజధానులుగా త్రిలింగదేశాన్ని పాలించారు. వీరిది రేచర్ల గోత్రం. రాచకొండ నల్గొండ జిల్లాలో, దేవరకొండ మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నాయి. రేచర్ల వంశ మూలపురుషుడు బేతాళరెడ్డి. వీరి జన్మస్థానం పిల్లలమర్రి (ఆమనగల్లు). ఈ వంశంలో సింగమనేడు ప్రసిద్ధుడు. రేచర్ల రుద్రుడు, రేచర్ల ప్రసాదిత్యుడు కాకతీయ గణపతిదేవుడి కాలంలో సైన్యాధిపతులుగా సేవలందించారు. రేచర్ల ప్రసాదిత్యునికి 'కాకతీయ రాజ్యస్థాపనాచార్య' బిరుదు ఉంది.



సింగమనాయకుడు:

రేచర్ల ప్రసాదిత్యుడి మనవడు దాచానేడు ప్రతాపరుద్రునికి సేనానిగా పనిచేశాడు. దాచానేడు కుమారుడు సింగమనాయకుడు. ఇతడు ముసునూరి కాపయ నాయకత్వంలో విదేశీయులను ఎదుర్కొన్నాడు. సింగమనాయుడు అనపోతానాయుడితో కలిసి భీమవరం యుద్ధంలో కాపయనాయకుడిని ఓడించాడు. సింగమనాయకుడు జల్లిపల్లి కోటను ముట్టడించిన సందర్భంలో సోమ వంశ క్షత్రియుల చేతిలో హతమయ్యాడు.

అనపోతానాయకుడు:

సింగమనేని కుమారుడు అనపోతానాయకుడు. ఇతడు రాచకొండ రాజ్య నిర్మాత. తండ్రి మరణానికి కారణమైన జల్లిపల్లి సోమ క్షత్రి యులను ఓడించాడు. రెడ్డి రాజులతో పోరాడి శ్రీశైలం వరకు రాజ్యాన్ని విస్తరించాడు. బహ మనీ సుల్తాన్లతో స్నేహం చేశాడు. 1368లో భీమవరంలో యుద్ధంలో కాపయనాయకుడిని వధించి ఓరుగల్లును ఆక్రమించాడు. ఇతడు భువనగిరి, రాజకొండ, సింగపురాలను జయించాడు. సోదరుడైన మదానాయకుడిని దేవరకొండ పాలకుడిగా నియమించాడు.

కుమార సింగభూపాలుడు:

అనపోతానాయకుడి కుమారుడు సింగభూపాలుడు క్రీ.శ.1383–1399 మధ్య పాలించాడు. కల్యాణదుర్గాన్ని జయించి 'కల్యాణభూపతి' బిరుదు పొందాడు. ఇతని తర్వాత రెండో అనపోతానాయకుడు, మాదానేడు బహమనీ సుల్తాన్లకు సాయం చేశాడు.

ముమ్మడి సింగ భూపాలుడు (క్రీ.శ 1430–1475):

ఇతడు కళింగ గజపతుల సహాయంతో బహమనీ సుల్తాన్లను ఎదిరించాడు. కానీ విజయం సాధించలేకపోయాడు. చివరికి రేచర్ల వెలమలు రాజ్యాన్ని పోగొట్టుకొని విజయనగర రాజులను ఆశ్రయించి, వారి ఆస్థానంలో ఉద్యోగులుగా చేరారు.

రేచర్ల వెలమల సాహిత్య సేవ

సింగభూపాలుడు 'అక్కలపూడి' గ్రామానికి 'ముమ్మిడిసింగవరం'గా పేరు మార్చి ఆయుర్వేద వైద్యుడు పరహితాచార్యుడికి అగ్రహారంగా దానమిచ్చాడు.

కుమార సింగభూపాలునికి 'సర్వజ్ఞ' అనే బిరుదు ఉంది. ఇతడు రచయిత, గొప్ప సాహిత్య పోషకుడు. ఇతడిని రెండో సింగభూపాలుడిగా పిలుస్తారు. రెడ్డి–వెలమ రాజుల మధ్య అనుసంధానకర్తగా మహాకవి శ్రీనాథుడు వ్యవహరించాడు. ఇతడు రేచర్ల సర్వజ్ఞ సింగభూపాలుడి ఆస్థానాన్ని సందర్శించాడు. ఆంధ్రమహాభాగవత రచయిత బమ్మెరపోతన. సింహాసన ద్వాత్రింశక రాసిన కొరవిగోపరాజు, నవనాథ చరిత్ర రాసిన గౌరన లాంటి పండితులు ఈ కాలంవారే. 'అమరకోశానికి' వ్యాఖ్యానం రాసిన బొమ్మకంటి అప్పయామాత్యుడు, 'చమత్కార చంద్రిక' రచయిత విశ్వేశ్వరుడు ఈ కాలం నాటి గొప్ప సంస్కృత కవులు. రేచర్ల పద్మనాయకులు నాయంకర్లుగా కాకతీయుల కాలంలో సేవలందించారు. వీరు గొప్ప వీరులే కాకుండా సాహిత్య పోషకులుగా ఆంధ్ర భాషా సాహిత్యానికి సేవలందించారు.

మాదిరి ప్రశ్నలు

1. ముసునూరి ప్రోలయ నాయకుడి రాజధాని ఏది?
   1) అద్దంకి 2) చందవోలు
   3) రేకపల్లి దుర్గం 4) ఆమనగల్లు
2. తెలంగాణాలో మహమ్మదీయుల దురాగతాలను ఏ శాసనం తెలియజేస్తుంది?
   1) ఆర్యావట శాసనం
   2) అనమకొండ శాసనం
   3) గణపేశ్వర శాసనం
   4) విలస తామ్ర శాసనం
3. తెలుగు దేశాన్ని 'త్రిలింగ దేశమని' ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
   1) భీమసేన జాతకం
   2) శక్తి సంగమ తంత్రం
   3) శెరివణిజ జాతకం
   4) మెగస్తనీస్ ఇండికా
4. తెలంగాణలో 'కొలనుపాక' దేనికి ప్రసిద్ధి?
   1) బౌద్ధ చైత్యగృహం
   2) జైన దేవాలయం
   3) వైష్ణవ దేవాలయం
   4) శైవ దేవాలయం
5. కాకతీయుల'రాజభాష','లాంఛనం' ఏది?
   1) తెలుగు – సింహం
   2) సంస్కృతం – వరాహం
   3) ప్రాకృతం – వృషభం
   4) కన్నడం – చేప
6. 'తలారి' అనేది దేన్ని సూచిస్తుంది?
   1) గ్రామాధికారి 2) కరణం
   3) వ్యాపారి 4) గ్రామ రక్షక భటుడు
7. కింది ప్రదేశాల్లో విభిన్నమైంది ఏది?
   1) అలంపురం 2) ఫణిగిరి
   3) గాజుల బండ 4) కొండాపూర్
8. 'ఓరుగల్లు' పేరును 'సుల్తాన్‌పూర్'గా మార్చిన వారెవరు?
   1) ఘియాసుద్దీన్ తుగ్లక్
   2) అల్లావుద్దీన్ ఖిల్జీ
   3) మహ్మద్ బిన్ తుగ్లక్
   4) మాలిక్ కాఫూర్

సమాధానాలు

1) 3 2) 4 3) 2 4) 2 5) 2
6) 4 7) 1 8) 3

విద్య, ఉద్యోగ సమాచారం

పల్నాడు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖలో వివిధ ఉద్యోగాలు

నరసరావుపేట పల్నాడు జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యలయం.. ఒప్పంద/ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» మొత్తం పోస్టుల సంఖ్య: 08.
» పోస్టుల వివరాలు: హౌస్ కీపర్–01, సోషల్ వర్కర్–01, అకౌంటెంట్–01, అవుట్‌రీచ్ వర్కర్–01, ఆయా–04.
» అర్హత: పోస్టును అనుసరించి ఏడో తరగతి, 12వ తరగతి, సంబంధిత విభాగంలో డిగ్రీ, డిప్లొమా ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
» గరిష్ట వయో పరిమితి: 42 ఏళ్లు మించకూడదు.
» దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, బరంపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా చిరునామకు పంపించాలి.
» దరఖాస్తులకు చివరితేది: 02.12.2024.
» వెబ్‌సైట్: https://palnadu.ap.gov.in

ఉస్మానియా యూనివర్శిటీలో పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీ 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సును ఎంఎన్‌జే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, కిమ్స్ హాస్పిటల్, అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్, ఒమేగా హాస్పిటల్, బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఓయూ నిర్వహిస్తోంది.

» మొత్తం సీట్ల సంఖ్య: 8+8 (స్పాన్సర్డ్).
» కోర్సు వ్యవధి: 2 సెమిస్టర్లు(ఒక ఏడాది)+ ఏడాది ఇంటర్న్‌షిప్/ఫీల్డ్ ట్రెనింగ్.
» అర్హత: కనీసం 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(ఫిజిక్స్/న్యూక్లియర్ ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
» కోర్సు ఫీజు: రూ.60,000 (స్పాన్సర్డ్ అభ్యర్థులకు రూ.1,20,000).
» ఎంపిక విధానం: కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» దరఖాస్తులకు చివరితేది: 05.12.2024.
» రూ.500 ఆలస్య రుసుముతో దరఖాస్తులకు చివరితేది: 10.12.2024.
» ప్రవేశ పరీక్ష తేది: 14.12.2024.
» వెబ్‌సైట్: www.osmania.ac.in

అన్ని సబ్జెక్టుల బోధనకు అనుకూలమైన విధానం?



ఫలవంతమైన బోధనా ప్రణాళిక

1. బోధన ఎలా ఉండాలి, ఏ అంశాలు ఏ విధంగా బోధించాలి లాంటి విషయాల గురించి ఉపాధ్యాయుడు దేన్ని తయారు చేసుకోవాలి?
   1) బ్లూ ప్రింట్ 2) పాఠ్య పథకం
   3) మూల్యాంకనం 4) టీచర్స్ డైరీ
2. విద్యా సంవత్సరం ఆరంభంలోనే ఉపాధ్యాయుడు బోధించే తరగతికి లక్ష్యసాధన దిశగా తయారు చేసుకునేది?
   1) వార్షిక పథకం 2) యూనిట్ పథకం
   3) వార్షిక పరీక్షలు 4) బ్లూ ప్రింట్
3. ఉపాధ్యాయుడు తాను తీసుకోబోయే సెలవులను కూడా పరిగణనలోకి తీసుకొని కిందివాటిలో దేన్ని రూపొందించుకోవాలి?
   1) వార్షిక పథకం 2) యూనిట్ పథకం
   3) వార్షిక పరీక్షలు 4) బ్లూ ప్రింట్
4. వార్షిక పథకం వల్ల కలిగే ఒక ప్రయోజనం?
   1) సెలవులను వాడుకోవచ్చు
   2) సమయాన్ని ఇష్టానుసారంగా వాడుకోవచ్చు
   3) రుతువులను, సహజ వనరులను ఉపయోగించి బోధించవచ్చు
   4) బోధన కష్టతరంగా పూర్తి చేయవచ్చు
5. ఒక కేంద్రీయ ఇతివృత్తం లేదా ప్రయోజనం చుట్టూ వ్యవస్థీకరించిన కృత్యాలు, అనుభవాల అభ్యసనానికి తోడ్పడే పాఠ్య విషయ భాగం?
   1) పాఠ్య పుస్తకం 2) పాఠ్య ప్రణాళిక
   3) యూనిట్ 4) సబ్జెక్ట్
6. పరస్పర సంబంధం ఉన్న ఒక సుదీర్ఘమైన సబ్జెక్ట్ విషయాన్ని యూనిట్ లేదా ప్రమా ణం అంటారని తెలిపినవారు?
   1) వెస్లవే 2) కిల్‌ప్యాట్రిక్
   3) బ్లూమ్స్ 4) ప్రెస్టన్
7. బోధనా యూనిట్‌లో విషయం, పద్ధతి రెం డూ ఉంటాయని తెలిపిందెవరు?
   1) థర్బర్, కొల్లెట్ 2) ప్రెస్టన్
   3) వెస్లవే 4) థామస్
8. మంచి యూనిట్ లక్షణాల్లో లేనిది?
   1) కృత్య అనుభవం
   2) త్వరగా పూర్తి చేసేది
   3) భవిష్యత్ అవసరాలు
   4) నిత్యజీవితంలో సంబంధం
9. యూనిట్ భావనలో సమగ్రమైన విషయ భావంలో ఏ సూత్రాన్ని కలిగి ఉండాలి?
   1) బహు సందేశ సూత్రం
   2) ద్వి సందేశ సూత్రం
   3) ఏక సందేశ సూత్రం
   4) పైవేవీకాదు
10. యూనిట్ పథకాన్ని తయారు చేసేటప్పుడు ఎవరిని సంప్రదించాలి?
   1) ప్రధానోపాధ్యాయుడు
   2) అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు
   3) జిల్లా విద్యాశాఖాధికారి
   4) తెలివి కలిగిన విద్యార్థి
11. విద్యార్థి సాధనను కొలవవచ్చు అని తెలియజేసిన వారెవరు?
   1) బ్లూమ్స్ 2) జాన్ డ్యూయి
   3) ప్రెస్టన్ 4) గ్లేసెస్
12. యూనిట్ దశల్లో ప్రేరణ కలిగించడం ఏ దశకు సంబంధించింది?
   1) సంగ్రహపరచడం
   2) పునఃశ్చరణ
   3) ప్రారంభక సోపానం
   4) అభివృద్ధి పరిచే సోపానం
13. యూనిట్ పథకం అమలు దశల్లో మూ ల్యాంకన పద్ధతులు ఉండే సోపానం?
   1) అభివృద్ధి పరిచే సోపానం
   2) ఉప సంహారక సోపానం
   3) ప్రారంభక సోపానం
   4) సంగ్రహపరచడం
14. యూనిట్ పథకం వల్ల కలిగే ప్రయోజనం:
   1) విద్యార్థి కేంద్రీకృతం
   2) బోధనతో పరీక్షలకు తయారీ
   3) విద్యార్థులు స్తబ్దతతో ఉన్నా బోధించవచ్చు
   4) పైవన్నీ
15. ఉపాధ్యాయుడు పనిచేసే తత్వం, విద్యార్థుల గురించి అతనికున్న సమాచారం,విద్యా లక్ష్యాలపై అతనికి ఉన్న అవగాహన, బోధించాల్సిన విషయం గురించి జ్ఞానం, ఫలితమైన పద్ధతులను ఉపయోగించడంలో అతని సామర్థ్యం 'పాఠ్యపథకం'లో ఉంటాయని తెలిపిన వారెవరు?
   1) థర్బర్ 2) గ్లేసెస్
   3) ప్రెస్టెస్ 4) లెస్టర్ బి. పెండ్స్
16. సమీప భవిష్యత్తులో ఉపాధ్యాయుడు బోధించబోయే చర్య కోసం రూపొందించిన పథకం?
   1) వార్షిక పథకం 2) యూనిట్ పథకం
   3) పాఠ్య పథకం 4) ఏదీకాదు
17. కిందివాటిలో ఉత్తమ పాఠ్య పథకానికి ఉండాల్సిన లక్షణం కానిది?
   1) లక్ష్యాలను స్పష్టంగా చూపాలి
   2) ఉపాధ్యాయునికి సులభతరంగా ఉండాలి
   3) మూల్యాంక సాధనలను పొందుపరచాలి
   4) బోధనా కృత్యాలను సూచించాలి
18. హెర్బార్షియన్ విధానంలో బోధనా ప్రమాణ కృత్యాలను ఎన్ని దశలుగా రూపొందించారు?
   1) 4 2) 3 3) 5 4) 2
19. ఉపాధ్యాయుడు విషయాన్ని హాజరు పరచడం అనే ప్రక్రియకు ప్రాధాన్యం ఇచ్చిన విధానం?
   1) బ్లూమ్స్ మూల్యాంకన విధానం
   2) హెర్బార్షియన్ విధానం
   3) RCEM విధానం
   4) పైవన్నీ
20. అప్రిసెప్టల్ మాస్ థియరీ ఆఫ్ లెర్నింగ్‌పై ఆధారపడి క్లాసికల్ హ్యూమన్ ఆర్గనైజేషన్ థియరీ ప్రభావం కలిగిన విధానం?
   1) హెర్బార్షియన్ విధానం
   2) బ్లూమ్స్ మూల్యాంకన విధానం
   3) RCEM విధానం
   4) పైవన్నీ
21. కిందివాటిలో హెర్బార్షియన్ విధానంలోని దశ ఏది?
   1) వివరించడం 2) పరిశీలించడం
   3) భేదాలు గుర్తించడం
   4) పోలిక లేదా సంసర్గం
22. హెర్బార్షియన్ విధానంలో బోధించబోయే పాఠ్యాంశానికి సంబంధించిన విద్యార్థి పూర్వ జ్ఞానాన్ని ఏ దశలో తెలుసుకుంటారు?
   1) సాధారణీకరం 2) అన్వయం
   3) సన్నాహం 4) హాజరుపరచడం
23. పాఠ్యపథక నిర్మాణంలో సమ్మిళిత కృత్యాలు అంటే?
   1) ఉన్ముఖీకరణ
   2) అభ్యసించిన విషయ జ్ఞానంతో సాధారణీకరణ, నియోజన
   3) బోధనా విషయాన్ని హాజరు పరచడం
   4) శీర్షికా ప్రకటన
24. అన్ని సబ్జెక్టుల బోధనకు అనుకూలమైన విధానం?
   1) హెర్బార్షియన్ విధానం
   2) బ్లూమ్స్ విధానం
   3) RCEM విధానం
   4) ఏదీకాదు
25. బ్లూమ్స్ విధానంలో ఎన్ని సోపానాలు ఉన్నాయి?
   1) 5 2) 3 3) 4 4) 2
26. కిందివాటిలో బ్లూమ్స్ విధానంలో లేని దశ లేదా మూల్యాంకన ఉపగమం పాఠ్యపథక దశ కానిది?
   1) విద్యా లక్ష్యాల రూపకల్పన
   2) అభ్యసన అనుభవాల కల్పన
   3) పునఃశ్చరణ
   4) ప్రవర్తనా మార్పును మూల్యాంకనం చేయడం
27. హెర్బార్ట్ విధానంలో విషయ వ్యవస్థీకరణ లేదా హాజరుపరచడానికి ప్రాముఖ్యం ఇచ్చారు. బ్లూమ్స్ విధానంలో దేనికి ప్రాధాన్యం ఇచ్చారు?
   1) బోధనోపకరణ 2) అభ్యసనం
   3) బోధన 4) లక్ష్యాధార కృత్యాలు
28. 'ఫలవంతమైన బోధన అంటే తాను పనిచేసే వాతావరణంలోని వ్యక్తుల చేత మెప్పు పొందేలా, నిర్ధారిత ఫలితాల సాధనకు ప్రత్యేక రీతిలోని ఉపాధ్యాయుని సామర్థ్యం' అని తెలిపిన వారెవరు?
   1) బిడిల్ 2) హెర్బార్ట్
   3) బ్లూమ్స్ 4) ప్రెస్టన్
29. 'సూక్ష్మంగా చెప్పాలంటే ఒక వ్యక్తి జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరులు, చింతనా పద్ధతులను సంపాదిస్తూ, ధారణ చేస్తూ వినియోగిస్తున్నప్పుడు అతడి ప్రవర్తన ఏ ప్రక్రియ ద్వారా సంస్కరితమవుతుందో ఆ ప్రక్రియే అభ్యసనం' అని నిర్వచించినవారు?
   1) మన్ 2) కొలిస్నిక్
   3) గ్లేసెస్ 4) ప్రెస్టన్
30. 'చుట్టూ ఉన్న ప్రపంచంలో మనం చేసే పనులు, పరిశీలనల వల్ల ఇంచుమించు శాశ్వతంగా సంస్కరితమయ్యే ప్రక్రియే అభ్యసనం' అని నిర్వచించిన వారు?
   1) మన్ 2) కొలిస్నిక్
   3) గ్లేసెస్ 4) ప్రెస్టన్

సమాధానాలు

1) 2; 2) 1; 3) 1; 4) 3; 5) 3;
6) 4; 7) 1; 8) 2; 9) 3; 10) 2;
11) 4; 12) 3; 13) 2; 14) 1; 15) 4;
16) 3; 17) 2; 18) 2; 19) 2; 20) 1;
21) 4; 22) 3; 23) 2; 24) 1; 25) 3;
26) 3; 27) 4; 28) 1; 29) 2; 30) 1.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. అభ్యసన అనుభవాల జ్ఞానాత్మక, భౌతిక, స్వాభావిక వనరుల ప్రధాన వనరు? (డీఎస్సీ–2012)
   1) తరగతి గది
   2) ప్రసార మాధ్యమాలు
   3) సమాజం 4) పాఠశాల
2. వార్షిక ప్రణాళికను ఎప్పుడు, ఎవరు రూపొందించాలి? (డీఎస్సీ–2012)
   1) నూతన సంవత్సరానికి, ఉపాధ్యాయుడు
   2) సంవత్సర ఆరంభంలో, ఉపాధ్యాయుడు
   3) విద్యా సంవత్సర ఆరంభంలో, ఉపాధ్యాయుడు
   4) విద్యా సంవత్సరాంతంలో నూతన విద్యాసంవత్సరానికి, ఉపాధ్యాయుడు
3. ఫలవంతమైన బోధన అంటే? (డీఎస్సీ–2004)
   1) తాను పనిచేసే ప్రదేశంలోని వ్యక్తుల మెప్పు పొందేలా, నిర్ధారిత ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయుడు ప్రత్యేక రీతిలో ప్రదర్శించే సామర్థ్యం
   2) విద్యార్థుల్లో పఠన, లేఖన శక్తులను పెంపొందించడం
   3) పాఠ్య ప్రణాళిక పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించడం
   4) బోధన తన విధి అన్నట్లుగా పాఠాలు చెప్పడం
4. విద్యార్థిలో అతి ప్రధాన ఫలితాలు కనిపించేటట్లు రూపొందిన సమాచారాలు అనుభవాల సువ్యవస్థిత కేంద్రరాశి? (డీఎస్సీ–2004)
   1) పాఠం 2) సబ్ యూనిట్
   3) యూనిట్ 4) పాఠ్య పుస్తకం
5. డాక్టర్ మారిషస్ విధానంలో యూనిట్‌లో ఉండే దశల సంఖ్య? (డీఎస్సీ–2004)
   1) 5 2) 4 3) 3 4) 2
6. పాఠ్యపథక రచనలో తొలిసారిగా ఒక క్రమబద్ధమైన విధానాన్ని ప్రవేశ పెట్టింది? (డీఎస్సీ–2002)
   1) మోరిసన్ 2) జె.ఎస్. హెర్బర్ట్
   3) బ్లూమ్స్ 4) గెగ్నే

సమాధానాలు

1) 3; 2) 4; 3) 1; 4) 3; 5) 1;
6) 2.


కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

సహజ ఉద్భిజ సంపద

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ జాగ్రఫీ



ఆవరణ శాస్త్ర రీత్యా దట్టమైన వృక్షాలు ఆవరించి ఉన్న ప్రాంతాలనే అడవులు అంటారు. అడవులు పునర్వినియోగ వనరులు. ఇవి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల అడవులను జాతీయ సంపదగా పరిగణిస్తారు.

- వర్షపాతం, నేలలు, ఉష్ణోగ్రత, ఎత్తు మొదలైన అంశాల ఆధారంగా దేశంలోని అడవులను 5 రకాలుగా వర్గీకరించొచ్చు. అవి...
  1. సతతహరితారణ్యాలు
  2. ఆకురాల్చు అరణ్యాలు
  3. ముళ్లజాతి అరణ్యాలు/చిట్టడవులు
  4. క్షార జలారణ్యాలు/టైడల్ అరణ్యాలు
  5. పర్వతీయ అరణ్యాలు/హిమాలయ అరణ్యాలు

1. సతతహరితారణ్యాలు: (Evergreen Forests) ఇవి ప్రధానంగా 26°C - 27°C ఉష్ణోగ్రత, 200 సెం.మీ - 250 సెం.మీ. వర్షపాతం, 500–1500 మీ. ఎత్తుగల ప్రాంతాల్లో పెరుగుతాయి. వీటిలో రెండు రకాలున్నాయి. అవి..

ఎ)ఆర్ద్ర సతతహరితారణ్యాలు: 250 సెం.మీ.ల కంటే ఎక్కువ వర్షపాతం గల ప్రాంతాల్లో ఇవి పెరుగుతాయి.

బి) శుష్క సతతహరితారణ్యాలు: 200 -250 సెం.మీ.ల మధ్య వర్షపాతం గల ప్రాంతాల్లో పెరుగుతాయి.

- ఇవి పశ్చిమ కనుమల దక్షిణ భాగం (కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో), ఈశాన్య రాష్ట్రాల్లో (ప్రధానంగా అస్సాం, మేఘాలయ, త్రిపుర, మణిపూర్, నాగాలాండ్), అండమాన్ నికోబార్ దీవుల్లో విస్తరించి ఉన్నాయి. పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లోని మైదానాల్లో కూడా కనిపిస్తాయి.
- ఈ వృక్షాలు చాలా దట్టంగా ఉండి 45 మీ. - 60 మీ. ఎత్తు వరకు పెరుగుతాయి. వీటి కలప చాలా గట్టిగా ఉండటం వల్ల వీటిని కఠిన దారు వృక్షాలు అంటారు. వీటిని వినియోగించడం చాలా కష్టతరం. కాబట్టి వీటి వాణిజ్య విలువ చాలా తక్కువ. వీటిని ఎక్కువగా కలప, కాగితం, అగ్గిపెట్టెల తయారీలో ఉపయోగిస్తారు.
- నీలగిరి, అన్నామలై పర్వతాల్లో పెరిగే తేమతో కూడిన సమశీతోష్ణ అరణ్యాలను 'షోలాస్' అంటారు. వీటిలో పెరిగే వృక్షజాతులు మహాగని, ఎబోని, రోజ్‌వుడ్, ఐరన్ వుడ్, గురుజాన్, టూన్, అయిని, తెల్సూర్, సిమార్, లారెల్ మొదలైనవి.

2. ఆకురాల్చు అడవులు: (Deciduous Forests) భారతదేశంలో అత్యధికంగా ఈ అరణ్యాలే విస్తరించి ఉన్నాయి. ఇవి మొత్తం ద్వీపకల్ప భారతదేశంలో (పశ్చిమ కనుమలు మినహా) ఉన్నాయి. వీటిని రుతుపవన/ఆయన రేఖా మండల అరణ్యాలు లేదా ఉష్ణ మండలపు ఆకురాల్చే అరణ్యాలు అని కూడా అంటారు.

- ఈ చెట్లు వసంత కాలంలో లేదా వేసవి ఆరంభంలో వర్షాభావ పరిస్థితులను తట్టుకొనేందుకు ఆకులు రాలుస్తాయి.
- వాణిజ్య పరంగా ఈ అరణ్యాలు అతి ముఖ్యమైనవి. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజిస్తారు. అవి:

ఎ) ఆర్ద్ర ఆకురాల్చు అరణ్యాలు: ఇవి 100–200 సెం.మీ వర్షపాతం గల కొండ ప్రాంతాలు, పీఠభూమి ఉపరితలాల్లో పెరుగుతాయి. ఇవి ముఖ్యంగా ఒడిశా, తూర్పు మధ్యప్రదేశ్, ఛోటా నాగపూర్, శివాలిక్ పర్వత సాణువులు, బాబర్, టెరాయి నేలలు, సహ్యాద్రి పర్వతాల్లో విస్తరించి ఉన్నాయి. ఈ అడవుల్లోని వృక్షాలు 25-60 మీ. ఎత్తు వరకు పెరుగుతాయి. ఇవి వేడి, శుష్క వాతావరణ కాలంలో 6-8 వారాల పాటు ఆకులను రాలుస్తాయి. ఈ అరణ్యాల్లోని వృక్షాలు సాల్, టేకు, గుగ్గిలం (శివాలిక్ కొండల్లో), మంచి గంధం (కర్ణాటక), వెదురు మొదలైనవి. కలప, కొయ్య సామగ్రి, సబ్బులు, కాగితం పరిశ్రమల్లో వీటిని ఉపయోగిస్తారు. ఇవి భారత ఆర్థిక వ్యవస్థలో చాలా ముఖ్యమైనవి.

బి) అనార్ద్ర/ఉష్ణ మండల శుష్క ఆకురాల్చు అడవులు: ఇవి 70–100 సెం.మీ. వర్షపాతం గల పీఠభూములు, మైదానాల్లో ఎక్కువగా పెరుగుతాయి. ద్వీపకల్ప పీఠభూమిలో అధిక భాగం, గంగా మైదానం, పశ్చిమాన థార్ ఎడారి వరకు, హిమాలయాలకు పశ్చిమ కనుమలకు మధ్య గల విశాల భాగంలో విస్తరించి ఉన్నాయి. శుష్క (వేసవి) రుతువుల్లో ఆకులను విస్తారంగా రాల్చటం, వృక్షాలు బోడిగా కనపడటం ఈ అడవుల ముఖ్య లక్షణం. వీటిలోని వృక్షాలు టేకు, సాల్, ఎర్ర చందనం, గంధం, వెదురు మొదలైనవి.

3. ముళ్ల జాతి అరణ్యాలు/చిట్టడవులు (Thorny Forests): ఇవి ముఖ్యంగా 70 సెం.మీ. కంటే తక్కువ వర్షపాతం ఉండే శుష్క ప్రాంతాల్లో పెరుగుతాయి. ఇవి ప్రధానంగా రాజస్థాన్‌లో ఉన్నాయి. అలాగే పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, గుజరాత్, పశ్చిమ కనుమల వర్షచ్ఛాయ ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. ఈ అరణ్యాల్లో ముఖ్యమైన చెట్లు బాబుల్, ఈత, తాటి, తుమ్మ, మొదలైనవి. ఈ చెట్ల వేళ్లు చాలా పొడవుగా ఉంటాయి. ఇవి అకేషియా వంశానికి చెందినవి. ఇవి 6 -10 మీ. ఎత్తు వరకు పెరిగి, ముళ్ల పొదలుగా, గిడస బారి ఉంటాయి. ఈ అడవుల్లో నాగజెముడు, బ్రహ్మజెముడు వంటివి సాధారణంగా అన్నిచోట్లా ఉంటాయి.

4. మడ అరణ్యాలు (Tidal Forests):

- ఇవి ముఖ్యంగా బురద, ఒండ్రుతో కూడిన సముద్ర తరంగాలు, పోటు పాట్లకు గురయ్యే ఉప్పునీటి, మంచినీటి ప్రాంతాల్లో పెరుగుతాయి. ప్రధానంగా తీరాంచల్ ప్రాంతాలు, గంగా, మహానది, గోదావరి, కృష్ణా డెల్టాల్లోని ఏరులు, దీవుల్లో పెరుగుతాయి.
- ఇవి 30 మీ. వరకు ఎత్తు పెరుగుతాయి. వీటికి శ్వాస వేర్లు ఉంటాయి. ఇవి బురద నుంచి పైకి చొచ్చుకొని వస్తాయి. ఈ అడవుల్లో మడ చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల వీటిని మడ అడవులు అంటారు. బెంగాల్ డెల్టా ప్రాంతంలో సుందరి వృక్షాలు ఎక్కువగా పెరుగుతాయి. అందువల్ల వీటిని సుందర వనాలు అంటారు. వీటిని క్షారజల, మాంగ్రూవ్ అడవులు అని కూడా పిలుస్తారు.
- తీర మైదానం, సారవంతమైన వ్యవసాయ భూముల్లోకి లవణీయత ప్రవేశించకుండా ఈ అడవులు నిరోధిస్తాయి. ఎత్తయిన వేలా తరంగాలు, సునామీ తరంగాలు, చక్రవాతాలు తీరాన్ని దాటే సమయంలో తీర ప్రాంతాల్లో ఎక్కువ నష్టం వాటిల్లకుండా కాపాడతాయి.
- ఈ అరణ్యాల్లో పెరిగే ప్రధాన వృక్షాలు ఉప్పుపొన్న, బొడ్డుపొన్న, రైజోఫొరా, అవిసీనియా, సుందరి, పిండార్ మొదలైనవి.
- ఇవి ఎక్కువగా పశ్చిమ బెంగాల్, గుజరాత్, అండమాన్ నికోబార్ ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. నౌకలు, న్యూస్ పేపర్ తయారీలో వీటి కలపను ఉపయోగిస్తారు.

మనదేశంలో ముఖ్యమైన మాంగ్రూవ్ అడవులు తూర్పు తీరంలో..

రాష్ట్రం	మాంగ్రూవ్ అడవులు
పశ్చిమ బెంగాల్	సుందర్‌బన్స్ అడవులు
ఒడిశా	మహానది, భిత్తర్‌కానిక
ఆంధ్రప్రదేశ్	కృష్ణా - గోదావరి డెల్టాలోని కోరింగ
తమిళనాడు	పాయింట్ కాలిమోర్, పిచ్చవరం
పశ్చిమ తీరంలో	
గుజరాత్	గల్ఫ్ ఆఫ్ కచ్
కర్ణాటక	కుందాపూర్
మహారాష్ట్ర	రత్నగిరి
కేరళ	వెంబనాడ్

5. పర్వతీయ అరణ్యాలు(Mountain Forests) ఎత్తును బట్టి వీటిని హిమాలయాల్లోని సమశీతోష్ణ అడవులు (శృంగాకార అరణ్యాలు), ఆల్పైన్ అడవులుగా విభజిస్తారు.

జాతీయ అటవీ విధానం

- భారతదేశంలో 1894లో బ్రిటిష్‌వారు తొలిసారిగా అటవీ విధానాన్ని ప్రకటించారు. తర్వాత 1952లో భారత ప్రభుత్వం తొలిసారిగా జాతీయ అటవీ విధానం ప్రకటించింది. దీని ప్రకారం దేశం మొత్తం భూభాగంలో 1/3 వంతు అంటే 33.3%, పర్వతాలు, పీఠభూముల్లో 60%, మైదానాల్లో 20% అడవులు ఉండాలి.
- 1988లో 2వ అటవీ విధానాన్ని ప్రకటించారు. దీని ప్రకారం కొండ ప్రాంతాల్లో 66%, మొత్తం విస్తీర్ణంలో 33% అడవులు ఉండాలి.
- 2006లో నూతన పర్యావరణ విధానాన్ని ప్రకటించారు.
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం–జూన్ 5.
- భారతదేశంలో అడవుల శాతం 21.23.
- దేశంలో విస్తీర్ణం పరంగా అడవులు అత్యధికంగా ఉన్న రాష్ట్రాలు 1) మధ్యప్రదేశ్ 2) అరుణాచల్ ప్రదేశ్.
- విస్తీర్ణం పరంగా అడవులు స్వల్పంగా ఉన్న రాష్ట్రాలు 1) హర్యానా 2) పంజాబ్.
- దేశంలో శాతం పరంగా అధికంగా అడవులు ఉన్న రాష్ట్రాలు 1) మిజోరాం 2) అరుణాచల్ ప్రదేశ్. శాతం పరంగా తక్కువ అడవులు ఉన్న రాష్ట్రాలు 1) పంజాబ్ 2) హర్యానా

అటవీ సంపద

1. **సాల్ చెట్లు:** ఇవి హిమాలయాల్లో కాంగ్రా నుంచి దరాంగ్ వరకు, ఈశాన్య రాష్ట్రాల్లోని గారోహిల్స్, ఉత్తర తమిళనాడులో ఎక్కువగా విస్తరించి ఉన్నాయి. వీటిని బీమ్స్, రైల్వే స్లీపర్లు, పడవలు మొదలైన వాటి తయారీలో ఉపయోగిస్తారు. వీటి కలప చాలా గట్టిగా ఉంటుంది.
2. **ఎర్ర చందనం:** జంత్ర వాయిద్యాల తయారీలో ఉపయోగిస్తారు. ఈ వృక్షాలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో పెరుగుతాయి. వీటిని దిగుమతి చేసుకునే దేశాలు జపాన్, జర్మనీ.
3. **గంధం:** దీనికి ప్రసిద్ధి చెందిన రాష్ట్రం కర్ణాటక. పరిమళ ద్రవ్యాలు (కాస్మోటిక్స్) తయారీలో ఉపయోగిస్తారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో కూడా ఇవి విస్తారంగా పెరుగుతాయి.
4. **ఎబోని:** కర్ణాటక, తమిళనాడు, మలబార్ తీరంలో ఎక్కువగా పెరుగుతాయి. దీనితో సంగీత పరికరాలు ముఖ్యంగా పియానో కిట్స్, క్యాస్కెట్లు తయారు చేస్తారు.
5. **బిర్చ్:** హిమాలయాల్లో ఎత్తయిన వాలు ప్రాంతాల్లో పెరుగుతాయి. దీన్ని ప్లైవుడ్, రేడియో క్యాబినెట్ల తయారీలో ఉపయోగిస్తారు.
6. **వెదురు:** పేదలు గృహ అవసరాలకు ఎక్కువగా ఉపయోగిస్తారు. అందువల్ల దీన్ని పేదవాని కలప (పూర్‌మ్యాన్ టింబర్) అంటారు.
7. **టేకు:** ఇది ఆకురాల్చు అడవుల్లో ముఖ్యమైన అటవీ ఉత్పత్తి. గృహోపకరణాల తయారీలో ఉపయోగిస్తారు.
8. **హల్దా:** దువ్వెనలు, రూళ్లకర్రల తయారీలో ఉపయోగిస్తారు. చిత్తడి నేలల్లో పెరుగుతుంది. కుర్చీలు, బుట్టలు, ఊయలల తయారీలో కూడా వాడతారు.
9. **లక్క:** ఇది ఆకురాల్చు అరణ్యాల్లో ముఖ్యమైన జంతు సంబంధ ఉత్పత్తి. దీన్ని లాక్సిఫర్ లక్క అనే కీటకం నుంచి తయారు చేస్తారు. లక్కను ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రాలు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్. విద్యుత్ నిరోధకంగా, సీల్స్ వేయడానికి దీన్ని ఉపయోగిస్తారు.
10. **రెజిన్స్:** కృత్రిమ జిగుర్లు, దారాల తయారీలో ఉపయోగిస్తారు. వీటికి ప్రసిద్ధి చెందిన రాష్ట్రం అరుణాచల్‌ప్రదేశ్.
11. **కుష్ - కుష్ గడ్డి:** రాజస్థాన్‌లోని భరత్‌పూర్, మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో లభిస్తుంది. కూలర్లలో కూలింగ్ స్ట్రిక్స్‌గా ఉపయోగిస్తారు.

i) రూసా లెమన్, జింజర్ గడ్డి: మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, దక్షిణ భారతదేశంలో లభిస్తుంది. సుగంధ నూనెల తయారీకి ఉపయోగిస్తారు. రూసా గడ్డి తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో లభిస్తుంది. బన్ని, నల్, సర్‌కందా, సుకలు లాంటి గడ్డిని ఇళ్ల పై కప్పులకు ఉపయోగిస్తారు. సబాయి, ఎలిఫెంటా, స్పీర్, పన్నీ లాంటివి పేపర్ తయారీలో ఉపయోగిస్తారు.

12. **తెండు/తునికి:** బీడీల తయారీలో ఉపయోగిస్తారు.
13. **తంగేడు:** తోళ్ల పదును, శుభ్రతలో ఉపయోగిస్తారు.
14. **ఫర్:** భారతదేశంలో దీన్ని 'సిల్వర్‌ఫర్' అంటారు. అగ్గిపుల్లలు, ప్యాకింగ్ పెట్టెల తయారీలో ఉపయోగిస్తారు.
15. **పైన్:** కర్పూర తైలం తయారీలో ఉపయోగిస్తారు.
16. **విల్లోస్:** వాయవ్య హిమాలయాలు, కశ్మీర్ లోయలో ఎక్కువగా ఉన్నాయి. క్రికెట్ బ్యాట్‌ల తయారీలో ఉపయోగిస్తారు.
17. **సేమూల్:** బొమ్మలు, ప్యాకింగ్ బాక్సులు, అగ్గిపెట్టెల తయారీలో ఉపయోగిస్తారు.
18. **మల్బరీ:** కర్ణాటక, పశ్చిమ బెంగాల్‌లో ఎక్కువగా లభిస్తుంది. హాకీ స్టిక్స్, టెన్నిస్ రాకెట్, క్రికెట్ స్టంప్స్ తయారీలో ఉపయోగిస్తారు.
19. **తెల్సూర్:** పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, కేరళల్లో ఎక్కువగా లభిస్తుంది. పడవలు, రైల్వే స్లీపర్లు తదితరాల్లో ఉపయోగిస్తారు.
20. **చిరిస్:** తేయాకు పెట్టెల తయారీలో వాడతారు.
21. **శీషం:** ఫర్నీచర్, వ్యవసాయ పనిముట్లు, సంగీత పరికరాల తయారీలో ఉపయోగిస్తారు.
22. **మహువా:** దీని పండ్లతో నూనెను, పువ్వులతో వైన్ తయారు చేస్తారు.

Customer profitability analysis means?



BANK EXAMS

BANKING AWARENESS

Model Questions

1. Small (Manufacturing) Enterprises are those engaged in the manufacture, processing or preservation of goods and whose investment in plant and machinery (original cost excluding land and building) does not exceed ____
   a) Rs. 1 crore b) Rs. 2 crore
   c) Rs. 2.5 crore d) Rs. 5 crore
   e) Rs. 10 crore
2. Expand the term ALM used in Banking / Finance sector?
   a) Asset Liability Mismatch
   b) Asset Liability Maturity
   c) Asset Liability Management
   d) Asset Liability Manpower
   e) None of the above
3. The statements that are to be submitted to RBI, from time to time, by Commercial Banks are called 'BSR'. BSR stands for:
   a) Bank's Selling Rate
   b) Basic Statistical Return
   c) Annual returns submitted by banks to RBI in respect of priority sector advances
   d) Quarterly statement of advances to agriculture
   e) None of the above
4. The level of CRR to be maintained by scheduled banks with RBI is mentioned in ____.
   a) RBI Act 1934
   b) BR Act 1949
   c) Companies Act 1956
   d) NI Act 1885
   e) RBI Notification
5. Lien is a/an ____ of the creditor to retain possession.
   a) Right b) Obligation
   c) Instrument d) Interest
   e) None of the above
6. In core banking Solutions:
   a) Branches are connected to a central host
   b) Branch automation modules and delivery channels are incorporated
   c) Transactions are done centrally and online
   d) All of the above are correct
   e) None of the above
7. Which of the following statement regarding Rural Infrastructure Development Fund (RIDF) is not correct?
   a) Domestic banks deposit short fall in priority sector lending targets or weaker section lending or agriculture lending in RIDF.
   b) RIDF corpus is estimated annually and for 2015-16 it is Rs.25,000 crore.
   c) Interest is Bank Rate less 2% to 4% and period of deposit for RIDF is determined by RBI
   d) Amount deposited in RIDF by banks is not eligible investment for priority sector classification
   e) None of the above
8. Maximum compensation that an Ombudsman is empowered to award in respect of deficiency in service of the Credit Card operations is:
   a) Rs. 50,000/- b) Rs. 1 lakh
   c) Rs. 5 lakh d) Rs. 10 lakh
   e) Rs. 25,000/-
9. Which of the following cannot participate in the call money market?
   1. Banks (including co-operative banks)
   2. Land development banks
   3. Primary dealers
   4. Financial institutions
   5. Mutual funds players
   a) 1, 3 and 4 b) 1, 2 and 3
   c) 2, 3 and 4 d) 2, 4 and 5
   e) None of the above
10. Treasury bills are issued by ______ through ______ for maturities of 91 days, 182 days and 364 days for predetermined amounts.
    a) RBI, GOI b) GOI, RBI
    c) RBI, Exim bank
    d) GOI, Exim bank
    e) RBI, SBI
11. In the call money (a money market instrument), funds borrowed by banks need to be repaid ____.
    a) On the same day
    b) On the next working day
    c) Within a fortnight
    d) Within a year
    e) Within a week
12. Customer profitability analysis means:
    a) Exercise done by bank before lending to a customer
    b) Exercise before opening a new branch
    c) Assessing the profitability of customer's business
    d) Only a and c
    e) None of the above
13. Liquidity with a banker means:
    a) Cash on Hand
    b) Cash and Bank balances
    c) Short-term current assets to convert into cash
    d) All of the above
    e) None of the above
14. In the notice money (a money market instrument), funds borrowed by banks need to be repaid ____.
    a) On the same day
    b) On the next working day
    c) Within a fortnight
    d) Within a year
    e) Within a week
15. Cardinal principles of lending are ______
    a) Safety and liquidity
    b) Profitability and diversification of risks
    c) Purpose and security
    d) Only a and c e) a, b and c
16. In the term money (a money market instrument), funds borrowed by banks need to be repaid ____.
    a) On the same day
    b) On the next working day
    c) Within a fortnight
    d) Within a year
    e) Within three years
17. Derivates refer to _____ price.
    a) Past b) Present
    c) Future d) Market
    e) None of the above
18. As a practice, all banks now deduct some amount from their pre- tax income and set aside in a separate account to create a cushion against loans which may go bad. This is called?
    a) CRR b) SLR c) Provisioning
    d) PLR e) None of the above
19. Which of the following statements regarding CP is not correct?
    a) CP is a negotiable instrument
    b) CP is issued in the form of a promissory note
    c) Banks can invest in CP if it is issued in Demat form
    d) CP, being a tradable instrument, carries liquidity risk
    e) Minimum amount of CP should be Rs.5 lakh
20. One of the following statements is not true with respect to RTGS:
    a) Funds are transferable from the branch of one bank to the branch of another bank
    b) Only the corporate and Government departments can avail of the facility
    c) The RTGS system is maintained and operated by the RBI
    d) Each participant bank here of the RTGS will be required to open a dedicated settlement account for putting through its RTGS transactions
    e) None of the above
21. In repo transaction, banks ____ RBI.
    a) Lend to b) Borrow from
    c) Deposit money in a special account with
    d) Extend a repurchase agreement
    e) b and d
22. Sanjay, a minor aged 11 years, desires to open a saving account. His mother is illiterate and his father has become sanyasi. He has his grandparents. Who will be his natural guardian?
    a) Father b) Mother
    c) Grand father
    d) Guardian appointed by court
    e) Sanjay himself can operate
23. The benefit accruing to traders who play in different markets, simultaneously - profits accrue, as markets are imperfect, is known as ______.
    a) Leverage b) Arbitrage
    c) Derivative d) Swap
    e) None of the above
24. A minor for whom the court has appointed a guardian attains majority on completion of
    a) 21 years b) 18 years
    c) 15 years d) 17 years
    e) 20 years
25. In saving account deposits, interest is paid on____ balance
    a) Maximum b) Average daily
    c) Half yearly average
    d) Balance at the end of month
    e) None of the above
26. A stop payment instruction of a cheque can be issued by?
    a) The payee b) The endorsee
    c) The drawer d) The drawee
    e) None of the above
27. The level of SLR to be maintained is mentioned in _____.
    a) RBI Act 1934
    b) BR Act 1949
    c) Companies Act 1956
    d) NI Act 1885
    e) None of the above
28. Which of the following components is exempted from DTL (Demand and Time Liabilities) calculation?
    a) Foreign outward remittances in transit
    b) Net inter-bank borrowings/ deposits with maturity not exceeding 14 days (call/ notice money liability)
    c) Demand and time deposits
    d) Overseas borrowings
    e) None of the above
29. Forged cheque is:
    a) Valid for payment
    b) Invalid and hence cannot be paid
    c) Post-dated and hence cannot be paid
    d) Stale-cheque and hence cannot be paid
    e) Ante-dated and hence cannot be paid
30. Security feature available with smart card:
    a) Multiple pins
    b) Retinal pattern verification
    c) Dynamic signature verification
    d) Vein recognition
    e) All of the above
31. A bank on whom a cheque is drawn by the customer is called as ___
    a) Collecting bank
    b) Paying bank
    c) Advising bank
    d) Issuing bank
    e) Confirming bank

KEY

1) d; 2) c; 3) b; 4) a; 5) a;
6) d; 7) d; 8) b; 9) d; 10) b;
11) b; 12) c; 13) d; 14) c; 15) e;
16) d; 17) c; 18) c; 19) d; 20) b;
21) e; 22) b; 23) b; 24) a; 25) b;
26) c; 27) b; 28) b; 29) b; 30) e;
31) b.